RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 19 Issue No. 8(1) Monthly August 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



భమిడిపాటి కామేశ్వరరావు



మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 19 - Issue. 8 (1) - August 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

Dr. PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.

ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Associate Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
HOD, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Narayanapuram.

15. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
Govt. Arts College, Rajahmundry.

16. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Potti Sriramulu University, Bommuru.

17. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

18. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

19. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

20. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

21. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

22. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGALADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

భమిడిపాటి కామేశ్వరరావు

భవిడిపాటి కామేశ్వరరావు ప్రముఖ రచయిత, నాటకకర్త, నటుడు, హాస్యం పండించగల హాస్యబ్రహ్మ, భమిడిపాటి పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో ఏప్రిల్ 28, 1897 సంవత్సరంలో నవరసావధానులు, లచ్చమ్మ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం భీమవరంలో ప్రారంభమైంది. పిఠాపురం మహారాజా కళాశాలలో గణితంలో పట్టా పొందారు. రాజమండ్రి వీరేశలింగం ఆస్తిక ఉన్నత పాఠశాలలో గణితశాస్త్ర అధ్యాపకుడిగా జీవనయానం ప్రారంభించారు. వృత్తి రీత్యా అధ్యాపకులైన ప్రవృత్తి రీత్యా రచయితగా ప్రసిద్ధి చెందారు. వీరు రచయిత అనేక నాటకాలు, నాటికలు, కథలు రచించారు.

సమకాలీన సాంఘిక సమస్యలను వీరి రచనలలో హాస్య రసానురంజకంగా మలిచిన ప్రజ్ఞాశాలి. అందుకే పండితలోకం వీరిని హాస్యబ్రహ్మ అని కొనియాడారు. వీరే స్వయంగా రచించిన నాటకాలను రాజమండ్రి కళాశాల వార్షికోత్సవాలలో దర్శకత్వం వహించి ప్రదర్శించేవారు. వీరు స్వయంగా నటులు. నటుడిగా కూడా ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. 'చంద్రగుప్త'లో శక్తి సింహపాత్రను పోషించి ప్రేక్షకాదరణ పొందారు.

భమిడిపాటి వారి రచనల్లో వినయప్రభ, ఇప్పుడు, అప్పుడు అనే నాటకాలు నాటికలు, కథలు, వ్యాసాల్లో తమ్ముడు పెళ్ళికి తరలివెళ్ళడం, విమానం, దోమరాజా, ధన్యజీవి, నిజం, బోధనా పద్ధతులు, కాఫీ దేవాలయం, నామీదేననోయ్, పల్లెటూరు పాఠశాల తనిఖీ తంతు, తిండి విశేషాలు, లోకాభిన్నరుచి, రేడియో కబుర్లు, 1, 2, 3, మన తెలుగు, దశ రూపకం, శాస్త్రంకళ, మాట వరస, మేజువాణి మొదలగునవి వీరి కథలు, వ్యాసాలు.

భమిడిపాటి చంద్రుడికి... అయన రాసిన జీవిత చరిత్ర స్వీయ రచనను రచించారు. తన జీవితంలో జరిగిన విశేషాలు, సంఘటనలను ఈ పుస్తకంలో వివరించారు. భమిడిపాటి రచనలన్నీ ఎక్కువగా హాస్యాన్ని తలపిస్తాయి. ఆయన నాటికలకు ఫ్రెంచి నాటకకర్త మోలియర్ వ్రాసిన నాటికలు ఆధారం. ఒకవైపు ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ మరోవైపు రచయితగా తనకంటూ సాహిత్యంలో ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పర్చుకున్న భమిడిపాటి 1958 సంవత్సరం ఆగష్టు 28వ తేదీన స్వర్గస్థులైనారు.

- సంపాదకవర్గం

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Contents (విషయ సూచిక)

1.	సావిత్రిబాయి ఫూలే 'కావ్య పూలు' - సమాజ దర్శనం	- ప్రొ. ఏటూరు జ్యోతి	6
2.	గురజాడ వారి కన్యాశుల్కం నాటకంలోని స్త్రీ పాత్రల ఔన్నత్యం	- డా॥. పెండ్యాల లావణ్య & - డా॥. బూసి వెంకటస్వామి	9
3.	ఎఱ్ఱాప్రెగడ రచనా సౌందర్యాన్నందించిన యశోదారెడ్డి	- డా॥. కరిమిండ్ల లావణ్య	17
4.	కాశీఖండంలోని 'గుణనిధి' కథ : శ్రీనాథుడి నవజీవన సందేశం	- డా॥. గరికిపాటి గురజాడ	23
5.	తెలుగు పత్రికలు - సాహిత్య సాంస్కృతిక సేవ	- జి. చైతన్య	26
6.	కొత్తపల్లి వీరభద్రరావు విమర్శ దర్శనం	- డా॥. బోయిన్‌పల్లి ప్రభాకర్	34
7.	రాయల కాలంలో - రసిక జీవన చిత్రణ	- డా॥. లోపింటి గిరీష్ కుమార్	38
8.	అగ్నిపథ్‌ను యువత స్వాగతించాలి	- డా॥. నాగం కుమార స్వామి	41
9.	మానవత్వ ప్రబోధంలో నాటకాల పాత్ర	- డా॥. జె. వి. చలపతిరావు	44
10.	గోరటి వెంకన్న పాటల్లో ప్రజాజీవనం	- డా॥. కె. సురేష్	48
11.	తెలుగు ప్రజల జీవితాలలో భాగమైన జానపద కళారూపాలు	- లక్ష్మీ కుమారి వాయిలపల్లి	52
12.	త్యాగయ్య కృతులు - మానవ విలువలు	- డా॥. యు. రమ్యజ్యోతి	59
13.	సి.పి. బ్రౌన్ సాహిత్యసేవ	- వంజర రాజేశ్వరి	62
14.	అష్టాదశ క్షేత్రపీఠాలు అలంపూర్ క్షేత్ర మహిమ	- సి. శ్రీనివాసులు	65
15.	అదెళ్ళ శివకుమార్ నవలలు - సామాజికాంశాలు	- ఆర్. విజయకుమారి	70
16.	తెలుగు నేలపై దళిత ఉద్యమం - కమ్యూనిస్టు ఉద్యమాల ప్రభావం	- డా॥. రాజేష్ కోట	74
17.	తెలంగాణ ఆధునిక సాహిత్యంలో వైతాళికులు	- ఆలకుంట్ల యాదయ్య	81
18.	తెలుగుపై సంస్కృత భాషా ప్రభావం	- డా॥. నందమూరి లక్ష్మీపార్వతి	88
19.	భాగవత కథలు - సమాజ చిత్రణ	- గడ్డిమీ మల్లేశం	91
20.	Elements in Keats' Poetry	- B. Ashok - Y. Seethamahalakshmi & - A. Keerthi	96
21.	Development of Life Skills in Schools : Weaknesses and Suggestions	- Najmus Sakib	99
22.	Manish Kumar Raha, Matriliny to Patriliny : A Study of the Rabha Society	- Ramesh Ch. Barman	107

23.	Parental Attitude of Visually Impaired Students	- Rumti Das & - Dr. Indrani Ghosh	111
24.	Vision of J.C. Kumarappa on Rural Development	- Dr T. Asokan & - V. Saranya	119
25.	Women Empowerment : The Kudumbasree Mission in Kerala	- Arun S Kaimalil	125
26.	Precipitating the Concurrence of 'Pragmatic Love' in O. Henry's Trimmed Lamp, The Pendulum and Between Rounds	- Dr. Siva Nagaiah Bolleddu & - Dr. Kola Aravind Mudhiraj	132
27.	Rajaji's Formula and Partition of India	- Dr. G. Sathiya Devi	137
28.	Teaching and learning English literature in a Multilingual Classroom : A Qualitative study	- Dr. Govindaiah Godavarthi & - Ms. Divya	141
29.	A Historical Study on Religious Tourism in Nagapattinam District with Special Reference to Vailankanni Shrine Temple	- K. Satheesh Kumar & - N. Marisamy	146
30.	COVID -19 and Tribal Communities : Problems and Measures	- Dr. Kandagatla Sravan Kumar	153
31.	Political Participation of Women in India with Special Reference to Dr. Muthulakshmi Reddy - A historical Study	- Dr. R. Sathya Bhama	159

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సావిత్రిబాయి ఫూలే 'కావ్య పూలు' – సమాజ దర్శనం

– డా. ఏటూరు జ్యోతి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం.

సావిత్రిబాయి ఫూలే మరాఠీ భాషలో రాసిన కవితా సంకలనం 'కావ్యఫూలే' 1854 సం॥లో ప్రచురింపబడింది. హిందీలోకి అనువాదమైన కవితలు హిందీ నుండి తెలుగులోకి అనువాదమై 'కావ్యపూలు' గా వికసింప బడ్డాయి. తెలుగు పాఠకులు చేసుకున్న అదృష్టం ఇది. వారి కవితలను తెలుగు భాషలో చదువుకునే అవకాశం కలిగింది. 'కావ్యపూలు' కవితా సంకలనం ద్వారా సావిత్రి బాయి గారి గురించి ఆసక్తికరమైన అంశాలను చర్చించు కుని తెలుసుకునే వీలు కలిగింది.

1854 సం॥లో మరాఠీ భాషలో 'కావ్యఫూలే' సంకలనంగా పూనేలోని షీలాప్రెస్ ప్రచురించింది. ఆ తరువాత దీనిని మహారాష్ట్ర స్టేట్ కౌన్సిల్ సాహిత్య సాంస్కృతిక శాఖ సెక్రటరీ డా॥ యం. బి. మాలి సంపాద కత్వంలో 2011 సం॥ సావిత్రిబాయి ఫూలే సమగ్ర వాఙ్మయంలో భాగంగా ఈ సంకలనం ప్రచురిత మయ్యింది. ఇదే సంకలనం 2011 సం॥ సావిత్రిబాయి ఫూలే సమగ్ర వాఙ్మయంలో భాగంగా అనితాభారతి సంపాదకత్వంలో పారుఖ్‌షా మరియు శేఖర్ పవార్ అనువాదం చేయగా 'సావిత్రి బాయికీ కవితా యే'' పేరుతో హిందిలో వెలువడింది. ఈ కవితలను హిందీ నుండి తెలుగులోకి డా॥ వి. కృష్ణగారు అనువాదం చేశారు. సావిత్రిబాయి కవితలను తెలుగులోకానికి అందించిన ఘనత ఆచార్య వి. కృష్ణగారిది. ఈ కవితా సంకలనంలో మొత్తం 38 కవితలు ఉన్నాయి. ముందుగా మొదటి కవితలో తన ఆత్మకథనాన్ని వినిపించారు. తన జన్మించిన జన్మస్థలానికి, జన్మభూమికి, తన గ్రామానికి, హృదయం నిండా కృతజ్ఞతలను సమరించారు. తను జన్మించిన స్థలం వైభవాన్ని, కీర్తి వృత్తాంతాలను, గొప్పతనాన్ని వినిపించారు. 'నయా' గ్రామంలో జన్మించినట్లుగా చెప్తూ, గ్రామంలో కోతులు, నక్కలు మకాం చేసేవి అని అంటారు. గ్రామాన్ని మొదటి 'రథ్' వంశీయులు, ఆ తర్వాత ఛత్రపతి శివాజీ మహారాజు 'కుర్మీ' మరాఠాల రాజ్యం స్థాపించారు. లోక కళ్యాణం కోసం స్వరాజ్యాన్ని నెలకొల్పారు ఛత్రపతి శివాజీ మహారాజు. నయా గ్రామం పట్టణ ప్రజలు సుఖ సంతోషా లతో ఉన్నారు. ప్రజల ఆనందం కోసం అహర్నిశలు పరితపించి పాలన సాగించారు 'పాటిల్' ప్రజలు. అలాంటి 'పాటిల్' కుటుంబంలో జన్మించారు సావిత్రి బాయి ఫూలే. తన జన్మభూమికి వినమ్రంగా, గౌరవంగా వందనం తెలుపుతున్నారు. నా గ్రామంలోని ప్రజలంతా కష్టజీవులు ఎన్నో జాతుల సమాహారం. వారి సుఖ, సంతోషాలు, పాడిపంటలతో సమృద్ధిగా విలసిల్లుతుంది. నయాగ్రామం. తోటల్లో, బావులు, ఫలాలు, పుష్పాలచెట్లు, పక్షుల సుమధుర ధ్వనులు పువ్వుల పుప్పొడుల కోసం వచ్చిన రంగురంగుల సీతాకోకచిలుకలు. ప్రకృతి అంతా సందడి చేస్తున్నాయి. పువ్వులు పూసి, పూల వర్షం నా జన్మభూమినిండా కురవాలని ఆకాంక్షించారు సావిత్రి భాయి. 'మా అమ్మ' కవితలో తనతల్లి గురించి చెప్తూ తన తల్లి శ్రమజీవి, ప్రేమానురాగాల గని, దయార్ద్ర హృదయి. తన తల్లిని పురివిప్పిన నెమలితో పోలుస్తుంది. తన తల్లిముందు సముద్రం అనంతమైన ఆకాశం తలదించుకుంటుందని, తనతల్లి విద్యాశక్తి స్వరూపిణి అని తనతల్లిని తన గుండెలో దాచుకున్నాను అని అంటుంది. ఆ తర్వాత 'జ్యోతిభాకు వందనాలు తెలుపు తుంది.

దీనులు, శూద్రులకు, అతిశూద్రులకు వెలుగులు నింపాలని, జ్ఞానంతో మనస్సులను నింపాలి అని కోరుతుంది మా జీవితాలకు ముక్తి మీ జ్ఞానంతోనే లభిస్తుంది. అందుకే మీ జ్ఞానామృతంతో మమ్మల్ని ఎల్లపుడు మేల్కొలుపుతూ ఉండమని ఆకాంక్షిస్తుంది.

పిల్లలకోసం సందేశం అందిస్తారు. సావిత్రిబాయి ఫూలే. ఈ రోజు చేసే పనిని వెంటనే చేయాలి. మధ్యాహ్నం చేసే పనిని ఇపుడే చేసేయ్యాలి. నిమిషం తర్వాత చేసే పనిని ఈ నిమిషమే చేసేయాలి అని హెచ్చరిస్తూ, మృత్యువు ఎప్పటికీ అడగదు కారణం అంటారు.

భగవంతున్ని కోరికలు కోరుతారు. కుంకుమపెట్టి, దీపం పెట్టి, భగవంతున్ని పూజించి కోరికలు కోరితే తీరవు. వివేకంతో జీవితాన్ని సుసంపన్నం చేసుకోవాలి. తప్ప దేవుడు కోరికలు తీర్చడు అని అంటారు.

మాట్లాడే బొమ్మగురించి 'సోనులీ' గురించి చెప్పారు. నా మాట్లాడే బొమ్మ పేరు 'సోనులీ' సోనులి ఎప్పుడు ఒక కోరిక కోరుతుంది. పెద్దమ్మ నాతో ఆడు నన్నుపైకెగ రేసి మళ్ళీ పట్టుకో' అంటుంది. అప్పుడు సోనులీ నీ హృదయానికి హత్తుకుని ముద్దుగా 'ఇలాంటి ప్రమాదకరమైన ఆటమనకొద్దు కాలం ఎల్లపుడు మనతో ఉండదు' అని చెప్తుంది.

జీవితంలో నిజమైన యోగులు అంటే ఎవరైతే ఆచరణలో చెప్పింది చేస్తారో ఆ స్త్రీ, పురుషులే నిజమైన యోగులు అంటారు. కవి, కవిత్వం గురించి చెప్తూ కవి కల్పనలతో కవిత్వాన్ని రచిస్తాడు. సుఖదు:ఖాల గురించి మాట్లాడుతాడు, స్వర్గం, నరకం గురించి, కవిత్వీకరిస్తాడు. ఏడుస్తాడు, ఏడ్పిస్తాడు, ఆడుతాడు, పాడుతాడు, దేవతలను కాకపడుతాడు. కాల్పనిక అప్సరసలను కళ్ళ ముందు నిలబెడుతాడు. కాని ఆ అప్సరసలెపుడు ఆకవిని ప్రేమించరు అంటారు.

సమాజంలో కష్టపడనివాళ్ళను బద్ధకంతో ఆలోచనలు లేకుండా, ఆచరణలేకుండా వృధాగా సమయాన్ని గడిపేవారు ఇలాంటి వ్యక్తులను ఇలా ఆలోచింపజేస్తారు. ఏ పనులు చేయని వాళ్ళను ''వారిని మనుషులని ఎలా అనను'' అనే శీర్షికతో చక్కని కవితలను అందించారు. జ్ఞానం తెలివి ఉన్నప్పటికి, చదువు, విద్యలేకుండా విద్యావంతులు అవ్వాలనే ఆలోచన లేని వారిని మనుషులను ఎలా అనాలి అని ఆవేదన చెందుతారు. ఏపనులు చేయకుండా చేతులు ముడుచుకుని కూర్చునేవారిని, పిల్లలను పోషించడానికి ఎలాంటి ప్రయత్నం చేయని వారిని, ఎవరికి సహాయం చేయని వారిని, ఎవరిని పట్టించుకోని వారిని మనుషులని ఎలా అనాలి? అని ప్రశ్నిస్తుంది. భార్య కష్టంపై ఆధారపడే భర్తలను, మంచి మాటలను వినని మూఢులను, ఇతరులకు సహాయం చేయని వారు, సేవ, త్యాగం, దయ, మమతలను దరిచేరనీయని వారిని, ఎలాంటి సద్గుణాలు అలవరుచు కోనివారిని, ఎలా మనుషులని అనాలి అంటుంది.

బానిసత్వం గురించి బాధపడని వారు, అభివృద్ధి సంకల్పం లేనివారు, మానవత్వాన్ని అణగద్రొక్కేవారిని, మనుషులని ఎలా అంటాం అని నిలదీస్తారు. అజ్ఞానం, అలసత్వాన్ని జీవితం నుంచి వెళ్ళగొట్టి విద్య నేర్చు కోవడానికి సమాయత్తం కావాలని అందరికి పిలుపు నిస్తుంది.

విద్యకోసం సమాజంలోని ప్రజలు అందర్ని చైతన్యం చేయాలని బలంగా ఆకాంక్షిస్తుంది. శూద్రసోదరులారా మేల్కొండి, సంప్రదాయ బానిసత్వాన్ని రూపుమాపడానికి విద్య నేర్చుకుని చైతన్యవంతం కావాలని కోరుతుంది. విద్యతో జ్ఞానాన్ని పెంచుకుని, నీతి ధర్మాలను నేర్చుకోవాలి. విద్య, జ్ఞానంతో శూద్రులమనే కళంకంను తొలగించు కోవాలని ప్రతిజ్ఞ చేయాలి. మన కీర్తి ప్రతిష్టల గురించి చర్చలు జరగాలి, బాధలు తొలిగిపోవాలి, భట్టులు, బ్రాహ్మణులు మన అభివృద్ధికి ఆటంకం కారాదు. సాంప్రదాయ సంకెళ్ళను త్రెంచుదాం చదువు నేర్చుకోవ డానికి సంకల్పంతో చైతన్యవంతుల మవడానికి ప్రకటన చేయాలని ఆశిస్తుంది. అన్ని ఆస్తులలో కన్న గొప్ప ఆస్తి విద్యయే అని, పిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ళ వరకు సమయం వృధా చేయవద్దు. ఏకాగ్రతతో విద్యను అభ్య సించాలి. ఎవరిదగ్గరయితే జ్ఞానకోశముంటుందో వారే ప్రజల దృష్టిలో నిజమైన జ్ఞానులు అంటారు. ఇంగ్లీష్ విద్యను అభ్యసించమని, ఆంగ్లవిద్యను అభ్యసించి కుల భేదాల గోడలను కూలగొట్టాలని, భట్‌లు, బ్రాహ్మణులు రచించిన కుతంత్రాల శాస్త్ర పురాణాలను పడగొట్టాలి

అని ఇంగ్లీష్ అభ్యసనం అవసరం గురించి చెప్పారు. ఆత్మాభిమానంతో జీవించడానికి, మనిషిని, మనిషిగా నిలబెట్టేదే విద్య. అజ్ఞానాన్ని పేదరికపు బానిసత్వాన్ని తుదముట్టించడానికి, శతాబ్దాల అసహాయ జీవితానికి అంతం పలుకడానికి విద్య అవసరం. అందుకై విద్యను అభ్యసించాలి అంటారు.

చరిత్రలో నిలిచిపోయే బలిచక్రవర్తి, ఛత్రపతి శివాజీ లను నిండు మనసుతో కొలవమంటుంది. మహారాణి ఛత్రపతి తారాబాయి గొప్ప యోధురాలు. యుద్ధ భూమిలో ప్రేరణ, రణభూమిలో రణచండికా, ఆమె చరణాలకు వందనం తెలుపుతున్నారు. ప్రకృతిపై, వ్యవసాయంపై సంపెంగ, మల్లెపువ్వులు, సన్నజాజి, గులాబీపూవు, సీతాకోకచిలుకలపై కవిత్వం రాశారు.

మట్టిరెండు రకాలు నలుపు, తెలుపు, నల్లమట్టిలో పచ్చని పొలాలు పండుతాయి. తెల్లమట్టిని కుమ్మరి మర్థించి కోమలంగా తయారుచేస్తాడు. బట్టీలో వేసి మట్టిని వేడిచేసి ఇటుకలతో ఇల్లుకడుతారు. మట్టి గొప్పదనంను పొలము, కళ్లముతో పోలుస్తారు.

వ్యవసాయం గొప్పతనాన్ని చెప్తూ భూతల్లి అన్నాన్ని ఇస్తుంది. శ్రూద్రులు పంటపండిస్తే సోమరులు, అహంకారులు, డాంభికులు, పంచభక్ష ఫలహారాలను భుజిస్తారు. కాని వ్యవసాయం చేసే రైతులు మాత్రం జ్ఞానం పొందుతారు. సుఖ, సంపదలతో తులతూగుతారని విశ్వాసం ప్రకటిస్తారు.

ఎంతో అందంగా మంచి సుగంధంతో ఉండే సన్నజాజి మొగ్గలు రోజంతా వికసించి చివరికి పాడవుతాయి. అలాగే సన్నజాజి మొగ్గలాంటిదే మనిషి జీవితం కూడా అని నిర్వచిస్తారు.

సీతాకోకచిలుకలు రంగు, రంగుల దేహంతో మనోహర మైన రూపంతో ఉంటాయి. పూలమొగ్గలు అత్యంత కోమలంగా, సుందరంగా సీతాకోక చిలుకలను ఆకర్షి స్తాయి. పూలపైవాలి సీతాకోకచిలుకలు తేనెను త్రాగు తాయి. పూల మొగ్గలు వాడిపోతాయి. సీతాకోకచిలుకలు వేరొక చోటును వెదుకుతూ పోతాయి. ఇలానే ప్రపంచపు పోకడ ఉంది. స్వార్థం, రెప్పపాటు సంబంధాలతో అనివాపోతారు.

జ్యోతిభాపూలే గారిపై, 5 కవితలు రాశారు. జ్యోతిభా గారు చిన్నతనంలోనే తల్లిని కోల్పోయారు. పాఠశాల విద్యపూర్తిచేసుకుని వ్యవసాయం పట్ల ఆసక్తితో ఉన్నాడు. ఆంగ్ల పరిజ్ఞానంను సావిత్రాబాయికి అందించారు. బాలికలు, శ్రూద్రుల పిల్లల కోసం పాఠశాలను ప్రారంభిం చారు. విదేశీ మిషనరీలు, ఫాదరీలు జ్యోతిభాను ప్రశంసించేవారు. సనాతనులు హేళన చేసేవారు. రాళ్ళు, రప్పలు విసురుతూ, పేడ చల్లేవారు సావిత్రి బాయిపై అలాంటి కష్ట సమయాల్లో కాపాడేవారు జ్యోతిభా పూలే జ్యోతిభా దాహంతో ఉన్న శూద్రులకు నీళ్ళు తాగించడం కోసం ఇంటి బావిలో నుంచి నీరు నింపుకునే సంఘటన, అతిశూద్రుల హక్కులను గురించి పాఠాలు నేర్పించాడు. జ్యోతిభా యుగ చైతన్యపు ఆవిష్కర్త.

కామాంధుల చేతిలో గర్భవతి అయిన మహిళకు, కాన్పుకోసం అన్ని సౌకర్యాలు కల్పించడం, పుట్టిన శిశు వులకు సేవచేయడంలో నిమగ్నమయ్యారు జ్యోతిభాపూలే. ఇద్దరు హంతకులు వచ్చి జ్యోతిభా కార్యకలాపాలను చూసి పశ్చాత్తాపంతో వెళ్ళిపోవడం జరిగింది.

మనుష్యులందరు సత్యం, ధర్మంతో నడుచుకోవాలి చిన్నా, పెద్ద, ఎక్కువ, తక్కువలు లేవు. అందరూ సమానులే అని బోధించాడు. ప్రజలను జాగృతం చేయడం కోసం అనేక పుస్తకాలు రాశారు కవితలు రాశారు జ్యోతిభాపూలే.

భారతదేశ స్త్రీలకు వేగుచుక్క తొలి మహిళా ఉపా ధ్యాయురాలు సావిత్రిబాయిపూలే. సమాజంలోని అసమానతలని రూపుమాపాలనీ ధృఢసంకల్పం వీరి కవితల్లో కనిపిస్తుంది. అందరికి విద్య అందించాలనే లక్ష్యం కనిపిస్తుంది. స్త్రీల ఆలోచనలకు, ఆదునికతలను అందించే గొప్ప మేధావి, ఉద్యమకారిణి, సంస్కర్తగా సావిత్రిభాయిపూలే గారు కవితాసంపుటిలో కవితలను పాఠ్యాంశాలుగా చేర్చవలసిన అవసరం ఉంది. ★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

గురజాడ వారి కన్యాశుల్కం నాటకంలోని స్త్రీ పాత్రల ఔన్నత్యం

– డా॥. పెండ్యాల లావణ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ,
ఆంధ్రా విశ్వవిద్యాలయం, విశాఖపట్టణం.

– డా॥. బూసి వెంకటస్వామి
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ,
ఆంధ్రా విశ్వవిద్యాలయం, విశాఖపట్టణం.

ఆధునిక సమాజాన్ని గురజాడ రచనలు అభ్యుదయం వైపు పయనించేలా చేశాయి. గురజాడ నాటి సమాజంలోని అసమానతలు, దురాచారాలను నిరశిస్తూ నైతిక సందేశాలను అందించారు. బాల్య వివాహాలు, కన్యాశుల్కం, వేశ్యా సమస్య నాటి సమాజాన్ని పట్టి పీడించిన సాంఘిక దురాచారాలు. ఆడపిల్లల తల్లిదండ్రులు డబ్బుకు ఆశపడి ముక్కుపచ్చలారని తమ ఆడపిల్లల్ని కాటికి కాళ్ళు చాపుకున్న తొంభైయేళ్ళ ముసలాడికి ఇచ్చి కట్టబెట్టేవారు. ఆ ముసలివాడు తాళి కట్టేలేపో లేదా కట్టిన తర్వాతో చనిపోవడం వాళ్ళు విధవలుగా మారి పుట్టింటికి తిరిగి చేరేవారు. పుట్టింటికి వచ్చిన ఆడపిల్లల్ని చేరదీసి ధైర్యం చెప్పాల్సిందిపోయి తల్లిదండ్రులే తెల్లచీర కట్టించి, గుండు గీయించి వంట గదికే ఆమెను పరిమితం చేసేవారు. విధవలు ఏ విధమైన శుభకార్యాల్లో పాల్గొనరాదు. స్వయంగా గురజాడ వారు తన అక్క పట్ల ఇంట్లో వాళ్ళు చూపే నిరాదరణ చూసి భరించలేక కన్యావుల్కం నాటకంలో విధవల దయనీయమైన స్థితులను కళ్ళకు కట్టినట్లు చూపించాడు. నాటి సమాజంలో బాల్య వివాహాలు ఒక దురాచారమైతే మరొకప్రక్క వేశ్యా సమస్య సమాజాన్ని భ్రష్ట పట్టించింది. చిన్నతనంలోనే ఆడ పిల్లలకు పెళ్ళిళ్ళు చేయడం, ముసలి మొగుడు అయువు తీసి చనిపోవడం వీళ్ళు విధవలుగా పుట్టిళ్ళు చేరడం, వీళ్ళకి యుక్తవయస్సు వచ్చే నాటి వయసులో వచ్చే సహజ కోరికలకు లోనై పక్కదారి పట్టడంతో వేశ్యా సమస్య సమాజంలో విస్తృతంగా పెరిగిపోయింది. బాల్య వివాహాలు, కన్యాశుల్కం, వేశ్యా ప్రవృత్తి మొదలగు సాంఘిక దురాచారాలను రూపుమాపే ఉద్దేశ్యంతో కన్యా శుల్కం నాటకంలో పై సమస్యల్ని ఎత్తిచూపారు.

గురజాడ అప్పారావు సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని నాటి సాంఘిక దురాచారాలను రూపుమాపాలనే సంకల్పంతో కన్యాశుల్కం నాటకాన్ని రచించారు. కన్యాశుల్కం హాస్యరస ప్రధానమైన ఏడంకాల నాటకం. ఇందలి వస్తువు కల్పితం. గురజాడ కన్యాశుల్కమే ప్రథమాంధ్ర సాంఘిక నాటకంగా పేర్కొనబడింది. సంఘ సంస్కరణ, భాషా సంస్కరణ, ఉత్తమ రూపకమ నిర్మాణం అను మూడు ప్రయోజనాల్ని ఉద్దేశించి గురజాడ కన్యాశుల్కాన్ని రచించారు. కన్యాశుల్కం సహజ సుందరమైన మాండలిక పద ప్రయోగాలకు, నిర్మలమైన హాస్యానికి, శక్తివంతమైన సంస్కరణ ప్రబోధాలకు నిలయమైంది.

ఏ నాటకానికైనా, ఇతివృత్తానికైనా ప్రాణాలు పాత్రలే. గురజాడ కన్యాశుల్కం నాటకంలోని ప్రతి పాత్రల సజీవ కళలను ఉట్టిపడేలా చేస్తాయి. ఒక్కొక్క పాత్రను ప్రత్యేకశైలిలో తీర్చిదిద్దారు. నాటకంలోని ఏ ఒక్క పాత్రను కూడా తక్కువ చేసి చూడడానికి వీలు లేకుండా పాత్రల ఔన్నత్యాన్ని తీర్చిదిద్దారు. ఒక పాత్ర మరొక పాత్రతో పోటీ పడుతుంది. కన్యాశుల్కంలోని పాత్రలు సమాజంలో అడుగడుగునా మనకు కనిపించే సజీవ పాత్రలను తలపిస్తాయి. రామప్పంతులు వంటి దగాకోరులు, స్వార్థ పరులు, గిరీశం బడాయికోరులు, మాటకారులు, అగ్ని హోత్రావధాని వంటి ధనాశపరులు, సంస్కర్తలకి కూడా బుద్ధి చెప్పగల మదురవాణి వంటి సమయోచిత ప్రజ్ఞ గల స్త్రీలు నేటి సమాజంలో అడుగడుగునా కనిపిస్తారు. ఇంతటి వైవిధ్యం, సహజత్వం గల పాత్రల పోషణవలన నాటకం సజీవంగా నిలిచింది. కన్యాశుల్కం నాటకంలో ఎవరి వృత్తికి తగ్గట్టుగా ఆయా పాత్రలకు పేర్లు పెట్టడం

గురజాడ చతురతకు నిదర్శనం. లుబ్ధావధాని, కరకట శాస్త్రి, మధురవాణి, గిరీశం,పోలిశెట్టి, వెంకటేశం, సిద్ధాంతి మొదలగు పేర్లకు తగినట్టే వాళ్ళ ప్రవర్తన ఉంటుంది. నిరంతరం మధువు, గంజాయి వంటి వాటితో కాలక్షేపం చేసే బైరాగులు నాటి సమాజంలోనే కాదు నేటి సమాజంలోకూడా మనకు కనిపిస్తూనే ఉంటారు. కవి క్రాంతదర్శి అన్న లాక్షణీకుల సూక్తికి అక్షరరూపం గురజాడ. గురజాడను మిగిలిన కవులకు అడుగుజాడగా పేర్కొన్నారు.

కన్యాశుల్కం నాటకంలోని స్త్రీల పాత్రలను పరిశీలించి నట్లయితే గురజాడ అంతర్యం ఆయా పాత్రల ద్వారా వ్యక్తపరిచారు. స్త్రీలు పడే ఇబ్బందులను ఆచార సంప్రదాయాల ముసుగులో ఏవిధంగా హింసిస్తారో వివరించారు. కన్యాశుల్కం నాటకం పేరులోనే కన్య అని పెట్టడంలో ప్రత్యేకతుంది. 'కన్య' అనగా స్త్రీ అని అర్థం. నిఘంటువు దృష్ట్యా అనేక పర్యాయ పదాలున్నాయి. అయితే ఇక్కడ గురజాడ సంప్రదాయాల ముసుగులో స్త్రీ వైవాహిక జీవిత సమస్యల్ని అవలోకించి ఆయా పాత్రలను సృష్టించి ప్రాణం పోశారు. ఈ నాటకాన్ని నిశితంగా పరిశీలిస్తే కన్యలు, విధవలు, పుణ్య స్త్రీలు, వేశ్యలు, గృహిణులు పలు హోదాల్లో అనేక వృత్తుల వారు కనిపిస్తారు. కనిపించే పాత్రలతోపాటు కనిపించని నేపథ్యపు పాత్రలు, కన్యాశుల్క దురాచారానికి బలైన, అవ్వబోయిన స్త్రీల చుట్టూ అల్లబడిన నాటకమే కన్యాశుల్కం. కన్యాశుల్కం, వరశుల్కం రెండూ సమాజానికి చేటు. కన్యాశుల్కం నాటకం సమాజంలోని చేటును ప్రస్తావిస్తూ ఆయా స్త్రీల పాత్రల ద్వారా పరికించి పాఠకుల్ని ఆలోచింపజేస్తాయి.

కన్యాశుల్కం నాటకంలోని స్త్రీల పాత్రలు :

1. వెంకమ్మ, 2. బుచ్చమ్మ, 3. సుబ్బి, 4. మధురవాణి, 5. మీనాక్షి, 6. పూటకూళ్ళమ్మ.

వెంకమ్మ :

అగ్నిహోత్రావధాని భార్య వెంకమ్మ. భర్తచాటు భార్య. భర్త మాట జవదాటని మహాసాధ్వి. వీరికి ముగ్గురు సంతానం. పెద్దమ్మాయి బుచ్చమ్మ రెండవవాడు వెంకటేశం మూడవది అమ్మాయి సుబ్బి. డబ్బు మీద ఆశతో అగ్నిహోత్రావధాని పెద్ద కూతురు బుచ్చమ్మను రూ. 1500/-ల కన్యాశుల్కం తీసుకుని శతవృద్ధుడికిచ్చి పెళ్ళి చేస్తాడు. సదస్యం నాడే శతవృద్ధుడు కాలం చేయడంతో బుచ్చమ్మ విధవరాలిగా పుట్టిల్లు చేరుతుంది. వెంకమ్మ బుచ్చమ్మను విధవరాలిగా చూస్తున్నంతసేపు తాము ఎంత పెద్ద తప్పు చేశామో అని బాధపడుతూనే ఉండేది. ఆ బాధ తీరక ముందే అగ్నిహోత్రావధాన్లు రెండో కూతురు ముక్కుపచ్చలారని సుబ్బిని లబ్ధావధాన్లు అనే 70 ఏళ్ల మునలాడికిచ్చి పెళ్ళి చేస్తానని బేరం మాట్లాడుకుని వస్తాడు. ఆ విషయం తెలిసి ఇంట్లో పెద్దమ్మాయి పరిస్థితి తెలిసికూడా ఇప్పుడు తెలిసి తెలిసి మరొక కూతురి గొంతుకోయడానికి సిద్ధపడిన భర్తను నిలదీస్తుంది. వెంకమ్మ సనాతన ధర్మపరాయణురాలే అయినా లోకం తీరును తనకు పరిచయమున్న పరిధిలోనే అవగాహన చేసుకుని నిర్ణయం తీసుకోగల ధీరురాలిగా కనిపిస్తుంది.

అగ్నిహోత్రావధాని పద్దెనిమిది వందలకి 70 ఏళ్ళు దాటిన లుబ్ధావధానులికిచ్చి వివాహం చేయడానికి నిశ్చయించి పైకం పుచ్చుకుంటాడు. విషయం తెలిసి వెంకమ్మ "భర్తని నాతో చెప్పకుండానేనా" అని నిల దీస్తుంది. ఆవెు మాటలకు అగ్నిహోత్రావధాని అగ్రిహోత్రుడై "ఆడముండల్తోనా ఆలోచన ఈ సంబంధం చేసి తీరతాను తాంబూలాలు ఇచ్చేశాను తనుకు చావండి అని వెళ్ళిపోతాడు. ఆనాటి గృహకార్యాలలో స్త్రీలకు సంప్రదించే వారు కాదనే విషయాన్ని నాటకకర్త ఈ సంభాషణలో వ్యక్తం చేశారు.

వెంకమ్మ తన అన్న అయిన కరకశాస్త్రితో "అన్నయ్యా! ఈ సంబంధం చేస్తే నేను ఏ నుయ్యో గొయ్యో చూసు కుంటాను. పెద్దదాన్ని గుండెలమీద కుంపటిలా భరిస్తున్నాము. ఇప్పుడు రెండోదాన్ని కూడా భరించే శక్తి

నాకు లేదు. నేను బతికి బాగుండాలంటే ఈ సంబంధం తప్పించు అని బతిమాలుకుంది. కన్యాశుల్కం దురాచారానికి ఒక కూతురు బలైపోయింది. రెండో కూతురు కూడా ఈ కన్యాశుల్క దురాచారానికి బలైపోకూడదని తపన పడింది. లుబ్ధావధాని గిరిశానికి బంధువని తెలిసి వెంకమ్మ ఈ పెళ్ళి గండం నుండి బయట పడేయమని గిరీశం కాళ్ళు పట్టుకుంటుంది. ఈ పెళ్ళి తప్పిస్తే తన చర్మం ఒలిచి చెప్పులుకుట్టిస్తానని పలకడంలో ఆమె యొక్క త్యాగం కనిపిస్తుంది.

వెంకమ్మ సుపుత్రుడికి ఆంగ్ల విద్యాబుద్ధులు నేర్పించాలని తాపత్రయపడుతుంది. అగ్నిహోత్రావధాని అందుకు ఒప్పుకోడు. ఏవో కారణాలు చెప్పి దాట వేసేవాడు. అయినా వదిలిపెట్టకుండా వెంకమ్మమీ లాగేవాడు. జంఘులు ఒడుక్కుంటూ బతకాలని వుందా ఏమిటి? మీకంత శ్రమ అనుకుంటే మావాళ్ళు నాకు పసుపు కుంకాల కింద ఇచ్చిన భూమి అమ్మేసి కుర్రాడికి చదువు చెప్పిస్తానని నిక్కచ్చిగా చెప్పేస్తుంది. వెంకమ్మ మాటలకు భర్త చేసేదేమీ లేక ఇంగ్లీషు చదువకు ఒప్పుకుంటాడు. తమ పిల్లలు ఇంగ్లీషు చదువులు చదవి కలెక్టరో, పోలీసు ఆఫీసరో అయిపోవాలనే కోరికలు అనాటి తల్లుల్లో అంతర్గతంగా ఎంత బలంగా ఉండేవో వెంకమ్మ పాత్ర ద్వార్వా వ్యక్తపరిచారు గురజాడ.

భర్త తీసిపారేసినా నిస్సహాయురాలైన, కార్యసాధనకు కాళ్ళు పట్టుకోవడానికికూడా వెనుతీయని తల్లి మనస్సు వెంకమ్మది. బిడ్డల మంచి కోరే తల్లిగా, భర్తచాటు భార్యగా, తప్పులు చేసే భర్తను ఎదిరించే ధైర్యశాలిగా గురజాడ వెంకమ్మ పాత్రను తీర్చిదిద్దారు.

బుచ్చెమ్మ :

నాటకంలో బుచ్చమ్మ పాత్ర ప్రాధాన్యతను సంతరించుకుంది. కాళ్ళ పారాణి ఆరకముందే విధవరాలుగా తండ్రి పంచన చేరుతుంది. ఆమెకు తెల్లచీర కట్టించి వంటగదికి మాత్రమే పరిమితం చేశారు. విధవరాలుగా బుచ్చమ్మ అనేక అవమానాలను ఎదుర్కొనేది. నాటి సమాజంలో విధవల యొక్క పరిస్థితి ఎలా ఉండేదో బుచ్చమ్మ పాత్ర ద్వారా గురజాడ చూపించారు. నాటి సమాజంలో విధవల్ని శుభకార్యాలకి ఆహ్వానించరు సరికదా వాళ్ళు పొరపాటున ఎవరికైనా ఎదురుగా వస్తే తిట్టిపోస్తారు. ఎన్నో అవమానాలు భరించి బతుకును భారంగా జీవిస్తుండేది. తనకు బలి తీసుకున్న కన్యాశుల్కమే ఇప్పుడు తన చెల్లెల్ని కూడా బలి తీసుకోబోతుందని తెలిసి తల్లడిల్లిపోయింది. పెళ్ళి తప్పించమని గిరీశాన్ని ప్రాధేయపడింది. ఆమె అదునుగా తీసుకుని గిరీశం బుచ్చమ్మని మాయమాటలతో మోసం చేయాలని చూస్తాడు. బుచ్చమ్మ ఎప్పటికప్పుడు లౌక్యం ప్రదర్శించి గిరీశం ఎత్తుగడల నుండి తప్పించుకుంటూ ఉండేది.

గిరీశం బుచ్చమ్మని విధవలు మళ్ళీ పెళ్ళి చేసుకోవచ్చని అది తప్పు కాదని నిన్ను నేనే పెళ్ళి చేసుకుంటానంటాడు. గిరీశం మాటలకు బుచ్చమ్మ మీరు పెళ్ళి చేసుకుంటానన్నారు బాగానే వుందగానీ మా వాళ్ళు ఒప్పుకోరు. ఈ విషయం మా పెద్దవాళ్ళకి తెలిస్తే నన్ను బతకనివ్వరంటుంది. బుచ్చమ్మ మాటలకు గిరీశం తడుముకోకుండా అయితే లేచిపోదాం అంటాడు. లేచిపోయి మావాళ్ళందరికి విచారం కలుగజేయడం కంటే నేను బాధపడుతూనైనా ఇక్కడే వుంటాను అదే మంచి దంటుంది. గిరీశం సుబ్బిపెళ్ళి తప్పించడానికి, ఇదొక్కటే మార్గమంటాడు. బుచ్చమ్మ ఆలోచనలో పడుతుంది. బుచ్చమ్మ సుబ్బిని లుబ్ధావధాని నుండి తప్పించడానికి గిరీశంతో లేచిపోయి వస్తుంది. సుబ్బి విషయంలో తనని తాను త్యాగం చేసుకున్న త్యాగశీలి.

భోజనల సమయంలో కన్యాశుల్కం గురించి గిరీశం చెప్పేటప్పుడు అగ్నిహోత్రావధానితో బుచ్చమ్మ ''నాన్నా! తమ్ముడికి పెళ్ళి చెయ్యాలంటే నా సొమ్ము పెట్టి పెళ్ళి చెయ్యండి అంతేగాని దానికొంప ముంచి లుబ్ధావధాని కివ్వద్దు'' అంటుంది. అలా చెప్పిందన్న కోపంతో అగ్నిహోత్రావధాని పెరుగన్నం విస్తరి తీసుకెళ్ళి బుచ్చమ్మ నెత్తిమీద వేస్తాడు. ఆనాటి సమాజంలో వితంతువులకు

స్వేచ్ఛ లేదు. వాళ్ళు నలుగురిలోకి రాకూడదు. మాట్లాడ కూడదు. విధవలు ఏ విధమైన సలహాలు ఇవ్వకూడదు. ఇవ్వాలని ప్రయత్నిస్తే విధవ ముండవి నీకేం తెలుసు అని తిట్టిపోసేవారు. సుబ్బి పెళ్ళి ప్రస్తావన ఎప్పుడు వచ్చినా బుచ్చమ్మకి ఎన్నో అవమానాలు ఎదురైనా దిగమింగుకుంది. బుచ్చమ్మకి చదువు లేకపోయినా సమయస్ఫూర్తిగా ఆలోచించే నేర్పరితనం ఉంది. బుచ్చమ్మ అమాయకత్వంలో చిత్రమైన ఆలోచన లున్నాయి. ఆమె ఆలోచనలు తెలివైన వాళ్ళకు వచ్చే సందేహాల్లా ఉంటాయి. బుచ్చమ్మ పాత్ర చిత్రణలో గురజాడ నేర్పు అద్భుతం.

పెళ్ళి సమయం దగ్గర పడుతుండడం ఎలాగైనా పెళ్ళి తప్పించడానికి గిరీశంతో బుచ్చమ్మ లేచిపోయి వచ్చేస్తుది. బుచ్చమ్మ గిరీశం మాయమాటలకు ఒకరకంగా లోనైతే మరో కోణంలో చెల్లిలి బాగుకోసం తాపత్రయపడి బయటకి వచ్చేస్తుంది. అలా రావడం వలన చెల్లెలి పెళ్ళి ఆగిపోతుందని భావించిన అమాయకపు స్త్రీమూర్తి బుచ్చమ్మ.

బుచ్చమ్మను గిరీశం మాయలో పడనీయకుండా సౌజన్యరావు పంతులు, మధురవాణి కాపాడి ఆశ్రమానికి పంపిస్తారు. ఈ నాటకంలో బుచ్చమ్మ పాత్ర గురజాడ నేర్పరితనాన్ని ప్రదర్శిస్తుంది. బుచ్చమ్మ అమాయకపు మాట్లో పేలతనం, సమయానికి తగినట్టుగా ధైర్యంగా వ్యవహరించడం బుచ్చమ్మకే సొంతం.

మీనాక్షి :

మీనాక్షి లుబ్ధావధాని కూతురు. లుబ్ధావధాని డబ్బుకు ఆశపడి పది సంవత్సరాలు కూడా నిండని మీనాక్షిని కాటికికాళ్ళు చాపుకున్న ముసలాడికిచ్చి పెళ్ళి చేస్తాడు. పెళ్ళి అయిన వెంటనే మీనాక్షి భర్త చనిపోవడం అస్థి అంతా మూట కట్టుకుని వచ్చి తండ్రి పంచన చేరుతుంది. లుబ్ధావధాని మీనాక్షిని ఏదో ఒక వంకతో ఆమెను తిడుతూనే ఉండేవాడు. తండ్రి తిట్లకి, ఛీదరింపులకి మీనాక్షి అలవాటుపడిపోయింది. మీనాక్షి యుక్త వయస్సుకు రాగానే వయస్సు రీత్యా వచ్చే కామకోరికలు అదుపు చేయలేక ఆమెను ప్రక్కదారి పట్టించాయి. ఆమె పక్కదారి పట్టడానికి అనేక కారణాలు ఉన్నాయి. మంచిచెడు చెప్పే తల్లి లేకపోవం, తండ్రి ఉన్నా ఆమె బాగోగులు పట్టించుకోకపోవడంతో మీనాక్షి పక్కదాని పట్టింది.

లుబ్ధావధాని మీనాక్షి మనసును అర్థం చేసుకోకుండా ఆమెను ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతుంటాడు. తండ్రి ముక్కుపచ్చలారని నిండా ఐదు ఏళ్ళు కూడా నిండని సుబ్బిని పెళ్ళి చేసుకుంటున్నాడని తెలిసి మీనాక్షి నిందిస్తుంది. ఈ వయసులో అంత చిన్న పిల్లతో నీకు పెళ్ళి అవసరమా? అని ప్రశ్నిస్తుంది. దానికి లుబ్ధావధాని వెధవముండవి నీకేం తెలుసు నీలాగా అడ్డదార్లు తొక్కడం నాకు తెలియదని మాటలతో మీనాక్షిని హింసించేవాడు. కాటికి కాళ్ళు చాపుకున్న లుబ్ధావధాని తన సుఖం కోసం మాత్రమే తాపత్రయపడుతున్నాడు. ఇంట్లో ఉన్న కూతురు బాధను అర్థం చేసుకోకుండా ప్రవర్తిస్తుంటాడు. లుబ్ధావధాని మీనాక్షికి మళ్ళీ పెళ్ళి చేసి ఉంటే ఆమె ప్రక్కదాని పట్టిం ఉండేది కాదు కదా! అని మీనాక్షి పాత్ర ద్వారా వితంతువులకు మళ్ళీ పెళ్ళి చేయడం వలన వేశ్యా వ్యవస్థన సమూలంగా నాశనం చేయవచ్చునని పేర్కొన్నారు.

ఆడపిల్ల తరపు నుండి అగ్నిహోత్రావధానులు పిల్లనివ్వనని వ్రాసిన ఉత్తరం చదివి విడ్డూరం కాకపోతే అగ్నిహోత్రావధానులు తగిన శాస్తి చేశాడు. ఈ వయసులో పెళ్ళెందుకు నీకని తండ్రిని నిందిస్తుంది. మీనాక్షి మంచితనం తెలిసి కరకశాస్త్రి తన నాటకాన్ని అంతా వివరించాడు. మీనాక్షి సంతోషించి ఈ నాటకంలో తన వంతు సహకారాన్ని అందిస్తానని తన విశాల మనస్సును చాటుకుంది.

స్త్రీకి ఉండే సహజ లక్షణాలను మీనాక్షి పాత్ర ద్వారా గురజాడ తెలియజేశారు. త్యాగబుద్ధి, బుద్ధికుశలత, ఈర్ష్యా అసూయలకు లోనుకాకుండా తన లాగా ఇంకో

ఆడపిల్ల జీవితం నాశనం కాకూడదని ప్రయత్నించింది. తండ్రి చేసే తప్పులను ప్రతిక్షనం నిలదీస్తూ వచ్చింది. మీనాక్షి చనువు, తెగింపు చూసిన తండ్రి నువ్వు, నీ సవితితల్లి నన్ను చంపేసి రాజమహేంద్రవరం పారిపోయి వెధవపెళ్ళి చేసుకుంటారు అని అనుమానిస్తాడు. ఎక్కడ తమ వద్దిక నుండి తప్పుకుని రెండో పెళ్ళి చేసుకోవడానికి రాజమహేంద్రవరం పారిపోతారో విధవలని నాటి పురుషులు మనసులోని భయాన్ని గురజాడ వీరి పాత్ర ద్వారా బహిర్గతం చేశారు.

మీనాక్షి భాగవతం చదువు నేర్పిన జ్ఞానం కలిగిన యువతి. తనతో సరసమాడుతున్న రామప్ప పంతులుతో ఈ సరసం సరికాదని నిక్కచ్చిగా చెప్పేస్తుంది. మీనాక్షి నేను విధవ ముండని! మీరు సరసులు మనకంటే మరి పవిత్రమైన వాళ్ళు ఎవరుంటారంటుంది. ఆ మాటలకు మనమిద్దరం పెళ్ళాడితే మరి అపవిత్రత ఎక్కడుంటుంది అన్న రామప్ప పంతులతో నిజంగా! నన్ను పెళ్ళి చేసుకుంటారా అని మీనాక్షి ఆశ పడుతుంది. మధురవాణి ప్రస్తావన వచ్చినప్పుడు మీనాక్షి చేసిన ఉపన్యాసం ఆమె లోకజ్ఞానానికి ముచ్చు తునక.

రామప్ప పంతులు కోసం మీనాక్షి తన ఆస్థిని అంతా వదులుకొని కట్టుబట్టలతో మధురవాణి ఇంటికి వచ్చేస్తుంది. అయితే మీనాక్షి ప్రవర్తనను రామప్పంతులు అనుమానిస్తాడు. మధురవాణి రామప్పంతులుతో మీరు కంటపడ్డ తర్వాత ఏ ఆడదాని ప్రవర్తన తిన్నగా ఉంటుంది ఆమె మాటలు నిజమే. తప్పంతా స్త్రీలదే అనటవద్దని కొందరు పురుషుల ప్రవర్తనల వలన కూడా స్త్రీలు చెడిపోతారని మధురవాణి నిక్కచ్చిగా చెప్పింది. మీనాక్షిని రామప్పంతులు పెళ్ళాడి వస్తేకాని తలుపు తీయనని తన నేస్తం పెళ్ళికి తాను పెద్దగా వ్యవహరించిన మధురవాణి వంటి మిత్రురాలిని సంపాదించుకున్న పాత్ర మీనాక్షిది. మీనాక్షి పాత్ర ద్వారా విధవల జీవితాన్ని హేళన చేయడం కంటే దానికో పరిష్కార మార్గం చూపాలని రామప్పంతులు మీనాక్షి పెళ్ళి ద్వారా చూపించారు.

పూటకూళ్ళమ్మ :

నాటి సమాజంలో కన్యాశుల్కం దురాచారం ఎంత భయంకరంగా ఉండేదో దానివల్ల ఆడపిల్లల జీవితాలు ఏ విధంగా నాశనమైపోయయో తెలియజేసే పాత్ర పూటకూళ్ళమ్మ పాత్ర. నాటకంలో పూటకూళ్ళమ్మ పాత్రకు పేరు ఎక్కడ రచయిత సూచించలేదు. వృత్తి రీత్యా ఏ పేరుతో పిలువబడిందో ఆ పేరుతోనే నాటకాంతం వరకు రచయిత కొనసాగించాడు. డబ్బుకు ఆశపడి పూట కూళ్ళమ్మ తల్లిదండ్రులు రోగిష్ఠ ముసలివాడికిచ్చి పెళ్ళి చేయడానికి నిశ్చయించారు. తాళి కటిస్తే సమయంలోనో, కట్టిన తర్వాతో పెళ్ళి పీటల మీదనే పెళ్ళికొడుకు మరణించాడు. అప్పుడు పెళ్ళి అయినట్టా, కానట్టా అనే మీమాంస కలిగింది. కొందరు తాళికట్టారన్నారు. మరి కొందరు కట్టలేదన్నారు. పూటకూళ్ళమ్మ తండ్రి ఆస్థికోసం పెళ్ళికొడుకు వారసుల మీద దావా వేశాడు. పురోహితుడు మగపెళ్ళి వాళ్ళ దగ్గర లంచం తీసుకుని తాళి కట్టలేదని సాక్ష్యమిచ్చాడు. దానితో కేసు కొట్టేశారు. ఇటు ఆస్థి లేదు అటు పెళ్ళి చేయాలన్న ప్రస్తావన రాకపోవడంతో బతుకు దెరువు కోసం అందరికి అన్నం పెట్టే పూటకూళ్ళమ్మగా మారిపోయింది. చిన్నతనంలోనే వైధవ్యం కలగడంతో ఆమె కూడా మీనాక్షి లాగే ప్రక్కదాని పడుతుండి. ఆమె బలహీనతల్ని అసరాగా తీసుకుని గిరీశం ఆమెతో సరసాలు ఆడుతుంటాడు. ఆమె గిరీశం చెప్పే కల్లబొల్లి మాటల్ని నమ్మి అదే ప్రేమగా భావించి అతని దగ్గర డబ్బులు తీసుకోకుండా మూడు పూటల భోజనం పెడుతుంది. గిరీశానికి అవసరమైనప్పుడు డబ్బు సహాయం కూడా చేస్తుండేది. ఒంటరిగా ఉండే ఆడవాళ్ళు ఏ విధంగా మోసపోతున్నారో పూటకూళ్ళమ్మ పాత్ర ద్వారా గురజాడ వివరించాడు. గిరీశం చేసే మోనం గ్రహించి పూటకూళ్ళమ్మ చీపురుతో దేహశుద్ధిఇ చేస్తుంది. కన్యాశుల్కం దురాచారం వలన స్త్రీలు ఎన్ని రకాల మోసాలకు గురయ్యారో పూటకూళ్ళమ్మ పాత్ర ద్వారా గురజాడ తెలియజేశారు.

సుబ్బి :

రంగస్థలంపైకి రాని నాయిక సుబ్బి. ముక్కుపచ్చలారని పసి గుడ్డు సుబ్బి. అగ్నిహోత్రావధాని. మూడవ సంతానం. సుబ్బి పాత్ర అమాయకపు పాత్ర. తన చుట్టూ ఏమి జరుగుతుందో తెలియని పసిబాల. నిండా ఐదేళ్ళు కూడా నిండని పసిపిల్ల. తన గురించి తల్లి, అక్క, మామ ఎందుకు బాధపడుతున్నారో తెలియని అమాయకపు పాత్ర సుబ్బిది. నాటకంలో సుబ్బి పాత్ర వస్తుందేకాని వ్యక్తిగా చూపలేదు. దానికి ప్రధాన కారణం ప్రేక్షకుడిలో భావుకత కలగనివ్వకుండా చేయడానికి చేసిన ప్రయత్నంలా కనిపిస్తుంది. కన్నీళ్ళు, వెక్కిళ్ళు కనిపించ నీయకుండా చేయలనేది నాటకకర్త ఉద్దేశ్యం.

మధురవాణి తల్లి :

కన్యాశుల్కం నాటకంలో మధురవాణి తల్లి వంటి వేశ్యా తల్లి భూతద్దంపెట్టి వెతికినా లోకంలో ఎక్కడా కనిపించదు. మధురవాణి తల్లి పాత్ర నాటకంలో ఎక్కడా కనిపించదు కాని ఆమె గురించి అనేకసార్లు ప్రస్తావించ బడింది. మధురవాణి లాంటి వేశ్య ఎక్కడైనా ఉండ వచ్చేమోగాని ఆమె తల్లి వంటి పాత్ర గురజాడ వారి కల్పనలో మాత్రమే రూపుదిద్దుకుంటుంది.

కరకటశాస్త్రి తన మేనకోడలి పెళ్ళి తప్పించేందుకు నాటకం ఆడే సందర్భంలో మధురవాణి చేస్తున్న సహాయ సహకారాలకి ఆమెను దేవతాస్త్రీ అని పొగుడుతాడు. శాస్త్రి పొగడ్తలకు మధురవాణి మా తల్లి ధర్మబుద్ధులు చెప్పి పెంచిందండి అవి ఇప్పటికీ నా చెవిలో గూడుకట్టు కున్నాయని చెపుతుంది. ఆమె మాటలను తూ.చ. తప్పకుండా పాటిస్తున్నాను. లేకపోతే మీవంటి విద్వాంసుల పొగడ్తలకి మైమరిపోయి ఊళ్ళో ఉన్న మిగతా వేశ్యల్లాగా తయారయ్యేదాన్నటుంది. అంటే ఇక్కడ ఒక నీచమైన వృత్తిలో ఉంటూ కూడా అందులోనే నీతికి, మంచితనానికి, తల్లి బుద్ధులకు కట్టుబడిన మధురవాణిని చూస్తాడు. మధురవాణి వేశ్యా వృత్తిలో ఉండి కూడా నీతి తప్పకుండా ధర్మబద్ధంగా నడుచు కోవడానికి ఆమె తల్లే కారణమని చెప్పవచ్చు.

మధురవాణి :

గురజాడ అద్భుత అపురూప సృష్టి మధురవాణి పాత్ర. నాటకం ప్రారంభంలో సామాన్యమైన వేశ్యగా కనిపించినా నాటకం ముగిసేసరికి మహామనీషిగా కనిపిస్తుంది. ఇది గురజాడ వారి ఇంద్రజాలం. మధురవాణి వేశ్యా కులంలో పుట్టిన ఆణిముత్యం. ఉన్నత వ్యక్తిత్వం, అభ్యుదయ భావాలు కలిగిన స్త్రీమూర్తి. వ్యక్తిత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని, పట్టుదలను ఎటువంటి క్లిష్ట పరిస్థితులలలోనూ కోల్పోని గుండె నిబ్బరం కలిగిన స్త్రీ. విమర్శనా జ్ఞానం, విశ్లేషణ కలది. ఎదుటివాళ్ళ మంచిని కోరే మనసున్న మనిషి.

మధురవాణి వేశ్య అయినప్పటికీ నీతిగా ప్రవర్తిస్తుంది. గిరీశం దగ్గర ఉంపుడుగత్తెగా ఉన్నప్పుడు రామప్పంతులు మధురవాణి బుగ్గ గిల్లినప్పుడు మొగవాడికైనా ఆడదానికైనా నీతి ఉండాలి. తాకవద్దంటే చెవిన పెట్టరు గదా అని మందలించడంలోనే ఆమె ధర్మబుద్ధి అర్థ మౌతుంది. ఇతర వేశ్యలు ధనం గుంజాలని చూస్తుంటే మధురవాణి తనని ఉంచుకున్నవాడు బాగుపడాలని కోరుకుంటుంది. కన్యా వేషంలో ఉన్న శిష్యుణ్ణి లుబ్ధావధా నికి కట్టబెట్టి, సుబ్బిపెళ్ళి తప్పించడంలో ఆమె మహాశక్తి అద్భుతం. కరకటశాస్త్రితో వృత్తి చేత వేశ్యని గనుక చెయ్యవలసిన చోట ద్రవ్యాకర్షణ చేస్తానుగాని మధుర వాణికి దయాదాక్షిణ్యాలు సున్నా అని తలిచారా? అనడంలో తన ఔన్నత్యాన్ని చాటుకుంది. నాటకం చివర కరకటశాస్త్రిని జైలు నుండి, లుబ్ధావధానికి మరణశిక్ష నుండి తప్పిస్తుంది. ఆహా ఏమి యోగ్యమైన మనిషి అని రామప్పంతులు కూడా అనకుండా ఉండలేకపోతాడు.

సంఘ సంస్కర్త న్యాయవాది సౌజన్యరావు పంతులు మధురవాణి ద్వారా అత్యవసర విషయాలు తెలుసు కోవాలని ప్రయత్నం చేస్తాడు. మధురవాణి సౌజన్యరావు పంతులుతో మీరు అడిగిన వాటన్నింటికి సమాధానం చెప్తాను అయతే నాకు ముద్దు కావాలని అడుగుతుంది. సౌజన్యరావు యాంటీనాచ్ ఉద్యమకారుడు. మధుర వాణికి ముద్దు ఇస్తే తన వ్రతం చెడుతుంది. అయినాసరే

కార్యసాధనం కోసం ఆమెకు ముద్దు ఇవ్వడానికి సిద్ధపడతాడు. మధురవాణి తన తల్లి తనకు నేర్పిన నీతిబోధలను గురించి చెప్తూ మంచివారి యెడల మంచిగానూ, చెడ్డవారి యెడల చెడ్డగానూ వుండమని మా తల్లిగారు ఉపదేశం చేశారు. చెడ్డని వారిని చెడగొట్టవద్దని మా తల్లి చెప్పించి మిమ్మల్ని చెడగొట్టను అంటూ మధురవాణి ముద్దును తిరస్కరించి తల్లి మాటలను అక్షరాలా పాటించింది. అటువంటి ఉత్తమ తల్లి బోధల వలన మధురవాణి వంటి ఉత్తమ వేశ్య కళింగలో అవతరించింది.

గిరీశంతో తెగతెంపులు చేసుకుంటే గాని రామప్పంతుల్ని తనని తాకవద్దన్న మధురవాణిని "నీవు సానివాళ్ళలో తప్పు పుట్టాబు" అంటాడు. స్త్రీల మీద స్త్రీ జాతి మీద గురజాడ వారికి ఉన్న సానుభూతి మధురవాణి మాటల్లో వ్యక్తం చేశారు. గిరీశం మధురవాణితో పరువైన అడది నీ ఇంటికి ఎందుకు వస్తుంది అన్నప్పుడు పరువైన మగవాళ్ళు వచ్చినప్పుడు పరువైన ఆడవాళ్ళెందుకు రాకూడదు అని ప్రశ్నిస్తుంది.

రామప్పంతులుతో మధురవాణి "నాకు డబ్బుగడ్డి పరక" ఫలానా పంతులు గారు ఫలానా సానిని ఉంచుకుని బాగుపడ్డారంటే నాకు ప్రతిష్ట. మా ఇంటి ఆచారం కూడా అదే అని మిగతా సానులతో తనని పోల్చవద్దని చెపుతుంది. వేశ్యల్లో కూడా ఉత్తమ గుణాలు ఉన్నవారు ఉన్నారని మధురవాణి పాత్ర ద్వారా రచయిత చూపించారు. మీనాక్షి బాధను అర్థం చేసుకుని ఆమెను ఒక ఇంటిదాన్ని చేస్తుంది. సుబ్బి పెళ్ళి చెడగొట్టి ఆడపిల్ల జీవితాన్ని నాశనం కాకుండా కాపాడింది. తెలిసిన వాళ్ళకే మేలు చేసే తత్వం కాదు. స్త్రీ జాతి కంతటికి మేలు చేయాలన్నదే మధురవాణి తలంపు. లుబ్ధావధానులతో సుబ్బిపెళ్ళి తప్పించడానికి ఎంత శ్రమపడిందో రామప్పంతులుతో మీనాక్షి పెళ్ళి జరిగేలా ప్రయత్నించి సఫలీకృతురాలైంది. వేశ్యా వృత్తిలోను నీతి ఉండాలని నమ్మిన మనిషి మధురవాణి. మధురవాణికి హృదయాంతరాల్లో వేశ్యా జీవితం మీద వెగటు కలిగి సంసారి కావాలన్న కోరిక బలంగా ఉంది. మధురవాణి మనసులో 'కుక్కల పొత్తు' నుండి బయట పడాలనే ఆలోచనతోపాటు తనవాళ్ళు అంటూ ఒకరుండాలనే తపన కనిపిస్తుంది. "కాపు మనిషినై పుట్టి మొగుడి పొలంలో వంగ మొక్కలకు, మిరప మొక్కలకు దోహదం చేస్తే యావజ్జీవం కాపాడే తనవాళ్ళనే వారుందురేమో" అని అనుకుంటుంది. హీనమైన ఈ బ్రతుకు వదిలిపెట్టి గౌరవంగా పెళ్ళి చేసుకుని పేదవాడికైన ఇల్లాలుగా ఉంటే చాలు అనేది మధురవాణి కోరిక. వేశ్యా జాతిని ఉద్ధరించడం విద్యావంతులైన పురుషుల బాధ్యత కాదా అని సౌజన్యారావును నిలదీస్తుంది. తాను చెయ్యదలచుకుకున్న మంచి పనికోసం అవసరమైతే వేషం కూడా మార్చేయగల సహృదయురాలు. సౌజన్యరావు పంతులు వేశ్యలతో మాట్లాడడని తెలిసి పురుషవేషంలో కార్యం సాధించిన నేర్పురాలు.

గిరీశం బుచ్చమ్మని సుబ్బి పెళ్ళి తప్పించడానికి లేచిపోవడమే మార్గమని మాయమాటలు చెప్పి ఆమెను లేవదీసుకువస్తాడు. సౌజన్యరావు, మధురవాణిలు గిరీశం అసలు రంగు బయటపెట్టి బుచ్చమ్మను కాపాడి ఆశ్రమానికి పంపిస్తారు. తన జీవితం ఎటు నాశనమై పోయింది వేరొకరి జీవితమైనా బాగుపడేలా చేయాలన్నదే మధురవాణి లక్ష్యం. నాటకం ప్రారంభం నుండి నాటకం ముగిసే వరకు ప్రధాన ఘట్టాల్ని నడిపించే సూత్రాలన్నీ మధురవాణి చేతిలోనే ఉంటాయి. సుబ్బి పెళ్ళి తప్పించడానికి, మీనాక్షి రామప్పంతులు పెళ్ళి జరగడానికి, బుచ్చమ్మ బతుకు సరిదిద్దడానికి, శిష్యుడికి ఆడవేషంతోపాటు దాసరి వేషం కూడా వెయ్యడానికి, పోలీసులతో రాజకీయం చేడం, పురుష వేషంలో సౌజన్యరావుతో మాట్లాడి లుబ్ధావధానుల మీద కేసు మాఫీ చేయించడానికి మధురవాణి ప్రధాన సూత్రధారి. ఇన్ని పనులు చేయ సమర్థురాలైన మధురవాణిని గురజాడ సజీవ చైతన్యమూర్తిగా చిత్రించారు. ఒక్కమాటలో

చెప్పాలంటే మధురవాణి కన్యాశుల్కం నాటకంలో "ఫీమేల్ హీరో"గా భావించుకోక తప్పదు.

సంఘ సంస్కర్త, న్యాయవాది సొజన్యరావు పంతులు వేశ్యలతో మాట్లాడను చూడను కూడా చూడనన్న ఆయనే "నాకు మహోపకారం కూడా చేసింది కనుక నా సంతోషమను తెలియజేయుటకు ఇదిగో ఆమెతో షేక్‌హ్యాండ్ చేస్తున్నాను" అని మధురవాణి ఉపకార బుద్ధిని మెచ్చుకోకుండా ఉండలేకపోయారు. సంఘ సంస్కర్తలు నడుం బిగించి సంఘాన్ని బాగుచేయడానికి ముందుకు ఉరకలు వేస్తున్న సమయంలో వేశ్యయైన మధురవాణి తన మాటలు చమత్కారాలతో, వ్యూహ రచనా విన్యాసాలతో, వ్యవహారాలు చక్కబెట్టింది. మనసునిండా మనుషులకు మంచి చేద్దామనే మధుర భావాలు నిండి వుండటమే కాకుండా గురజాడ వారి "వట్టి మాటలు కట్టిపెట్టి... గట్టిమేలు తలపెట్టిన..." వనిత పాత్ర మధురవాణి పాత్ర.

ముగింపు :

కన్యాశుల్కం నాటకంలో గురజాడ వారు ప్రతి స్త్రీ పాత్రను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దారు. నాటి సమాజంలోని స్త్రీల పరిస్థితులను ఆయా పాత్రల ద్వారా కళ్ళకు కట్టినట్లు చూపించారు. వీరేశలింగం సాహిత్యం ఆనాటి వేశ్యా వ్యవస్థకు అద్దం పడితే గురజాడ సాహిత్యం ఆనాటి వేశ్యా వ్యవస్థతోపాటు వేశ్యా సంస్కరణకు దర్పణం పడుతుంది.

ఆధార గ్రంథాలు :

1. కన్యాశుల్కం - గురజాడ అప్పారావు, కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్స్.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఎఱ్ఱాప్రెగడ రచనా సౌందర్యాన్నందించిన యశోదారెడ్డి

– డా॥. కలిమిండ్ల లావణ్య, అసోసియేట్, ప్రొఫెసర్, తెలుగు అధ్యయనశాఖ,
తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్, తెలంగాణ.

విషయ ప్రధానమైన భావగతి, నిండైన వర్ణనలు, సంపూర్ణ రస నిర్వహణ ఎఱ్ఱన కవితా లక్షణాలు. పురాణ మార్గం నుండి దేశిమార్గం వైపు, జానుతెనుగువైపు పాఠకులను మళ్లించి నూతన సాహిత్య నిర్మాణాన్ని చేసినవాడు నాచనసోమన. ఈ ఇద్దరి కవిత్వాలను, సాహిత్య పరిణామాలను లోతుగా అధ్యయనం చేసిన డా॥ పాకాల యశోదారెడ్డి ఆధునిక సాహిత్య నిర్మాణానికి సాహితీ బాటను నిర్మించింది. "తెలుగులో హరివంశాలు" అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయంలోపి.హెచ్.డి. పరిశోధన చేసి ప్రాచ్య, ఆధునిక రచయిత్రిగా, విమర్శకురాలుగా తెలుగు సాహితీ రంగంలో సుస్థిర స్థానాన్ని పొందింది.

తెలుగు సాహిత్య వికాసంలో ఎఱ్ఱన ప్రబంధ నిర్మాణానికి బలమైన భూమికను, పునాదిని నిర్మించి "ఋషిగా" కన్పిస్తే, నాచనసోమన పాత్రల మూర్తి కల్పనా, సంభాషణా చాతుర్యంతో పద్యాల విరుపులతో, జాతీయాలు సామెతలతో కవిత్వాన్ని వ్రాసి నవీనగుణసనాథుడైన "కవి"గా కన్పించాడు. ఈ ఇద్దరి కవిత్వ గుణాలను తనలో ఆకళింపు చేసుకొని యశోదారెడ్డి "సాహితీ తపస్వి"గా తనదంటూ ప్రత్యేక ముద్రను సాహితీ ప్రస్థానంలో స్థిరీకరించింది. తాను చెప్పదలచుకుంది, వ్రాయదలచుకుందీ సూటిగా చెప్పి, వ్రాసి భావి పరిశోధకులకు కావల్సినంతగా సాహిత్య ప్రయోగాన్ని చేసింది.

ఇంగ్లీష్‌లో "English Men of Letters" అనే పేరు మీద ఆ వాఙ్మయంలోని మహాకవుల, రచయితల జీవిత విశేషాలకు, రచనా సౌందర్య విశేషాలను విశదీకరించే విమర్శ గ్రంథ పరంపర ఒకటున్నది. దాని మాదిరిగానే ఆంధ్ర వాఙ్మయంలో ప్రముఖ కవుల జీవిత రచనా విశేషాలను వెలువరించాలనే ఉద్దేశంతో ఆచార్య దివాకర్ల వెంకటావధాని ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులుగా ఉన్నపుడు యు.జి.సి. వారి సహాయంతో "ఆంధ్రకవి నక్షత్రమాల" అనే పేరుతో 27 గ్రంథాలను ప్రచురించాలని సంకల్పించాడు. అందులో రెండవది "ఎఱ్ఱాప్రెగడ" గ్రంథం. 1972, డిసెంబరులో ప్రచురితమైన ఈ గ్రంథం డా॥ పాకాల యశోదారెడ్డి వ్రాసింది. ఎఱ్ఱాప్రెగడ తాత, తండ్రుల వివరాలను మొదలుకొని, ఎఱ్ఱన వ్యక్తిత్వంతో పాటు, ఆయన రచనల సారాన్నంతా కూలంకషంగా యశోదారెడ్డి ఈ గ్రంథంలో వివరించింది.

తెలంగాణ ప్రాంత యాసతో ఈ ప్రాంత భాషా నిర్మాణానికి పునాది వేసిన యశోదారెడ్డి కథలు ఎంత ప్రాచుర్యం పొందినా, తెలంగాణా సమాజాన్ని కదిలించినా ముందుగా ఆమె విమర్శకురాలని నా అభిప్రాయం. ప్రాచీన కవిత్వాన్నంతా అధ్యయనం చేసి దానిపై పూర్తి పట్టును సాధించింది. ఆధునిక సాహిత్యంలో అతి తక్కువ మంది మొదటితరం విమర్శకుల్లో ప్రముఖ స్థానం యశోదారెడ్డిది. ఈమె మూలగ్రంథాలనే అధ్యయనం చేసింది. అందుకుగాను సంస్కృతం, ప్రాకృతం, జర్మన్ వంటి భాషలను నేర్చుకొని మూలాల సారాంశాల కోసం వెతుకులాడింది. ప్రాచీన సాహిత్యంపై ఆమె చేసిన కృషి, వెలువరించిన ప్రసంగాలు పండితుల మన్ననలు పొందాయి. మహిళలు చదువుకునే పరిస్థితులు సమాజంలోలేని కాలంలో చదువుకొని, ఇతర మహిళలకు ఆదర్శంగా నిలిచింది. అందరికీ జ్ఞానోదయం కలిగించింది.

"ఎఱ్ఱాప్రెగడ" కవిత్వానుశీలనలో ఎఱ్ఱనది ప్రబంధ లక్షణాలున్న సహజ కవిత్వమని యశోదారెడ్డి అభిప్రాయం. కావ్య ప్రయోజనాన్ని ఆశించి, కావ్య రచన చేయడం ఎఱ్ఱన కవిత్వ లక్షణాల్లో ప్రధానమైంది. అందుకే

ఎర్రన రామాయణంలోనూ, మహాభారత అరణ్యపర్వ శేషభాగ రచనలోనూ, నృసింహ పురాణంలోనూ, హరి వంశంలోనూ కావ్య ప్రయోజన సాధనకోసం ప్రబంధ రచనా ప్రావీణ్యం, చమత్కారంగా వ్రాసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నారనే అభిప్రాయాన్ని యశోదారెడ్డి వెలి బుచ్చారు.

ఎర్రాప్రెగడ జీవించిన కాలాన్ని వీరేశలింగం పంతులు పరిశోధన ఆధారంగా, చరిత్ర గ్రంథాల ఆధారంగా క్రీ॥శ॥ 1280-85 మధ్యకాలంలో పుట్టి, 1355 వరకు జీవించివున్నాడని తెలిపారు. విష్ణు పారమ్య ప్రతిబోధ కాలైన రామాయణం, హరివంశం, అరణ్యపర్వశేషభాగం, నృసింహపురాణం ఎర్రన రచనలు. ఇవన్నీ విష్ణుభక్తి ప్రతిబోధకాలే. నేడు రామాయణం ఆధారంగా కందుకూరి వీరేశలింగం పంతులు, శేషాద్రి రమణ కవులు, పింగళి లక్ష్మీకాంతం, వేదాల తిరువేంగళాచారి, దివాకర్ల వేంకటా వధాని, చాగంటి శేషయ్య, వేలూరి శివరామశాస్త్రి, వేదాల తిరువేంగాళాచార్యులు, నోరి నరసింహశాస్త్రి, పరిశోధనలను అనుసరించి, ఎర్రన మొదట రామాయణ హరివంశాలను తరువాత అరణ్య పర్వశేషం, నృసింహ పురాణాలను వ్రాసినట్లుగా యశోదారెడ్డి అభిప్రాయ పడింది.

నోరి నరసింహశాస్త్రి "ఈశ్వర ప్రణిపాతములో గూడిన విజ్ఞాన యోగమునందభినివేశము కలిగిన సమాధిని నిమీలితేక్షణుండనై క్షణంబున్న" అని చెప్పుకున్న వాక్యం అప్రయత్నంగా వచ్చిన సత్యవాక్యమని కవి ఆధ్యాత్మి కోన్నతిని పొగిడినాడు. దీన్ని బట్టి నృసింహపురాణమే మొదటిదని చెప్పినా యశోదారెడ్డి అందుకు అంగీకరించ లేదు. ఆత్మోన్నతి కలిగిన మహాకవికి నృసింహపురాణం బాల్య రచన కాదనేది యశోదారెడ్డి అభిప్రాయం.

ఎర్రన నృసింహ పురాణంలో "ఎన్నికమై ప్రబంధ పరమేశుడనంగ నరణ్య పర్వశేషోన్నయమంద్ర భాష సుజనోచ్చ మెప్పగ నిర్వహించితి"నని చెప్పినాడు. చదులవాడ మల్లన విప్రనారాయణ చరిత్రలో "ప్రతిభతో నారణ్యపర్వశేషము జెప్పె కవులకు జెవుల పండువులు గాగ" అని ఎర్రన అరణ్యపర్వశేషమును చెప్పినట్టు ధృవపరిచాడు. జక్కన విక్రమార్క చరిత్రలోనూ "ఈత్రయిదా బ్రబంధ పరమేశ్వరుడై విరచించె శబ్దవైచిత్రి నరణ్య పర్వమున శేషము" అని శబ్దవైచిత్రితో ఎర్రన అరణ్య పర్వశేషం వ్రాసెనని చెప్పాడు. ఈ ఆధారాలను తీసుకొని యశోదారెడ్డి అరణ్య పర్వశేష భాగం ఎర్రనే వ్రాసినాడనే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

భారత మూల రచనను పరిశీలించి నన్నయ కన్నా ఎక్కువగా మూలాన్ని అనుసరించాడన్నది. నన్నయ తిక్కనల కన్నా, ఎర్రనే ఆంధ్రమహాభారతలక్ష్మిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాడని, వారిద్దరూ సంపూర్ణ భారతాన్ని అందించలేదని ఎర్రన భారత రచన తరువాతే ఫలవంతమైందని యశోదారెడ్డి అభిప్రాయపడింది.

సంస్కృత భారతంలో శరదృతువు వర్ణన ఏడు (7) శ్లోకాల్లో ఉంటే, నన్నయ శ్లోక సారాంశాన్ని కలుపుకొని "1) భూసతికిం దివంబునకు బొల్పె సగంగ శరత్స మాగమం...", 2). శారద రాత్రు లుజ్జ్వలలసత్తర తారక హార పంక్తులం...", అనే రెండు పద్యాల్లో శరదృతువు యొక్క ప్రధాన లక్షణాలను చెప్పినాడు. ఈ పద్యాల తరువాతే ఉన్న "స్ఫురదరుణాంశు రాగ రుచి బొంపిరి వోయి" పద్యాన్ని పరిశీలించినపుడు పూర్తిగా మూల భారత అనువాదంగానే కనిపించింది. దీంతో భారత రచనా విధాన భేదాన్ని గుర్తించవచ్చు. శ్రీకృష్ణుడు సత్యభామతో పాండవుల దగ్గరకు వచ్చిన సందర్భంలో మూలగ్రంథంలో ఉన్న ఋతు వర్ణనను పరిశీలించినపుడు మూల శ్లోకాలకు మెరుగులు దిద్దినట్లుగా కనబడింది. మూలగ్రంథంలో శ్రీకృష్ణుడు ధర్మరాజును ప్రశంసించిన సందర్భంలో, ద్రౌపదిని ఆమె కుమారుల క్షేమాన్ని గురించి అడిగిన సందర్భంలోనూ మూలంలోని శ్లోకాలు భావ వైవిధ్యం లేక చెప్పిన విషయాన్ని మళ్లీ మళ్లీ చెప్పినట్లుగా ఉన్నదని, మూలశ్లోక భావాన్నంతటిని సమీకరించినట్లున్నదని యశోదారెడ్డి అభిప్రాయపడింది.

సంస్కృత భారతంలోని మార్కండేయ మహర్షి ధర్మరాజుకు చెప్పినట్లున్న రామాయణ కథాభాగం అనువదించిన విధానాన్ని పోల్చి చూసినపుడు మూలశ్లోక భావాన్ని తప్పక యతి సమర్థుడై వర్ణించాడు ఎర్రన. మూలభారతంలోని రావణ సంహారములో రాముడు బ్రహ్మాస్త్ర సంధానం చేసాడని అది రావణుని నీరుగావించిందని ఉంది. బ్రహ్మాస్త్ర సంధానం తరువాత దేవదానవ కిన్నెరాదులు రావణున కాయురల్వావశేషమై ఉన్నదని తలచినట్లున్నదన్న విషయాన్ని వదిలిపెట్టాడు. అశోక వనంలో ఉన్న సీతతో రావణ సంవాదం తరువాత వాల్మీకి రామాయణంలో త్రిజటా స్వప్న వృత్తాంతం ఉన్నది. మూలభారతంలో త్రిజటా స్వప్న వృత్తాంతం తరువాతే సీతారావణ సంవాదం ఉంది. ఎర్రన భారత కథనం ప్రకారమే అనువాదము చేసినాడు. 30 శ్లోకాల సంభాషణను 7 గద్య పద్యాలల్లోనే వర్ణించాడు ఎర్రన. అంటే భారతంలో రామాయణం ఇతివృత్త ప్రాధాన్యం కొంతవరకే అవసరమని గుర్తించాడని యశోదారెడ్డి అభిప్రాయపడింది.

హరివంశంలోని ''నా తమ్ముండు ఘనుండు అనే పద్యంలో రామకథమున్ జెప్పించి యత్యుత్తమ ఖ్యాతింబొందితి నింకనేను'' అనే పద్యాల్లోనూ, కూచిమంచి తిమ్మకవి సర్వలక్షణ సారసంగ్రహంలోని అనేక సందర్భాల్లో ఎర్రన పద్యాలను ప్రస్తావించడంలోనూ, గణపవరపు వేంకటకవి ప్రయోగ రత్నాకరమనే లక్షణ గ్రంథంలోనూ, చెదలువాడ మల్లన విప్రనారాయణ చరిత్రలోనూ, ఆనందరంగకవి ఆనందరంగరాట్ఛందములోనూ, ఎర్రన రామాయణ ప్రస్తావనలున్నాయి. ఎర్రన కాలంలోనే భాస్కర రామాయణం రాయబడింది. అయినా ఎర్రన రాసివున్నట్లుగా అనేక ఆధారాలున్నందున మనోజ్ఞంగా రామాయణం కూడ రాసే ఉంటాడని యశోదారెడ్డి బలంగా వారి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

మహాభారతం పంచమ వేదమైతే, హరివంశం వేదశిఖ అని యశోదారెడ్డి అభిప్రాయం. భారతంలో శ్రీ కృష్ణుని గురించి సూక్ష్మంగా, వ్యంగ్యంగా చెప్పబడితే, హరి వంశంలో విపులంగా, వాచ్యంగా శ్రీహరి చరిత్ర వర్ణింప బడింది. మహాభారత యుద్ధం, క్షత్రియ సంహారంతో పాఠకుని మనస్సు బాధతో నిండి ఉంటుంది. పాఠకునిలో నిర్వేదవైరాగ్యాలను తొలగించడానికి హరివంశం రాయబడింది. ప్రోలయ వేమారెడ్డి ఎర్రనను హరివంశ రచన చేయమని కోరగా, ఇదివరకే నన్నయ తిక్కనలు భారత రచన చేసినారు. వారి త్రోవలో నడుచుటకు సంతోషంగా ఉంది. హరివంశం, భారతం రెండూ కూడ వ్యాసమహర్షి రాసినవే అని హరివంశ పీఠికలో అనడంతో హరివంశ రచనాకాలం నాటికే భారత అరణ్యపర్వశేషం రాయలేదని స్పష్టంగా తెలుస్తున్నదనే అభిప్రాయాన్ని యశోదారెడ్డి వ్యక్తపరిచింది.

సంస్కృతంలో హరివంశపర్వము, విష్ణుపర్వము, భవిష్యపర్వములుంటే, ఎర్రన మూలగ్రంథాన్ని అనుసరించలేదని తెలుస్తున్నది. పూర్వభాగంలో తొమ్మిది ఆశ్వాసాలు, ఉత్తరభాగంలో పది ఆశ్వాసాలుగా ఎర్రన విభజించి అనువదించాడు. అయితే ఇక్కడ నాచనసోముని ఉత్తర హరివంశాన్ని గురించి కొంత చెప్పుకోవాలి. నాచనసోమన ఉత్తర హరివంశాన్ని ఆరు ఆశ్వాసాల గ్రంథంగా వ్రాసినాడు. అయితే ఎర్రనను అనుకరించాడని చెప్పే వీలు లేదు. ఎర్రన హరివంశానికి పీఠిక ఉంటే, ఉత్తర హరివంశానికి లేదు. ఎర్రనకు విషయ ప్రధానమైన భావగతి మీద, వర్ణనల మీద, రస నిర్వహణ మీద ప్రధాన దృష్టి ఉంటే, సోమన తెలుగు కవితను పురాణ మార్గం నుండి మళ్లించాలని ప్రయత్నించాడు. సఫలీకృతుడైనాడు. ఎర్రన ''ఋషి''గా కావ్యం రాస్తే, సోమన ''కవి''గానే కావ్యం రాశాడు. ఎర్రన హరివంశ అనుకరణలు ఉత్తర హరివంశంలో కానరావు.

సంస్కృతంలోని పద్దెనిమిది పురాణాల్లో నృసింహ పురాణం లేదు. ఎర్రన రాసిన నృసింహపురాణం "పురాణం" కాదని స్పష్టమవుతున్నది. ఎర్రన తాత ఎఱపోతసూరి శ్రీమహోబలీశ నరసింహుని భక్తుడు. తన దైవంపై తీర్థ

మహత్మ్యాన్ని అవతార వైశిష్ట్యాన్ని రాయమని కోరగా ఎర్రన నృసింహపురాణం రాశాడని యశోదారెడ్డి అభిప్రాయ పడింది. కథా ప్రారంభంలో "ఏను విన్నపంబు సేయంగల లక్ష్మీ నరసింహావతారంబను పురాణకథకు బ్రారంభం బెట్టిదనిన" అని పేర్కొన్నాడు. అసలీ గ్రంథం పేరు "లక్ష్మీ నరసింహావతార కథ". చదలవాడ మల్లన విప్రనారాయణ చరిత్రలో "నారసింహుని పురాణ మొనర్చె హరి మెచ్చి నన్నునెన్నడు చూచినాడు వనగ" అని రాసిన వాక్యాలను బట్టి "నృసింహపురాణం" అనే తెలుస్తున్నది. ఇది అనువాదం కాదు. క్షేత్రమహత్మ్యం గురించి చెప్పబడిన స్వతంత్ర కావ్యం. పురాణానికి ఉండవలసిన సర్గ ప్రతిసర్గాది పంచలక్షణాలు ఇందులో లేవు. కొంతవరకు బ్రహ్మాండ పురాణంతో సంబంధం ఉన్నది. విష్ణు పురాణంలో కనిపించే కథాసరళి తనకు అనుగుణంగా మలచుకొని ఉపయోగించుకున్నాడు. భాగవతంలోని నృసింహావతార కథా భాగాన్ని కాక, వామన ప్రాదుర్భావానికి తరువాత చెప్పిన కథా భాగాన్ని స్వీకరించినాడు. నృసింహ పురాణంలో ఎర్రన హిరణ్యకశిపుని దిగ్విజయాన్ని వర్ణించిన విధానం హరివంశంలోని కాలనేమ్యాదుల దిగ్విజయ వర్ణనా విధానాన్ని తలపింపజేస్తున్నదని యశోదారెడ్డి అభిప్రాయపడింది.

ఎర్రన శ్రీమద్భాగవత తృతీయ స్కంధంలోని వైకుంఠపుర వర్ణనను నృసింహపురాణంలో అనువదించాడు. "నారాయణుని దివ్య నామ సంకీర్తనంబని శంబు జేయు మహాత్ములకును బద్మాక్షు శ్రీపాద పద్మంబు లత్యంత భక్తితో బూజించు ప్రాజ్ఞులకును" అన్ని రకాల సుఖాలను నారాయణుడు ప్రసాదిస్తాడని వైకుంఠపుర వర్ణనను జేస్తూ వివరిస్తాడు ఎర్రన. కొన్నిచోట్ల విష్ణు పురాణంలోని హిరణ్యకశిపు ప్రహ్లాదుల సంవాదాన్ని యథాతథంగా వర్ణించాడు.

ఎర్రన రచనలన్నింటిలోను జాతీయాలు, అలంకారాలు సహజ సుందరంగా సందర్భోచితంగా రాశాడు. ఎర్రన నృసింహపురాణంలో భాగవత శ్లోకాలను సంక్షేపించినట్లు, విష్ణుపురాణ శ్లోకాలను యథాతథంగా అనువదించినట్లు, కావ్యకళావైభవాన్ని ప్రదర్శించినాడు. కొన్నిచోట్ల హరివంశ పద్యాలను విపులీకరించాడు. మూలంలోని సూచన ఆధారంగా విస్తృతంగా రాస్తూనే నాచనసోమని అనుకరించినట్లుగా యశోదారెడ్డి అభిప్రాయపడ్డారు. ఎర్రన కాలం నాటికే అనువాదాలు అనేకం వచ్చాయి. కాబట్టి ఎర్రన రెండు భాషల్లోనూ ప్రావీణ్యం పొంది అనువాదం చేయడం సులభమైంది. దానికి తోడు రాజపోషణ వల్ల కూడ తెలుగు భాష స్థిర రూపాన్ని పొందింది. నన్నయ, తిక్కన అనువాదంలో మూలానికి విపులీకరణ, సంక్షేపము, విషయ పరిహరణం, వ్యత్యయం ఈ నాలుగు ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఎర్రన అనువాదంలో యథామూలకథ ఉన్నాకూడ ఆయా సందర్భాలను బట్టి వివిధ కావ్యాల్లోని సారాంశాలను ఒక సందర్భోచిత కావ్యంగా మలచడం హరివంశ, నృసింహ పురాణంలో కనిపించిందదే. సందర్భోచితంగా కథాపాత్రల పేర్లను కూడ ఎర్రన మార్చినాడు. అనేక సందర్భాల్లో ఇతర గ్రంథాల నుండి సేకరించిన శ్లోకభావాలను తన గ్రంథంలో చేర్చుకోవడమనే విశేష రచనా విధానానికి శ్రీనాథునకు ఎర్రనయే మార్గదర్శకుడై ఉండవచ్చని యశోదారెడ్డి అభిప్రాయం.

వ్యక్తి, వస్తు, క్షేత్రాది బాహ్యవర్ణనతో తృప్తి పొందక మనోవృత్తులను, భావవైఖరులను విపులీకరించి పాఠకులకు ఆసక్తి కలిగించుటకు మధ్యలో సంభాషణలను పెట్టాడు. భారతారణ్య పర్వశేషంలో అనువాదంలోని "మూలాసరణమును", హరివంశంలో కొంత "స్వేచ్ఛను" పాటించి ఇతర గ్రంథాలనుండి ఆయా కథావృత్తాంతాలను తీసుకున్నాడు. నృసింహపురాణంలో కథాక్రమమును పాటించక ఇష్టంవచ్చినట్లు కథాసూత్రంను తనే ఏర్పాటు చేసుకున్నాడు. సోమన రచన స్వతంత్ర రచన. అందుకే సోమన అనువాదం "మూలాతిరిక్తమైన స్వేచ్ఛాను వాదమనీ" చెప్పవచ్చని తన పరిశోధన ద్వారా ధృవీకరించింది యశోదారెడ్డి. ఎర్రన అనువాదం అట్లకాదు.

మూలాధారం లేక ఏ విషయాన్ని వ్రాయలేదు. ''ఒక ఆలంబనమును పురస్కరించుకొని దానిని మెరుగులు దిద్ది తనది కావించుకొనుట ఎఱన అనువాద విధానం''. ఇతని దృష్టి ఎపుడూ ఒకరిని అనుకరించి, అనుసరించి వాళ్ళను మించి రచన చేయగల దక్షత తనకు కలదని లోకానికి చాటడమే ఎఱన అనువాద విధానమని యశోదారెడ్డి స్థిరమైన అభిప్రాయం. అందుకే ఎఱన అనువాద పద్ధతి ''మూలాతిరిక్తమయ్యు మూలానుసారి'' అని చెప్పవచ్చును.

సకల భాషాకవిత్వవేది, బహుపురాణ కథా సకల సంవేదియైన ఇతనిని లోకం కవిత్రయం అన్నందున ఎఱన అదృష్టవంతుడని అంటుంది యశోదారెడ్డి. రాజపోషణ వల్ల, లిఖిత గ్రంథప్రాచుర్యం వల్ల తెలుగు భాష విస్తరించింది. దానికి ఇంపులు సొంపులు కూర్చినవాడు ఎఱన. "Personality is what is a Unique in Man" అని పాశ్చాత్య సాహిత్యవేత్తలన్నారు. అదే వ్యక్తిని వ్యక్తి నుండి వేరు చేసి ప్రత్యేకించేది. ఇది ఎఱనలో సహజ సుందరంగా కనిపించింది.

కథా సంవిధానములో విచిత్ర పద ప్రయోగ వైచిత్ర్యములో, శబ్దార్థ మేలుకలయికలో నాచనసోమన అనుకరించాడు. నన్నయ, తిక్కన, నాచనసోమనలను ఎఱన ఆదర్శంగా తీసుకుంటే ఆ తరువాత శ్రీనాథుని మొదలు కవులంతా ఎఱననే అనుకరించారు. శ్రీనాథుడు ''పరిఢ వింతం బ్రబంధ పరమేశ్వరునిఁవ సూక్తి వైచిత్రి నొక్కొక్కమాట'' అని ఎఱనను అతిగా సంభావించినాడు. ఎఱన స్వభావోక్తి అలంకారాన్ని ఎక్కువగా ఉప యోగించాడు. సూక్తి వైచిత్రాన్ని ప్రదర్శించాడు.

ఎఱన సకలకళా రహస్యాలను తెలిసిన కవి మాత్రమే కాదు. సంగీత సాహిత్య పోషకుడైన ప్రోలయ వేమారెడ్డి ఆస్థానంలో ఉండడం వల్ల, ఆయా సందర్భాన్ని బట్టి తాను చూసిన ఆ కళల్లో ప్రత్యేక అభిమానాన్ని పెంచు కున్నాడు. అందుకే ఎఱన కావ్యాల్లో గానకళా ప్రసంగాలు కన్పిస్తాయి. ఉదాహరణకు నృసింహపురాణంలో అప్సరసల విభ్రమవ్యాపారాలను చెప్పు సందర్భం. హరివంశంలో వాద్యసంగీతము, నాట్యం గురించి చెప్పాడు. ఎఱన ఎక్కువగా ''విజ్ఞానము'' అనే శబ్దాన్ని వాడినాడు. విజ్ఞాన మంటే పరతత్త్వవిద్య, బ్రహ్మజ్ఞానము, ఆత్మజ్ఞానము. వీటిని ఉపయోగించే కవిత్వం వ్రాశాడు. గోపికల విరహం, పరమ పవిత్రమైన భక్తి పరిమళింపజేసి మధుర భక్తి విధానానికి దారితీసినవాడు ఎఱనయే అని యశోదారెడ్డి అభిప్రాయపడింది. ఎఱనకు ''యోగం'' అంటే అభిమానం ఎక్కువ. శృంగారిని మహాయోగిగా అభి వర్ణించిన యోగి ఎఱన. నమ్మకాలు, ఆచారాలు ఎఱన కావ్యాల్లో ఉన్నాయి. శివములు, పూనికలు, ఆనాటి సహజ సాంఘిక పరిస్థితులను తెలుపుచున్నాయి. నేటి Democracy కన్న ఉత్తమలక్షణం నాటి రాజులకుందని, ప్రజారంజనమే ప్రభువు ప్రథమ ధర్మమన్నట్లు నాటి రాజు చూసినారని ఎఱన కవిత్వంలో రాజనీతికి సంబంధించిన పద్యాలు ఉన్నాయని యశోదారెడ్డి నిరూపించినారు.

ఎఱన ఉత్పల, చంపకమాలలే కాక, మత్తకోకిల, క్రౌంచపదము, మందాక్రాంతం, మాలిని, స్రగ్ధర, తోటకము, కందము తదితర వృతాలను ఉపయో గించాడని యశోదారెడ్డి అభిప్రాయం. ల-ళ, శ-స, ద-ధ, ఖండాఖండ బిందు ప్రాసలు ఎక్కువగా వాడినాడు. టకార-డకారల ప్రయోగం, బహువచనంపై బహువచన ప్రయోగాలు, ఇకార సంధులు, ప్రత్యయాలు, సందర్భోచిత పద ప్రయోగాలు, చమత్కారాలు ఎఱన కవిత్వంలో ఉన్నాయని శబ్దరత్నాకరములోనూ ఈ పద ప్రయోగాలకు అర్థాలు లేవని యశోదారెడ్డి పరిశోధనలో తేలింది.

పద్నాలుగవ శతాబ్దంలో ఉన్న కవుల కవిత్వమే ఆ తరువాతి కవుల కవిత్వానికి ఆదర్శప్రాయమైంది. ప్రాచీన నమ్మతమైన వేదవ్యాసముని ప్రతిపాదితమైన, హరిహరభేద తత్వమును తిక్కన, ఎఱన, నాచనసోమన ప్రబోధించగా, పోతన ప్రధాన తత్వంగా స్వీకరించి భాగవతంలో పరిపూర్ణత సాధించాడు.

అనువాద సందర్భాల్లో నన్నయ, తిక్కన, నాచన సోమనాథుల కన్న కొంత భిన్నంగా, విశిష్టమైన ఎఱ్ఱన అనువాద విధానంతో ప్రభావితుడైనవాడు శ్రీనాథుడు. ఎఱ్ఱన సూక్తి వైచిత్రియే శ్రీనాథునికి ప్రశంసలను తెచ్చిపెట్టింది. నన్నయ ధారాశుద్ధి, తిక్కన తెలుగు తీయదనము, తన సహజ పరిశీలనాదృష్టితో మేళవించి ఒక కొత్త వికాసంతో పద్యాలను అల్లినవాడు ఎఱ్ఱన అని స్థిరమైన అభిప్రాయాన్ని యశోదారెడ్డి వెలువరించింది.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కాశీఖండంలోని 'గుణనిధి' కథ : శ్రీనాథుడి నవజీవన సందేశం

– డా॥. గరికిపాటి గురజాడ, సహాయ ఆచార్యులు, తెలుగు శాఖ, సిలికినాంధ్ర విశ్వవిద్యాలయం, కాలిఫోర్నియా, USA

సమాజం, సాహిత్యం రెండూ అవిభక్తమైనవి. సాహిత్యం సమాజాన్ని, సామాజిక పరిస్థితులను ప్రతిబింబిస్తే, సమాజం సాహిత్యంపై తన ముద్రను ఎప్పటికప్పుడు వేస్తూనే ఉంటుంది. సమాజానికి దిశా నిర్దేశం చేయడమే సాహిత్యం యొక్క పరమ ఉద్దేశ్యం. సామాజికం అంటే కేవలం సామాజిక వర్గం, ప్రాంతం, ఆహార విహారాలకి సంబంధించిన అంశాలు మాత్రమే కాదు. సమాజానికి సంబంధించిన ప్రతీదీ సామాజికమే. సామాజిక పరిస్థితులు బావుండడానికి కానీ, బాగోక పోవడానికి కానీ వ్యక్తులే కారణం. కాబట్టి వ్యక్తుల ప్రవర్తన, నడవడిక సామాజిక పరిస్థితులను నిర్ణయిస్తుంది.

సమాజాన్ని, సామాజిక పరిస్థితులను గొప్పగా ప్రభావితం చేయగల శక్తి యువతరం సొంతం. 'నేటి యువతే రేపటి భవిత' అనే నినాదాన్ని ఎన్నోసార్లు నాయకుల నోట వినే ఉంటాము. ఆ నినాదంలో చాలా తీవ్రత ఉంది.యువతరం యువ 'తరంగం'లా ఉత్సాహంగా అడుగులు వేస్తేనే ఏ రంగానికైనా పురోగమనం ఉండేది. అదే యువతరాన్ని నిస్సత్తువ ఆవహిస్తే నేటి సమాజమే కాదు, రేపటి సామాజిక పరిస్థితులు కూడా తిరోగమిస్తాయి.

ఆధునిక భారత దేశంలో రాజకీయ నాయకులు ప్రకటించే సంక్షేమ, ఉచిత పథకాలకు అలవాటు పడిన యువతరం శ్రమించడం మానేసి విశ్రమించడం మనం చూస్తూనే ఉన్నాం. కొత్తకొత్త ఆవిష్కరణలతో ఏ రంగానికైనా పునరుత్తేజాన్ని కలిగించవలసిన యువతరం వ్యసనాలు, మాదకద్రవ్యాల బారిన పడి వారి భవితనే కాక, దేశ భవితని కూడా ఛిద్రం చేస్తున్నారు.

'జీవితంలో అన్నీ రుచి చూడాలి' అంటూ, 'ఇది ఒక్కటే కదా'! అంటూ వ్యసనాలకి యువతరం అలవాటు పడితే జీవితం ఎలా నాశనం అయిపోతుందని కవిసార్వభౌముడిగా, సకలవిద్యాసనాథుడిగా ప్రసిద్ధి గాంచిన శ్రీనాథుడు 15వ శతాబ్దంలోనే వారించాడు. 'కాశీఖండం' కావ్య రచన ద్వారా శ్రీనాథుడు, స్కాంద పురాణంలోని కాశీఖండాన్ని తెలుగు వారికి అత్యంత రసరమ్యంగా అందించాడు. అందులోని 'గుణనిధి' కథ యువతీయువకులు అంతా తప్పకుండా చదవవలసినది.

కథా సంగ్రహం :

యజ్ఞదత్తుడు, సోమిదమ్మ దంపతులకు లేకలేకపుట్టిన సంతానం 'గుణనిధి'. పేరు సార్థకం చేసుకోకుండా 'దుర్గుణనిధి' అయ్యాడు. తండ్రి చక్కగా విద్యాభ్యాసం చేయించినా, తల్లి ఎంత హితబోధ చేసినా, జూదం ఆడడానికి అలవాటు పడ్డాడు గుణనిధి. అలవాటే వ్యసనంగా పరిణమించింది. అది ఆ ఒక్క వ్యసనంతో ఆగలేదు. దాని ప్రభావంతో సప్త వ్యసనాలలో సుమారుగా అన్నింటికీ బానిసైపోయాడు. తండ్రి అయిన యజ్ఞదత్తుడు కొడుకు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడం పట్ల ప్రత్యేక మైన శ్రద్ధ వహించకపోవడం వల్ల, తల్లి సోమిదమ్మ మమకారంతో బాగా గారం చేయడం వల్ల అతడి జీవితం పూర్తిగా నాశనం అయిపొయింది. చివరికిపెళ్లి చేసుకున్నాక కూడా గుణనిధి బాధ్యతగా తన కర్తవ్యాలను నిర్వర్తించలేదు. జూదం ఆడడం కోసం ఇంట్లో ఉన్న అనేకానేక విలువైన వస్తువులను తాకట్టు పెట్టేశాడు. విషయం ఊరంతా వ్యాపించి తండ్రి పరువు పోయింది. గుణనిధిని ఇంట్లోంచి గెంటేసి తానెటో వెళ్లిపోయాడు యజ్ఞదత్తుడు. సోమిదమ్మ, గుణనిధి భార్య దిక్కులేని వారయ్యారు.

ఇంతటి వినాశనానికి కారణమైన గుణనిధికి కడుపు మాడితే కానీ జ్ఞానోదయం కాలేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం నిరుపయోగం. చిట్టచివరికి శివాలయంలో ప్రసాదం దొంగతనం చేస్తూ కాపలా కాసే వారి చేతుల్లో ఘోరమరణాన్ని పొందాడు.

గుణనిధి కథ : నవజీవన సందేశం

కం. ద్యూత క్రీడా రతుఁడై
యాతఁడు కితవులును దాను నాసాయం బా
ప్రాతస్సమయము దిరుగు న
పేత నిజాచారుఁడగుచు నెల్లెడ వీటన్
(కాశీ. 4:80)

తండ్రి యజ్ఞదత్తుడు చక్కటి విద్యాభ్యాసానికి అవకాశం కల్పించినా, గుణనిధి జూదం ఆడడం పట్ల విపరీతమైన ఆసక్తి కలవాడు (ద్యూత క్రీడారతుడు) అయిపోయాడు. ఎప్పుడూ జూదగాళ్లతోనే (కితవులు) తిరుగుతున్నాడు. ప్రొద్దుటి నుంచి సాయంకాలం వరకూ, మళ్లీ సాయంకాలం నుంచి ప్రొద్దుటి వరకూ ఇదే పని. తన వంశం ఏంటో, తాను పాటించవలసిన ఆచారాలేంటో, చెయ్యవలసిన విధులేంటో, అన్నీ గాలికి వదిలేశాడు. (అపేత=విడువబడిన, నిజ = తన యొక్క ఆచారములు కలవాడు) ఊరిలో (వీటన్) ఎక్కడచూసినా ఇతడే అన్నట్టుగా తిరుగుతున్నాడు.

రోజులో ఏదో ఒక సమయంలో ఇంటికి వస్తున్నాడు. నాలుగు మెతుకులు తింటున్నాడు. కాసేపు ఇంట్లో ఉన్నట్టు నటిస్తున్నాడు. కావలసింది ఏదో పట్టుకొని పోతున్నాడన్నమాట.

జూదానికి ఒక విచిత్రమైన లక్షణం ఉంది. జూదంలో గెలిచినా, ఓడినా ఇంకా ఆడుతూనే ఉండాలి అనిపిస్తుంది. ఓడిపోతే ఈ సారి గెలిస్తానులే అనే పట్టుదల. గెలిస్తే మనకి బాగా కలిసి వస్తోందని ఆశ. అందుకే జూదాన్ని సప్త వ్యసనాలలో చేర్చారు. (సప్త వ్యసనాలు: ద్యూతం, మద్యం, స్త్రీ వ్యామోహం, వాక్పారుష్యం, దండపారుష్యం, వేట, అర్థదూషణం). గుణనిధికి అప్పటికే చాలా వ్యసనాలు వచ్చేశాయి.

కం. అవినయ నిధాన మగు నీ
నవయౌవన శైశవముల నడిమి వయసునన్
గవిసిన వ్యసనోద్రేకం
బవగాఢము దీని మానవయ్య తనూజా!
(కాశీ.4:97)

శైశవం, నవయౌవనం మధ్య ఉండే ఈ వయస్సు అన్ని రకాల అవలక్షణాలకీ, అవినయాలకీ నిలయం (నిధానము). మనిషి జీవితాన్ని నాలుగు రకాలుగా విభజించవచ్చు. బాల్యం, కౌమారం, యౌవనం, వార్ధక్యం. గుణనిధి కౌమారం దాటి నవయౌవన వయస్సులో ఉన్నాడు. ఈ వయస్సులో అలవాటైన/కమ్ముకున్న (కవిసిన) వ్యసనాలు ఒక పట్టాన వదలవు. చాలా గాఢంగా ఉంటాయి (అవగాఢము = లోతు). జీవితాంతం పట్టిపీడిస్తాయి.

సాధారణంగా ఈతరంలో 'జీవితంలో అన్నీ రుచి చూడాలి' అనే మాట బాగా వినిపిస్తూ ఉంటుంది. కానీ, అన్నీ రుచి చూడడం మంచిది కాదు. కొన్ని చూడక పోవడమే మంచిది. ఒకసారి రుచి చూశాక ఇంకోసారి అనిపిస్తుంది. తర్వాత కొన్ని సందర్భాల్లోనే కదా అనిపిస్తుంది. ఆ తర్వాత ఆ అలవాటు కోసమే సందర్భాలు ఏర్పడతాయి. అలవాటు పూర్తిగా వ్యసనమై కూర్చుంటుంది. అందుకే, అనలు రుచి చూడకపోవడమే మంచిది. వ్యసనాలను ఎప్పుడూ ఆదిలోనే తుంచేయాలి. గుణనిధి తన తల్లి ఎంత చెప్పినా వినకుండా ఎలా వ్యసనపరుడు అయ్యాడో గమనిస్తే ఈ విషయం అర్థమౌతుంది.

తే.గీ. ఏమి సేయుదు? నెచ్చటి కేగువాఁడ?
ధనము నిప్పచ్చరంబు, విద్యయు హుళిక్కి
పెట్టసాఁగెడు నా చేయి భిక్షసేయ
నెట్టు నేరుచు? దైవంబ యెఱుఁగు నింక
(కాశీ.4: 111)

మొత్తం జీవితం నాశనం అయిపోయాక గుణనిధి బాధ పడుతున్నాడు. 'ఏం చెయ్యను? ఎక్కడికి వెళ్ళను? ధనమా లేదు (నిప్పచ్చరమో శూన్యము).చదువా హుళక్కి. ఇంతకాలమూ ఒకడికి ఇంత పెట్టిన చెయ్యి ఇది. ఇప్పుడు అడుక్కోవాలా? ఈ నా చెయ్యి ముష్టి ఎత్తడం ఎలా నేర్చుకుంటుంది. దేవుడికే తెలియాలి (దైవంబ ఎఱుగునింక!)'. గుణనిధి ఇంట్లో ఉన్న వస్తువులన్నీ తెగనమ్మి జూదాలకీ, తోటివారికి విచ్చలవిడిగాఖర్చు పెట్టేశాడు. తోటి జూదగాళ్ళను ఎందరినో ఇంతకాలం పోషించాడు. ఇప్పుడు బాధపడుతున్నాడు. డబ్బులు లేకపోయేసరికి బుర్ర తిరుగుతోంది. చదువుకోనందుకు చింతిస్తున్నాడు.

తే.గీ. ఏ భయంబును నెచ్చోట నెనయలేదు,
నరున కెప్పాట విద్యాధనంబ ధనము,
చోరబాధాదికముచేఁ జూఱపోవు
ధనము ధనమౌనె? యెన్ని చందములఁ దలఁప
(కాశీ.4: 112)

ఏ రకంగా ఆలోచించినా మానవుడికి విద్యాధనమే నిజమైన ధనం. దానికి ఏ భయమూ లేదు. దొంగలు అపహరిస్తారనిగానీ, అగ్నికి ఆహుతి అవుతుందని గానీ, పరిపాలకుడు లాగేసుకుంటాడనిగానీ, తరిగిపోతుందని గానీ భయపడవలసిన అవసరం లేని ధనం విద్యాధనం. ఈ మువ్వురి వల్ల దొంగలింపబడడానికి వీలైన మణి, సువర్ణ, రజాతాధికమైన ధనం ఏ విధంగానైనా ధనం కాదు. అందుకే 'విద్యాధనం సర్వధన ప్రధానం' అన్నారు.

గుణనిధికి చాలా ఆలస్యంగా కనువిప్పు అయ్యింది. తన పుట్టుక, ప్రవర్తన బేరీజు వేసుకుంటున్నాడు. భోగలాలసుడై చెడు తిరుగుళ్ళు తిరిగేవాడు ఏదో ఒక విఘాతంతో దారి మళ్ళి నివృత్తిమార్గంలో ప్రవేశించడం లోకసహజం. అదే జరుగుతోంది. కానీ, ఈ కనువిప్పు ముందే కలగాల్సింది. చేతులు కాలాక ఆకులు పట్టుకుని ఏం లాభం? అయితే ఎప్పటికప్పుడు మనస్సాక్షి మనిషిని జాగృతం చేస్తూనే ఉంటుంది. కానీ, మనిషిదాన్ని గమనించుకోకుండా తనని తాను సమర్థించుకుంటూ ఉంటాడు. తప్పులు చేస్తూనే ఉంటాడు. గుణనిధి కథ అందుకు ప్రత్యక్షమైన ఉదాహరణ.

ముగింపు :

కవి సార్వభౌముడు శ్రీనాథుడు రచించిన కాశీ ఖండంలోని గుణనిధి కథ తరతరాలకు తరగని సందేశాన్ని ఇస్తోంది. వ్యసనాల విషయంలో 'ఒక్కటేకదా'! అంటూ అశ్రద్ధ చేయడానికి వీలు లేదని స్పష్టం చేస్తోంది. ఒక్క వ్యసనం జీవితాన్ని ఎలా తలక్రిందులు చేయగలదో గుణనిధి కథ నిరూపించింది. యువతరం జీవితంలో అన్నీ రుచి చూడాలనే ఉద్వేగంతో కాకుండా, ఎప్పుడు ఏది అవసరమో అది మాత్రమే చేస్తూ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని బోధిస్తోంది. అంతిమంగా మనిషిని కాపాడగలిగేది విద్య మాత్రమేనని ఉద్ఘాటిస్తోంది. నైతికమైన విలువలతో కూడిన సాహిత్యం కేవలం సాహిత్య విద్యార్థులకే కాదు, యువతీ యువకులందరికీ అవసరమేనని గుణనిధి స్పష్టం చేస్తోంది.

ఆధార గ్రంథాలు :

1. ఆరుద్ర. 1990. సమగ్రాంధ్ర సాహిత్యం. మద్రాస్: ప్రజాశక్తి బుక్ హౌస్.
2. నరసింహారావు, గరికిపాటి. 2022. వ్యక్తిత్వ దీపం. హైదరాబాద్: కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్.
3. ప్రాచీన సాహిత్య మంజూషిక. 2014. హైదరాబాద్: తెలుగు అకాడమి.
4. వ్యాససాహితీ సంహిత. 1985. హైదరాబాద్: యువభారతి ప్రచురణలు.
5. శ్రీ కాశీఖండము. 2012. హైదరాబాద్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు పత్రికలు – సాహిత్య సాంస్కృతిక సేవ

– జి. చైతన్య, పరిశోధక విద్యార్థిని.

సమాజహితాన్ని కోరేది సాహిత్యం తెలుగు సాహిత్యానికి వేల సంవత్సరాల చరిత్ర కలదు. నన్నయ్య కాలం నుండి తెలుగు సాహిత్యం నూతన పుంతలు తొక్కుతూ ఆధునిక రూపాలను సంతరించుకొంది. సాహిత్యం అనేది వ్యక్తికి ఒక అనుభూతిని కలిగిస్తుంది. పాఠకుడిని క్రొత్త ఆలోచనా స్రవంతివైపు పయనింపజేస్తుంది. అయితే ఆధునిక కాలంలో తెలుగు దినపత్రికలు సైతం పాఠకులలో సాహిత్యం పట్ల ఆసక్తిని, అభిరుచిని కలిగించేలా అనేక సాహితీ అంశాలను సమకాలీన వార్తా కథనాలతో పాటు ప్రచురిస్తున్నాయి. తెలుగు దిన పత్రికలలో సాహితీ అంశాల ప్రచురణ గురించి మాట్లాడేటప్పుడు తొలుత ఆంధ్రజ్యోతి దినపత్రికను పేర్కొనాలి. ఎందు కంటే విభిన్న సాహితీ ప్రక్రియలు, విమర్శా వ్యాసాలు, చేరాతలు మొదలగు అనేక సాహిత్య సంబంధిత అంశాలను ప్రచురించడంతో పాటు ఇప్పటికి కూడా ప్రతి సోమవారం 'వివిధ' పేరుతో ప్రత్యేకంగా ఒక పేజిని కేటాయించి అనేక సాహితీ వ్యాసాలను అందిస్తుంది. ఇక్కడ కొన్ని దిన పత్రికలు ప్రచురిస్తున్న సాహితీ అంశాల గురించి వివరించడం జరిగింది.

పత్రికలు ఆధునిక సమాజ మార్పునకు, చైతన్యానికి ఎంతో కృషి చేస్తున్న విషయం తెలిసిందే. సంస్కరణలే ప్రధాన ధ్యేయంగా సమతను కాంక్షిస్తూ నిరంతర సమాజ చైతన్యానికి కృషి చేస్తున్నవి వత్రిక లు. పత్రిక లు . ఆరంభములో మత వ్యాప్తికి, సాంఘిక పునరుజ్జీవనానికి, దేశ స్వాతంత్రోద్యమ చైతన్యానికి ఎంతో కృషి చేశాయి.

అలానే సాహిత్య సేవకు కూడా అదే స్థాయిలో కృషి చేస్తున్నాయి. సాహిత్య సేవకు ప్రత్యేక పత్రికలున్నాగాని దిన పత్రికలలో కూడ సాహిత్యాంశాలకు వారం వారం ఒక పేజి వదలడం చూస్తే పత్రికలు ఏ రీతిగా సాహిత్యానికి ప్రాధా న్యత ఇస్తున్నాయో అర్థం చేసుకోవాలి. పత్రికొక్కటున్న పదివేల సైన్యంబు పత్రికొక్కటున్న మిత్ర కోటి'' అని నార్ల వారు ఏనాడో చెప్పిన మాటలు అక్షరాల సత్యం అని చెప్పక తప్పదు. నేడు దినపత్రికలు నిర్వర్తిస్తున్న పాత్ర గురించి చెప్పుకోవాలంటే ఎంతో చెప్పాల్సి వస్తుంది. సమాజంలోని రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలను దినపత్రికలు కళ్ళకు కట్టినట్లు మన ముందుకు తెస్తున్నాయి. నేటి ఆధునిక కాలంలో పత్రికా రంగం నూతన పుంతలు తొక్కుచున్నది. ఎలక్ట్రానిక్ యుగంలో సైతం దినపత్రికలు ప్రాచుర్యం పొందడానికి కారణం ఆయా పత్రికలలోని వైవిధ్యాంశాల సమాహారమే అని చెప్పక తప్పదు. భారతదేశంలో 1780లో 'బెంగాఆల్ గెజిట్ అనే పత్రికతో ఆరంభమైన పత్రికల ప్రస్థానం దిన దినం అభివృద్ధి పథంలో కొనసాగుతునే ఉన్నదని చెప్పవచ్చు. పత్రికలనేవి ప్రజలను చైతన్యవంతం చేస్తాయి మంచి చెడులను అవి విశ్లేషిస్తాయి. సమాజంలో జరిగే సంఘటనలకు పత్రికలు అక్షర రూపాన్నిస్తాయి. పత్రికల ఆవిర్భావం నుండి నేటివరకు తెలుగు దిన పత్రికలు పోషించిన పాత్ర గొప్పదనే చెప్పవచ్చు. ఇక తెలుగులో పత్రికల ఆవిర్భావ విషయానికి వస్తే ఎక్కువ మంది అభిప్రాయం ప్రకారం తెలుగులో పత్రికల ఆవిర్భావం 1830-1857 మధ్య కాలంలో జరిగి ఉంటుందని నిర్ధారించడం జరిగింది. తెలుగులో తొలి పత్రిక ఏది? అనే విషయంలో సైతం ఏకాభిప్రాయం లేదు. అయితే 1838లో మద్రాస్ నుండి వెలువడిన 'వృత్తాంతి' అనే వార పత్రికను తొలి తెలుగు పత్రికగా ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. 1875 తరువాత తెలుగు పత్రికా రంగంలో వికాసయుగం ప్రారంభమైనట్లుగా చెప్పవచ్చు. 1885లో భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావం పత్రికా

రంగానికి కావలసిన సైద్ధాంతిక భూమికను ఏర్పర్చిందని చెప్పవచ్చు. తెలుగులో తొలిదశలో మాస పత్రికలు ఆ తరువాత వార పత్రికలు ఆఖరున దిన పత్రికల ఆవిర్భావం జరిగినట్లు మనకు తెలుస్తుంది. 20వ శతాబ్దంలో తెలుగు దినపత్రికల రంగంలో ఒక విప్లవం సంభవించిందనే చెప్పవచ్చు. ఎందుకంటే ఈ శతాబ్దంలో కొన్ని వందల సంఖ్యలో పత్రికలు వెలువడ్డాయి. ముఖ్యంగా 1960లో ఆంధ్రజ్యోతి, 1974లో ఈనాడు, 1985లో ఉదయం, 1996లో వార్త పత్రిక, 2011 నమస్తే తెలంగాణ మొదలైన పత్రికలు తెలుగు పాఠక లోకానికి వెలుగును చూపాయనే పేర్కొనవచ్చును.

నిజాం నిరంకుశ పాలనలో కోల్పోయిన మన సాంస్కృతిక ఉనికిని, అస్తిత్వాన్ని, స్వేచ్ఛను, నూతన చైతన్యమును తిరిగి సాధించుకోవడంలో తెలంగాణ ప్రాంతీయులను జాగృతం చేసిన వాటిలో సాహిత్య సాంస్కృతిక సంస్థలు, సభలు, సమావేశాలు, ఉద్యమాలు ప్రధానపాత్ర పోషించాయి. అలాగే తెలంగాణా సాంస్కృతిక జాగృతిలో పత్రికలు ప్రధాన పాత్ర పోషించి ప్రజా చైతన్యం గావించాయి.

తెలంగాణలో శ్రీకృష్ణ దేవరాయాంధ్రభాషానిలయ స్థాపనలో (1901) ఆంధ్రోద్యమం అంకురార్పణ జరిగిందని చెప్పవచ్చు. ప్రభుత్వ అనుమతి లేనిదే సభలు, సమావేశాలు జరుపరాదనే నిజాం నిరంకుశమైన ఆజ్ఞలకు ప్రజల సమస్తహక్కులు హరించి వేయబడిన ఆ కాలంలో "గస్తీ నిషాన్ తిర్యన్" అనే సర్కులర్ రాజ్యమేలింది. ఆనాటి పత్రికా రంగస్థితిగతులను పొత్తూరి వెంకటేశ్వరరావు గారి మాటలలో చెప్పాలంటే "బ్రిటిషాంధ్రలో కంటే నిజాం ఏలుబడిలో ఉన్న ప్రాంతంలో వాక్ స్వాతంత్ర్యం మీద అందులో భాగమైన పత్రికా స్వాతంత్ర్యం మీద ఆంక్షలు ఎక్కువగా ఉండేవి. ప్రజలకు విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయములు పత్రికలు అంటే నిజాంకు బెదురు ఎన్నో కఠినమైనషరతులతో కూడిన అనుమతి లభించేది. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణలో పంతొమ్మిదో శతాబ్ధిలో తెలంగాణలో స్వతంత్ర రచనలలో తెలుగు పత్రికలు ప్రారంభమైనవి అనడానికి దాఖలాలు లేవు". కార్వేపండితుని అధ్యక్షతన జరిగిన 1992 నాటి నిజాం రాష్ట్రాంధ్ర సంఘసంస్కరణ సభలో అల్లంపల్లి వెంకట రామారావుకు జరిగిన అవమానం మహత్తర ఉద్యమానికి దారితీసింది. ఆంధ్రోద్యమానికి అంకురార్పణ అయ్యింది. మరునాడే ఆంధ్రజన సంఘం స్థాపించబడింది. తెలంగాణాలోని తెలుగు వారంతా ఏదో ఒక రూపంలో సంఘటితం కావడం, ఉమ్మడి ఆశయాలు, ప్రణాళికలు రూపొందించుకోవడం ఆంధ్రజనసంఘం స్థాపనతో ప్రారంభమైంది. ఆ సంఘం సమావేశాలలోని నిర్ణయాలు, ఆశయాల సాధనలో భాగంగా తెలంగాణాలో వికాస కార్యక్రమాలెన్నో మొదలయ్యాయి. అందులో ప్రధానమైనవి విజ్ఞాన ప్రచారం, ఆంధ్రభాషాప్రచారం, గ్రంథాలయోద్యమం, పత్రిక స్థాపన.

ఆంధ్రజనసంఘపు సాంస్కృతిక రూపమే నిజాం రాష్ట్రాంధ్ర జనకేంద్ర సంఘం. ఆంధ్రజన కేంద్ర సంఘం ఒక సంస్థగా ఏర్పడి సాంస్కృతిక ఉద్యమం పేరుతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. తమ సంఘ కార్యక్రమాలను చేపట్టే ఉద్యమాలను తీసుకునే నిర్ణయాలను ప్రజలకు తెలిపి వారిని భాగస్వాములను చేసే ఉద్దేశ్యంతో ఒక పత్రికస్థాపన నిర్ణయించారు. దాని ఫలితమే "నీలగిరి పత్రిక" (1922) నాలుగు రోజులలోపే మరొక వారపత్రిక "తెనుగు" ప్రారంభమైంది. నీలగిరి తెనుగు పత్రికలు తెలంగాణ వారి సంస్కృతి, సామాజిక, రాజకీయ ఆకాంక్షలకు మొదటిసారిగి అద్దంపట్టిన పత్రికలు. ఆ విధంగా ప్రారంభమైన తెలంగాణా పత్రికారంగం క్రమంగా వికాసం పొందింది. ఈ పత్రికలు తెలంగాణా ప్రజలకు సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సాహిత్య విషయాలను చెరవేస్తూ ప్రజాచైతన్యం గావించి సఫలీకృతమయ్యాయి. పత్రిక స్థాపనలో ఎన్నో నియమనిబంధనలకు లోనై వ్యయ ప్రయాసాలకోర్చి, ప్రజామితం కోసం పత్రికా నిర్వహణ చేసిన మహనీయుల పత్రికా సేవలు అనన్య

సామాన్యమైనవి. ఈ పత్రికలలో దినపత్రికలు, వార పత్రికలు, అర్ధవారపత్రికలు, పక్షపత్రికలు, మాస పత్రికలు ఎన్నో ఉన్నాయి. కాలానుక్రమంగా పరిశీలిస్తే....

హితబోధిని :

20వ శతాబ్ది తొలిదశలో తెలంగాణాలో వెలువడిన తెలుగు పత్రిక ఇది. తొలి స్వతంత్ర పత్రిక అయిన హితబోదిని చాలామందికి తెలియదు. బి.శ్రీనివాసరావు గారు ఈ పత్రికను 1913 జూన్‌లో మాసపత్రికగా మహబూబ్ నగర్ నుండి ప్రారంభించారు. ఇది 16 పేజీల పత్రిక ఈ పత్రికలో వ్యవసాయం, పారిశ్రామికం, సంఘ సంస్కరణ మొదలగు వ్యాసాలు ప్రచురించేవారు. ఆర్థిక కారణాలచే ఒక సంవత్సరంలో ఈ పత్రిక ఆగిపోయింది. 1916 ప్రాంతంలో హైదరాబాద్లో స్వామి వెంకట రామారావు గారు ఒక తెలుగు వార పత్రిక ప్రారంభించారు. స్వంత ముద్రణాలయం లేక రెండు మూడు సంచికలతో ఆగిపోయింది. దాని పేరు ఆంధ్రామాత. ఈయన దివ్య జ్ఞానం సమాజం తరపున పనిచేసేవారు.

నీలగిరి తెనుగు ద్వయం :

సాంస్కృతిక స్వరూపాన్ని సంతరించుకున్న ఆంధ్రజన కేంద్రం కార్యకలాపాలకు పత్రికా స్థావన అవసరమై స్థాపించబడ్డవత్రిక నీలగిరి. నల్లగొండకు చెందిన సంఘ అభిమాని షబ్నవీస్ వెంకటరామ నర్సింహారావు గారు గ్రంథాలయ సేవలో గల అనుభవంతో నల్లగొండ పేరు మీదనే నీలగిరి పత్రికాస్థాపనకు ముందుకురావడం విశేషం. 1922 ఆగస్టు 24వ తేదీన తొలిసంచిక విడుదల చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్ మినహాయించి రాష్ట్రమంత ఎక్కడ వెతికినా ముద్రాక్షరశాలలు వరంగల్, నల్గొండ, ఇనుగుర్తి తప్ప మనకు ఎక్కడా కనిపించేవి కావు. అటువంటి క్లిష్టపరిస్థితిలో సాహసోపేతమైన చర్య నీలగిరి పత్రికా స్థాపన.

ఈ పత్రికలో నిజాం దేశ వార్తలు శీర్షికన 15 లైన్లకు మించకుండా క్లుప్త ప్రచురణ చేసేవారు. రకరకాల విషయాలు ఈ పత్రికలో చోటుచేసుకునేవి. సారస్వత నుండి సభలు, సమావేశాలు అనూహ్య విషయాలు పొందుపరచబడేవి. వుక్కిటి పురాణం శీర్షిక బాగా ప్రజాదరణ పొందింది. ఇది హాస్య వ్యంగ్యోక్తులతో కూడిన చిన్నరచన. నీలగిరి సంచికల ద్వారా 1920 దశకపు నాటి తెలంగాణా రాజకీయ, ఆర్థిక, సామాజిక చరిత్రను తెలుసుకోవచ్చు. తెలంగాణాలో జాతీయ పునరుజ్జీవానికి, భాషా సేవకు పాటుపడిన ప్రముఖులలో షబ్నవీస్ ఒకరు. 1927 వరకు పత్రికను నిరాటంకంగా నడిపించారు. భాషా సేవకు, సంఘసంస్కరణకు పదునైన ఆయుధంగా పత్రికను వినియోగించారు.

నిజాం రాష్ట్ర ఆంధ్రజన కేంద్ర సంఘం ఏర్పాటు తరువాత తెలంగాణాలో తెలుగువారి చైతన్యోద్యమ కార్య కలాపాలు ఊపందుకున్నాయి. నీలగిరి పత్రిక ప్రారంభించిన అతికొద్ది రోజులలో ఒద్దిరాజు సోదరులు స్వంత గ్రామం వరంగల్ జిల్లా ఎనుగుర్తిలో 1922 ఆగస్టు 27న తెనుగు ప్రతికను స్థాపించారు. తెలంగాణా తెలుగు ప్రజల సర్వతోముఖాభివృద్ధిని ఆశించారు. ఒద్దిరాజు సోదరులు తమ విజ్ఞానప్రచారిణి గ్రంథమాల నిర్వహణ కోసం కొనుగోలు చేసిన ముద్రణా యంత్రాన్ని వినియోగించారు. గ్రామంలో యువతకు ముద్రణాయంత్రాన్ని ఎలా నడుపాలో శిక్షణ ఇచ్చారు. కనీసం పోస్టాఫీసులేని ఒక కుగ్రామం నుండి ఒక పత్రిక నడపడం గొప్ప విషయం, గ్రామాభిమానం. తపాలాశాఖ వారిని ఒప్పించి గ్రామంలో పోస్టాఫీసు ఏర్పాటు చేశారు గాని ఊరును మాత్రం వదల లేదు. ఒద్దిరాజు సోదరులలో పెద్ద సీతారామచంద్రారావు సంపాదకుడిగా, రాఘవరంగారావు సహాయ సంపాదకులుగా ఉండేవారు. పత్రికా నిర్వహణలో గల చిక్కులను ఎదుర్కొనుటకు మద్రాసువెళ్ళి కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారిని కలిసి సలహాలు సూచనలు పొందేవారు. అలాగే కృష్ణ పత్రికా కార్యాలయాన్ని సందర్శించి కృష్ణారావు గారిచే ప్రోత్సాహాన్ని పొందేవారు. రాజకీయ, సాంఘిక, చైతన్యం కలిగించేందుకు పత్రికను మించిన మరొక సాధన లేదని గమనించారు.

1922-27 మధ్య దాదాపు 6 సంవత్సరాలు నడిచిన ఈ వారపత్రికలో రాజకీయం మొదలు సాహిత్యం వరకు అన్ని రకాల వార్తలు ఉండేవి. ఆరోగ్యం, భాషా, గ్రంథాలయాలు, పద్యాలు, కవిత్వం ఇలా అన్ని రకాల అంశాలపై వార్తలు, విశేషాలు ఇందులో ప్రచురించే వారు. తెనుగు, నీలగిరి రెండు పత్రికలు సొంత ముద్రణాలయాలలో ముద్రించేవారు. నీలగిరి, తెనుగు పత్రికల సేవగురించి "ఎన్నియో శ్రమలు భరించి పని నడుపు చుండిన పత్రికలు ఆంధ్రోద్యమ వ్యాప్తికై చేసిన సేవ ఇంతని చెప్పుట దుస్సాధ్యము. ముఖ్యంగా ప్రారంభ కాలమున నీలగిరి, తెనుగుపత్రికల వంటి వార్తా పత్రికలు దేశమున లేక యుండినచో ఆంధ్రోద్యముమనకు ఈ పాటి వ్యాప్తి, వికాసములు లభించియే యుండకపోవునని చెప్పినచో అందేమాత్రము అతిశయోక్తి ఉండ జాలదు" అంటూ దేవులపల్లి రామానుజరావుగారు ప్రస్తావించారు. ఈ రెండు పత్రికలు ఆంధ్రోద్యమానికి అద్భుత వాహకాలై ఈ పత్రికా ద్వయం చేసిన సేవ ఎనలేనిది. ఈ పత్రికలు తెలంగాణాలో మారు మూలలో సైతం ఆంధ్ర భాషా పాఠకులను సృష్టించాయి. బ్రిటీష్ ఆంధ్రలో పుట్టిన జాగృతిని ఈ పత్రికలు తెలంగాణాలో ఎప్పటికప్పుడు అందించేవి. తెలంగాణా సాంస్కృతిక పునరుజ్జీవానికి మంచి బలం చేకూర్చాయి.

గోల్కొండ :

హైదరాబాదులోని ట్రూప్ బజార్లో గల చిన్న ఇంటి నుండి వెలువడిన ఈ పత్రికా సంపాదకుడిగా, స్థాపకుడిగా సర్వము తానై సురవరం ప్రతాపరెడ్డి ప్రారంభించారు. రాజబహదూర్ వెంకటరామరెడ్డి అండదండలు బాగా ఉన్న పత్రికా స్థాపనకు అనుమతి దొరకడానికి 6 నెలలు పట్టింది. తెలంగాణా ప్రజల ఆత్మగౌరవ వ్యక్తీకరణవేదికగా ఈ గోల్కొండ పత్రిక 1926లో ద్వైవార పత్రికగా ప్రారంభమైంది. సురవరం సంపాదకత్వాన వెలువడిన ఈ పత్రికలో అనేకానేక అంశాలు ప్రజలకు అందించబడేవి. రైతులకు ఉపయోగపడు అంశాలతో పాటు సాహిత్యం, గ్రంథాలయోద్యమం, సంఘసంస్కరణ, మహిళాభివృద్ధి, కుల సంఘాల వికాసం, మొదలగు విషయాల పై విరివిగా వ్యాసాలు, వార్తలు ప్రచురితమయ్యేవి. నిజాం రాష్ట్రాంధ్ర జనసంఘానికి, ఆంధ్ర మహాసభలకు ఈ పత్రిక ప్రచారాస్త్రం అయ్యింది.

గోల్కొండ పత్రిక ఆది నుండి ఉద్యమాలకు అండగా ఉండేవి. అయితే అది తాను నమ్మిన సిద్ధాంతాన్ని ప్రచారం చేసుకునేందుకు ఎన్నో అవమానాలను, అంక్షలను ఎదుర్కోవలసి వచ్చేది. అనాటి పత్రికా ఉద్యమం, గ్రంథాలయోద్యమము, రాత్రి పాఠశాలలు, ఉద్యమాలతో పెనవేసుకుని ఉండేవి. ఆంధ్రమహాసభ కార్యక్రమాలు వికసిస్తున్న కాలంలో పత్రిక సామూహిక పఠనం చేస్తూ చైతన్యం అందించేవారు. ఎన్నో నిర్బంధాలు, నిషేధాలు, ఫర్మానాలు సాహసవంతంగా ఎదుర్కొని ప్రచురింపబడ్డ పత్రిక ఇది. గోల్కొండకు అండగా ఉండినది దొరలే అయినప్పటికి పత్రిక వారికి దాసోహమంటూ ఎప్పుడు లేదు. విస్నూర్ దేశముఖ్ చేసిన దురాగాతాలను సురవరం ప్రతాపరెడ్డి కూడా ఖండించేవారు. భావమూర్తి, ఆకాశ రామన్న మొదలగు విభిన్నమైన పేర్లతో నిజాం వ్యతిరేక సంపాదకీయాలు ధైర్యంగా ప్రచురించేవారు. హైద్రాబాదులో తెలుగు మాట్లాడువారు కరువైన రోజుల్లో వ్యాసకర్తలు, విలేకర్లు లభ్యమయ్యేవారు కాదు. దీనికి తోడు ప్రభుత్వ అధికారుల బెదిరింపులు మొదలగు సంక్లిష్టమైన ఆర్థిక, రాజకీయ దుస్థితిని ఎదుర్కున్నది. ఆర్థిక స్తోమత లేక రోజు పత్రిక వెలువడడమే కష్టమైన రోజులలో ఒకేసంచికను రేపటిది, ఇవాల్టిది, నిన్నటిది అని అమ్మవలసి వచ్చేవి. పత్రికను బతికించడానికి జనం ఒకేపత్రికను మూడురోజులు కొనేవారు. అలాంటి పరిస్థితులలో ప్రజలలోకి వెళ్ళి చైతన్యపరిచింది గోల్కొండ పత్రిక. 1947లో దినపత్రికగా మారింది. పత్రిక యాజమాన్యంలో మార్పు వచ్చింది, సంపాదకత్వ బాధ్యతలు వదులుకోవలసి వచ్చింది. పత్రికను స్వంతం చేసుకున్న వనపర్తి రాజారామేశ్వర రాయలు తన సహాధ్యాయి అయిన నూకలనరోత్తంరెడ్డిని సంపాదకుడిగా నియమించారు.

సుజాత :

1927లో హైద్రాబాద్ నుండి ఉన్నత ప్రమాణాలతో తెలంగాణ ప్రాంత సంకల్పానికి సర్వస్వంగా పసుమాల నరసింహశర్మగారి సంపాదకత్వంలో వెలువడింది. ఆర్థిక స్తోమత లేక అలా పుట్టి ఇలా గిట్టుతున్న కాలంలో కొంత కాలం నిలదొక్కుకొన్న భారతి మాస పత్రిక తో సమానంగా పోల్చబడిన ఏకైక పత్రిక సుజాత. సుజాత పత్రికను అందరూ తెలుగు వారి ఆడబిడ్డ అని అభివర్ణించే వారని రంగాచార్య జీవనయానం ద్వారా తెలుస్తుంది. ప్రచురించిన పత్రికా వ్యాసరచనలో ప్రామాణికతను చూపడం దీని ప్రత్యేకత. అణిముత్యాల వంటి కథలను ప్రచురించేది. 50 పేజీలలో వెలువడే ఈ పత్రికలో పేరుగాంచిన కవులకవిత్వం, కథలు, జీవిత చరిత్రలు, రుభాయలు ప్రచురించేవారు.

ఆదిరాజు వీరభద్రరావు తెలంగాణకు సంబంధించి తాను సేకరించిన అనేక శాసనాలు, శేషాద్రిరమణ కవులు సేకరించిన శాసనాలు ఈ పత్రికలో ప్రచురించేవారు. సుజాత పత్రికలో సురవరం వెలయించిన సాహిత్య, సాంఘిక, చారిత్రక వ్యాసాలు అణిముత్యాలు, తరువాతి కాలంలో ఆయన సాంఘిక చరిత్ర రచనకు ఇవి చాలా తోడ్పడ్డాయి. చాలామంది రచయితలు, కవులు ద్వారా లోకానికి పరిచయమయినారు. కొన్ని ఆర్థిక కారణాలచే సుజాత పత్రిక కొంత విరామం పొంది గడియారం రామకృష్ణశర్మ గారిచేత ప్రారంభించబడింది, పత్రికా ప్రారంభ విషయాలను గూర్చి వారు తమ శ్వేతపత్రంలో సవివరంగా తెలియజేసారు. సాహిత్య మాస పత్రిక నడుపవలెనను కోరికను దేవులపల్లి రామానుజరావు గారితో తెలుపగా, ఆయన సలహా మేరకు 1950లో సంచిక పునఃప్రారంభమైంది. రాజపోషకులు, సహాయకుల విరాళాలతో 3సం॥ రాలు నడిపించాడు. సుజాత సంచికలలో దేవులపల్లి రామానుజరావు, బూర్గుల రామకృష్ణారావు, సురవరం ప్రతాపరెడ్డి, గంగుల శాయిరెడ్డి, కోదాటి నారాయణరావు, పాలగుమ్మి పద్మరాజు, ఇల్లిందల సరస్వతిదేవి, విశ్వనాథ, గిడుగు మొదలగు వారు వివిధ విషయాల పై చేసిన ప్రసంగ వ్యాసాలు ఇందులో ప్రచురింపబడేవి. 1951 ఆగస్టు సంచికలో దాశరథి నా తెలంగాణ కవిత - ఇప్పటికీ తెలంగాణ నాలుకల పై నానుతున్నది.

"కోటి వెలుగుల బంగారు కొండక్రింద
పంచుకొన్నట్టి సరస్సులోపల వసించి
ప్రొద్దు ప్రొద్దున అందాల పూలు పూయు
నా తెలంగాణ తల్లి కంజాత వల్లి"
"మూగవోయిన కోటి తమ్ముల గళాల
పాట పలికించి కవితా జవమ్ము కూర్చి
నా కలానకు బలమిచ్చి నడిపినట్టి
నా తెలంగాణ కోటి రతనాల వీణ"

రయ్యత్ (ఉర్దూ పత్రిక) :

తెలంగాణలోని పత్రికాస్థాపకులలో న్యాయవాదులే ఎక్కువగా ఉండటం విశేషం. నిజాం ప్రభుత్వ అడ్డంకులు ఎదురైనా సులభంగా కోర్టులో వాదించి పోరాడే అవకాశం ఉంటుందని వారి భావన. గోల్కొండ - సురవరం ప్రతాప రెడ్డి, సుజాత - పసుముల నృసింహశర్మ, తెలంగాణ బుక్కపట్నం రామానుజచార్యులు, శోభ - దేవులపల్లి రామానుజరావు మొదలగు వారంతా న్యాయవాదులే. అదే కోవలోకి వచ్చే మరొక ప్రముఖులు రయ్యత్ పత్రికా స్థాపకులు మందుముల నరసింహారావ్. న్యాయవాద వృత్తిలో రాణించనందున తనకు సరైందికాదని ఆవృత్తికి స్వస్తి చెప్పి 1927లో రయ్యత్ అనే ఉర్దూ పత్రికను స్థాపించినట్లు తన ఆత్మకథ "50 సంవత్సరాల హైద్రాబాద్‌లో చెప్పుకున్నారు. ఆ కాలంలో కొత్వాల్ రాజ బహదూర్ వెంకట్ రామారెడ్డి. పత్రికా స్థాపనా విషయంలో సర్వాధికారాలు వారివే. వారిచే అనుమతి పొంది రిటైర్డ్ హైకోర్టు జడ్జి కేశవరావు గారి సాయంతో పత్రిక అచ్చు వేయించే వారు.

నిద్రిస్తున్న యజమానిని కావలి కుక్క మేల్కొలిపినట్లు ప్రజలను మేల్కొలిపి తమ ప్రజాస్వామ్య హక్కుల సాధనకై

సిద్ధపరచడం రయ్యత్ బాధ్యత అని మందుముల నమ్మకం. అంతవరకు లేని నిజాం వ్యతిరేక విమర్శలు ప్రచురించారు. ప్రజలకు భయం పోగొట్టడానికి కొన్ని సందర్భాలలో ఘాటు విమర్శలు కూడా చేసేవారు. దాని ఫలితంగా 1929 లో రయ్యత్ నిలిపివేశారు.

దాశరథి (ధార్మిక పత్రిక) :

దాశరథి అనే మాసపత్రిక దాశరథి వెంకటాచార్యులు 1941 ప్రాంతంలో ప్రారంభించారు. ఈయన దాశరథి సోదరుల తండ్రిగారు. వైష్ణవ మతోద్ధరణ ప్రధానంగా వెలువడిన ఈ పత్రిక తెలుగు, తమిళ భాషల్లో ప్రచురింపబడేది. 1941 - 1945 మధ్య కాలంలో దాదాపు ఆరెళ్లు నడిచింది. సంస్కృతాంధ్ర, ఆంగ్ల, తమిళ భాషల్లో ప్రావీణ్యం పొందిన వెంకటాచార్యులే స్వయంగా ద్రావిడ ప్రబంధాల అనువాదం చేసేవారు. ఆర్థిక ఇబ్బందులు కుటుంబ పరిస్థితుల కారణంగా పత్రిక ఎక్కువ రోజులు మనలేకపోయింది.

తెలంగాణ :

తెలంగాణ నుండి వెలువడిన తొలి తెలుగు పత్రికగా నేటికి తెలంగాణయే అని అందరూ విశ్వసిస్తున్నారు. ఈ పత్రికను దక్కన్ క్రానికల్ ఆంగ్ల దినపత్రిక యజమాని రాజగోపాల్ మొదలియార్ 1942లో స్థాపించారు. ఈ పత్రికకు ఆంధ్రాంగ్ల భాషా పండితుడైన బుక్కు పట్టణం రామానుజచార్యులు సంపాదకత్వం వహించారు. బుక్క పట్నం వారికి వివిధ పత్రికా సంపాదకత్వంలో అనుభవం ఉండేది. తెలంగాణ పత్రిక లో గ్రంథాలయోద్యమం, ఆంధ్ర సారస్వత పరిషత్ కార్యక్రమాలు, వివిధ సాహిత్య వ్యాసాలు ప్రచురించేవారు. ఈ పత్రికా సంపాదకత్వంలో బుక్క పట్నం వారికి విశ్వనాథ సోదరుడైన విశ్వనాథ వెంకటేశ్వర్లు సహాయం ఉండేదని తెలుస్తుంది. గ్రాంథిక భాషలో ప్రచురితమయిన ఈ పత్రిక జనాదరణకు అంతగా నోచుకోలేదు. నిజాం రాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్‌కు బుక్కపట్టణం ఉపాధ్యక్షులుగా ఉండేవారు. ఆ పరిషత్ కార్యకర్తలు తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో ఆ ఉండి గ్రంథాలయోద్యము, పరిషత్, కార్య కలాపాలను గూర్చి తమ ప్రాంతాల నుండి విలేకరులుగా సమాచారం అందించేవారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక సమకాలీన వార్తలు తెలంగాణలో అధికంగా ఉండేవి. పత్రికా భాష మొదట్లో గ్రాంథికంలో ఉన్నప్పటికీ తరువాతి కాలంలో ఆ సులభ శైలిలోకి మారింది. 1946 వరకు సంపాదకుడిగా ఉండిన బుక్క పట్టణం మొదలి యార్‌తో వచ్చిన విభేదాల తో భాద్యతలు వదులుకున్నారు. ఆపై పత్రికల పై ఆంక్షలు పెరిగిన ఆ కాలంలో సమర్థ నిర్వాహకులు లేక పత్రిక మూతపడింది.

మీజాన్ :

1943లో హైద్రాబాద్లో మీజాన్ అనే అరబిక్ పేరుతో ఇంగ్లీష్, ఉర్దూ, తెలుగు దినపత్రికలను గులాం అహ్మద్ కలకత్తావాలా అనే బొంబాయి వ్యాపారవేత్త స్థాపించారు. ఈయన ఖాన్ బహదూర్ అహ్మద్ నవాజంగ్ అల్లుడు.

మీజాన్ అంటే అరబిక్ భాషలో త్రాసు అనే అర్థం. ఇంగ్లీష్, ఉర్దూ పత్రికలు ప్రారంభించిన తరువాత తెలుగు పత్రిక వెలువడింది. దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రచురించబడ్డ ఈ మూడు పత్రికలు మూడు వేరువేరు విధానాలు అవలంభించాయి. ఇంగ్లీష్ పత్రిక నిజాం ప్రభుత్వానికి, పాలసీలకు మద్దతుగా ఉండేది. ఉర్దూ పత్రిక ముస్లిం లీగ్, మజ్లిస్, దాని నాయకుడైన బహదూర్ యార్ జంగని, రజాకార్లను సమర్థించేది. తెలుగు మీజాన్ మాత్రం నిజాం వ్యతిరేక శక్తులకు, కమ్యూనిస్టులకు అండగా ఉండేది. ముట్నూరి కృష్ణారావు గారి శిష్యరికంలో, పాత్రికేయ వృత్తిలో నైపుణ్యం పొందిన అడవి బాపిరాజు తెలుగు మీజాన్‌కు సంపాదకత్వం వహించారు. ఈయన స్వయంగా ఆంధ్రలో జాతీయోద్యమంలో పాల్గొన్న కాంగ్రెస్ వాది. ఇంగ్లీష్ మీజాన్ సంపాదకీయాలే తెలుగు పత్రికకు అనువదించాల్సి వచ్చేది. కాని అది స్వతంత్రానికి భంగకరమనీ భావించి, స్వంతంగా సంపాదకీయాలు రాసుకుంటానని ఎన్నో ప్రయాసాల మధ్య వ్యవస్థాపకుడిని ఒప్పించాడు.

మీజాన్ పత్రిక ముఖపత్రం పై స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం అని ఉండేది. ఇది నాలుగు పేజీల పత్రిక, బ్రిటీష్ ఆంధ్రుడు అయిన అడవి బాపిరాజు గారు తెలంగాణలో సంపాదకుడిగా ఉండి, ఇక్కడి ప్రజల అభిప్రాయాలను తనపత్రిక ద్వారా వెల్లడించేవాడు. ధైర్యంతో నిజాం వ్యతిరేక వార్తలను ప్రచురించేవారు. తెలంగాణలోని పీడిత, తాడిత, సాధారణ ప్రజానీకం తమ బాధలు, గోడులు చెప్పు కునేందుకు మీజాపత్రిక కార్యాలయానికి తండోప తండాలుగా తరలివచ్చేవారని, ఎన్నో రకాల పైశాచిక కృత్యాలు విని సహృదయులైన అడవి బాపిరాజు గారి మండిపోయేదని రంగాచార్య జీవనయానం ద్వారా తెలుస్తుంది. ఈ నేపథ్యంలో సంపాదకీయాలు చాలా ఘాటుగా ఉండేవి. రజాకార్ల కాలంలో మీజాన్ అనుసరిం చిన విధానం నచ్చక బాపిరాజు గారు పత్రికా సంపాద కత్వాన్ని వదులుకున్నారు. ఆ తరువాత జరిగిన పోలీస్ చర్య కారణంగా ఉర్దూ, తెలుగు, ఇంగ్లీష్ మీజాన్ లు మూతపడ్డాయి. స్థానికేతరుడైన అడవి బాపిరాజు గురించి జర్నలిస్ట్ బుద్ధవరపు కామరాజు గారు "మీజాన్ పత్రికకు సంపాదకుడిగా పనిచేసి తెలంగాణ ఆంధ్రులలో ఐక్యమై తెలంగాణ సాహితీపరులకు సన్నిహిత బంధువైనాడు. తెలంగాణ చారిత్రక శిల్ప సంప్రదాయాన్ని శోధించి, ఆకళించుకొని తెలంగాణయే సిసలైన తెలుగు గడ్డ అని చాటి చెప్పారని ప్రస్తుతించారు.

శోభ :

తెలంగాణలో సాహిత్య లోటును తీర్చే ఉద్దేశ్యంతో దేవులపల్లి రామానుజరావు వరంగల్లులో శోభ అనే మాస పత్రికను స్థాపించారు. వీరే సంపాదకులు. 1947 ఆగస్టు 2న ప్రారంభమయిన ఈ శోభ సరళం, సులభం అయి గేయాలు, పద్యాలు ఏదైనా ఉదాత్తమయినవి ప్రకటించే వారు. తెలుగు సంస్కృతి, సాహిత్య వికాసానికి దోహదం చేసే ఉద్దేశ్యంతో నెలకొల్పబడిన శోభలో ప్రచురిత మయిన ఉత్తమ కథానికలకు బహుమతులు ప్రకటించే వారు. ఆధునిక విజ్ఞాన విషయాలను తెలుపుతూ అర్థశాస్త్ర, రాజకీయ వ్యాసాలను కూడా ఇందులో ప్రకటించేవారు. 80 పేజీల శోభ సంచికలలో దాశరథి, ధవళ, శిరి ప్రగడ, అంబటిపూడి మొదలగు వారి కవితలు, వ్యాసాలు, పద్యాలు ప్రచురితమయ్యేవి. ప్రసిద్ధ రచయితల రచనలతో పాటు పాశ్చాత్య కవుల పరామర్శలు సైతం ప్రచురించేవారు. పొట్లపల్లి రామారావు గజేంద్ర మోక్షం కథానిక, ధరణికోట శ్రీనివాసులు క్రీనీడకథ, నెలూరి కేశవస్వామి మిత్రత్రయం, కాళోజి కవిత హృదయ వేదన, మారేపల్లి మాధవరావు పద్యాలు జీవిత నౌక, గడియారం రామకృష్ణ శర్మ - ఆంధ్రులు ఆర్థిక పరిస్థితి, సురవరం ప్రతాపరెడ్డి - శ్రీ కృష్ణదేవరాయల నాటి సాంఘిక జీవనం లాంటి పరిశోధనాత్మక వ్యాసాలు కూడా ఇందులో ప్రచు రింపబడ్డాయి.

ఇంతవరకు ప్రస్తావించిన పత్రికలే కాకుండా కోకల సీతారామశర్మ గారి ఆంధ్రాభ్యుదయం మాసపత్రిక, కొడిమెల రామాలింగారాధ్యుల శైవప్రచారిణి మాసపత్రిక, భాస్కర్ గారి నేడు అర్ధవార పత్రిక, చివకుల అప్పయ్యశాస్త్రి గారి దివ్యవాణి వారపత్రిక, రాచమల్ల సత్యవతిదేవి గారి తెలుగుతల్లి పత్రిక, సుబ్బరాయ సిద్ధాంతిగారి తరణి మాసపత్రిక, అడుసుమిల్లి దత్తాత్రేయశర్మ గారి దక్కన్ కేసరి, గుండవరపు హనుమంతరావు గారి ఆంధ్రకేసరి, పాములపర్తి సదాశివరావుగారి కాకతీయ మాసపత్రిక, బెల్లంకొండ నరసింహాచార్యుల దేశబంధు పత్రిక లాంటి ఎన్నో పత్రికలు ఆనాటి తెలంగాణ ప్రజానీకానికి, రాజకీయ, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక విషయా లెన్నింటినో అందించాయి, ప్రజాచైతన్యం గావించాయి. వాక్స్వతంత్ర్యం, సభలు, సమావేశాలు పెట్టుకునే స్వేచ్ఛ లేని తెలంగాణ ప్రజలకు పత్రికలచేత ప్రజాచైతన్యం కలిగించవచ్చని పత్రికా నిర్వాహకుల, సహాయకుల ప్రగాఢ విశ్వాసం. శాసనసభలు, ప్రతిపక్షం లేని ఆ నిరంకుశ నిజాం పాలనా కాలంలో పత్రికల యొక్క ప్రాముఖ్యం ఎక్కువ. తెలంగాణ సాంస్కృతిక జాగృతికై పత్రికలు చేసిన సేవలు

అత్యంత ప్రధానమైనవి. ప్రజలు రక్షణగా నిలిచిన పత్రికల పాత్ర అనిర్వచనీయమైంది.

తెలంగాణాను జాగృతం చేసిన పత్రికలు :

వార్తయందు జగతి వర్థిల్లచున్నది అని నానుడి.వార్తలు ప్రజల ఉన్నతిని కాంక్షిస్తాయి. వార్తను తెలుసుకోవడం, చర్చించుకోవడం అనేది మనిషి ఎప్పటినుండో తన సంస్కృతిలో భాగం చేసుకున్నాడు. మన దేశంలో వార్తాప్రసారం పూర్వకాలంనుండి ఉన్నా అవి పత్రికల ర్యూంలో లేవు. మన దగ్గర వకీయ అనే వార్తా మాధ్యమం ఉన్నట్లు తెలుస్తుంది.వార్తలు ఏకకాలంలో చేరుకునే మార్గం చాలా తక్కువగా ఉన్న కారణంగానే సంయుక్త ప్రతిఘటనలు రాలేకపోయాయి. ఇది పాలకులకు చాలా ఉపయోగపడేది. ఉద్యమాలను అణచివేసే వీలయ్యేది. తెలంగాణ ఉద్యమానికి కూడా ఇలాంటి అవస్థలే తోడయ్యాయి. అంగ్లేయులు కేవలం తమ అవసరాల కోసం మాత్రమే పత్రికను, ముద్రణా యంత్రాలను వాడేవారు.తెలంగాణాలోరెండో సాలార్ జంగ్ రాజీనామ తర్వాత ప్రధాని అయిన విఖారుల్ ఉమ్రా ముద్రణా విషయంలో కొంత ప్రయత్నం చేసినట్లు తెలుస్తున్నది. దానివల్ల 19వ. శతాబ్దం చివరినాటికి దేశ భాషల్లో పత్రికలు ఆరంభమైనాయి.ఆనాటి పత్రికలు సదాశయాలు కోసం పనిచేసేవి. వాటిలో కొన్ని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని మూతపడేవి ఆనాటి పత్రికల్లో కొన్ని వాటివాటి స్థితులను, కాలాలను అనుసరించి మాస, పక్ష, వార, దినపత్రికల లాగా మారిపోవడం జరిగేవి.

ఆనాడు పత్రికా నిబంధన లను నిజాం కఠినంగా అమలుపరచే వాడు.అయినప్పటికీ అనేక పత్రికలు వివిధ భాషలో తెలంగాణ ప్రజలను చైతన్యపరచేవి. తెలుగు భాషా సాహిత్య,సాంస్కృతిక, చారిత్రక, సామాజిక అంశాలను పలు పరిశోధనలతో బయటపెట్టివి. ప్రోత్సహించేవి. ప్రతి పత్రిక తెలంగాణను జాగృతం చేయడంలో మణిదీపమై వెలుగొందింది. వీటిలో కొన్ని తెలంగాణ బయట వెలసి, తెలంగాణ కొరకు పనిచేసినవి కూడా ఉన్నవి.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కొత్తపల్లి వీరభద్రరావు విమర్శ దర్శనం

- డా॥. బోయినపల్లి ప్రభాకర్, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల (స్వ), నిజామాబాద్, తెలంగాణ రాష్ట్రం.

బోధన - పరిశోధన - పరిపాలన మొదలైన రంగాల్లో భారతదేశంలో అలాగే విదేశాల్లో వివిధ యూనివర్సిటీల్లో మరియు విద్యా సంస్థల్లో అరవై సంవత్సరాలకు పైగా విశేష అనుభవం కల్గిన అతి కొద్ది మంది తెలుగు ఆచార్యులలో కొత్తపల్లి వీరభద్రరావు గారు ఒకరు.

1959లో ఢిల్లీ విశ్వవిద్యాలయంలో; 1961లో అమెరికాలోని విస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో; 1978లో హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో; హైదరాబాద్, రాజమండ్రిలో (1987) తెలుగు విశ్వవిద్యాలయాల్లో తొలిసారిగా తెలుగు అధ్యయన శాఖ స్థాపన - 1977లో తెలుగు అకాడమీలో 'తెలుగు బోధన భాష ప్రయోగశాల' ఏర్పాటు విషయంలో కొత్తపల్లి వీరభద్రరావుగారు నిర్వహించిన పాత్ర గణనీయమైనది.

తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించిన కొత్తపల్లి వీరభద్రరావు గారు 1942లో విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎమ్.ఏ. తెలుగు కోర్సును ప్రప్రథమ శ్రేణిలో పూర్తి చేశారు. 1956లో అదే విశ్వవిద్యాలయంలో 'తెలుగు సాహిత్యముపై ఇంగ్లీషు ప్రభావము' అనే అంశంపై పరిశోధన చేసినందుకు పిహెచ్.డి. పట్టా అందుకున్నారు. తులనాత్మక సాహిత్యం, తెలుగు- ద్రావిడ భాషల అధ్యయనం మరియు అనువర్తిత భాషాశాస్త్ర అధ్యయనంలో తొలి యూరోపియన్ భాషావేత్తల పాత్రపై ప్రత్యేక దృష్టితో కొత్తపల్లి వారు పరిశోధన, విమర్శను వెలయించారు. వారికి సంస్కృతంలో మంచి పాండిత్యం ఉంది. హిందీ, బెంగాలీ, పంజాబీ, రష్యన్, ఫ్రెంచ్ భాషల్లో మంచి ప్రవేశం ఉంది.

ఉద్యోగ జీవితం ప్రారంభంలో కొత్తపల్లి వారు విజయనగరం మహారాజా కళాశాలలోని ప్రాచ్యభాషల విభాగాధిపతిగా పనిచేశారు. తర్వాత హైదరాబాద్‌లోని తెలుగు అకాడమీలో, ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఆధునిక భారతీయ భాషల విభాగంలో, అమెరికాలో మాడిసన్‌లోని విస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో ఇండియన్ లాంగ్వేజ్ అండ్ ఏరియా సెంటర్లో పనిచేశారు. ఆ తర్వాత హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో తెలుగు ప్రొఫెసర్‌గా, ప్రాంతీయ భాషల అధ్యయన కేంద్ర డైరెక్టర్‌గా, తెలుగు విభాగాధిపతిగా మరియు సామాజిక శాస్త్రాల విభాగం డీన్‌గా పనిచేశారు. 1987-1991 సంవత్సరాల మధ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 'అధికార భాషా సంఘం' అధ్యక్షులుగా పనిచేయడం మరియు కేంద్ర ప్రభుత్వంచే 'సీనియర్ రీసెర్చ్ ఫెలో'గా ఎంపిక కావడం వల్ల ఉద్యోగంతో పాటు అదనపు బాధ్యతలు చేపట్టి కొత్తపల్లి వారు ఆ పదవులకే వన్నె తెచ్చారు. కొత్తపల్లి వారు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ కాన్ఫరెన్సులు మరియు సదస్సులలో పాల్గొన్నారు. అందులో 1981 ఏప్రిల్‌లో మలేషియా కౌలాలంపూర్‌లో జరిగిన 'రెండవ ప్రపంచ తెలుగు కాన్ఫరెన్స్', 1995 నవంబర్‌లో మారిషస్ పోర్ట్ లూయిస్‌లో జరిగిన 'అంతర్జాతీయ తెలుగు అధ్యాపకుల కాన్ఫరెన్స్'లు చెప్పుకోతగినవి.

కొత్తపల్లి వీరభద్రరావు గారి రచనా వ్యాసంగం ప్రధానంగా పరిశోధన, విమర్శ మరియు అనువాద రంగాల్లో కొనసాగింది. తెలుగు సాహిత్యంపై ఇంగ్లీషు ప్రభావము, సి.పి. బ్రౌన్ (1798-1884) అనే పరిశోధనాత్మక విమర్శ గ్రంథాలు; ప్రొ.సుకుమార్ సేన్ ఇంగ్లీషులో రచించిన వంగ సాహిత్య చరిత్రను, డా॥ గోపాల్ సింగ్ ఇంగ్లీషులో రచించిన గురునానక్ అనే గ్రంథాన్ని, ఇంగ్లీషు నవలా రచయిత్రి అనితాదేశాయ్ రచించిన ఫైర్ అన్ ద మౌంటేన్‌ను 'కొండమీది మంట'గా

తెలుగులో అనువదించారు. అలాగే ఆర్థర్ కాటన్, అవతార తత్వవివేచన అనే రచనలు కూడా చేశారు.

కొత్తపల్లి వీరభద్రరావు గారి తెలుగు భాష, సాహిత్యం మరియు తులనాత్మక సాహిత్య అధ్యయనం- పరిశోధన సేవలకు గుర్తింపుగా వారి సార్థక జీవితంలో ఎన్నో అవార్డులు రివార్డులు స్వీకరించారు. 1999లో చెన్నై 'రాజాలక్ష్మి ఫౌండేషన్ సాహిత్య అవార్డు', 2002లో ద సనాతన ధర్మ ఛారిటబుల్ ట్రస్ట్ (భీముని పట్నం) వారిచే 'ద ఎమినెంట్ సిటిజన్ అవార్డు', 2003లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే 'తెలుగు ఆత్మ గౌరవ పురస్కారం' మొదలైనవి అందులో కొన్నింటిని ఉదాహరణగా చెప్పవచ్చు.

కొత్తపల్లి వీరభద్రరావు గారి రచనా వ్యాసంగంలో భాగంగా ఆధునిక తెలుగు భాష, సాహిత్యం - పరిశోధన ప్రత్యేకించి వారి విమర్శ చెప్పుకోదగినది.

తెలుగు సాహిత్యంపై ఇంగ్లీష్ ప్రభావం :

తెలుగు భాషా సాహిత్యాలు మొదటి నుండి ఇతర భాషా సాహిత్యాల ప్రభావాలకు లోనవుతూ వచ్చాయి. సంస్కృత, ప్రాకృత, ద్రావిడ భాషల తర్వాత మధ్య ప్రాచ్య భాషలైన అరబ్బీ, పర్షియన్ మొదలైన భాషలు మరియు ఉర్దూ భాష ప్రభావం తెలుగు భాషపై కలదు. తెలుగు కవులు పై భాషా పదాలను వాడి వాటికి మన భాషా సాహిత్యాలలో స్థిరత్వాన్ని కల్పించారనేది నిర్వివాదాంశం. ఆధునిక కాలంలో వర్తక, వాణిజ్యాల కొరకు మనదేశానికి వచ్చిన పోర్చుగీసు, డచ్, ఇంగ్లీషు, ఫ్రెంచ్ మొదలైన పాశ్చాత్యుల ప్రభావం మరియు వారి భాషల ప్రభావం తెలుగుభాషపై పడింది. వీరందరిలో వర్తక, వాణిజ్యాల్లో మరియు రాజకీయంగా మన దేశంలో స్థిరత్వాన్ని పొందిన ఆంగ్లేయులు, వారి ఇంగ్లీషు భాష మరియు సాహిత్యం తెలుగు భాషా సాహిత్యాలను గణనీయంగా ప్రభావితం చేశాయి.

అయితే వివిధ సాహిత్యాల మధ్య ఆధునిక దృష్టితో కూడిన తులనాత్మక అధ్యయనం మాత్రం చాల తక్కువగా జరిగిందని చెప్పుతూ ఆ లోటును పూరించ డానికి కొత్తపల్లి వీరభద్రరావు గారు 'తెలుగు సాహిత్యముపై ఇంగ్లీషు ప్రభావము' అనే విషయాన్ని పరిశోధనాంశంగా స్వీకరించి ఎంతో జిజ్ఞాసతో పరిశోధించి, మరెంతో పరిశ్రమించి, సవిమర్శకంగా సమగ్రమైన సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి 1956 లో పిహెచ్.డి. పట్టాను సాధించారు. ఈ పరిశోధనలో వారికి మార్గదర్శకంగా ఉండి దారి చూపించే ఉపయుక్త రచనలు తెలుగు భాషలోనే కాక ఏ ఇతర భారతీయ భాషల్లో అప్పటికి రాలేదు. అలాగే ఆనాటికి మన భారతీయ విశ్వవిద్యాలయాల్లోనే కాక పాశ్చాత్య విశ్వవిద్యాలయాల్లో కూడ వివిధ భాషల్లోని సాహిత్యాల మధ్య తులనాత్మక అధ్యయనానికి చెప్పుకోదగ్గ స్థానం లభించలేదు. ఇలాంటి నేపథ్యంలో కొత్తపల్లి వీరభద్రరావు గారు 'తెలుగు సాహిత్యంపై ఇంగ్లీషు ప్రభావం' అనే గ్రంథంలో చేసిన విమర్శ పరమ ప్రామాణికంగా తెలుగు సాహిత్యలోకంలో గుర్తించబడింది.

పాశ్చాత్యుల ప్రభావం వల్ల తెలుగు భాషా సాహిత్యాల్లో వచ్చిన మార్పులను కొత్తపల్లి వీరభద్ర రావు గారు కాలాన్ని బట్టి ప్రభావ ఖండం, వికాస ఖండం అని రెండుగా విభజించారు. మరల ప్రభావ ఖండాన్ని 1. ఉషః కాలం (16,17, 18 శతాబ్దులు), 2. ప్రౌఢ్యయుగం (19 వశతాబ్దం పూర్వార్ధం) మరియు 3. వీరేశలింగ యుగం (19వశతాబ్ద ఉత్తరార్ధం) గా విభజించారు. ఈ ప్రభావ ఖండమే వారి పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం. వికాస ఖండం (20 వ శతాబ్ద ప్రారంభం నుండి) వారి మరో గ్రంథం 'నవ్యాంధ్ర సాహిత్య వికాసం'.

'ఉషః కాలం' అనే ప్రధాన శీర్షిక కింద కొత్తపల్లి వీరభద్రరావు గారు - వర్తక వాణిజ్యాల కోసం భారత దేశానికి వచ్చిన పాశ్చాత్యులు, వారి రాజ్యస్థాపన ప్రయత్నాలు మరియు క్రైస్తవ మత గ్రంథాలతో ఇక్కడి ప్రజలకు ప్రత్యక్ష పరిచయ సంబంధాలు మొదలైన కారణాల వల్ల తెలుగు భాషా సాహిత్యాలలో, సంస్కృతి,

సాంప్రదాయాలలో వచ్చిన మార్పులను విమర్శనాత్మకంగా వివరించారు. ఈ విభాగంలో భాషలో సంభవించిన మార్పులు ప్రధానంగా వాణిజ్యానికి, యుద్ధానికి సంబంధించినవి మాత్రమే ఏర్పడ్డాయని, పాశ్చాత్యుల సాహిత్యాలలోని అంశాలను తెలుగు సాహిత్యం గ్రహించలేదని కొత్తపల్లివారు వాటికి గల కారణాలను చారిత్రక దృష్టితో, సునిశితంగా పరిశీలించి పేర్కొన్నారు.

'బ్రౌణ్యయుగం' ప్రధాన శీర్షిక కింద కొత్తపల్లివారు - ముద్రణాది సాంకేతిక పరిజ్ఞానం, పాశ్చాత్య సాహిత్య పరిజ్ఞానం మన సమాజ, సాహిత్యాలలో విప్లవాత్మక మార్పులను తెచ్చిన విధానాన్ని ఎంతో విపులంగా తెలియజేశారు. ఈ యుగం మనకు, మన భాషా సాహిత్యాలకు ఆధునికతను సంతరించిపెట్టిన అన్ని విషయాలకు మూలకారణమైన యుగంగా కొత్తపల్లి వారు పేర్కొన్నారు. పాశ్చాత్యుల భాషాసేవ అందులో ముఖ్యంగా సి.పి.బ్రౌన్ సాహిత్యసేవ ప్రభావం, ఇంగ్లీషు విద్యావ్యాప్తి, దేశీయులైన విద్యావంతులు, సంస్థానాదీశ్వరుల్లో వచ్చిన మార్పులు, తెలుగు భాషా సాహిత్యాలలో తదనంతర పరిణామ వికాసాలు మరియు ముద్రణ వ్యాప్తి కారణంగా ఊహించడానికి వీలు లేనంతగా తెలుగు సాహిత్యంలోని అమూల్య గ్రంథాలను అచ్చువేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకువచ్చిన విధానాన్ని కొత్తపల్లి వారు విమర్శనాత్మకంగా వివరించారు. తెలుగులో ముద్రణకు సంబంధించిన అనేక విషయాలను మొట్ట మొదటి సారి కొత్తపల్లి వారే ఈ గ్రంథంలో ప్రస్తావించడాన్ని విశేషంగా చెప్పవచ్చు.

'వీరేశలింగయుగం' - మన సామాజిక, భాషా, సాహిత్య చరిత్రలో ఒక విశిష్ట స్థానాన్ని కల్గి ఉందంటారు కొత్తపల్లి వీరభద్రరావు గారు. బ్రౌణ్యయుగంలో బీజాలు పడిన ప్రభావాల, ఉద్యమాల, ముద్రణాది సాంకేతిక విషయాల విజృంభణ ఈ కాలంలో ఉచ్ఛస్థితిలో ఉన్నదని పేర్కొంటూ కొత్తపల్లి వారు ఈ యుగానికి స్రష్టగా కందుకూరి వీరేశలింగం పంతులు గారిని ప్రతిష్ఠించారు. ఇంగ్లీషు విద్య వల్ల వచ్చిన భావ విప్లవం - యుగ సంధిలో సాహిత్య పరిణామం; విస్తృత పరిధిలో ఇంగ్లీషు భాషా సాహిత్యాలతో దేశీయులకు కల్గిన ప్రత్యక్ష సాన్నిహిత్యం వల్ల వచ్చిన మార్పులను - కథ, వ్యాసం, పద్యకావ్యం, రూపకం, నవల మొదలైన సాహిత్య ప్రక్రియలను అనుసరించి వివరించారు. అలాగే ఆధునిక తెలుగు సాహిత్య వికాసానికి సాహిత్య పరంగా, సామాజిక పరంగా ఒక సుస్థిర నేపథ్యాన్ని ఏర్పరచిన కందుకూరి వీరేశలింగం గారి రచనలపై ఇంగ్లీషు సాహిత్య ప్రభావం గురించి కొత్తపల్లి వారు విమర్శనాత్మకంగా నిరూపించారు.

సి.పి.బ్రౌన్ (1798-1884) :

సి.పి. బ్రౌన్ తెలుగు భాషా సాహిత్య అధ్యయనశీలు రందరికీ సుపరిచితమైన పేరు. బ్రౌన్ సేకరించిన తాళపత్ర గ్రంథాలతో, ముద్రించిన పుస్తకాలతో, నిఘంటువులతో, జాబులతో ఆయన సమకాలిక పరిశోధకులకు అలాగే తర్వాతి తరాల పరిశోధకులకు ఎంతో పరిచయం ఉంది. బ్రౌన్ సేకరించి, పరిష్కరింపజేసి, ప్రకటించిన గ్రంథాలు తెలుగు సాహిత్య చరిత్ర గతినే మార్చివేశాయనడం నిర్వివాదాంశం. వారు సేకరించిన గ్రంథాలను ఉపయోగించుకొని గ్రంథ పరిష్కరణ చేసి తమ పేర్లతో ప్రకటించుకొని చిరకీర్తిని సంపాదించినవారు కూడ ఎంతో మంది ఉన్నారు.

ఆంగ్లేయ ఉద్యోగి అయినప్పటికీ, ఎంతో మక్కువతో తెలుగు భాషను నేర్చుకొని, ఎన్నో అమూల్య ప్రాచీన తాళపత్ర గ్రంథాల సేకరణ, పరిష్కరణ మరియు ప్రకటనలకు మూలకారకుడైన సి.పి.బ్రౌన్‌కు సంబంధించిన అంశాలపై వివరణాత్మక గ్రంథం ఒక్కటి కూడా తెలుగులో రాకపోవడం ప్రధాన కారణం కాగా; తెలుగు ప్రజలతో ఆయనకున్న అనుబంధం, ఆయన వంశ వివరాలు, వివిధ ప్రక్రియల్లో ఎన్నో గ్రంథాలను ప్రకటించిన విధం మొదలైనవి ఆంశిక/సహ కారణాలుగా భావించి కొత్తపల్లి వీరభద్రరావుగారు 1963లో 'సి.పి. బ్రౌన్' అనే

గ్రంథాన్ని రచించారు. ఈ రచన కొత్తపల్లి వారి విమర్శక ప్రతిభకు గొప్ప తార్కాణంగా నిలుస్తుంది.

పై విధంగా ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావు గారి రచనలలో ఆధునిక తెలుగుభాష, సాహిత్యం - వాటిపై ఇతర భాషా సాహిత్యాల ప్రభావం - తెలుగు, వివిధ సాహిత్యాల మధ్య ఆధునిక దృష్టితో కూడిన తులనాత్మక అధ్యయన, పరిశోధనలో కొత్తపల్లి వారి విమర్శక ప్రతిభ చెప్పుకోదగినది. ఆధునిక తెలుగు భాష, సాహిత్య విమర్శ గమనంలో కొన్ని అధ్యాయాల సమగ్రతకు కొత్తపల్లి వారి తులనాత్మక పరిశోధన తోడ్పడుతుందని చెప్పవచ్చు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

రాయల కాలంలో – రసిక జీవన చిత్రణ

– డా॥. లోపింటి గిరీష్ కుమార్, ఆంధ్ర విశ్వకళాపరిషత్, విశాఖపట్నం.

కనుపాప కలలో కూడా చూడని నగరం ఏ మానవ చెవి కట్టు కథలు సైతం వినని నగరం విజయనగరం అని అబ్దుల్ రజాక్ వర్ణించడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు అనే విషయం రాయల యుగాన్ని గురించి ఆ కాల సాహిత్యాన్ని గురించి అధ్యయనం చేయడంలో అర్థమవుతుంది. ఈ కాలంలో సాహిత్యం అంతటిలా విరాజిల్లింది అంటే రాయలకు సాహిత్య పట్ల అభిలాష ముఖ్యమైన పాత్ర వహించింది. శ్రీ కృష్ణ దేవరాయలు కాలం స్వర్ణయుగం అని పేరు ఉండడానికి ఆ కాలం యొక్క ప్రజల ఆర్థిక సాంఘిక పరిస్థితులు ఏ రీతిలో ఉండేదో అర్థమవుతుంది. అలాగే రసపోషణ అన్న విషయంలో విజయనగరం అధిక ప్రాముఖ్యత సంతరించుకుంది. క్రీ.శ. 16వ శతాబ్దంలో ఆంధ్రదేశానికి ముస్లిం పాలకులు యొక్క సెగ తగిలింది. మహమ్మదీయుల రాజ్య వైభవం హైందవ సమాజంలో భోగాభిలాషను రేకెత్తించింది. ఆనాటి మహమ్మదీయ పాలకుల ప్రభావం వలన విజయనగరం రాజ్యంలో భోగాభిలాష రేకెత్తించుటకు ప్రధాన కారణం అనడంలో సందేహం లేదు. అలాగే సాహితీవనంలో స్వర్ణయుగం అనబడు ఈ కాలంలో శృంగార రస కావ్యాలు ఎక్కువ ఉన్నాయి. వీటికి ఎక్కువ ఆదరణ లభించడం కూడా జరిగింది. మొదటి సారి సాత్విక శృంగారం మెల్లమెల్లగా రజో, తామస శృంగారంలో సైతం ప్రభువుల చేత మెప్పించబడినవి. వీరి కాలంలో వచ్చిన సాహిత్యాన్ని పరిశీలించినట్లయితే కావ్యాలు నిండా విధి, విటులు, పుష్పలావికలు శాలి గోపికలు, వాళ్ళ శృంగార చేష్టలు, వాళ్లలో యువకులు నర్మగర్భోక్తులు మనకు అడుగడుగునా కనిపిస్తాయి. మితిమీరిన శృంగారం సంఘంలో గౌరవ ప్రదంగా ఉండేది.

రసపోషణ విషయానికొస్తే మొదటి సారిగా రెండవ దేవరాయలు భార్యలు, ఉంపుడుగత్తెలు కలసి 700 మంది అని రజాక్ వ్రాశాడు. కృష్ణదేవరాయలకు 12 మంది భార్యలు అంత:పురంలో 12 వేల మంది ఏముసలివాన్ని తప్ప మగవాడి మొహం ఎరగని స్త్రీలు ఉన్నారని పయేజ్ రాశాడు. అచ్యుతరాయలుకు 500 మంది మరో అంతమంది ఉంపుడు గత్తెలు ఉన్నారని నన్నిజ్ వ్రాశాడు. వారంతా సామంతులు సర్దార్ బిడ్డలే అంటున్నాడు. ఒక్కొక్క ఆమెకు వరుసగా ఒక్కొక్క గది కట్టించాడని ఆ స్త్రీలు గది గుమ్మంలో నిల్చొని విశ్రాంతి తీసుకునేందుకు పోతున్న రాజు గుమ్మంలోనికి వచ్చినప్పుడు ఆహ్వానిస్తుంటారు. రాజు ఆ సమయానికి తనకు తోచిన ఆమె వద్దకు వెళుతుంటాడు అని ఆయన వ్రాశారు. వీరు గాక పరిచారికలు మరో 4 వేల మంది ఉండేవారు. రాజుకి ఇంతమంది భార్యలు, ఉంపెడు కత్తెలు, పరిచారకులు ఉండేవారంటే కారణం స్త్రీని భోగవస్తువుగా పరిగణించడమే, అష్ట భోగాలలో ఇల్లు, నగలు, అత్తర పువ్వు, తాంబూలం, వక్కతో పాటు 8వది స్త్రీ. ఇది పూర్వుల అభిప్రాయం.

ఆ కాలపు ఇంటి నిర్మాణం కూడా అన్ని ఋతువులకు అనుకూలమైన విధంగా ఉండేటట్లు నిర్మించుకున్నారు. ముందు రెండు పక్కల అరుగులు, కమ్ములపై బొమ్మలు తీర్చిదిద్దారు. గోడలపై చిత్తరువులు ఎత్తైన మేడలు, అక్కడే వెన్నెల సౌఖ్యము లభించడానికి చంద్ర శిలలు, కలశములు, గజములు, అవకాశము ఉన్నట్లయితే దాని పక్కనే కృత్రిమమైన పర్వతం అందులో వారి వారి ఇష్టానుసారం తయారుచేసిన గుహలు, మీదికి మెట్లు నీటిపైకి వెదజల్లే దారా జలయంత్రాలు, వేసవిలో ప్రత్యేకంగా చలువదమైన గృహములు గలవు. ఇంటిలో

చిలకలు, హంసలు, నెమళ్లు, పావురాలు, తేల్లు, మొదలైన పెంపుడు జంతువులు కలవు. చిలక బంగారు నెమళ్లకు యష్టి అనబడు విశాల గూటకములు, పలకలు గలవు. ఆ కాలపు వారు వేష రచన గంధ పుష్ప ప్రధానమైనవి, రాచ నగరంలో సుగంధములకు ఒక పెద్ద బాండాగారము ఉండును. కస్తూరి, పునుగు, జవ్వాది, పచ్చ కర్పూరం, కుంకుమ పువ్వు, శ్రీగంధము, అగరు, పన్నీరు మొదలగు సహజ సుగంధ ద్రవ్యములతో మునిగి తేలిన వారు. వారి ఇంట్లో కిటికీల గుండా నిత్యము సుగంధ ధూపములు మెడల్స్ ఉండేవి, సుగంధ ద్రవ్యములను తయారు చేయుటలో ఆ కాలమున ఆంధ్రుల సుప్రసిద్ధులట.

విజయనగరంలో భోగం వారి వేషధారణ చూసి నట్లయితే వలిపె చెంగాని పావట, వెరి పట్టు చీర కట్టుకొని జువ్వది పూసుకొని, చంద్ర కెంపు దువ్వెనతో నెత్తి దువ్వుకుని జారుకొప్పు పెట్టి ఆణి ముత్యాల చేర్లు కంఠమున ధరించేవారు. పచ్చబొట్టు ధరించి గుమ్మడి గింజలు వంటి నామము తీర్చి తాటంకములు దాల్చి మేదపు తీగకు (హరముఖి) భాగం చెంత ముత్తైపుబుగులకి పెట్టి పుంజాల దండన, నేవలము (మనులహారం) వేసుకుని సన్న బట్ట కట్టుకొని సంది దండలకు నెలవంక తాయత్తులు, ఉంగరాలు, మణులు, వడ్డానం, బిల్లల మెలనూలు, భోగము స్త్రీలు ధరించే దిరి రాజు భోగము వారి ఇంటికి వెళ్ళినప్పుడు పన్నీటితో కలిపిన ఒక కస్తూరిని పోసుకుని పొడవైన కుచ్చుటోపీలు పెట్టుకుని ఉండేవారు. చెవిలో ముత్యాలు పెద్ద పోగులు కంఠమందు ముత్యాల హారము ధరించి ఎర్రని అంచు గల రెండు వస్త్రములను దరించి బంగారు పిడి గల కత్తి చేతపట్టుకునేవారు. పరిచారికలు తాంబూలం కరణమును పట్టుకుని వెంటనే ఉండేవారు. ఇవన్నీ ఆ సమయము అలంకరణ ఎలా ఉండేనో తెలుస్తుంది. రాయలకు ఆముక్తమాల్యద, పెద్దన మనుచరిత్ర, నంది తిమ్మన పారిజాతాపహరణం ద్వారా తెలుస్తుంది. సంఘంలో పరిస్థితులు అర్ధమవుతాయి. ఆనందోబ్రహ్మ అనే వాక్యాన్ని శృంగారపరంగా భావించి అన్వయించి చెప్తున్నది వరూధిని. మనస్సు ఇంద్రియలు ఏకాగ్రతగా గాను నిశ్చలంగా గాను దేని మీద నిలిచి ఆనందాన్ని పొందగలరో అదే ఇంపుగా ఉంటుంది. "భూరి సురుడ తలపువ్వు వాడని భోగి" అని దేవేంద్రుడిని కొనియాడడమైనది. రాత్రికి బొండుమల్లెలు ఉన్నవిగా అని గుర్తు చేయడం నాటి గృహస్తుల ఆనవాయితి. అలాగే ఇంటికి వచ్చిన అతిథులకు భోజనంతో పాటు చందన తాంబూలాది కూడా సమర్పించుకునే వాళ్ళు అలాగే ఇంటిలోకి వెళితే అన్ని అంకరణతో పాటు పన్నీరు నీటిలో కలిపి అని ఈ పద్యం ద్వారా తెలుస్తుంది.

"పన్నీటితో గంధము చేసి పూసిన మృగనాభి పసరజగ
గరు దెలవ..." (ఆ.మా 1.75)

ఆనాటి కాలంలో అన్ని వర్గాలకు చెందినవారు ఒక్కరు సొంటి పచ్చ కర్పూరం తాంబూలం వేసేవారు. అది ఉత్తేజకరమైనది అని అందుచేతనే రాజు వందమంది ఉంపెడు కత్తెలతో భోగింపగలిగేవాడని అబ్దుల్ రజాక్ అభిప్రాయ పడెను. ఆ రోజుల్లో స్త్రీకి సమానంగా జుట్టుని పెంచి పువ్వులు పెట్టుకునేవారు. పునుగు, జవ్వాది, చందనం మొదలైన సుగంధ ద్రవ్యాలు ఒంటికి రాసుకునే వాళ్లు సాధారణ వ్యక్తులు కనీసం చందనం అయిన రాసుకునేవాళ్లు ఎప్పుడూ తలలో పువ్వులు వాడకుండా చూసుకోవడం అనేది ధనవంతుడు లక్షణంగా భావించబడింది. విజయనగరంలో భోగపు సానుల సంఖ్య అపారముగా ఉండేది వారిపై గణాచారి పన్ను, గుత్త పన్ను వసూలు చేసేవారు నగరంలో 12 వేల రక్షక భటులు జీతాలు వేశ్యలపై వచ్చే పన్నులతో సరిపోయేది. రాచవారు, ధనికులు, ఉంపెడుగత్తెలను ఉంచుకొనుట, ప్రకటించుట గొప్పగా భావించేవారు. రాజుల కథలు చేత అట్టి రసికతను వర్ణింప చేసుకొంటిరి. సంపన్నులు తమ ఉంపెడు కత్తెలును భోగం వారిని ఉత్తవాల్లో వెంటేసుకొని పోయి జనులు చూసినట్లుగా వారితో సరసాలాడే వారు.

ఆనాడు శృంగార పురుషులకు పూలు లేనిదే పొద్దు పొడవక శతాబ్దాలు గడిచినా "పూలరంగడు" అనే మాట

వింటుంటాం. ఈ మాట వెనక ఇంత చరిత్ర దాగి ఉంది. పురుషులు ఎంత ప్రాధాన్యం ఇచ్చేవారో తెలుస్తుంది. అంతటి రాజులు తమ అంత:పురంల ఓ కాకరండాల్ని పట్టుకోవడానికి అనేక దేశాల అమ్మాయిలను నియమించుకునే వాళ్ళట. అది ఒక రాజ లాంఛనమట. దేవదాసీలను వ్యభిచార వృత్తిలోకి లాగి వారిని గొప్ప గొప్ప వారు అధికారులు ఉంపుడు కత్తెలుగా బాహముటముగా ఉంచుకోవడం చూసి ప్లీజ్ ఆశ్చర్యపడి రాశాడు. రాజభవనంలోకి భోగం స్త్రీలకు ప్రవేశం ఉండేది. హజారా రామాలయంలో నానాభూషణములపై, స్తంభాలపై వేశ్యల చిత్రాలను తీర్చిదిద్దారు. వాటిపై లంగాలు కట్టినారు. దేవి నవరాత్రి ఉత్తవాలు అన్నింటిలో దేవాలయంలో ప్రతి శనివారం వారు నృత్యం చేయవలసినవారే ఉండేవాళ్లు. నవరాత్రుల మధ్యాహ్న నిత్యం ఏర్పడి వారు వారికి విద్య నేర్పించే గురువుకి కొన్ని ఇనాములు రాసి ఇచ్చినారు.

''ఆనందో బ్రహ్మాయని శరీర స్వర్గసుఖమనీయు లనత''ను వారెంత ప్రస్తుతించిన సాంసరిక జీవన సౌందర్యం బొత్తిగా నాటు జనులు త్రునికరించలేదు. ధర్మబద్ధమైన సాంఘిక సంసారికి జీవితం కూడా కొన సాగించారు. ఆనాటి సాంఘిక గృహస్థ జీవన సౌందర్యం తెలుపుటకు పెద్దన్న ప్రవరుడు, పింగళి సూరన సుగాత్రి శాలినులు అనడానికి ఉదాహరణ నేను ఏది ఏమైె నప్పటికీ ఆ జనులు బోగులు కార్యసురులు విజయ గర్వితులు అనడంలో ఎటువంటి సంశయం లేదు. ఈ విదంగా వారు ప్రకృతికి దగ్గర సుఖమైన జీవితం గడిపారు.

ఉపయుక్త గ్రంథ సూచి :

1. ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి - కంభంపాటి సత్యనారాయణ
2. సాహిత్య శిల్ప సమీక్ష - డా॥ జి. నాగయ్య
3. రాయలనాటి రసికత జీవనం - పుట్టపర్తి నారాయణ చార్యులు
4. ఆంధ్రుల సాంఘిక చరిత్ర - సురవరం ప్రతాపరెడ్డి
5. ఆంధ్రుల సాహిత్య చరిత్ర - పింగళి లక్ష్మికాంతం

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అగ్నిపథ్‌ను యువత స్వాగతించాలి

- డా॥. నాగం కుమార స్వామి, రాజనీతిశాస్త్ర విభాగాధిపతి, పాలమూరు విశ్వవిద్యాలయం.

దేశ స్వాతంత్రోద్యమ పొరాటంలోనూ, తదనంతర కాలంలోనూ దేశభక్తిని, జాతీయత భావాలను సకల సామాజిక వర్గాలలో ఏర్పచుటకు జై కిసాన్‌జై జవాన్ అను నినాదం మనుగడలోనే ఉంటూ దేశసేవ సంస్కృతికి పట్టం కడుతూనే ఉంది. అందుకే మన రైతన్నలు దేశ ప్రజలందరి ఆకలిని తీర్చే అన్నదాతలై దేశ అస్తిత్వ జీవనాడికి ఆయువుపట్టులౌతున్నారు. సైనికులు తమ ప్రాణాలను పణంగాపెట్టి దేశ భౌతిక శక్తికి ప్రతిబింబాలౌతున్నారు.

బహుశ అందుకేనేమో మన దేశ పాలక పార్టీలు పాలన పరంగానూ, ఆర్థిక పరంగానూ ఎన్ని ఇబ్బందులున్నప్పటికీ రైతుల, దేశ రక్షణ దళాల మౌళిక అంశాలలో తాత్కాలిక ప్రయోజనం కోసం తొందరపడి రాజకీయ నిర్ణయాలు తీసుకొవు. విలైతే వాటి బలోపేతాలకే కృషి చేస్తాయి. అయితే మానవ జీవితాలను అతివేగంగా ప్రభావితం చేస్తూ శాస్త్ర, సాంకేతిక రంగాలలో వస్తున్న మార్పుల వలన కావచ్చు, అంతర్జాతీయ మార్కెట్ వ్యవస్థలో ఏర్పాడుతున్న బహుళజాతి వ్యవస్థల ఆదిపత్య దోరణుల వలన కావచ్చు, వివిధ దేశాల దౌత్య రంగాలలో చోటు చేసుకుంటున్న అవకాశవాదం సంక్లిష్ట వ్యవహారాల రీత్యకావచ్చు, గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, నేడు బి.జె.పి ప్రభుత్వం అనేక కొత్త వ్యవసాయ, రక్షణ విధానాలనూ, చట్టాలనూ పై రెండు రంగాలలో అమలులోకి తెచ్చాయి. వాటిలో ప్రజా స్పందనను బట్టి కొన్ని అమలుకు నోచుకున్నాయి. మరికొన్ని రద్దు చేయబడ్డాయి. ప్రజాస్వామ్య ప్రభుత్వ పాలనలో ఇది ఒక సాధారణ వ్యవహారమే.

అయితే ఈ నెల 14న కేంద్ర ప్రభుత్వం మెట్రుక్యులేషన్ లేదా ఇంటర్ విద్యా పూర్తిచేసిన యువతకు దేశ త్రివిధ రక్షణ దళాలలో సైనికులుగా సేవలందించుటకు అవకాశం కల్పిస్తూ దాదాపు 40 వేల ఉద్యోగాల భర్తీకి అగ్నిపథ్ పథకంను ప్రకటించి, నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. ఈ పథకం ద్వారా చాలాకాలంగా ఆర్మీ ఉద్యోగాల కోసం దేశ నలుమూలల నుంచి దేశసేవకై ఎదురుచూస్తున్న యువతకు ప్రభుత్వం ఆహ్వానం పలికింది. ఈ పథకం నిబంధనల ప్రకారం 21.5 నుండి 25 సంవత్సరాల వయస్సుగల యుతవ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వం కేంద్రీకృత నిర్వహణ వ్యవస్థల ద్వారా అభ్యర్థుల అర్హతలను పరిశీలించి అగ్నివీరులను ఎంపిక చేస్తుంది. అలా అగ్నివీరులుగా ఎంపికైనవారు నాలుగు సంవత్సరాల కాలంపాటు త్రివిధ దళాలలో సైనికులుగా సేవలందిస్తారు. అందుకుగానూ అగ్ని వీరులకు మొదటి సంవత్సరకాలంలో ప్రతినెల వేతనంగా 30,000 రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుంది. అందులో 21,000 రూపాయాలను నగదు రూపంలో ఇచ్చి మిగత 9,000 రూపాలయలను సేవనిధికి జమచేస్తారు. రెండవ సంవత్సరకాలంలో నెలకు 33,000 లు వేతనంగా పొందగా, 23,000 రూపాయలు నగదు చెల్లించి, 9,900 రూపాయలను ప్రతినెల సేవనిధికి జమచేస్తారు. 3వ సంవత్సర కాలంలో ప్రతినెల వెతనంగా 36,500 రూపాయలు పొందితే ఇందులో ప్రతినెల 25,580 నగదు రూపంలో అగ్ని వీరులకు చెల్లిస్తూ మిగత 10,950 లను సెవనిధికి జమచేస్తారు. 4వ సంవత్సరంలో నెలకు 40,000 రూపాయలు వెతనంగా నిర్ణయించి అందులో 28,000 ప్రత్యక్షంగా నగదు రూపంలో చెల్లించగా, 12,000 రూపాయలను ప్రతినెల సేవనిధికి జమ చేయబడుతాయి. ఇలా నాలుగు సంవత్సరాలకుగాను సైనికుని వ్యక్తిగత సేవనిధిలో దాదాపు 5.012 లక్షల రూపాయలు జమైతాయి. కేంద్ర ప్రభుత్వం కూడా మరో 5.012 లక్షల రూపాయలను కలిపి మొత్తంగా10.04

లక్షల రూపాయలకు వడ్డీ కలిపి పదవి విరమణ పొందుతున్న సమయంలో 11.71 లక్షల రూపాయలను నగదు రూపంలో ఎలాంటి అదనపు ఆదాయ చార్జీలు లేకుండా అగ్నివీరులకు ఒకేసారి ఇస్తుంది. సైన్యంలో విధులు నిర్వహిస్తున్న నాలుగు సంవత్సరాలు ప్రభుత్వమే 45 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తుంది. విధినిర్వహణలో వీరమణం చెందుతే ఒక కోటి నగదును వారి సంబంధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వమే నేరుగా అందజేస్తుంది. మొత్తంగా ప్రతిదశలో భర్తీ చేయబడిన అగ్నివీరుల సైన్యంలో నాలుగు సంవత్సరాల తరువాత 25 శాతం అగ్నివీర సైనికులను వారి పనినైపుణ్యతల, క్రమశిక్షణల ఆధారంగా శాశ్వత సైన్యంలోకి తీసుకొని మిగిత 75 శాతం అగ్నివీరులను బయటకు పంపిస్తారు. అయితే పౌర సమాజంలోకి వచ్చిన వీరికి వారి నైపుణ్యాలనుబట్టి శాస్త్ర, సాకేతిక రంగాలలో తర్ఫీదు పొందినట్లుగా ధృవీకరణ పత్రాలు ప్రభుత్వం ఇస్తుంది. తద్వారా వారు స్వంతంగా పరిశ్రమలను నెలకొల్పవచ్చు. లేదా ఉన్నత చదువుల కోసం బ్రిడ్జ్ కోర్సు సర్టిఫికేట్ ఆధారంగా ముందుకు పొవచ్చు. ఒకవేల స్వంతంగా బిజినెస్ చేయదల్చితే ప్రభుత్వమే అవసరమైన ఋణసదుపాలయాలను కలిపిస్తుంది.

ఇన్ని సదుపాలయాలతో అగ్నిపథ్ పథకంను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే అనూహ్యంగా దేశ వ్యాప్తంగా సైన్యంలో శాశ్వత సైనిక ఉద్యోగులుగా సేవలందించాలని చాలాకాలంగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత ఒక్కసారిగా ఈ తాత్కాలిక సైనిక నియామకాల అగ్నిపథ్‌ను నిరసిస్తూ ఉద్యమించారు. నిరసన రూపాలుకాస్త చెయ్యిదాటి కేంద్ర ప్రభుత్వ ఆస్తుల విద్వంసానికి దారితీసింది. కోట్ల రూపాలయల విలువైన ఆస్తినష్టం జరిగింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ముట్టడి సమయంలో ఆర్మీలోచేరి దేశసేవ చేయాలనుకున్న వరంగల్ ప్రాంతవాసి రాకేశ్ పోలిస్ కాల్పుల్లో మరణిం చాడు. దేశ వ్యాప్తంగా ప్రజా రవాణ వ్యవస్థ చిన్నాభిన్న మైనది. వందలమంది యువత నేరస్తులుగా జైలు జీవితంలోకి నెట్టబడ్డారు. ఆర్మీలో చేరి క్రమశిక్షణ కలిగిన సైనికులుగా సేవలందించాల్సినవారు శాశ్వతంగా సైన్యవ్యవస్థలో చేరుటకే వీలులేకుండా అర్హతను కొల్పోయారు.

ఇదే అదునుగా దేశంలోని బిజెపి వ్యతిరేఖ రాజకీయ పార్టీలు, వ్యవస్థలు, కొన్ని ప్రాంతాలలో ప్రైవేటు ఆర్మీ శిక్షణ కేంద్రాల నిర్వహకులు నిరసనకారులకు తోడైనారు. తద్వారా అగ్నిపథ్ పథకంపై నిర్మాణాత్మకమైన చర్చ జరగపోగా కేవలం బిజెపి వ్యతిరేఖ రాజకీయ క్రీడగా నిరసనలు మరాయి. ఇది చాల దురదృష్టకరం. నిరసన కారులు లేవనెత్తిన విమర్శనాంశాలు ఏమిటంటే, నాలుగు సంవత్సరాల తరువాత అగ్నివీరుల భవిష్యత్తుకు భద్రత ఉండదనీ, తత్కాలిక సైన్య నిర్వహణ వలన యువతకు ఉద్యోగ అవకాశాలు తగ్గుతాయనీ, ఈ పథకం కారణంగా సైనికులలో రెజిమెంటల్ బాండింగ్ పొతుందనీ, ముఖ్యంగా ఈ తాత్కాలిక సైన్య స్వభావం రీత్య సాయుద బలగాల సామర్థ్యం క్షీణిస్తుందనీ, 21 ఏళ్ళ యువతలో మానసిక పరిపక్వత ఉండకపోవచ్చు, వారిపై సైన్యం ఆధారపడటం ప్రమాదకరం కావచ్చనీ, అగ్నివీరులు భవిష్యత్తులో సంఘ విద్రోహశక్తులుగా మారవచ్చనీ, పథకం యొక్క మంచి చెడుల విషయమై మాజీ సైనికాధికారులతోగానీ, ప్రతిపక్షాలతోగానీ సంప్రదించ కుండా నేరుగా పథకాన్నే కేంద్ర ప్రభుత్వం వారు ప్రకటించారనీ, ఇలా అనేక విమర్శలు, వాదనలు ముందుకు తెస్తున్నారు.

నిరసనకారులు, ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి అంశానికి దేశ రక్షణ మంత్రి, త్రివిధ దళాల అధికారులు చాలా సవాదంగా, శాస్త్రీయంగా పరిశీలించి నిరుద్యోగ యువత కున్న అపోహాలను, అపనమ్మకాలను తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఉదాహరణకు అగ్నివీరుల పదవి విరమణ తరువాత జీవిత భద్రతకై పారామిలటరీ, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఇతర భద్రత విభాగాలలో 10 శాతం రిజర్వేన్లను వీరికి కల్పిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రాల పోలీస్ నియామకాలలో చైనాలోలాగా ప్రత్యేక

అవకాశాలు కలిపిస్తామని ప్రభుత్వం చెప్పుతుంది. నిజానికి ఈ పథకం ద్వారా ఆర్మీ నియామకాలు జరిగితే శాశ్వత సైనిక నియామకాలతో పోలిస్తే దాదాపు 3 శాతం ఎక్కువ యువత ప్రతియేడు ఉద్యోగాలు పొందవచ్చు. ప్రస్తుతం రెజిమెంటల్ సైన్య విధానం ద్వారా కేవలం కొన్ని ప్రాంతాల వారి అధిపత్యమే సైన్యంలో ప్రస్ఫుటంగా కనబడుతుంది. ఈ పథకం ద్వారా అన్ని ప్రాంతాల నుండి యువతను దామాష పద్ధతిలో సైన్యంలోని తీసుకోవటం ద్వారా సైన్య వ్యవస్థ దేశ సమ్మిళిత సంస్కృతికి ప్రతిరూపంగా నిలుస్తుంది. తద్వారా దేశ యువతలో సంపూర్ణమైన, నిజమైన జాతీయతావాదం ఏర్పడుతుంది. ప్రపంచంలోనేబలమైన సైన్య వ్యవస్థలను కలిగిన చైనా, రష్యా, అమెరికా, ఇంగ్లాండు, జర్మనీ, ఇజ్రాయిల్, కెనడా వంటి దేశాలలో ఎంతోకాలంగా శాశ్వత సైన్యంతో పాటు ఈ విధమైన స్వల్పకాలిక సైన్య నియమకాల విధానాలు అమలులో ఉన్నాయి. ఈ విధమైన సైనిక నిర్మాణం, నిర్వహణలను పరిశీలిస్తే సాయుధ బలగాల సామర్థ్యం ఎక్కడ క్షీణించినట్లు ఆధారాలు లేవు. పైగా ఒకవైపు సుశిక్షితులైన సైన్యం, మరోవైపు సైన్య నిర్వహణ అనుభవం ఉన్న పౌర సమాజం దేశ రక్షణకై సర్వకాలాల్లో సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. కాబట్టి అగ్నివీరులు పౌరసమాజంలో అవసరమైన పౌర క్రమశిక్షణను ఏర్పాచుటలో దోహద పడుతారు. నిజానికి కార్గిల్ యుద్ధ కాలంలో కొంతమేరకు శారీరకంగా వయస్సు పెరిగిన సైనికులు అనేక శారీరక ఇబ్బందులు పడ్డారని అప్పుడు వార్త కథనాలు కూడా వెలువడినాయి. 20 నుండి 30 సంవత్సరాల యువసైనికులు ఎంతో ఉత్సాహంతో సేవలందిస్తారు. అందుకు అగ్ని వీరులు ఒక మెరుగైన సైన్యంగా అవుతుంది. కేంద్ర ప్రభుత్వం రాబోవు కాలంలో భారత సైన్యంను కొత్త-పాత సైనికుల సమ్మిళిత వ్యవస్థగా తీర్చిదిద్దాలని భావిస్తున్నది. ఇది ఆహ్వానించదగ్గ పరిణామం. అగ్ని వీరులు సమాజానికి కీడు చేస్తారనటంలో ఏ మాత్రం ఔచిత్యం లేదు. ఎందుకంటే ఇప్పటి వరకు మాజీ సైనికులు, అధికారులు ఎక్కడ దేశ ప్రతిష్టకు నష్టం చేసే పనులలో భాగస్వాములైనట్లు దాఖలు లేదు.

నిజానికి కార్గిల్ యుద్ధం తర్వాత దేశసైన్య వ్యవస్థగత నిర్మాణం, నిర్వహణలలో తీసుకోవాల్సిన మౌళిక మార్పులపై జరిగిన సమీక్షలలో వెలువడిన అభిప్రాయ లైతేనేమి, గత కొంత కాలంగా పొరుగు రాజ్యాలైన పాకిస్తాన్, చైనాల మారుతున్న అధిపత్య దౌత్యనీతి వలనైతేనేమి, దేశ రక్షణ వ్యవహారాలలో మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న దృఢ విదేశాంగ విధానాలు సుస్పష్టమే. 21వ శతాబ్దంలో యుద్ధమంటే శాస్త్ర సాంకేతిక నైపుణ్యాల నిర్వహణ వ్యవహారం. దేశమే సైన్యంగా వ్యవహరించాల్సిన అనివార్యత. దేశ దౌత్యనీతి పూర్తిగా ఆచరనాత్మకంగా ఉండాలి. ఇలాంటి తరుణంలో సైన్య బడ్జెట్‌లో రెవిన్యూ బడ్జెట్‌ను శాస్త్రీయంగా మదింపు చేసుకోవడం వాస్తవానికి అవసరం కూడా. క్యాపిటల్ బడ్జెట్‌ను పెంచుకొని ప్రస్తుత కాలానికి అవసరమైన అత్యాధునిక యుద్ధ సామాగ్రిని, యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకోవాలి. ప్రపంచ సాయుద బలగాలలో సంఖ్యాపరంగా 2వ స్థానంలో ఉన్న మన సైన్యంను అన్ని విధాల సంస్కరించకపోతే దేశ భద్రతకే పెను ముప్పు జరగవచ్చు.

"మనిషి, ప్రతిది తన స్వంత అనుభవం నుంచే నేర్చుకోనవసరంలేదు కొన్ని సార్లు ఇతరుల అనుభవాల నుంచి కూడా గుణపాఠం నేర్చుకోవచ్చును"- అని మన ప్రాచీన యుద్ధనీతి తత్వవేత్త చాణిక్యుడు అంటాడు. కాబట్టి దేశ సార్వభౌమాధికారానికి వెన్నెముకైన దేశసైన్య నిర్మాణం, నిర్వహణలో నిరంతర సంస్కరణలూ, జాగురత, తెలివైన దౌత్య వ్యూహాలు అలవర్చుకోవాలి. సుశిక్షులైన దేశసైన్య నిర్మాణంలో భాగంగా అగ్నిపథ్‌ను దేశ యువత స్వాగతించాలి. ముఖ్యంగా అధికార, ప్రతిపక్షాలు దేశ భద్రత అంశాలలోనైనా బుద్ధిజీవులుగా వ్యవహరించాలి. కేవలం భావోద్వేగాల ఓటుబ్యాంకు రాజకీయాలు చేయరాదు. అలాచేస్తే దేశ భవిష్యత్తే ప్రమాదంలో పడుతుంది. ★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మానవత్వ ప్రబోధంలో నాటకాల పాత్ర

– డా॥. జె. వి. చలపతిరావు, ఆంధ్రోపన్యాసకులు, కాకరపర్తి భావనారాయణ కళాశాల (స్వయంపతిపత్రి).

మానవునికి మనోల్లాసాన్ని కలిగించేవి లలిత కళలు, అందులో ఆలోచనామృతమైన ''కవిత్వము'' ప్రధాన మైనది. కావ్యాలు, నాటకాలు, కథలు, ప్రహసనాలు మొదలైనవి సాహిత్యాన్ని పరిపుష్ఠం చేసి దానికి నిండుదనాన్ని తెస్తాయి. వీటన్నింటిలో ''నాటక ప్రక్రియ'' ముఖ్యమైనది. అందుకే ''నాటకాంతంహి సాహిత్యం'', కావ్యేషు నాటకం రమ్యం అనే అభాణకాలు చిర ప్రసిద్ధ లయ్యాయి. ఎంతో ప్రభావశీలమైన ప్రచోదనా శక్తిగల (ఉత్తేజ పరిచే) రచనా పటిమ నాటక రచనకు మూల మైనది.

కథాంశము ఎన్నుకొనుటయందును, సంఘటనలను కూర్చుకొనుటయందును, సన్నివేశములు కల్పించుట యందును, పాత్రలను సృష్టించుటయందును, వాని మనస్తత్వమును చిత్రీకరించుటయందును ఎంతో ప్రౌఢిమ (ప్రావీణ్యత) కలవారే గొప్ప నాటక కర్తలు కాగలరు.

జీవితాన్ని చక్కగా పరిశీలించిన వారికి ఈ ప్రపంచమే ఒక నాటక రంగమని, మానవులు, పశుపక్ష్యాదులు వివిధములైన వైయుక్తిక (విలక్షణమైన) పాత్రధారులని ఈ విశ్వాన్ని నడిపించే శక్తి ఏదో, దానిని సూత్రధారి అని వాటి అనుభవాలు, అనుభూతులను సాంద్రతల (ఎక్కువ తక్కువలను) విశ్లేషణలని తేలుతుంది. అందుకే విశ్వనాటక కర్త షేక్స్ పియర్ ''All the World is a Stage, all are actors, the birth is the entrance as the death is exist'' అని సూటిగా - స్పష్టంగా, తన నాటకాల ద్వారా చెప్పకనే చెప్పారు. అనుభావాలను, అనుభూతులను సన్నివేశాలుగా, సంభాషణములుగా పేర్చి, కూర్చి ఆంగ్ల సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. మానవ జీవన తత్వం విస్తృతముగా అగాధముగా పరిశీలించి రత్నముల వంటి నాటకాలకు సృష్టికర్త అయినాడు. కవికోకిల దువ్వూరి రామిరెడ్డిగారు ''పానశాల''లో ''అంతములేని ఈ భువన మంత పురాతన పాంథశాల, విశ్రాంతి గృహమ్ము అందు నిరుసంజెలు రంగుల వాకిళుల్... బాదుషాలు, బహరామ జెమిషీడులు ఎందరెందరో కొంత సుఖించి పోయిరెటకో పెరవారికి బోటసంగుచున్'' అని తన కవితలో ఈ ప్రపంచము యొక్క నాటకకీయతను శ్రోతల కనులకు కట్టినట్లుగా వర్ణించినాడు.

నాటకరంగ చరిత్ర :

సంస్కృతంలో దశవిధ రూపములున్నవి. అవన్నీ నాటక కళయొక్క గొప్పతనాన్ని తెల్పుతాయి. కవికుల గురువు కళిదాసు, భానుడు, భవభూతి మొదలుగు వారు సంస్కృత నాటకములను సుసంపన్నం చేశారు. అలాగే మన తెలుగు వాఙ్మయమునందును 20వ శతాబ్దపు ప్రారంభం నుండి నాటక కళకు ప్రాచుర్యం ప్రారంభ మైనది.

మొట్టమొదటి పురాణ గాథలను తీసుకొని, పాత్రలను సృష్టించి వాని ద్వారి మానవులకు నీతి బోధ చేసే ప్రయత్నములు జరిగినవి. ''కాలము పరిణామశీలం కదా!'' కావున కవిత్వము నందే నాటకకళ ఉండును. వస్తువులోను, వ్యక్తీకరణలోను మార్పు సంభవించినది. ఆనాటి సమాజమునందలి సమకాలీన సంఘటనలను వస్తువులుగా తీసుకొని రచనలు సాగించుట సాగినది. అటువంటి వానిలో 19వ శతాబ్ధమునందు తెలుగులో వ్రాయడిన ''కన్యాశుల్కము'' నాటకము మకుటాయ మానమైనది (కిరీటము వంటిది). దాని ప్రభావం ఈనాటికిని శ్రీ గురుజాడ అప్పారావు గారిని, అందరి మనసులలో చిరస్మరణీయులుగా చేసినది.

19వ శతాబ్దం ఉత్తరార్ధమున మంచన రాజశేఖరుని

"విద్దశాలభంజిక" అనే సంస్కృత నాటకము "కేయూర బహు చరిత్రము" అను పేరాను, పిల్లలమర్రి పిన వీరభద్రుడు "కాళిదాసుని అభిజ్ఞాన శాకుంతలము"ను, "శృంగార శాకుంతలము" అను పేరాను కావ్యబ్రంధములుగా వ్రాసిరి. బడ్డుచర్ల తిమ్మన (16వ శతాబ్దాంతమున) రచించిన "ప్రసన్న రాఘవము" ఏడు అంకముల నాట్య ప్రబంధము. ఇది తెలుగులోని దృశ్య కావ్య భాగములో ఒక విలక్షణము. తరువాత యక్షగానమను వీధినాటకము ప్రచారములోనికి వచ్చినది. ఇది పండిత, పామరులకు ఆనందము కూర్చెడిది. 13వ శతాబ్దముకే సంచాలక నాటక సంఘములు ఏర్పడినవి. తెలుగునాటక రచన రెండు కాలములలో రెండు శాఖలుగా సాగినది. తెలుగు సాహిత్య ప్రారంభం నుండి క్రీ.శ.1860 వరకు మొదటి దశ. దీనినే 'ఆధునిక నాటక రచనా కాలమని పేర్కొన్నోరు.

క్రీ.శ.1860 లో "మంజరి మధుకరీయము" అను ప్రకరణమును స్వతంత్ర్యముగా రచించిన కోరాడ రామచంద్ర శాస్త్రి గారు తెలుగు నాటక రచన గావించిన వారిలో ప్రప్రధముడు. 1871లో వెంకటరత్నం పంతులు నరకాసుర విజయం, తెనిగించి 1872లో ప్రకటించారు. తరువాత 1883కు అనువాదములు వచ్చినవతీ. 1875లో వావిలాల వాసుదేవశాస్త్రి షేక్స్‌పియర్ రచించిన "జూలియస్ సీజర్" నాటకమును "సీజర్" చరిత్రముగా 1880-1881లో ధార్వాడ నాటక సమాజం వారు సంచార హిందీ నాటకములు ప్రదర్శించిరి. 1886 నుండి తెలుగు నాటక చరిత్రలో వికాసదశ ప్రారంభమైనది. కృష్ణమాచార్యుల నాటకములలో నాంది ప్రస్తావనలే గాక ఆంగ్ల సాంప్రదాయకములైన పూర్వ రంగము, ఉత్తర రంగములుగా విభజింపబడినవి.

1911లో తిరుపతి వెంకట కవులు రచించిన "పాండవోద్యోగ విజయము" ప్రసిద్ధి పొందినది. చారిత్రక నాటకములైన "బబ్బిలి యుద్దం" తరువాత సాంఘిక నాటకములు వచ్చినవి. గురుజాడ అప్పారావు "కన్యాశులబము"లో 5 అంకములు 27 రంగుములు ఉన్నవి. తరువాత దేశకాల పరిస్థితులలో మార్పుల వలన రాజకీయ, సాంఘిక వస్తు వైవిధ్యములతో కూడిన నాటకములు వచ్చినవి. తర్వాత నాటికలూఏకాంకికలు వచ్చినవి.

భమిడిపాటి కామేశ్వరరావు ఏకాంకికలో కచటతపలు ముఖ్యమైనవి. ఆరుద్ర శివశంకర శాస్త్రి, దేవులపల్లి కృష్ణశాస్త్రి మొదలగు కొందరు నాటక రచయితలు, పిల్లల వస్తువులనే వస్తువులుగా గ్రహించి చక్కని నాటికలు వ్రాసిన వారిలో ప్రథములు, మద్దిపట్ల వేంకటరావు, సోమంచి రాములు మొదలైన వారున్నారు. ప్రస్తుతం పాఠశాలలు, కళాశాలలో కూడా వార్షికోత్సవ సందర్భముగా నాటకాలు, ఏకాంకికలను ప్రదర్శిస్తున్నారు.

"సొంత లాభం కొంత మానుకొని పొరుగువారికి తోడుపడవోయ్", "దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్" అన్న గురజాడ వారి ఆశయాలను నూటికి నూరు పాళ్ళు పాటించదగినవి.

అనాటి సమాజము నందలి సాంఘిక దురాచారములను, బాల్య వివాహములు, భోగము మేళములు, సతీసహగమనము, ధనవంతుల ధార్ష్ట్యము, నిస్సహాయుల బలహీనతలను బలవంతులు నిర్దయగా ఉపయోగించుకోవటము. అగ్రజులనబడే వారి మనస్సులందుండే నీచ స్వభావము మొదలగు వాటినన్నింటినీ వస్తువుగా స్వీకరించి సంఘటనలుగా, సంభాషణలుగా, పాత్రలుగా మార్పు చేసి సమాజమునకు చైతన్య మందించి ఎంతో సేవ చేశారు.

వీరికన్నా ముందు వీరేశలింగం పంతులు గారు వివాహములను విధవా ప్రోత్సహించుచూ, బాలికా విద్యాభ్యాసమునకు తోడ్పాటుగా పాఠశాలలు స్థాపించి నాటకములు, ప్రహసనముల ద్వారా సంఘ సంస్కరణకు ఎంతో కృషి చేశారు. అలాగే కాలక్రమములో వస్తువును ఎన్నుకొనుట యందును పాత్ర, సన్నివేశములను కల్పించుటయందును ఎంతో వైవిధ్యము కనిపించినది. పి.వి.రాజమన్నార్. "తప్పెవరిది". ఆత్రేయ-"కప్పలు",

"ఎన్.జి.ఓ." కొడాలి గోపాలరావు - "చైర్మన్" ఇలా భిన్న వస్తువులతో భిన్న భిన్న వ్యక్తిత్వములతో నాటకములు రచింపబడినవి.

పోలూరి హనుమజ్జానకీ రామశర్మ గారిచే రచించ బడిన "భువన విజయం", ఝాన్సీలక్ష్మీబాయి, పద్య వచన నాటకాలు, ''జనాటవిలో జవరాలు'', "జనారణ్యంలో జవరాలు", "శ్రీనాధుడు", "నన్నయ", "తిక్కన" వంటి నాటకాలు కూడా ప్రజాదరణ పొందినవి.

నాటక రచనలో కేవలము నీతిబోధ, సంఘ సంస్కరణలే కాకుండా ఆయా అంశముల యందలి తమ ప్రతిభను చూపగల విభిన్న అంశములతో, వస్తువులతో నాటకకాలు రచింపబడినని. ఇవే కాక, విశ్వ విద్యాలయ ములందును, నాటకము కొరకు ప్రత్యేక విభాగములు ఏర్పడి నాటక కళా పరిషత్తులు స్థాపింపబడినవి. అనుభవజ్ఞులైన పెద్దలు ప్రతిభావంతులైన నటులు వారి రచనలతోపాటు, ఔత్సాహికులైన ప్రతిభాశాలురైన యువకవులు నాటిక రచనలు చేసిరి, సంప్రదాయయ మును పాటిస్తూ వీరు సమాజము నందలి సంఘటనల మూలమునకు వెళ్ళి-వారి సృజనాత్మక శక్తిని నాటక కళకు అందించిరి. ఆంధ్ర విశ్వవిద్యాలయమున కత్తి వెంకటేశ్వరరావు, చాట్ల శ్రీరాము గారు, నటన, రచన, దర్శకత్వ బాధ్యతలను సమర్ధవంతముగా నిర్వహించిరి.

ఒకనాడు సినిమా రంగము నేలిన వారందరూ ముందుగా నాటక కళలో ప్రసిద్ధి పొందినవారే, తెలుగు సినీరంగమునకు ఆ విధముగా తెలుగు నాటక రంగము "జీవగఱ్ఱ" "మూలధాతువు". కాలక్రమములో చక్కగా ప్రయోగింపబడిన నాటకములచే, నటులచే ఉత్తేజితులైన వారు పెద్ద పెద్ద నగరములలో నాటక కళా పరిషత్తులను స్థాపించిరి.

విభిన్నమైన ఇతివృత్తములను తీసుకొని తరువాతి తరములకు మార్గదర్శకాలుగా ఎందరో నిలచిపోయిరి. పినిశెట్టి శ్రీరామమూర్తి, కొర్రపాటి గంగాధరరావు, మోదుకూరి జాన్సన్, ఎన్.ఆర్. నంది మొదలుగువారు విభిన్న అంశములను స్వీకరించి సమాజ సమస్యలకు తమ రచనల ద్వారా వినూత్నమైన ధోరణులలో పరిష్కారములు చూపించి, మానవత్వ విలువలను కళ్ళకు కట్టినట్లుచూపించాయి.

నాటకమనేది ఒక జీవనకళ, అందలి ఇతివృత్తములు, పాత్రలు, సన్నివేశములు జీవిత సమస్యలకు పరిష్కారము లుగా ఉండుటయే గాక మానవుని మనస్సుకు ఉల్లా సమును కూడా కల్గించవలెను. ప్రేక్షకుని ఆలోచింప జేయవలెను. ఒక ప్రదర్శన చూసిన తరువాత మంచి అనుభూతితో పాటు సమస్యలకు తమదైన రీతిలో కనుగొనగలిగే ఆలోచనా రీతిని, ప్రేక్షకులలో కలిగించ వలెను. కేవలము ఆకర్షణ, రసోత్తృత్తియే గాక ప్రేక్షకులు సమాజములో తమ పాత్రలను తాము పరిశీలించు కొనునట్లు ఉత్తేజితులను చేయవలెను. చైతన్యశీలిగా మనిషిని మార్చినపుడే నాటక రంగము సార్ధకత సత్ఫలత పొందుననుట అతిశయోక్తి కాదు.

మనం విన్నదానిని కొంత కాలమునకు మర్చిపోవుటకు అస్కారము కలదు. కాని చూచిన దృశ్యములు మన మెదడులో చిత్రీకరింపబడుటచే, వాని ప్రభావము మన మసస్సుపై చాలా కాలము నిలిచియుండును. మహాత్మా గాంధి ఈ నాటకములలో సత్యహరిశ్చంద్ర, శ్రవణ కుమారుని నాటకములను చూచుటచే అతని మసస్సుపై అవి కల్గించిన చైతన్యముతోనే, తన తండ్రి జేబునుండి డబ్బు దొంగిలించుటను తప్పుగా తీర్మానించుకొనినాడు, దీనిని బట్టి శ్రవ్య కావ్యముల నిశ్చయంబున కన్నా, దృశ్యకావ్యములు మానవుల మనస్సులో నాటుకొని వారిలోని వివేచనా శక్తిని మేల్కలిపి చైతన్యవంతులుగా మార్చగలవని ఋజువైనది.

కావున మంచి నాటకముల ప్రదర్శన వలన మన సమాజములోని ప్రజలలో, ఆలోచనా శక్తిని పెంపొందించి చెడును కడిగివేయుటకు సమసమాజ మార్గదర్శకులుగా వారిని తీర్చిదిద్దుననుటలో ఎంతమాత్రము సందేహము లేదు. అందుకే ప్రస్తుత ప్రభుత్వం హెచ్.ఐ.వి., ఎయిడ్స్

మొదలైన విషయములను గూర్చి ప్రజలలో అవగాహన కల్గించుటకు రూపకములను (టెలిఫిల్ములను) తయారు చేసి వాటిని ప్రదర్శించుచున్నవి. విద్యలేని వారిలో ఈ దృశ్య కావ్యములైన నాటకములు ఎక్కువ ప్రభావమును చూపించి చైతన్యవంతులుగా చేయగలవనుట ప్రత్యక్ష నిదర్శనము.

ముగింపు :

కాలగమనంలో నాటకం స్వర్ణయుగ దీప్తులనుపొంది నేడు అంధకారంలో ఆరిపోతున్న దీపం వలె మిణుకు మిణుకు మంటున్నది. సినిమాలు రాకమునుపు సమాజం లోని ప్రజలకు సాంఘిక పౌరాణిక, ఐతిహాసిక, సందేశాత్మక, వినోదాత్మకమైన నాటకాలు ఎన్నో, ఎన్నెన్నో ప్రజలను అలరించినవి. ఆనాటి ప్రజలకు నాటకాలే ఒక కాలక్షేప వినోదాత్మకమైన వస్తువు. నాటకములోని పాత్రలు, అవి చెప్పే సందేశం ఆనాటి ప్రజలకు శిరోధార్యం, నేటి సినిమాలు ప్రజలకు వినోదాన్ని పంచు తున్నాయే తప్ప, ఎటువంటి విలువలను, సందేశాలను ఇవ్వడం లేదు, కాబట్టే మానవత్వ ప్రభోదంలో నాటికాలు విశేష భూమికను పోషిస్తున్నాయి.

సినిమాలలో పోషించిన పాత్రలను తిరిగి మార్చలేము, కాని నాటకంలో సమాచానికి అనుగుణంగా వచ్చే మార్పులను, వైవిధ్యాలను ఎప్పటికప్పుడు మార్చి ప్రత్యక్షానుభూతిని మిగిల్చేవే నాటకాలు. అటువంటి రసవత్తరమైన నాటకాలను నేడు జాతరలలోను, తిరుణాళ్ళలోను, వండుగల సందర్భముగా, వార్షికోత్సవాలలో, స్నాతకోత్సవాలలో ప్రదర్శించబడు తున్నాయి. ఇలా కాక, ఇదివరలో లాగ నాటకాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. వీని వలన ఎన్నో కుటుంబాలు జీవనాధారాన్ని పొందుతాయి. ఉదా: సురభి నాటక కంపెనీ, తదనుగుణంగా నాటకరంగం ఎంతో అభివృద్ధి చెందింది. నాటక రంగాన్ని అభివృద్ధి పరచడం ఏ ఒక్కని చేతిలోనో లేదు. ఇది సమాజంలోని అందరి బాధ్యత.

"ఆంగికం భవనం యస్వవాచికం సర్వవాఙ్మయం
ఆహార్యం చంద్రతారాది తంవందే సాత్వికం శివం"

ఉపయుక్త గ్రంథసూచి :

1. ఆంధ్రనాటక రంగ చరిత్ర - మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి
2. భారతనాటక చరిత్ర - తెలుగు అకాడమి
3. అలనాటి నాటికలు - ఇంద్రగంటి శ్రీకాంతశర్మ

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

గోరటి వెంకన్న పాటల్లో ప్రజాజీవనం

- డా॥. కె. సురేష్, తెలుగుఅధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్నగర్, జిల్లా. రంగారెడ్డి

'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అనే కవి వాక్కు మనకు తెలుసు. ఎందరో మహాకవులు తమ విద్వత్తు చేత, కవనపటిమచేత సాహితీసీమను పండించారు. గొప్పకావ్యాలతో నవ్యరీతులతో వాదాలతో విభిన్న ప్రక్రియలలో కొత్తపుంతలు తొక్కించారు. అయితే వారిలో కొందరు మాత్రమే ప్రజల జీవనవిధానంలో మమేకమై రచనలు చేసారు. శ్రమైక జీవన సౌందర్యాన్ని గాంచి, వారి కష్టసుఖాలను అనుభవించి, పలవరించి, చైతన్యం కలిగించి, నడిపించిన వారే ప్రజాకవులుగా నిలిచారు.'సుకవి జీవించు ప్రజల నాలుకల యందు' అని జాషువా పలికినట్లు తన పాటద్వారా ప్రజాజీవనాన్ని అందులోని ఆటుపోట్లు లోటుపాట్లను, తరిగిపోతున్న పల్లె సౌందర్యాన్ని, కొల్లగొడుతున్న సామ్రాజ్యవాదాన్ని ఎలుగెత్తి చాటిన ప్రజాకవి గోరటి వెంకన్న.

పాట ప్రాశస్త్యం :

సాహిత్యప్రక్రియలలో పాటది సమున్నత స్థానం. జన హృదయానికి సమీపంగా వెళ్ళిన ప్రక్రియ ఇది. తెలంగాణ ప్రాంతంలోపాటకి ప్రాధాన్యం ఎక్కువ. పాటలోనే జీవన వైశాల్యం, విస్తృతి అధికం. తెలంగాణ సాయుధపోరాట కాలం నుండి నేటి వరకు పాట శక్తివంతమైన సాధనంగా కవులు ఉపయోగించుకున్నారు. కవుల శిల్పనైపుణ్యం, సృజనాత్మక సామర్థ్యం పాటకి అత్యున్నత సాహితీ గౌరవాన్ని సమకూర్చాయి. ఈ విధంగా పాటని సత్కరించిన కవులలో మేటి తెలంగాణ నేలతల్లి ముద్దుబిడ్డ గోరటి వెంకన్న.

తెలంగాణ జీవభాషలో పాటని రాస్తున్నప్పటికీ ఇతివృత్తంలోనూ, అభివ్యక్తిలోనూ సకలపరిధుల్ని దాటి మహాస్వరూపాన్ని సంతరించుకున్నాయి వెంకన్నపాటలు. తెలంగాణనేలని, ఈనేలమీద మనుషుల బహుళపార్శ్వాల జీవితాన్ని ప్రతిఫలించినప్పటికీ ఇతని పాటలు ఇక్కడికి పరిమితం కాలేదు. ఇతివృత్తాల్లోనూ వ్యక్తికరణలోను విస్తృతిని సంతరించుకుంది.

ప్రధానంగా ప్రకృతి, పల్లెజీవితంలోని స్థితిగతుల్ని, మార్పుల్ని, వైరుధ్యాలతో కూడిన జీవనసంవేదనాన్ని తన పాటల్లో చెబుతాడు వెంకన్న. అయితే ఆ పల్లె కేవలం తెలంగాణపల్లె మాత్రమే కాదు. తెలుగు నేల నలు మూలలా అన్ని పల్లెలకు సైతం వర్తించే వైశాల్యం వెంకన్న పాటల్లో ఉంది.

గోరటి వెంకన్న రచనలు అలసెంద్రవంక, ఏకునాదం మోత, రేలపూతలు, వరదగూడు, గిచ్చన్న గిరిమల్లెలో మొదలగు వాటిని పరిశీలిస్తే వస్తువైవిధ్యం అనంతం. శిల్పనైపుణ్యం విలక్షణంగా కనిపిస్తుంది. చాలామంది ఉపేక్షించే అంశాల్లోని తీవ్రతను పట్టించుకుని వాటి లోతును గ్రహించి పాటకోసం ప్రత్యేకంగా కసరత్తు చేసినట్లుగా గాక రాయకుండా ఉండలేనితనం నుంచి రాసినట్టుగా అనిపిస్తుంది. చాలామంది వచన కవిత్వంలో సాధించలేని గాఢత, సాంద్రత వెంకన్న పాటల్లో చూడవచ్చు.

కవిత్వవ్యక్తీకరణ రెండు రకాలుగా చూస్తాం. ఒకటి ఎవరికీ తెలియని విషయాన్ని అందంగా చెప్పడం. రెండోది అందరికి తెలిసిన విషయాన్ని అద్భుతంగా ఆవిష్కరించడం. ఇందులో రెండోది చాలా కష్టం అందరికీ తెలిసిన నిత్యంచూసే విషయాలను అభివ్యక్తీకరించి, ఆకట్టుకోవాలంటే ఎంతో నేర్పరితనం కావాలి. అలా అద్భుత నైపుణ్యం కలిగిన ఆధునికతరంకవులలో గోరటి వెంకన్న అందెవేసిన చేయి.

పల్లె మారిందా? ప్రజాజీవనం మెరుగయిందా?

వెంకన్నపాటల్లో పల్లె, ప్రకృతి మాత్రమేకాదు పట్టణ,

నగర జీవిత ఒత్తిళ్ళ నడుమ నలిగిపోతున్న మనుషుల వ్యథ ఉంది. మధ్యతరగతి మనుషుల వైరుధ్యాలు, అర్థరహిత ఆర్భాటాలు కనిపిస్తాయి. ఈ రకంగా జీవితపు సకల పార్శ్వాన్ని ఎలా పట్టుకోగలిగాడా అనిపిస్తుంది. అతని పాటలు చదివితే మనం ఎక్కడ ఉన్నాం? ఏమి కోల్పోతున్నాం? ఎటుగా ప్రయాణిస్తున్నామో చెబుతాడు.

నేడు అందరూ ఘనంగా చెప్పుకుంటున్న ఈ 'హైటెక్' యుగంలో పేదవాడు బీదరికంలోనే మగ్గిపోతున్నాడు. విద్య వైద్యం, కూడుగుడ్డ, గూడు కనీస అవసరాలు కూడా తీరడం లేదని బాధపడతాడు వెంకన్న. అంతేకాదు నిలదీసి అడుగుతాడు.

ఏమి మారే ఏమి మారెను రా! ఈ పేదల బ్రతుకులు ఎందుకింత హీనంగున్నయిరో!
అంగారకగ్రహముమీద అడుగు పెడతాడంట మనిషి
చంద్రమండలంమీద ఒకడు విందుహోటల్ కడతాడంట
మండలానికో ఇంటర్నెట్ మాడల్ గా నేడొచ్చిందంటా
స్టాక్ మార్కెట్ రేటే పెరిగి ఇండియా చుక్కల కెగిసిందంటా
ఈ సంపద పెంచిన కష్టజీవులకురో ఈనాటికి గూడా
కంటినిండా శోకమున్నదిరా ॥ఏమి మారే॥

అని ప్రశ్నిస్తాడు.

శాస్త్రసాంకేతిక రంగాలలో మనం అభివృద్ధి సాధించడం మంచిదే. అయితే అందుకు కారకులైన శ్రమజీవులను విస్మరించడం తగదంటాడు. నేటికీ ఎంతోమంది నిరు పేదలు కష్టాలకడలిని ఈదుతున్నారు. వారి కనీస అవసరాలను తీర్చలేని యాంత్రిక అభివృద్ధి ఎవరికోసం?

పల్లె సౌందర్యం :

పల్లెలో పుట్టి పెరిగిన వెంకన్నకు అక్కడి ప్రతి చెట్టు,పుట్ట, గట్టు, చేనుచెలక అన్నీ నేస్తాలే. అక్కడ తిరిగాడే ప్రతిపక్షి, నడయాడే జంతువులు, ప్రవహించే నదులు, వాగులు, వంకలు అన్నీ ఆత్మబంధువులే. అందుకే ప్రతి పువ్వులోను, నెలవంక నవ్వులోను పులకిస్తాడు.

నా పల్లె అందాలు చూసితే కనువిందురో
నా పల్లె అందాలు
ఎత్తు వంపులతోని డొంకదారుల చూడు
ఏపుగా పెరిగినట్టు యాపలు ఈదులు చూడు
అల్లుకున్న అడవి తీగల దొండపాదలురో ఎనా పల్లెఎ
సారము లేని భూముల ఊరు చుట్టంతా మొలసి
బారెడు మందల కొనలకు బంగారపు వన్నెగలిగి
వంగీన పొదలల్ల తంగేడు పూలున్నాయో ఎనా పల్లెఎ

ఇలా ప్రతి తరువు, చెరువు, చెట్టు, పిట్టలోని సౌందర్యాన్ని పల్లె స్వచ్ఛదనాన్ని ఆస్వాదింపజేస్తాడు. మనలను ఆ సహజ వాతావరణంలో విహరింప చేస్తాడు.అయితే మారుతున్న కాలంలో ప్రకృతిలో అసమానతలు వాతావరణ అసమతుల్యం ఏర్పడినప్పుడు కరువుకాటకాలు సంభవిస్తే దుఃఖిస్తాడు. మనము ప్రకృతి వనరులను పాడు చేస్తున్నామని వాపోతాడు.

వాగు ఎండిపాయెరో పెదవాగు తడిపేగుఎండి పాయెరో
అందాల దుందుభి అలసెంద్రవంక ఎలమెరుపుతీగ
తడిపరుపుబండ- ఆరుగాలం పారే వాగుల నీటిచుక్క లేకపాయె
వాగు ఎండిపాయెరో

అని వాగులు వంకలను సంరక్షించుకోవాలని ఉద్బోధిస్తాడు. నీటి సంక్షోభంతో కొట్టు మిట్టాడుతున్న నేటితరం, నీటియుద్ధాలను ఎదుర్కోబోయే రాబోయే తరాలకు హెచ్చరిక జారిచేస్తాడు.

పల్లెల్లో బాల్యం :

మానవ జీవితంలో కల్లాకపటం ఎరగని బాల్యం ఒక మధురస్మృతి. అందులోనా పల్లెల్లో చిన్నప్పుడు ఆడుతూ పాడుతూ చేల వెంబడి, గట్ల వెంబడి, ఇసుకతిన్నెల్లో విహరించే దృశ్యాలు మనోహరం. ఏది జరిగినా మాకోసమే, ఏది చూసినా అదిమాదే అని ఎల్లలు లేని స్వేచ్ఛా విహంగాల మాదిరిగా ఎగిరే పిల్లల మనస్తత్వాన్ని ఎంతో అందంగా తన పాటలలో ఆవిష్కరించి అందరిని ఒకసారి తమ అందమైన బాల్య జీవితంలోకి తొంగి చూసేలా చేస్తాడు.

పాట పాడేటి పిల్లలు ఊట సెలిమల్లో
ఆటలాడేటి పిల్లలు మోటగిరికల్లో
వాగులోని చేపలోలే ఈదుతున్నారో
పొద్దున రెల్లుగడ్డిలాగా ఊదుతున్నారో
ఏలే ఎన్నెల్లో పిల్లలు ఏలే ఎన్నెల్లో
ఎత్తు వంకర గట్టు నుంచి వంపులోదుంకిన్రో
మెత్తని ఇసుకకుప్పల మీద గంతులేస్తున్రో
చిట్టి చేతులతోనే పిట్టగూళ్ళు కడుతున్రో
పికిలిపిట్టల చూచి గూటికి రమ్మని పిలిచిన్రో
ఏటి కెరటాలతోని పోటీ పడుతున్రో
ఎగిరే కొంగల బారు చూసి పరుగులు పెడుతున్రో
ఏలే ఎన్నెల్లో పిల్లలు ఏలే ఎన్నెల్లో

అలా ఆనందంగా సాగిపోయే పిల్లలు పైనవెళ్లే కొంగల గుంపును చూసినప్పుడు సంతోషంగా చేతులు తిప్పుతూ తమగోళ్ళపై పేరు చెక్కిపొమ్మని అమాయకంగా అడుగుతుంటారు. తమ గోళ్ళపై ఉన్న తెల్లటి మచ్చలు చూసి పాలుపోసి పోయాయనిఆనందపడతారు.

గాలిలోన ఈదుకుంటూ గంగ వైపురుకుతున్నా కొంగమ్మా
ఓ కొంగమ్మా- పల్లె పిల్లడుగుతుండ్రు పాలంట పోసిపోవే కొంగమ్మా
గోరుపై పేరంట రాసిపోవే కొంగమ్మా

అలా స్వచ్ఛమైన భావనలో పెరగాల్సిన బాల్యం, నేటి కంప్యూటర్ యుగంలో ఏమైపోతుందో? ఏ కంప్యూటర్ గేమ్స్ చక్రాల కింద నలిగిపోతుందో ఈనాటి తరమే ఆలోచించాలి.

చేతివృత్తులు :

దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు. చేతివృత్తులు, కుటీర పరిశ్రమలు వర్ధిల్లినప్పుడే దేశసౌభాగ్యం విలసిల్లుతుందని చెప్పిన గాంధీగారి మాటలు అక్షరసత్యాలు. అయితే నేడు పల్లెలోని వృత్తిపనుల వారు ఎలా ఉన్నారు? ఒకప్పుడు వస్తుమార్పిడి వ్యవస్థలో ఒకరినొకరు ఆదరించుకున్న చేతివృత్తులు ఏమైనాయి?

కుమ్మరివాముల తుమ్మలు మొలిసెను
కమ్మరి కొలిమిలో దుమ్ము రేగెను
పెద్దబాడిశ మొద్దు బారినది
సాలెలమగ్గం సడుగులిరిగినవి
నా చేతివృత్తుల చేతులిరిగినాయో నా పల్లెలోనా
గ్రామస్వరాజ్యం గంగలోన బాయే ఈ దేశంలోనా
॥పల్లె కన్నీరు॥

పల్లె కన్నీరు పెడుతుందని, కనిపించని కుట్రలో సమస్త వృత్తిపనుల వారు నలిగిపోతున్నారని వెంకన్న రాసిన పాట తెలుగుదేశం అంతట మారుమోగింది.ఎందరో విమర్శకుల మన్ననలు పొందింది. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సామ్రాజ్యవాద పునాదుల్ని కదిలించింది. నేటి సమాజంలో జరుగుతున్న పరిస్థితుల్ని కళ్లకు కట్టి చూపించింది.ఆ వృత్తిలోనే కొనసాగకున్న వేరే ప్రత్యామ్నాయం చూపించే నాథుడే లేడు.

ఈదులన్నీ వట్టి మొద్దులైనవి ఈతకల్లు బంగారమైనది
మందు కలిపిన కల్లును తాగిన మంది కండ్ల నిండూసులైనవి
చల్లని బీరు విస్కీ ఎవడు పంపే నా పల్లెల్లోకి
బుస్సున పొంగే పెప్సికోల వచ్చే నా పల్లెల్లోకి
॥పల్లె కన్నీరు॥

ఇలా మల్టీనేషన్ కంపెనీల గురించే కాక పల్లెల్లో అంతరించిపోతున్న కళలు కళాకారులు, దర్జీ, విశ్వకర్మ, కంసాలి, చిన్న వ్యాపారులు, బుడగజంగాలు మొదలైన వారి అగచాట్లను ప్రస్తావిస్తూ పాశ్చాత్య ధోరణులను ఎండగడతాడు. ప్రజాజీవనంలోని ప్రతిఅంశాన్ని స్పృశిస్తూ సాగే ఈగేయం ఈశతాబ్దానికే హైలైట్ గా నిలుస్తుంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

సంబంధ బాంధవ్యాలు :

ఎన్ని తరాలు మారినా ఎన్ని యుగాలు గడిచినా మానవ ప్రేమసంబంధాలు నిత్యం కొనసాగుతూనే ఉంటాయి. కుటుంబం తల్లిదండ్రులు, కొడుకులు కూతుళ్లు, తాతయ్య నానమ్మ, అమ్మమ్మ ఇలా ప్రేమను

పంచే ఆత్మీయ అనుబంధాలు, అనురాగాలు మానవజన్మ ఉన్నంత వరకు ఉంటాయి. సుఖదుఃఖాలు వాటి వెన్నంటే ఉంటాయి. పల్లెల్లోని మనుషులమధ్య ఉండే అనురాగ, ఆప్యాయతలను వివరించే సన్నివేశాలు వెంకన్న పాటల్లో కోకొల్లలు.

నేటికీ పల్లెల్లో సరుకులు నిత్యావసరాల వస్తువులు కొనడానికి సంతలే ఆధారం. ఆ సంత యొక్క సౌందర్యాన్ని వర్ణిస్తూ ఒక పల్లె పడుచు అంతరంగాన్ని ఆవిష్కరిస్తాడు కవి.

అమ్మ నాయన మీద బెంగపెట్టుకున్న
అత్తింటి కొచ్చిన కొత్త కోడలు పిల్ల
సరుకుల నెపముతో సంతకంటని వచ్చి
పుట్టినూరొల్లోస్తే పట్టుకోని ఏడ్చి
చెల్లెలి తమ్ముని క్షేమడిగినంక
అమ్మనురమ్మనమని చెప్పి రాగాలు పెడుతుంది
॥సంతా మాఊరు సంత॥

అలాగే సంసారంలోని సరిగమల్ని, పేదరికంలో చాలి చాలనిజీతంతో భార్యాభర్తలు సంసారనావను నెట్టు కొస్తున్నప్పుడు ఎలాంటి ఒడిదుడుకులు ఎదురవుతాయో వినిపించి, వారి అన్యోన్యతను ఆధునిక జంటలకు గుణపాఠంగా వివరిస్తాడు.

తాగి పెళ్ళంతోని తగువుపడతాడొకడు
తాగమని పెళ్లాన్ని బ్రతిమిలాడుతడొకడు
చీర బేరంకాడ చిన్నగొడవ జరిగి
అలిగినా పెళ్లాన్ని అడుక్కుంటాడొకడు
సంతలో సంసారమంత బయటేసుకొని
ఇంటికొయ్యేముందు ఇద్దరొకటవుతారు
॥సంత మా ఊరు॥

పగటికలలుకనే యువత :

'కలలుకనండి.. వాటిని సాకారం చేసుకోండి' మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఉవాచ. అయితే చాలామంది యువత ఆధునిక జీవనానికి అలవాటుపడి కష్టంలేకుండా ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆరాటపడుతుంటారు. అలాంటి వారికి మేలుకొలుపుగా...

వవ్వారే మావోనికి వచ్చిందంట ఓ కలా
వవ్వారే మావోనికి
ఇంటర్ పరీక్ష రాసి ఎంట్రెన్స్ గీకినట్టు
రామయ్య కోచింగులో ర్యాంకు తెచ్చుకున్నట్టు
ఖరగ్ పూర్ ఐఐటీలో కంప్లీట్ చేసినట్టు
టాటా కొలువాఫరొస్తేవెయిటింగులో పెట్టినట్లు
వీసాదొరికి అమెరికాకు లేచి పైకిపోయినట్లు
॥వవ్వారే॥

ఈ ఆశలన్నీ మంచివే కానీ ఆచరణలో పెట్టకపోతే, కష్టపడి చదవకపోతే అవి అడియాశలు కాక తప్పదని హెచ్చరిస్తాడు. ఇంకా సినిమావ్యామోహం, జూదం వంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని ఆకాంక్షిస్తాడు.

కవి క్రాంతదర్శి. సమాజంలోని విషయాలను ఎత్తి చూపడమే కాకుండా మంచిచెడ్డలను వివేచించే తాత్వికుడు. అంతేకాకుండా భూత వర్తమాన భవిష్యత్తులలో జరిగే మంచిని ప్రబోధించి మార్గనిర్దేశం చేయగలవాడు. ఈ నిత్య చైతన్యస్రవంతిలో తేలియాడ చేసిన కవి గోరటివెంకన్న మహనీయుడు. ప్రజా జీవనప్రయాణం అభ్యుదయ పథంలో పయనించిన నాడు, ప్రజలంతా సుఖశాంతులతో మనగలిగినప్పుడు, అందరికీ సమన్యాయం, సమాన అవకాశాలు కలిగినప్పుడే కవిత లక్ష్యం నెరవేరుతుంది.

ఉపయుక్త గ్రంథాలు :

1. అలసెంద్రవంక
2. ఏకునాదం మోత
3. రేలపూతలు
4. వరదగూడు- గోరటి వెంకన్న పాటలు

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు ప్రజల జీవితాలలో భాగమైన జానపద కళారూపాలు

- లక్ష్మి కుమారి వెయిలపల్లి, పరిశోధకా విద్యార్థి, తెలుగు విభాగం, ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం

ఆదిమ వర్గరహిత సమాజాలలో కళలన్నీ కూటి పెంపుదల కోసం తోడ్పడే ప్రయోజకరమైన విద్యలే. వానరుని నుండి నరుడు పరిణమించాక, తన కాళ్ళపై తాను నిలబడ్డాక, చేయి తిరిగాక, పనిముట్లు చేసుకొనే విద్య పట్టుబడ్డాక, ఆదిమానవులు ప్రాథమిక కళలను సంఘజీవితానికి వాడుకునేవారు. శ్రమలోనుంచి శ్రమకోసం కళలు పుట్టాయి.

ఒకరి వుద్దేశాలను ఇంకొకరికి సైగలతో చెప్పుకొంటూ వేటాడేదశలో కలిసికట్టుగా కూతలు పెట్టినా, కుప్పి గంతులు వేసినా, కూనిరాగాలు తీసినా, కూటపు చిందులు తొక్కినా! గోడలపై బొమ్మలు గీసినా, ఏ మానవ వ్యాపారమైనా కూటి కోసమే జరిగేదే. ఆదిమసమాజంలో మానవులందరూ కలిసి ఉన్నట్లే కళలన్నీ కూడా కలిసి ఉమ్మడిగా వుండేవే. మొట్టమొదటి మోత (వాద్యం) కూత (శుష్క శబ్దాలు), ఆట (నృత్యం) మాత్రమే కలసి ఉండేవి. అప్పటిదశలో మానవజాతికి మాటలు పూర్తిగా రావు.

మాటలొచ్చి రాగానే పాటలు పుట్టాయి. మాటలు శ్రమలోంచి శ్రమకోసమే పుట్టినట్లు పాటలు కూడా పని కోసమే అవసరమయ్యాయి. శరీరకష్టం కావిస్తున్నప్పుడు కరచరణాల కదలికలకు అనుగుణంగానే లయ తాళం నిర్ణయమవుతాయి. పాటను ఆదిమ సమాజాలలో ఏ ఒక్కడో రాయడు. గుంపులోని అందరూ దానిని అల్లుకుంటూ పాడుకొంటూ పని చేసుకొంటారు. పని పాటలన్నీ కూటి కోసమే. ఆట(నృత్యం), మోత (వాద్యం), పాట (గీతం) విడదీయరాని కళలయ్యాయి. ఈ మూడింటినీ "కార్యత్రికం" అని అంటారు. కూటి కోసం వేటాడే ఒడుపులు చెప్పడానికి ఇతర విద్యలు కూడా అవసరమయ్యాయి.

మానవసమాజం ఎంత పరిణితి చెందినా ఆహార సేకరణదశలోనే ఇంకా జీవిస్తున్న ఆదిమజాతులు కొన్ని నేటికీ ఉన్నాయి. వీళ్ళు ఎక్కువగా కొండలలోనూ, అడవులలోనూ కొంచెం తక్కువగా పల్లపు భూములలో జీవిస్తూ అనాది జీవన విధానాలనే అనునరిస్తూ వస్తున్నారు. జంతుజాలాన్ని వేటాడడానికి ఈ ఆదివాసులు వాడే ఆయుధాలు సర్వసాధారణమైనవి. వెదురుదెబ్బను విల్లుగా, వెదురునారను అల్లి తాడుగా గూర్చి వెదురు ముక్క బాణంగా వుపయోగిస్తారు. వెదురుగొట్టాన్నే కలుగులు తవ్వడానికి గరిక కర్ర పనికొస్తుంది. చేపల వేటలో వలలు, కొడములు, ఊచలు, జువ్వలు అవసరాన్ని బట్టి అదునుకు వస్తాయి. కొన్ని జంతువుల కోసం ఉచ్చులు పన్నుతారు. వేటలో జంతువులు పడాలంటే వేటగాడికి ఆయా జంతువుల అలవాట్లు, ఇష్టాయిష్టాలు, నడకలు, వరుసలు, అరుపులు మొదలైనవన్నీ తెలిసిఉండాలి. ఆహార సముపార్జన చేసే ఆదిమవాసులు పిట్టలు కూసినట్టు, మృగాలు అరచినట్టు వేటలో ధ్వన్యనుకరణ చేయడం చిన్నప్పట్నుంచీ నేర్చుకుంటారు. పన్నిన వలలో గోరింకలను ఇరికించడానికి వాటిని ఏమార్చగల ఉపాయాలు వాళ్ళకు తెలుసు. తమ తలలకు పొదలు వలె కనపడే ఆకులను, కుండలను తగిలించుకొని ఎద్దులమాటు నుండి గోరింకల అరుపులను అనుకరించి ఆ పిట్టలను వంచించుతారు.

వేటకు వెళ్ళే ఆదివాసులు అడుగులో అడుగు వేసుకొంటూ ఎచ్చరికగా వుంటూ చిటుక్కుమన్నా నాలుగు పక్కలా కలయచూస్తూ పుట్టల చాటున, పొదల మాటున నక్కి అడవిపందినో, లేడిపిల్లనో పడవేయగలరు. వేటాడ వలసిన చిన్న జంతువుల భోగట్టాలు. యావత్తు తెలుసుకొన్నట్టే పెద్ద జంతువుల వాత పడకుండా వీటిని కూడా బాగా పరిశీలించి వాటినడకలు, అరుపులు, వగైరాలు

నేర్చుకుంటారు. వీటిని తీరిక సమయాలలో అనుకరిస్తూ పిల్లలకు ఆ విద్య నేర్పుతారు.

ఆటవిక దశలోని ఈ పశుపక్ష్యాదుల అనుకరణే అభినయానికి ప్రాతిపదిక. భావకుని నాట్యశాస్త్రంలోనూ ఇతర గ్రంధాలలోనూ కనపడే హస్తాలూ, కరణాలు వగైరాలు పశు పక్షులకు సంబంధించినవే.

1. కర్తరీ ముఖం (అమ్మ ముక్కు), 2. మయూర (నెమలి) 3. శుక తుండం (చిలక ముక్కు) 4. సర్పశిరం (పాము పడగ) 5, మృగశీర్షం (లేడి తల) 6. లాంగూలం (తోక) 7. సింహవచనం (సింహం మోము) 8. హంసాస్యం (హంస ముఖం) 9. భ్రమరం (తుమ్మెద) 10. హంస పక్షం (హంస రెక్క) 11. సందంశం (గట్టి పట్టు) 12. ఊర్ణనాభం (సాలీడు) 13. ముష్టి (పిడికిలి) 14. కపోత (పావురం) 15. కటక (ఎండ్రకాయ) 16. మత్స్య (చేప) 17. కూర్మ (తాబేలు) 18. వరాహ (పంది) 19. గరుడ పక్షి (గెద్ద) 20. గజదంతం (ఏనుగుదంతం).

ఈ నృత్యహలలోనేగాక 108 కరణాలలో భుజంగ త్రాసికం, వృశ్చికం, గజ క్రీడితం, గరుడప్లుతం, సర్పితం, హరిణప్లుతం, సింహ క్రీడితం, వృషభ క్రీడితం మొదలైనవి కూడా వేటాడే ఆటవికదశలో మానవుడు గమనించి అనుకరించినవే. ఈ నృత్యహస్తాలూ, కరణాలూ, వివిధ కాలాలకూ, వివిధ ప్రాంతాలకూ, వివిధ మానవ పరిణామ దశలకు సంబంధించినవన్న సంగతి విస్మరించ కూడదు. ఆహార సేకరణ దశలో ఆదిమజాతులు తమతమ సంచార భూముల్లో తమకు ఆహారయోగ్యాలైనా జంతుజాలాన్నే పరికించి పరిశీలించి అనుకరించే వారు. ఏమైనా అభినయకళ ఈ దశలోనే మొలకెత్తింది. అట్లాగే సంగీతం కూడా ఈ దశలో ప్రాథమికస్థితిలో ఉండేది.

చెట్టుని, జంతువునీ ఆరాధనా యోగ్యంగా భావించి, తమ మూలపురుషులు వాటి నుంచే పుట్టుకొచ్చారు కాబట్టి ఆ పవిత్ర చిహ్నాలని నరకడం కాని చంపడం గానీ పాపాలనే నమ్మకం ఈ దశలో వుండనే వుండదు. ఆడా మగ యధేచ్ఛగా జతకట్టడమే గాని పెళ్ళి తంతు ఏదీ వుండదు. మనిషి చచ్చిపోతే పాతి పెట్టడమే గాని మరే కర్మకాండా కనబడదు. అనురాగాలూ, అనుబంధాలూ అప్పటికి అంకురించలేదు. ఈ దశలోని ఆదివాసుల కళలన్నీ కేవలం జీవనోపాధికి సంబంధించినవే తప్ప అంతకుమించినవి కావు.

వేటలో జంతువులు పడనప్పుడు కడుపు నింపు కొనడానికి మానవుడు ఆకులూ, అలమలూ, కాయలూ, పళ్ళూ, దుంపలూ, వేళ్ళూ, పువ్వులూ, కంకులూ, తేనెపట్టులు మొదలైనవాటిని ఆహారంగా వాడుకొన్నాడు. ఈ సముపార్జనదశలోనే ఆహారోత్పత్తి ప్రాథమిక సత్యాలను మానవుడు తెలుసుకొన్నాడు. అయితే పనిముట్ల తయారీలో కొంత మెరుగైన ప్రావీణ్యం వచ్చే దాకా ఆదిమజాతుల వాళ్ళు ఆహారోత్పత్తికి పూనుకొనలేదు. సంచార జీవితానికి స్వస్తి చెప్పి ఊళ్ళు కట్టుకొని ఒక చోట నిలకడగా వుంటేగాని సేద్యానికి వీలుండదు. కట్టుకున్న ఊరు ఎంత చిన్నదైనా ఎంత ప్రాథమిక దశలో వున్నా అది స్వయంసమృద్ధిగా సాగాలంటే ఎన్నోవిద్యలు తెలుసుకోవాలి. వివిధ గ్రంధాలలో ప్రాచీనులు అరవై నాలుగు కళలుగా పేర్కొన్న వీటిలో ఏయే జీవనాధార విద్యలున్నాయో తెలుసుకుందాము.

1. పశువుల శరీరము నుండి చర్మములు తీసే నేర్పు.
2. చర్మాన్ని మృదువుగా చేసే నేర్పు.
3. మట్టితో, కర్ర, రాయి, లోహాలు మొదలైనవాటితో వివిధ వస్తువులు చేసుకునే విద్య.
4. పాలు పితుకుట మొదలుకొని నేయి కాచడందాకా గల వివిధప్రక్రియల జ్ఞానం.
5. నువ్వులు మొదలగువాటి నుండి నూనె తీయడం.
6. వస్త్రాలు నేయడం.
7. దున్నడం, విత్తడం మొదలైన సేద్యం పనులు
8. లోహాలుండే ప్రదేశాలు గుర్తించడం
9. ఇళ్ళు కట్టే విద్య
10. గడ్డి, వెదుళ్ళతో, వేముతో ఆసనాలూ, మంచాలూ, కంచాలూ అల్లడం.

ఈ విద్యలన్నీ గ్రామసుఖజీవనానికి చాలా అవసరమైనవి. వ్యవసాయం చేసేవాళ్ళు, పశుపాలన చేసేవాళ్ళు గ్రామానికి కావలసిన ఆహారాన్ని సమకూర్చు తారు. ఈ అన్నదాతలకు కావలసిన పనిముట్లనూ, పరికరాలనూ, పాత్రసామాగ్రినీ, ఇళ్ళనూ, వాకిళ్ళనూ సమకూర్చే గ్రామ శిల్పులను 'పంచాణం' వారని తెలుగునాట పిలుస్తారు. వీళ్ళనే కంచరి (కంచుపనులు చేసేవాడు), కమ్మరి (ఇనుపపనులు చేసేవాడు), కంసాలి (బంగారపు పని చేసేవాడు), ముచ్చె (తోలుపనులు చేసేవాడు), వడ్రంగి (కర్రపనులు చేసేవాడు) ఈ అయిదుగురినీ పంచాణ లేదా పంచహాణం వారంటారు. కొన్ని గ్రామాలలో ముచ్చెకు బదులు కాసే (రాతి పనిచేసే వారు) కనబడుతాడు. ఈ గ్రామశిల్పులవల్ల ఊరివాళ్ళ అవసరాలన్నీ తీరుతూ వుండేవి.

ఊరు కట్టుకొన్నాక ఊరిపేర్లు వివిధ కుటుంబాల వాళ్ళు వేర్వేరు ఇళ్ళలో నివసిస్తూవచ్చాక ఇంటి పేర్లు ఏర్పడ్డాయి. ఒకే ఇంటి పేరున్న జంట జత కట్టకూడదనే అంక్ష వచ్చింది. చెట్టులోనూ, పుట్టలోనూ, పశువులోనూ, పక్షిలోనూ దేవతాశక్తులున్నాయనే భావనకు ఆస్కారం వచ్చింది. గ్రామాలు వెలిశాక గ్రామదేవతలు వెలిశారు. ఆహారోత్పత్తి సాధనాలు మెరుగుపడి పంటను నిలువ చేసుకోవడం పొరుగువూళ్ళతో సరుకులు మార్పిడి చేసుకోవడం, వ్యాపారాలు చేయడం మొదలైన పరిణామాలు వచ్చాక గ్రామదేవతలు పుట్టుకొచ్చారు. గ్రామదేవతల ఉత్సవాలలో చిందులు వేస్తూ ఊరేగు తారు. జాతరలో బోనాన్ని వీధుల్లో జల్లుతూ "పాలి!పాలి!" అని కేకలు పెట్టే సందర్భంలో తప్పెటలు, కొమ్ము బూరలూ మొదలైన వాద్యాలు మోగుతూనే వుంటాయి. ఊరివారందరి ఊరేగింపు సాగుతూనే వుంటారు.

ఇదీ మన తెలుగు ప్రజలు చేసే మొట్టమొదటి ఆరాధనా నృత్యం అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఊరందరి మంచి కోసం ఊరి వారందరూ కలిసి జరుపు కునే కార్యక్రమాలు ఇవి. గ్రామదేవతల పురాణాలను, పేరంటాళ్ళ చరిత్రలను,వీరులగాధలను పాడేవారికి ప్రత్యేకస్థానాన్ని ఇచ్చారు.

ఆసాది :

దళితులలో పూజారివర్గానికి చెందినవారిని ఆసాదులు అంటారు. అమ్మవారిజాతరలో పోతును వేయటానికి ముందు ఆసాదులు అమ్మవారిపై పాటలు పాడుతారు. మాదిగ ఆసాదులు చేడిక వాయిస్తూ మాతంగ కన్యలతో సంచారం చేస్తూ వుంటారు. జాతరలో మాతంగకన్యలు ముఖ్యులు. పూనకం వచ్చాక నోటికొచ్చిన తిట్లు తిడతారు. చేతిలో వున్న కర్రతో ఊరి వాళ్ళను కొడుతూ వాళ్ళను పవిత్రులను చేసేది మాతంగికన్యే. ఈమెకూడా అమ్మ వారిపై పాటలు పాడుతూ చిందేస్తూంది, మాదిగ ఆసాదులు ఎల్లమ్మకథను గానం చేస్తూచెప్తారు.

ఉగ్గుగొల్లలు :

ఎల్లమ్మ కథను నృత్యగానాల ద్వారా ప్రదర్శిస్తారు.

బడ్డెవారు :

నూతులు, చెరువులు నిర్మించే కులం వారు, సంచార జీవులు, తమతో పాటు ఎల్లమ్మ విగ్రహాన్ని తీసుకువెళ్తారు. ఏటా జాతర చేస్తారు. కులంలోనివాడే పూజారి. బడ్డె లేక వడ్డెవారు పచ్చబొట్లుకూడా పొడుస్తారు. ఆదిమదశలో చిహ్నాలను పచ్చపొడవడం ఆచారం. వడ్డెవారు తాము పచ్చ పొడుస్తున్నప్పుడు ఆయా వ్యక్తులకు బాధోపశమనం చేయడానికి తెలుగు పాటలు కూడ పాడతారు.

కొమ్ములవారు :

కథా కథనంలో గాధకులు వాడే వాద్యాలలో ముఖ్యమైన వానిని బట్టి వారిని పేరుతో పిలవడం సాధారణమే. తిత్తి, తాళము, వీరణాలు, కొమ్ములూ ఉపయోగిస్తూ గంగ కథలు, కాటమరాజు కథలను నృత్య గానాలతో ప్రదర్శించే గోసంగి బీరన్న సంతతివారైన మాదిగలను కొమ్ములవారని పిలుస్తారు. కార్యతికమైన నృత్య గీతవాద్యాలతోపాటు, వీరు అలేఖ్యం కూడా కథాకథనానికి ఉపయోగిస్తారు. పెద్ద చీరల మీద చిత్రించిన గంగమ్మ చిత్రాలనూ కథలలోని వివిధ

ఘట్టాలను చూపెట్టే చిత్రాలనూ గుడారం గోడలకు వేలాడదీస్తారు. ఈ గుడ్డలను తెరచీరలంటారు. కొమ్ముల వారిని తెరచీర భక్తులని కూడ పిలుస్తారు. వీరు యాదవుల గోత్రాలను చెప్తారు. గంగ తర్కం కథను చేసేటప్పుడు గంగమ్మ వేషం, కాటమరాజు వేషం వేసుకున్న వాళ్ళు నాట్యం చేస్తారు.

గంగిరెద్దులవారు :

పాడి పశువులంటే గ్రామీణులకు ప్రాణం, కొన్ని కొన్ని వికారాలతో పుట్టే లేగలను గంగిరెద్దులవారికి ఇచ్చేస్తారు. వాటిని తీసుకుపోయి ఎంతో ఓపికతో శిక్షణ ఇచ్చి ఆ దూడలను ప్రదర్శన ప్రవీణులను చేసి వాటి మీద గంగెద్దులవారు తమ జీవితాన్ని గడుపుకొంటారు. ఎద్దుతోపాటు ఒక చాలా పొట్టి ఆవును కూడా వెంట తిప్పుతూ ఆ రెండింటినీ భార్యా భర్తలని చెప్పి వాటి వాటి తగువులలో తలదూర్చి భంగపడి గంగెద్దువాడు బతిమాలి దూరంగా వెళ్ళిన ఎద్దుతో రాజీపడతాడు. మానవుల స్వభావాలను జంతువులచేత విమర్శింపచేసే వైదుష్యం గలది గంగెద్దులవారి కళ.

గరుడ స్తంభం దాసరి :

శంఖం, జేగంట, దీపపు సెమ్మా, రాగి చెంబు, హనుమంతుడి బిళ్ళ అనే ఐదు గుర్తులతో యాచించే గాయకులను దాసరులంటారు. వీరి దీపపు సెమ్మాని గరుడ స్తంభం అంటారు. కొందరిని శంకు దాసర్లనీ, కొందరిని గరుడ స్తంభం దాసరులని పిలుస్తారు. వీరు గాథలను గానం చేస్తారు.

గద్దె చెప్పువారు :

రాబోయే కాలంలో జరిగే మేలు కీడుల గురించి రాగవరసను సుదీర్ఘంగా చెప్పేవారు. సర్వసామాన్యంగా స్త్రీలే ఈ విద్యలో మేటివారు. (సోది చెప్పేవారు)

గొండలవారు :

ఆరె వారి లాగ వీరు మరాఠీ దేశం నుంచి వచ్చిన వాళ్ళు. అమ్మవారి కొలువు జరిపాక వీళ్ళు కొరివి చిందులు వేస్తారు. దేశస్త బ్రాహ్మణులను యాచిస్తారు.

గొల్లలు :

గొల్ల వారు పశుపోషకులు, వీరు గోపాలురేకాక భూపాలురని వారి వీర గాథలు చెప్తున్నాయి. కొన్ని శాసన ప్రమాణాలు దొరుకుతున్నాయి. వీరు ధనపాలురు అని కూడా చెప్పాలి. బొక్కసం గొల్లలు అనే పేరు మధ్య యుగాలలో వచ్చింది. వీరు యాచకులు తమ వీరగాథలను గానం చేసే కొమ్ములవారినీ, పిచ్చుకకుంట్ల వారినీ పోషిస్తూనే తమ వీరుల చరిత్రలు తామే గానం చేస్తూ కథనం చేస్తున్నారు. ఈ గాథకులు గొల్లవారిలో కొన్ని శాఖలకే పరిమితులయ్యారు.

చిందుమాదిగలు :

జాతరలన్నీ చాలా మట్టుకు పగటి పూట జరుగుతాయి. ఆ కొలుపులను పురస్కరించుకొని జానపద రూపాల ప్రదర్శనలు ఉండేవని వూహించవచ్చు. పగటిపూట బయలాటలాడే మాదిగలను చిందుమాదిగలంటారు. వీళ్ళ ఆహార్యం ఈకళారూపం యొక్క అత్యంత ప్రాచీనతను తెలియజేస్తుంది.

జంగంలు :

వీరు వీరశైవ గాథకులు, నుదట విభూతి, ఒంటికి పంచె కట్టుకొని చేతికి రుమాలు, తల పాగా ధరించి చేతిలో జోడు గుమ్మెటలు తట్టుతూ, చలికి మువ్వలు అందెలు ధరించి సితారా మోడుతూ వంతవాడితో కలిసి నాట్యం చేస్తూ శైవగాథలను ప్రసంగం చేస్తారు. వీళ్ళలో గంట జంగాలు, బుడిగి జంగాలు అనే తెగలున్నాయి. జంగం కథకులు చాలా ప్రాచీనులూ ప్రసిద్ధులూ ఈ గాథకులు దేవాంగులను ఆశ్రయిస్తారు.

జక్కులవారు :

ప్రాచీనకాలం నుంచీ జానపద రూపకాలను ప్రదర్శించేవారిని జక్కులవారంటారు. వీరి పేరు సంస్కృతీకరించితే వచ్చే యక్షులు అన్న పదం నుండి యక్షగానాలు పేరు తెచ్చుకున్నాయి. శ్రీనాథుడు జక్కుల యక్షగానాలనూ పేర్కొన్నాడు. జక్కులవారు నాట్యాలనూ, నాట్య రూపకాలను ఆడతారు. తెలుగు దేశపు నృత్య సంప్ర

దాయంలో జక్కిడి అనే ప్రత్యేక నృత్యం వుంది. తమిళంలోనూ మళయాళంలోనూ వీరిని 'చాక్కియార్' అంటారు.

దాసరులు :

కురవ, గొల్ల, బలిజ, సాతాని కులాల నుండి వైష్ణవాన్ని స్వీకరించి దాని ప్రచారానికి అంకితమైన వారిని దాసరు లంటారు. వీరితో గూళిందాసర్లు, చిన్న దాసర్లు, దండె దాసరులు, x పొగ దాసర్లు, బక్క దాసర్లు, బట్ట దాసర్లు, భాగవత దాసరులు, మాల దాసరులు అనే తెగల వారున్నారు. సంకీర్తనలు, నాట్య నాటకాలలో వైష్ణవ గాధలను ప్రచారం చేయడం వీరి వృత్తి. పురుషులే స్త్రీ వేషాలను కట్టి నాట్యం చేస్తారు. వీరి స్త్రీలు, పూసలు, బుట్టలు మొదలైనవి అమ్ముతూ జీవిస్తారు.

దొమ్మరులు :

సాము గరడీ విద్యలను జనరంజకత్వానికి ప్రదర్శించే వారు. ఆడా, మగా కలసి ఆటలో పాల్గొంటారు. ఆడవాళ్ల కాళ్ళకు, మగవారి కాళ్ళకు ముప్పలు ఉంటాయి. నేలమీద మొగ్గలు వేయడం, గెంతులు వేయడం మొదలయినవి చూపిస్తారు. త్రాడు మీద నడుస్తారు. తలమీద దొంతర కుండలను పెట్టుకొని విన్యాసం చేస్తారు. వీరు విద్యలు ప్రదర్శించేటప్పుడు డోలు మోగుతూనే ఉంటుంది. ఈలలు కేకలు హాస్య సంభాషణలు పాటలు రేగుతూ వుంటాయి. దొమ్మరులే దిమ్మరులు.

పంబలవారు :

అంకాళమ్మ, ఎల్లమ్మ మొదలైన శక్తుల కథలను పంబజోడు వాయిస్తూ కథనం చేసే గాధకులను పంబల వాళ్ళంటారు..

పగటి వేషగాళ్ళు :

పాత్రోచితమైన ఆహార్యం, నేపథ్యాలతో పాత్రోచిత భాషను ఉపయోగిస్తూ సంఘంలో వున్న వివిధ మనస్తత్వాలను ఆకళింపుచేసుకొని అభినయిస్తూ పగటిపూట ఇళ్ళ ముంగిట ప్రదర్శనాలిచ్చే నటులను పగటి వేషగాళ్ళంటారు. సమకాలీక, సామాజిక విమర్శ వీళ్ళ వేషాలలో విన్యాసాలలో ఉట్టి పడుతూ వుంటాయి. గ్రామంలో కొన్నాళ్ళపాటు మకాం చేసి రోజుకో వేషం ధరించి ఇంటింటికీ వెళ్ళి ప్రదర్శనలు ఇస్తారు.

పిచ్చుకుంట్ల వారు :

గంట, తిత్తి వాద్యాలతో కాపులు, గొల్లలు, మొదలైన పోషకకులాల వారి బిరుదులు గోత్రాలు పఠిస్తూ ఆయా కులగాధలను గానం చేసేవారిని పిచ్చుకుంట్ల వారంటారు. వీరిలో తమ పోషకుల వంశచరిత్రలను వీరు పాటలలో భద్రం చేసే జానపద చారిత్రకులు, వీరగాధలు గానం చేస్తారు..

పొడపోతులవారు :

విశాఖ గోదావరీ మండలాల్లో యాదవులను యాచిస్తూ వారి గోత్రాలను చెప్పి కాటమరాజు కథలను గానం చేసేవారిని పొడపోతులవారని పిలుస్తారు. వీరు కథను రాగవరుసలు చెప్పేటప్పుడు వాద్యాలనేమీ ఉప యోగించరు. వంతలు "ఆ" అని దీర్ఘాలు తీస్తూ 'ఆ' కొడుతూ వుంటే కథ చెప్తారు.

బాలసంతువారు :

రాయలసీమ, తెలంగాణ ప్రాంతాలలో వీరగాధలను గానం చేసేవారిని బాలసంతోషంవారనీ, బాలసంతు వాండ్లని పిలుస్తారు. కర్నూలు ప్రాంతాలలో వీరు బొబ్బిలి కథలను నవాబుకథలను గానం చేస్తారు. అదిలో గంగా గౌరీ సంవాదం వంటి శైవకథలను పాడేవారు. తెల్లవారు జామున గంట వాయిస్తూ ఇళ్ళకువచ్చి జోస్యం చెప్పి వెళ్ళిపోవటం కూడా వీళ్ళ కార్యక్రమం.

బీదన్నలవారు :

శివుని చేతిలోని డమరుకం వంటి ఒగ్గువాద్యాన్ని మోగిస్తూ కథలు చెప్పే ఈ గాధకులను ఒగ్గోళ్ళు అని కూడా పిలుస్తారు. అయితే బీదలన్న వారు వీరణాలను, తప్పెటలను కూడా వాడుతారు. బీరన్న వీరి ఇలవేల్పు. వీరు కురుమజాతి గొల్లలకు పౌరోహిత్యం చేస్తారు. కొమిరెడ్డి మల్లన్న కథలను గానం చేస్తారు.

బుడబుక్కలవారు :

ఒగ్గు, డమరువంటి బుడబుడిక అనే వాద్యాన్ని ఉప యోగించటం వల్ల ఈ శకునాలు చెప్పే సంచార జీవులను బుడబుక్కలవారంటారు. బాలసంతోషులు వారిలాగ వీరు కూడా తెల్లవారు జామున వచ్చి జోస్యం చెప్తారుగానీ వీరిని చూసి పిల్లలు భయపడతారు. బుడబుక్కలవారు మరాఠీ దేశం నుండి వచ్చిన వారు. అంబా భవానీని, ఆంజ నేయుడిని వీరు ఆరాధిస్తారు. పంట రైతు చేతికొచ్చిన సమయంలో బుడబుక్కలవారు గ్రామాలకు వచ్చి యాచిస్తారు.

బైనీండ్లు :

బవనికలను వాయించడం వల్ల బననీలనీ, పంబలను వాయించడం వల్ల పంబలవారనీ ఈ బైనీళ్ళను పిలుస్తారు. నెల్లూరు ప్రాంతంలో వీరిని బైనాటి అని కూడా పిలుస్తారు. వీరు ఎల్లమ్మ పరశురాముని కథలు చెప్తారు. బదనిక అనే వాద్యాన్ని జమిడికి అని కూడా అంటారు. వీరు ఆంధ్రదేశమంతటా ఉన్నారు.

బొమ్మలాటలవాళ్ళు :

కర్రబొమ్మలు, కీలుబొమ్మలు, తోలుబొమ్మలు, బుట్టబొమ్మలు, మొదలైన బొమ్మలను ఆడించేవాళ్ళను బొమ్మలాటల వాళ్ళంటారు. నృత్య, గీత, వాద్యాల కార్య క్రికముతో పాటు అలేఖ్యాన్ని కూడా కలుపుకున్న కళ ఇది. కర్రబొమ్మలనే కొయ్యబొమ్మలని కూడా పిలుస్తారు. కీలుబొమ్మలనూ, తోలుబొమ్మలను చీరమరుగుల ఆడిస్తారు. తోలుబొమ్మల నమూనాలోనే పిల్లల కోసం తాడెక్కుబొమ్మలు, తోలుబొమ్మలు చేసి సంతలలో అమ్ముతారు. బుట్టబొమ్మలలో రెండురకాలున్నాయి. గుర్రం. నెమలి వంటి వాటిని ఆటగాళ్ళు నడుముకు పెట్టుకొని నాట్యం చేయడానికి అనువుగా చేయడం, చిన్న ఈతచెట్టంత బుట్టబొమ్మను చేసి, దాని నడుము ఆటగాని నడుము దగ్గరికి వచ్చేటట్టు చూసి రంగులతో వివిధ రూపాలను నిర్మిస్తారు. కాళ్ళకు గజ్జెలు కట్టుకొని తప్పెట్లవాద్యానికి నాట్యంచేస్తూ బుట్టబొమ్మలను ఆడిస్తారు. ఈ బొమ్మలాటలు ఉత్సవాలలో, ఊరే గింపులలో రక్తికడుతూ ఉంటాయి.

భట్రాజులు :

రాచకొలువులలో వందిమాగధులు తప్పనిసరిగా వుండాలి. వందులు స్తోత్రపాఠాలు చదువుతారు. మాగధులు వంశచరిత్రలు బిరుదులు చదువుతారు. వీరు ఆశుకవులు, మధుర గాయకులు, వీరిని తెలుగులో భట్టులంటారు. వీరు తమ పేరు చివర రాజు, మూర్తి అనే పదాలను చేర్చుకుంటారు. కాకతీయులకాలం నుంచీ వీరున్నారు. ఆ సామ్రాజ్యం చితికిపోయిన తర్వాత భట్టులు వెలమ, కమ్మ, కాపు కులస్తులను ఆశ్రయించారు. చిన్న చిన్న సంస్థానాధీశుల చెంత చేరారు. యుద్ధ యాత్రలలో వీర గీతాలను వీరు ఆలపిస్తారు. వీర మరణం చెందిన వారి సాహసకృత్యాలను ఆశువుగా వర్ణిస్తారు. మన తెలుగుప్రజల వాస్తవచరిత్రను పద్యరూపంలో భద్రపరచిన ఘనత భట్రాజులదే. వీరు తమ పోషకులాల వారింటి పెళ్ళిళ్ళలో పెళ్ళికొడుకును అలంకరించి పీటల మీదకు తీసుకువస్తారు. తెలుగు సాహిత్యంలో గణనీయమైన కావ్యం రాసి తరువాత వాళ్ళకు వరవళ్ళు పెట్టిన కవి భట్టుమూర్తి. రాచరికాలు పోయాక భట్రాజులు సంపన్న గ్రామీణుల నాశ్రయించి స్తుతిస్తూ జీవిస్తున్నారు.

భాగవతులు :

పురాతనగాధలను నాట్యరూపకాలుగా, కలాపాలుగా, నృత్యగీత వాద్యాలతో ప్రదర్శించే మేళం వారిని భాగవతు లంటారు. మన రాష్ట్రంలో చాలా కులాలవారు నాట్య మేళాలుగా ఏర్పడి ఆట భాగవతాలను, కలాపాలను, వీధి భాగోతాలను ఆడుతుంటారు.

వీరఖడ్గాలు :

కొమ్ములు, జేగంట, డోలు, తప్పెట, రుంజులు, వీరంగం, శంఖం మొదలైనవాద్యాలు మోగుతూ వుండగా జాతరలో వీరభద్ర పళ్ళెం పట్టినపుడు ఖడ్గం పట్టుకొని చదివే పద్యాలను ఖడ్గాలంటారు. కోమట్ల కన్యకా

పరమేశ్వరి పూజలలో, సాలెల చౌడేశ్వరి జాతరలో, కంసాలుల కాళికా దేవి ఆరాధనలో, అమరు బనారి వీరభద్రుని సేవలో వీటిని వంత గంగులు అశ్వరభ, శరభ, అంటూ వుండగా గానం చేస్తారు. చౌడమ్మ ఖడ్గాలు చౌడమ్మ జాతరలో చదువుతారు.

వీరముష్టివారు :

వీరు దొమ్మరివారిలాగే శరీర వ్యాయామ విన్యాసాలలో ఆరితేరినవారు. శైవులు కన్యకమ్మమీద పాడుతారు. దేవాంగులను, కోమట్లను, బేరి చెట్లను యాచించి చెట్ల కింద బతుకుతారు. శివాలయాలు, మఠాలు మొదలైన వాటికి కాపలా కాస్తారు.

ముగింపు :

ఈ వ్యానంలో తెలుగు ప్రజల కళారూపాల ఆవిర్భావం. కాయకష్టం చేసే ప్రజలు అందరూ, అన్ని కాలాలలో కష్టపడేవారు. వాళ్ళంతా ఒకటిగా ఉండాలన్న సత్యాన్ని గుర్తించారు. అందుకే పంచాణం వారూ, బేరిశెట్లు, దేవాంగాలు, బేడర్లు, మాదిగలూ వంటి కులాలవాళ్ళు ఎడమచేతి కులాలుగా ఏర్పడ్డారు. తాబేదారులయిన కులాలవాళ్ళూ కుడిచేతి కులాలుగా ఏర్పడ్డారు. ఇప్పటికీ మన రాష్ట్రంలో కొందరు కుడిపైట వేసుకుంటారు. మన జానపద సాహిత్యాన్నీ, మనం నమ్మే సిద్ధాంతాలను జనం దగ్గరకు తీసుకు వెళ్ళాలంటే ఈ కళారూపాలే ప్రధాన సాధనాలు.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

త్యాగయ్య కృతులు – మానవ విలువలు

– డా॥. యు. రమ్యజ్యోతి, తెలుగు శాఖాధ్యక్షులు, ప్రభుత్వ పురుషుల కళాశాల(స్వ.ప్ర), కడప.

పోతన వలె రాజాశ్రాయాన్ని నిరసించి, తన జీవితాన్ని, సంగీతాన్ని రామునికే అంకితమిచ్చినవాడు, కర్ణాటక సంగీత త్రిమూర్తులలో ఒకడిగా ప్రసిద్ధి చెందినవాడు త్యాగరాజు. త్యాగయ్య పద్దెనిమిదవ శతాబ్దానికి చెందిన ఒక గొప్ప వాగ్గేయకారుడు. అందుకే డా. ఎస్. గంగప్ప గారు తన 'తెలుగులో పద కవిత' అనే గ్రంథంలో 1750 నుండి 1850 వరకు వరకు గల కాలాన్ని త్యాగయ్య యుగంగా అభివర్ణించాడు. త్యాగయ్య 24 వేల కీర్తనలు రచించినట్లుగా తెలున్నున్నా, ప్రస్తుతం మనకు లభ్యమవుతున్నది ఏడు వందల ఐదు మాత్రమే. ''వాల్మీకి ఇరవది నాలుగు వేల శ్లోకములలో రామాయాణాన్ని రచింపగా, ఆ రామ చరిత్రను ఇరవది నాలుగు వేల కీర్తనలతో త్యాగరాజు రచించెనని ప్రతీతి కలదు. నేడు మనకు దొరికిన త్యాగరాజు కీర్తనలు ఏడువందల ఐదు మాత్రమే''1 అని త్యాగరాజు కవిత్వం పై పరిశోధన చేసిన డా. ఎస్. శమంతకమణి గారి అభిప్రాయం.

త్యాగయ్య సంగీత సాహిత్యాలు రెండింటిలోనూ ప్రతిభ కలిగినవాడు. వీరి గురువు గారు శొంఠి వెంకట రమణయ్య గారు. తంజావూరును పాలించే 'శరబోజి మహారాజు' త్యాగయ్యను తన ఆస్థానానికి పిలువగా (ఆహ్వానించగా), ''నిధి చాలా సుఖమా రాముని సన్నిధి సేవ సుఖమా'' అని కృతిని పాడి, తాను రాజాస్థానికి రావడాన్ని తిరస్కరించిన గొప్ప రామ భక్తుడు.

త్యాగయ్య రచనలు :

1. సీతారామ విజయం
2. నౌక చరిత్ర
3. ప్రహ్లాద భక్తి విజయం
4. శతరాగ రత్నమాలిక
5. ఘనరాగ పంచరత్నాలు, కృతులు, కీర్తనలు, నామావళులు మొదల్కెనవి.

వీటిలో సీతారామా విజయం నేడు అలభ్యం.

త్యాగయ్య కృతులలో మానవ విలువలు :

త్యాగయ్య కృతులలో భక్తితో పాటు, భావుకత, మానవతా విలువలు, ఉత్తమ వ్యక్తిత్వ లక్షణాలు, పద గుంఫనాలు, లోకోక్తులు, సూక్తులు, శబ్ద అలంకారాలు, అర్థ అలంకారాలు ఇవన్నీ కూడా కనిపిస్తాయి. అంతేగాక ఈయన కృతులలో బౌద్ధ ధర్మాల సారం కూడా కని పిస్తుంది. త్యాగయ్య కృతులలో వెల్లడ్కెన మానవ విలువలను ఇక్కడ గమనించవచ్చు.

'ప్రారబ్దం ఇట్లుండగా ఒరులనన పనిలేదు నీవుండగ
.....
ఉపకారి నేన్కెతే అపకారులయ్యేరు
కృపజూపితే మిగులనెపము లెంచేరయ్య
చపల చిత్తులు భక్త వేషుల్కెనను జూచి
శతృలయ్యేరు శ్రీ త్యాగరాజాప్తనా''

అంటూ రామునితో తన బాధలను ఏకరువు పెట్టు కున్నాడు. త్యాగయ్యకు ఇతరుల వల్ల ఏదో బాధ కలిగింది. దానికి పరిష్కారం రామునితో చెప్పుకోవడమే అని భావించాడు. నేను అందరికి ఉపకారం చేస్తుంటే వారంత అపకారం చేయాలని చూస్తున్నారు. అయినా ఇది నా ప్రారబ్ధ ఫలం వల్ల ఇలా జరిగింది కానీ ఇతరులను నిందించడం వల్ల లాభమేమి ? ఇతరులను దూషించడం వల్ల దూరం ఏర్పడుతుంది కదా! అంటూ ఇతరులను నిందించే గుణాన్ని మానుకోవాలని, సర్దుకుపోయే గుణాన్ని అలవర్చుకోవాలని హితవు పలుకుతున్నాడు. పొద్దు పోయ్యేని శ్రీ రాముని పూని భజించవేమనగా అనే కృతిలో

'పద్దు మాలిన పామర జనులతో వెర్రి
పలుకులాడుచు కొన్నాళ్ళు ఓ! మనసా ...

ఎదుటి పచ్చజూచి తాళలేక తా
నిలను తురుగుట కొన్నాళ్ళు ...

అంటూ మనిషి ఎలా ఉండకూడదో వివరించాడు. అనవసరంగా ఇతరులతో మాట్లాడుతూ కాలక్షేపం చేయకూడదని, పెద్దలు సంపాదించిన ఆస్తి ఉందని తనను తాను నిరూపించుకోకుండా ఉండకూడదని స్వీయ ప్రతిభ, వ్యక్తిత్వం ఇతరులను చూచి అనూయ పొందకూడదని, కాలాన్ని దుర్వినియోగం చేయకూడదని పేర్కొన్నాడు.

''మా జానకి చెట్టు బట్టగా మహారాజక్కెతివి
రాజ రాజ వర / రాజీవాక్ష విను''

అనే కృతిలో త్యాగయ్య ''మా జానకి'' అనడం వల్ల ఒక అద్భుతమ్మెన సందేశాన్ని సమాజానికి అందిస్తున్నాడు. ఇక్కడ త్యాగయ్య 'మా' జానకి అనడం వల్ల సీతాదేవిని పుత్రికగా భావించాడు. సమాజంలో నేడు ఎక్కడ చూసినా ఆడవారి పై అత్యాచార ఘటనలు జరుగుతున్నాయి. స్త్రీలను పురుషులు మాతృ, సోదరి, పుత్రికా దృష్టితో చూడాలనే అర్థాంతరాన్ని వ్యక్తం చేశాడు. స్త్రీల పట్ల పవిత్ర భావనతో ఉండాలనే హితోపదేశాన్ని పరోక్షంగా తెలియ జేశాడు.

అంతేకాకుండా సీతారాముల మధ్య గల అన్యోన్య దాంపత్యం విశిష్టతను ఈ కృతిలో వర్ణించాడు. దేశం బాగుపడాలంటే సమాజం, సమాజం బాగుపడాలంటే కుటుంబం, కుటుంబం బాగుపడాలంటే ముందు భార్యాభర్తల మధ్య సంబంధం బాగుండాలే. కాబట్టి అన్యోన్య దాంపత్యం యొక్క గొప్పతనాన్ని పేర్కొన్నాడు త్యాగయ్య.

''వాడేరా దైవము మనసా
ఆడిన మాటను తప్పదనుచును
ఆ చంద్రార్కము కీర్తిగాంచిన'' అనే కృతిలో శ్రీరాముడు మాట మీద నిలబడేవాడు, తన మాటను నిలుపుకోవడమే కాదు, తన తండ్రి మాటను కాపాండేందుకు గొప్ప త్యాగానికి కూడా సిద్ధపడ్డాడు అంటూ రాముని గొప్ప గుణాన్ని కీర్తించాడు త్యాగయ్య. మాట మీద నిలబడే లక్షణం, త్యాగ బుద్ధి ఉత్తమ వ్యక్తిత్వ లక్షణాలను, వాటిని అలవర్చుకోవాలని త్యాగయ్య ఉద్బోధించాడు.

''రామ నీ యెడ ప్రేమ రహితులకు నామ రుచి తెలుసునా'' అనే కృతిలో ''తన సౌఖ్యము తానెరుగక యొరులకు తగు బోధన సుఖం అంటూ వర్ణించాడు. పరులకు ఉపదేశించడం సులభం కానీ తాను చెప్పే విషయాలను తామే ఆచరించడం కష్టం. కాబట్టి అన వసరంగా ఇతరులకు సలహాలు ఇవ్వకూడదు అంటూ ఉపదేశించాడు.

మనిషి ఎటువంటి పరిస్థితులలోన్కెనా శాంతంగా ఉ ండాలని, శాంతమనే గుణం మనుషులకు ఉండాల్సిన ముఖ్య లక్షణమని ఈ క్రింది కృతిలో త్యాగయ్య పేర్కొన్నాడు.

''శాంతములేక సౌఖ్యము లేదు సారస దళనయన!
దాంతునికైనా వేదాంతునికైనా
ధారా సుతులు ధన ధాన్యములుండిన
సారెకు జపతప సంపద కలిగిన
యాగాది కర్మములన్నియు చేసిన
బాగుగ సకల హృద్భావము తెలిసిన
ఆగమ శాస్త్రములన్నియు చదివిన
భాగవతులనుచు బాగుగ పేరైన''

చక్కటి భార్య, బిడ్డలు, ధన ధాన్యాలున్నా, మంచి కీర్తి, ప్రతిష్టలు వచ్చినా, పాండిత్యాన్ని సంపాదించినా శాంత గుణం లేకపోతే పైవేవి కూడా ఆనందాన్ని ఇవ్వలేవు అని పేర్కొన్నాడు. అంతేకాక ''నిధి చాలా సుఖమా రాముని సన్నిధి చాలా సుఖమా అనే కృతిలో...

''శమద మమమను గంగాస్నానము సుఖమా ?క
ర్ధమ దుర్విషయాకూప స్నానము సుఖమా ?''

అనే కృతిలో స్నానము బాహ్య శరీరాన్ని శుభ్ర పరుస్తుంది. శాంత గుణం మనో మాలిన్యాన్ని పోగొడు తుంది. మనస్సును నిర్మలం చేస్తుంది అని వర్ణించాడు

త్యాగయ్య. ఈ కాలంలో మానవులు ఆచరించాల్సిన, అలవరుచుకోవాల్సిన ముఖ్యమ్మెన లక్షణాన్ని పై కృతిలో తెలిపాడు

శ్రీరాముని గుణాలను పొగుడుతూ ''కరుణ ఎలాగంటే'' అనే కృతిలో ఈ విధంగా వర్ణించాడు

''మాంసం ముట్టడు, మధువును త్రాగడు
పరహింసల చేయడు, ఎరుకను మరువడు
వంచన చేయడు, పరులతో బొంకడు
చంచల చిత్తుడ్కె, సౌఖ్యము విడువడు'' అనే కృతిలో రామునిలో గల ఉత్తమ మానవ లక్షణాలను వివరిస్తూ, మనుషులంతా రామున్ని ఆదర్శంగా తీసుకొని ఈ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించాడు త్యాగయ్య. బౌద్ధ మత ధర్మం యొక్క సారం ఈ కృతిలో కనిపిస్తుంది. మాంసాన్ని, మధువును ముట్టకపోవడం, హింస చేయకుండా ఉండటం, సత్యాన్ని మాట్లాడటం ఇవన్నీ బుద్ధుడు కూడా చెప్పిన ధర్మాలు. వీటిని ఆచరిస్తే జీవితం సుఖవంతమవుతుందని, మనిషి పూజనీయులు, గౌరవనీయులు అవుతారని త్యాగయ్య భావం.

''పలుకు కండ చక్కరను గేరునే పణతులారా
కొలువు కూటమును గొలుచు వారిని
బిలిచి దాశరథి ప్రేమమీద బలకే పలుకు'' అంటూ శ్రీరాముడు తన రాజ్యములో ప్రజలను తీయగా, ప్రేమతో పలుకరించే వాడని కీర్తించాడు. మనల్ని నమ్ముకుని ఉన్నా వారిని, అనుచరులను, మన కంటే తక్కువ స్థాయిలో ఉన్న వారిని ప్రేమతో పలకరించాలని ఏ స్థాయి వారిన్కెన సమానంగా సహృదయంతో ఆదరించాలని ఒక విలువ్కెన సూచనను అందించాడు.

ఇంకా ఇవేకాక ఆయన కృతులలో చాలా వరకు ప్రస్తుత సమాజానికి కావలసిన మానవ విలువలు, వ్యక్తిత్వ లక్షణాలను ఎన్నింటినో పేర్కొని మనందరికీ మార్గదర్శకులుగా కీర్తింపబడుతున్నారు. కవులకు సమకాలీన విషయాల పట్ల అవగాహన ఉండాలని పెద్దలంటారు. త్యాగయ్య వాగ్గేయకారుడే కాదు, కవి కూడా. అందుకే ఆయన కృతులు ఆ కాలం నాటి సమాజ పరిస్థితులను ప్రతిబింబింప చేస్తాయి. అనుభవంతో మంచి సందేశాలను తన కృతుల ద్వారా లోకానికి అందించాడు త్యాగయ్య. అందుకే తరాలు గడుస్తున్నా త్యాగయ్య కృతులకు ఆదరణ పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు.

ఆధార గ్రంథాలు :

1. త్యాగయ్య కవిత్వం - విమర్శనాత్మక పరిశీలనము (పి.హెచ్.డి. సిద్ధాంత వ్యాసం), డా. ఎస్. శమంతకమణి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణలు, హైదరాబాద్, 1988
2. తెలుగులో పద కవితా, డా. ఎస్. గంగప్ప, శశీ ప్రచురణలు, గుంటూరు, ఆగష్టు, 1983
3. తెలుగు వాగ్గేయకారులు, ఎస్. ఉమాదేవి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచరణలు, హైదరాబాద్, డిసెంబరు, 2012
4. వాగ్గేయకారులు - పదకృతి సాహిత్యం, డా. పుట్టపర్తి నారాయణాచార్యులు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణలు, హైదరాబాద్, ఏప్రిల్, 1975

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సి.పి. బ్రౌన్ సాహిత్యసేవ

- వంజర రాజేశ్వరి, పరిశోధకురాలు, హైద్రాబాద్.

తెలుగుప్రాంతము బ్రిటిష్‌వాళ్ళ ఏలుబడిలో ఉన్నప్పుడు నష్టాలు ఎన్నో జరిగాయి. నిరంకుశ కఠిన మనస్తత్వం కల్గిన అధికారులు సామాజికదోపిడికి, ఆర్థిక దోపిడికి పాల్పడ్డారు. తెలుగుప్రాంతానికి జరిగిన నష్టం అంతాయింతా కాదు. ముఖ్యంగా ప్రజలను వెట్టిచాకిరీకి గురిజేసారు. ప్రజలను హింసించారు. ప్రాణాలు తీసారు. మానాలను దోచుకున్నారు.

అయితే అతి తక్కువమంది మాత్రం తెలుగుప్రాంత సామాజిక భాషాసాహిత్యాల అభివృద్ధికి పూనుకున్నారు. వారు ఎన్నోవందలవేల సంవత్సరాలకు తరగని సంపదను పంచిపోయారు. పరిశోధనలు, పరిష్కరణలు, గ్రంథ ముద్రణలు... ఇలా ఎన్నో రంగాలలో విశేషకృషి చేసారు. ఆ వరుసలో సి.పి.బ్రౌన్ గురించి చెప్పుకోవాలి.

తెలుగు సాహిత్యమునకు విశేషసేవ చేసిన ఆంగ్లేయుడు సి.పి.బ్రౌన్ తొలి తెలుగు శబ్దకోశమును పరిష్కరించి ప్రచురించాడు. బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తారు. తెలుగుజాతికి సేవ చేసిన నలుగురు ఆంగ్లేయులలో ఒకరిగా సి.పి.బ్రౌన్‌ను పరిగణిస్తారు. మిగతా ముగ్గురి పేర్లు ఆర్థర్‌కాటన్, కాలిన్ మెకంజి, థామస్ మన్రోలు. ఆంధ్ర భాషోద్ధారకుడు అని గౌరవించబడిన మహానుభావుడు.

చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (Charles philip brown) నవంబర్ 10, 1798న కలకత్తాలో జన్మించాడు. ఈయనకు 'కాటన్ దొర' అనే మరొక పేరు ఉంది. ఆయన తల్లిదండ్రులు ఆల్ఫిన్ డేవిడ్ బ్రౌన్, తల్లి కెలే. ఈయన డిసెంబర్ 12, 1884 నాడు వెస్ట్‌బార్న్ గ్రోవ్, లండన్ యునైటెడ్ కింగ్‌డంలో మరణించారు.

వేమన పద్యాలను సేకరించి, ప్రచురించి ఆంగ్లంలో వాటిని అనువదించి ఖండాంతర వ్యాప్తి చేశాడు.

ఈయన తండ్రి క్రైస్తవ విద్వాంసుడు. తండ్రి మరణం తర్వాత బ్రౌన్ కుటుంబం ఇంగ్లండ్ పోయింది. తండ్రి ఇచ్చిన స్ఫూర్తితో సి.పి.బ్రౌన్ కలకత్తాలో గ్రీక్, లాటిన్, పార్శీ, సంస్కృత భాషల్లో ఆరితేరాడు. బ్రౌను అక్కడే హిందూస్థానీ భాష నేర్చుకున్నాడు.

1817 ఆగష్టు 4న మద్రాసులో ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగబాధ్యతల్లో భాగంగా మద్రాసులో కోదండరామ పంతులు వద్ద తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదించాడు. వేమన, సుమతి శతకాలతో పాటు పల్నాటి ఎన్నోరచనలను ఈయన ప్రచురించి ముద్రింప చేసాడు.

1820 ఆగష్టులో కడపలో డిప్యూటీ కలెక్టరుగా చేరాడు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాల్లో పనిచేసినప్పుడు తెలుగులో మాట్లాడడం తప్పనిసరి అయ్యింది. తెలుగు నేర్చుకోవడానికి సులభమైన, శాస్త్రీయమైన విధానం లేకపోవడం వల్ల పండితులు తమ తమ స్వంత పద్ధతుల్లో బోధిస్తూ ఉండేవారు. బ్రౌనును తెలుగు భాషా పరిశోధన పురికొల్పింది. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికి తీసి ప్రజలందరికి అర్థమయ్యేలా పరిష్కరించి, ప్రచురించడం, భాషకు వ్యాకరణం, ఓ నిఘంటువు ఏర్పడానికి దారి తీసింది. మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునెల్వేలి మొదలైన చోట్ల పనిచేసి 1826లో మళ్ళీ కడపకు తిరిగివచ్చి అక్కడే స్థిరపడ్డాడు.

అక్కడే ఒక బంగళాలోని సొంత డబ్బుతో పండితులను నియమించి అందులో తన సాహితీ వ్యాసంగాన్ని కొనసాగించాడు. అయోధ్యపురం కృష్ణారెడ్డి అనే ఆయన ఈ వ్యవహారాలను పర్యవేక్షిస్తూ ఉండేవాడు.

కడపలోను, మచిలీపట్నంలోను కూడా పాఠశాలలు పెట్టి ఉచితంగా చదువు చెప్పించాడు. విద్యార్థులకు

ఉచితంగా భోజనవసతి కూడా కల్పించాడు. 1834లో ఉద్యోగం నుండి తొలగించడంతో ఇంగ్లండు వెళ్ళిపోయి, తిరిగి 1837లో పర్షియను అనువాదకుడిగా ఇండియా వచ్చాడు. 1827 నాటికే బ్రౌన్ 'ఆంధ్ర గీర్వాణ ఛందము' అనే పుస్తకం రాసినప్పటికీ, ఆయనకు గుర్తింపు తెచ్చిన 1829 నాటి 'వేమన శతకం' అప్పటికి బ్రౌన్ అయిదేళ్ళుగా వేమన సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూనే ఉన్నారు. ఇందులో దాదాపు 700 పద్యాల ఆంగ్లాను వాదం, మరో పదేళ్ల తర్వాత 1164 పద్యాల మేరకు విస్తరింపజేసి తిరిగి వేమన శతకం అచ్చువేశారు. పదవీ విరమణ తర్వాత 1854లో లండన్‌లో స్థిరపడ్డాడు. 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసర్‌గా నియమితుడైనాడు. బ్రౌన్ 1884 , 12 డిసెంబర్ తన స్వగృహము 22 కిల్దారే గార్డెన్స్ వెస్ట్‌బార్న్ గ్రోన్, లండన్‌లో మరణించాడు.

పండితుల సాన్నిహిత్యం:- బ్రౌన్ కొలువులో తొలి తెలుగు కథకుడు తాతాచారి అనే పేరుతో ప్రాచుర్యం పొందిన నేలటూరు వేంకటాచలం. తాతాచారి చెప్పిన కథలను విన్న సి.పి.బ్రౌన్ అందులో నుండి 24 కథలను శ్రీకృష్ణమాచారి చెప్పిన రెండు కథలను కలిపి 1855లో పుస్తకంగా ముద్రించారు. వీటి ఆంగ్లానువాదాన్ని 'పాపులర్ తెలుగు టేల్స్' అనే పేరుతో ప్రచురించారు. ఇవి 1916లో గిడుగు వెంకట అప్పారావు సంపాదకత్వంలో ద్విముద్రణ, వావిళ్లవారి తృతీయ ముద్రణ, 1974లో బంగోరె సంపాదకుడిగా చతుర్థ ముద్రణ పొందాయి. 1848లో చెన్నపట్నం వెళ్ళి పల్నాటి వీరచరితం, వసుచరిత్ర మొదలైన గ్రంథాల పరిష్కార కృషిలో ఆయనకు సాయ పడ్డారు.

ఏనుగుల వీరస్వామయ్య సి.పి.బ్రౌన్‌కు తెలుగులో తొలి యాత్రా చరిత్రకారుడు తాను రాసిన కాశీయాత్ర చరిత్రను ప్రచురించ గలరేమో అని లేఖలో కోరారు.

తెలుగుభాషకు సేవలు :

- వేమన పద్యాలను వెలికి తీసి ప్రచురించాడు. 1829లో 693 పద్యాలు, 1839లో 1164 పద్యాలు ప్రచురించాడు.
- 1841లో 'నలచరిత్ర' ను ప్రచురించాడు.
- 'ఆంధ్ర మహాభారతము', 'శ్రీమద్భాగవతము' లను ప్రచురించాడు.
- తెలుగు నేర్చుకోనే ఆంగ్లేయులకై వ్యాకరణ గ్రంథాలు రాసాడు. 1840లో వ్యాకరణాన్ని ప్రచు రించాడు.
- లండన్‌లోని 'ఇండియా హౌస్ లైబ్రరీ' లో పడిఉ న్న 2106 దక్షిణ భారత భాషల గ్రంథాలను మద్రాసుకు తెప్పించాడు.
- 1844లో 'వసుచరిత్' 1851లో 'మను చరిత్ర' లను ప్రచురించాడు. జూలూరి అప్పయ్యశాస్త్రిచేత వీటికి వ్యాఖ్యానాలు రాయంచాడు.
- 1852లో 'పలనాటి వీరచరిత్ర' ను ప్రచురించాడు.

రచనలు :

- ఆంధ్ర గీర్వాణ చందము ప్రెస్సు, మద్రాసు 1827.
- బైబిల్‌ను తెలుగులో అనువదించాడు.
- రాజుల యుద్ధము, అనంతపురం ప్రాంత చరిత్ర.
- తెలుగు-ఇంగ్లీషు (1852), ఇంగ్లీషు-తెలుగు (1854) మిశ్రమభాషా నిఘంటువు, జిల్లా నిఘంటువు,
- లిటిల్ లెక్సికన్
- తెలుగు వ్యాకరణము - 1840లో ప్రచురణ
- వేమన పద్యాల ఆంగ్లానువాదం.

స్మృతి చిహ్నం :

బ్రౌను స్మృతి చిహ్నంగా కడపలో ఆయన నివసించిన బంగళాస్థలంలో బ్రౌన్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వం మరియు ప్రజలు నిధులు మరియు సహ కారంతో బ్రౌన్ గ్రంథాలయాన్ని నిర్మించింది. 2006 నవంబర్ 10 నాడు భాషా పరిశోధన కేంద్రంగా యోగి వేమన విశ్వవిద్యాలయంలో భాగమైంది.

మూలాలు :

1. తెలుగు భాషా సాహిత్యాల సముద్ధారకుడు సి.పి.బ్రౌన్ - జానుమద్ది హనుమచ్ఛాస్త్రి, తెలుగు తేజం, డిసెంబర్ 2013 , పేజి 44-46.
2. జానుమద్ది హనుమచ్ఛాస్త్రి సి.పి.బ్రౌన్ సుప్రసిద్ధుల జీవిత విశేషాలు
3. http://www.oxforddnb.com//View//article /360
4. వీరాస్వామయ్య, యేనుగుల (1941). కాశీయాత్ర చరిత్ర 3వ ముద్రణ, విజయవాడ. దిగవల్లి వెంకట శివరావు (Relieved 26 November 2014)

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అష్టాదశ క్షేత్రపీఠాలు అలంపూర్ క్షేత్ర మహిమ

- సి. శ్రీనివాసులు, పరిశోధక విద్యార్థి.

జోగులాంబ గద్వాల జిల్లలో అతి ప్రాచీన కాలం నుండి సాహిత్యం కనబడుతుంది. 7వ శతాబ్ధికి చెందిన జయసేనుడు గద్వాల శాసనము అనే పేరుతో భూదాన శాసనాన్ని వేయించాడు. ఇతడు బాదామి చాళుక్య చక్రవర్తి ఆస్థానకవి. ఆ తరువాత పుణ్యవల్లభుడు, శ్రీరామ పుణ్యవల్లభుడు మొదలన మహాకవులు అనేక శాసనాలు వేశారు. ఈ ప్రాంత శాసన వాఙ్మయాన్ని లోతుగా పరిశీలిస్తే 10వ శతాబ్దం వరకు శాసనాలు కనబడవు. పూడూరు (గద్వాలకు మొదటి రాజధాని) శాసనం, అలంపురం శాసనాలు కన్నడ బాషలో కనిపిస్తున్నాయి. వీటిని కాంచన సేన పండితుడు. అభినవ సరస్వతి వేయించిన శాసనాలు. బాదామి చాళుక్యుల తరువాత రాష్ట్రకూటులు బ్రహ్మేశ్వర స్వామి ఆరాధిస్తూ అనేక గ్రంధాలు రచించినట్లు చరిత్ర కారులు వివరించిన ఆ గ్రంథాలు అలభ్యము. విక్రమాదిత్యుని ఆస్థానంలో మహాకవి బిల్హణుడు అనేక ధర్మశాస్త్రాలను రచించినట్లు చెపుతారు.

శాసనకవులు తరువాత జోగులాంబ గద్వాలజిల్లాకు చెందిన తొలికవి మంథాన భైరవుడు(కీ.శ.1000) రాసిన భైరవ తంత్రము, ఆనంద కందకము అనే రచనలు ఉన్నట్లు తెలుస్తుంది. ఆ తరువాత గద్వాల, అలంపురం, బోరవెల్లి సంస్థానాలకు చెందిన మహాకవుల గ్రంథాలు వెలువడ్డాయి. వాటిని ఈ పరిశోధనలో పరిశీలించడం జరగింది. మొత్తం మీద జోగులాంబ గద్వాలజిల్లా సాహిత్యం సుసంపన్నమైనదిగా తెలంగాణలో కెల్ల తలమానికమైనదిగా ఈ పరిశోధనను చదివిన వారికి విదితమౌతుంది.

జోగులాంబ గద్వాలజిల్లాలో అన్ని ప్రక్రియల కంటే శతక ప్రక్రియలో ఎక్కువ క్షేత్ర సాహిత్యం వచ్చింది. 1880లో అర్చకం అయ్యమాచార్యులు గద్వాల ప్రభువుల కుల దైవమైన చెన్నకేశవ స్వామిని స్తుతిస్తూ శ్రీ కేశవ శతకాన్ని రాసి రాజావారికి అంకితం ఇచ్చాడు. దానిని 1929లో ముద్రణను వేయించారు. అప్పటినుండి నేటివరకు ఈ జిల్లాలో ఎక్కువగా వైష్ణవ శతకాలే కని పిస్తున్నాయి. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు అముద్రిత గ్రంథాలను తమ పరిపాలన కాలంలో కవుల రచనలను రాజారామ భూపాలరావు రాణి ఆదిలక్ష్మి దేవమ్మల కాలం సాహిత్య చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించవచ్చు.

జోగులాంబ గద్వాలజిల్లా సాహిత్య చరిత్రను నేటి తరం ప్రజలకు సమస్త విషయాలు తెలియాలని ఈ పరిశోధన ఎన్నుకోవడం జరిగింది. ఈ పరిశోధనలో ప్రాచీన కాలంలో రాజవంశాలు కవులు కళాకారులు ఆనాటి మత, సాంస్కృతిక పరిస్థితులు వివరించడం జరిగింది. ఆనాటి గొప్ప విద్యా కేంద్రాంగా అలంపురం విరాజిల్లడం, బహుభాషా పండితులు ఈ ప్రాంతం నుండియే మహాకవులుగా పేరు పొందడం జరిగింది. అవధాన ప్రక్రియలో తిరుగులేని కవుల తిరుపతి వేంకట కవులను ఢీకొని వారిచేత సెభాస్ అనిపించుకున్న కవులు ఇక్కడ ఉన్నారు. ఈ జిల్లాలో సంకీర్తన సాహిత్యం, శతక సాహిత్యం విరివిగా వెలువడ్డాయి. తెలంగాణలో అన్ని జిల్లాల సాహిత్యం కంటే ప్రత్యేక క్షేత్రసాహిత్యాన్ని, సంస్కృతిని సంతరించుకున్న జిల్లా జోగులాంబ గద్వాల జిల్లా. ప్రకృతి అందాలతో కృష్ణా తుంగభద్రా నదుల సవ్వడులతో గొప్పరాజ వంశాల చరిత్ర, నాగరికత, సంస్కృతి, సాహిత్యాలతో విలసిల్లుతున్న జిల్లా ఇది.

క్రీ.శ.7వ శతాబ్ధికి ముందే నిర్మింపబడిన అతి ప్రాచీనాలయం జోగులాంబ ప్రాచీనాలయం. అష్టదశ శక్తిపీఠాలలో ఐదవదైన జోగులాంబ దేవాలయంలో ఆదిశంకరుడు శ్రీ చక్ర ప్రతిష్ఠ చేసినట్లు చెపుతారు. కాశీలో త్రివేణి

సంగమం లాగ అలంపురంలో కృష్ణ తుంగభద్రా సంగమం ఉంది. ఇక్కడి బాల బ్రహ్మేశ్వర లింగం మహిమాన్వితమైనది. స్థలపురాణంలో అలంపురం క్షేత్రాన్ని దక్షిణ కాశిగా వర్ణించబడింది. అలంపురం క్షేత్ర సాహిత్యాన్ని, తీర్థ మహిమలను తెలియజేసే క్షేత్ర సాహిత్యం విరివిగా వచ్చింది. ఈ క్షేత్రానికి సమీపంలో ఉండవెల్లిలో అతి పురాతన దేవాలయం చెన్నకేశవాలయం ప్రసిద్ధి పొందింది. నల్లరాతితో చేసిన చెన్నకేశవుని మూర్తి అతిమనోహరంగా ఉంటుంది. శ్రీకృష్ణదేవరాయలు ఈ ఆలయాన్ని దర్శించుకున్నట్లు ఆధారాలున్నాయి.

సతీబాల బ్రహ్మేశ్వర పరిణయంలో ప్రస్తావించబడిన అష్టాదశ శక్తి పీఠాలలో పార్వతీదేవి శివుడు ఒక్కొక్క రూపాన్ని ధరించిన ఆయా పుణ్యప్రదేశాలలో ఏ విధంగా వెలిసినారో వివరించబడింది. అలంపురం క్షేత్రంలో అరవై నాగులు తీర్థాలు, తుంగ భద్రానదీ తీర్థానికి అంతర్భూతంగా ఉండి ప్రవహిస్తున్నాయి. వీటిని అనుకొని శైవ దేవాలయాలు వున్నాయి. సతీబాల బ్రహ్మేశ్వరాలయంలో ద్వితీయాశ్వాసంలో అలంపురం లోని తుంగ భద్రానది తీర్థాన్ని గూర్చి చెప్పబడింది.

"బ్రహ్మశోయం సవిశ్వేశస్యా కాశీ హేమలాపురీ
పాగంగా తుంగ భద్రీయం సత్యమేతన్న సంశయ"

సాక్షాత్ దక్షిణ కాశీయైన అలంపుర క్షేత్రంలోని తుంగ భద్ర తీర్థం, గంగా తీర్థంతో సమానమైనది అని తెలుస్తుంది. ఇతర క్షేత్ర, తీర్థ, దైవాల ప్రశంస మనకు స్పష్టంగ కనబబుతుంది.

శ్లో॥ లంకాయాం శాంకరీ దేవి కామాక్షి కంచికాపురీ
ప్రద్యుమ్నే శృంఖలాదేవి చాముండా క్రౌంచ పట్టణే
అలంపురే జోగులాంబా శ్రీశైలే భ్రమరాంబికా
కొల్లాపురే మహాలక్ష్మి మయూరే ఏక వీర్యకా
ఉజ్జయిన్యాం మహాకాళీ పీఠాయాం పురుహూతికా
ఓడ్యాణే గిరిజాదేవీ మాణిక్యా దక్షవాటికే
హరిక్షేత్రా కామరూపా ప్రయాగే మాధవేశ్వరీ
జ్వాలాయాం వైష్ణవీదేవీ గయా మాంగళ్య గౌరికా
వారణాస్యాం విశాలాక్షీ కశ్మీరేతు సరస్వతీ
అష్టాదశ సుఫరేసు యోగ విధ్యాన నిర్మితమ్
తాసాం స్మరణ మాత్రణ మృత్యు దారిద్ర్య నాశనమ్
సా యంకాలే పఠేన్నిత్యమ్ సర్వ శత్రు వినాశనమ్
సర్వవ్యాధి పయోరోగ్యం సర్వసంపత్కారం శుభమ్

పై పద్యాన్ని అనుసరించి చూచినట్లు అయితే 18 అష్టాదశ శక్తి పీఠాల క్షేత్రాలు వానిలోని దైవాలు వివిధ తీర్థాలు తెలియబడుతుంది. అష్టాదశ క్షేత్ర పీఠాలు ఇలా ఉన్నాయి.

	క్షేత్రం	దైవం
1.	లంక	శాంకరీదేవి
2.	కంచి	కామాక్షీ, కామేశ్వరుడు
3.	ప్రద్యుమ్న (బెంగాల్)	శృంఖలాదేవి
4.	మైసూరు	చాముండేశ్వరి
5.	అలంపురం (ఆంధ్రప్రదేశ్)	జోగులాంబ
6.	శ్రీశైలం	భ్రమరాంబిక
7.	కొల్లాపురం(మహారాష్ట్ర)	మహాలక్ష్మి
8.	మహూర్ (మహారాష్ట్ర)	ఏకవీర
9.	ఉజ్జయినీ (ఉత్తరప్రదేశ్)	మహాకాళి
10.	పీఠాపురం (ఆంధ్రప్రదేశ్)	పురుహూతిక
11.	ఒరిస్సా	గిరిజా
12.	ద్రాక్షారామం (ఆంధ్రప్రదేశ్)	మాణిక్యాంబ
13.	గౌహతి (అస్సాం)	కామరూపిణి
14.	ప్రయాగ (ఉత్తర ప్రదేశ్)	మాధవేశ్వరి
15.	జ్వాలముఖీ (జమ్మూకాశ్మీర్)	వైష్ణవీదేవీ
16.	గయా (బీహార్)	మంగళ గౌరీ
17.	కాశి (ఉత్తరప్రదేశ్)	విశాలాక్షి
18.	కాశ్మీర్	సరస్వతీ (శారికా)

ఇలా అష్టాదశ పీఠాలుగా, ద్వాదశ శక్తి పీఠాలుగా వేరు వేరు క్షేత్రాలను మహర్షులే ఎంపిక చేయటం వల్ల, ఈ ఎంపిక అంతా ప్రాధాన్యత వివక్ష వల్ల ఏర్పడిందే తప్ప,

ఏ క్షేత్రాన్ని తక్కువైనదిగా భావించరాదని, మనకు స్పష్టమౌతుంది. కాలక్రమంలో ఈ ఉత్తమ క్షేత్రాలలో కొన్ని అంతర్ధానం పొందుతూ ఉండటం, ఒకప్పుడు ఉపాసకుల ఉపాసనా బలం చేత అవి మళ్ళీ దర్శనం ఇస్తూ ఉండటం లేక వేరొక స్థలానికి మారుతూ ఉండటం కూడా సంభవిస్తున్నట్లు పురాణాలలో ఆధారాలు లభిస్తున్నాయి. ఇక అష్టాదశ శక్తి పీఠాలలో ఒక్కొక్క పీఠాన్ని గురించి సాహిత్యంలో విపులంగా వివరించారు.

పూర్వం అలంపురంలో జైన, శైవ, వైష్ణవ, మత క్షేత్రాలు అనేకం వెలిశాయి. ఇది తుంగభద్రానదీ తీరంలో ఉన్నది. శ్రీశైలానికి పశ్చిమ ముఖద్వారమని ప్రసిద్ధి పొందింది. దీనికి ''దక్షిణకాశీ'' అను నామాంతరం కూడా ఉంది. తుంగభద్రానది దక్షిణ నుండి ఉత్తర దిశకు ప్రవహిస్తున్నది. వాస్తు శిల్పంలో ఇక్కడ గల దేవాలయాలకు, ఎల్లోరాలో గల దేవాలయాలకు సమాన పోలిక గల లక్షణాలు గోచరిస్తాయి. శాసనాధారాలను బట్టి ఇక్కడి దేవాలయాలు విజయాదిత్యుని చేత నిర్మించబడ్డాయని చెపుతారు. ప్రధానంగా ఇక్కడ బ్రహ్మేశ్వరాలయం పురాతనమైంది. ఇందులోని రసలింగాన్ని బ్రహ్మ ప్రతిష్ఠించడంవల్ల బ్రహ్మేశ్వరుడనబడుచున్నాడు. రెండవది 'నవ బ్రహ్మాలయం'. నవ బ్రహ్మలు అనగా 1.బాలబ్రహ్మ 2. గరుడ బ్రహ్మ 3. స్వర్గ బ్రహ్మ, 4.పద్మబ్రహ్మ, 5.తారక బ్రహ్మ, 6.తర్కబ్రహ్మ 7. కుమార బ్రహ్మ, 8. వీరబ్రహ్మ 9.విశ్వబ్రహ్మ. ఈ విగ్రహాలలో శివుని విగ్రహమే ముఖ్యమైనది. సప్తమాతాలయం కూడా ఇక్కడ ఉంది. ఇవి మాత్రమేగాక 'జోగులాంబ' గుడికూడా ఉంది. అష్టాదశ శక్తి పీఠాలలో ఇది ఒకటి. నరసింహస్వామి ఆలయం, సూర్యనారాయణస్వామి ఆలయం, మహిషాసుర మర్ధిని 'వెంకటేశ్వర' కామాక్షి మొదలగు ఆలయాల్లో శైవులు, వైష్ణవులకు, దర్శనీయ స్థలమై అలరారుచున్నది. ప్రతి శివరాత్రికి, దేవీనవరాత్రులకు జనం తండోపతండాలుగా వస్తుంటారు. ఇక్కడ వాస్తు శిల్పకళ గుప్తుల కాలంనాటిదని చెప్పవచ్చు. కోటగోడలు అనేక బౌద్ధ, జైన చెక్కడాలతో అందాలను సంతరించుకొన్నాయి. ఇచ్చటి శిల్పసంపదను మ్యూజియంలో చూడవచ్చు.

అలంపురం కృష్ణా తుంగభద్ర నదుల నడుమగల ప్రదేశం దీనికి కేంద్రమైన అలంపుపురానికి పూర్వం హలంపురం, హేమలాపురం, ఎల్లమ్మపురం, అని నామాంతరాలున్నాయి. ఇది తుంగభద్రానది తీరంలో ఉంది. ఇది ప్రసిద్ధ క్షేత్రమే కాక తాలుకా కేంద్రంగా వుంది. ఇక్కడ వెలసిన బాల బ్రహ్మేశ్వరుడు జోగులాంబగా ప్రసిద్ధి గాంచిన దైవాలుగా కన్పించును. బ్రహ్మేశ్వర క్షేత్రం దేవముని గణసంభావ్యమైంది. సప్తరి శోభాంకమైనదని ముల్లోకాల్లో పేరుగాంచిందని. సకల పాపాల్ని పోగొట్ట గలదని ప్రసిద్ధి గాంచినది. పూర్వం బ్రహ్మదేవుడు శివుని గూర్చి బ్రహ్మాక్షరాలతో స్తోత్రం చేస్తూ ఘోరమైన తపస్సు చేశాడు. శివుని కృపవల్ల బ్రహ్మత్వం పొందుతాడు. కనుక దీనికి బ్రహ్మేశ్వరమనే పేరు వచ్చింది. ఈ దివ్యస్థలం చుట్టూ యోజనదూరం దాక గల స్థలాన్ని ఏ జంతువు అయినా సరే చూచినంత మాత్రాన్నే స్వీయ వంశంలో కోటితరాలు జన్మధన్యమై పావనత్వం పొందుతుంది. ఇక్కడ హేమకుండంలో బ్రహ్మేశ్వరుడు తేజోజ్యోతి కిరణాలతో లింగాకారంగా ఆవిర్భవించాడు. ఈ లింగం మునులకు, సిద్ధులకు మాత్రమే కనబడి మనుష్యులకు కనపడదు. బ్రహ్మేశ్వరుని ఆశ్రయించి సిద్ధులనేకంగా ఉండడం వల్ల ఈ క్షేత్రానికి సిద్దేశ్వరమని కూడా పేరు వచ్చింది.

దివ్యక్షేత్రమైన అలంపురంలో నవబ్రహ్మ ఆలయాలతో పాటు క్షేత్రాధి దేవత జోగుళాంబ, కామాక్షి, నరసింహ, సూర్యనారాయణ, వేంకటేశ్వర, దత్తాత్రేయ, కోటమీది ఆంజనేయ స్వామి, బసవేశ్వర నీలకంఠేశ్వర, ఆలయాలు ఉన్నాయి. నవబ్రహ్మ ఆలయాల్లో ప్రముఖమైంది. బ్రహ్మేశ్వరాలయంకాగా, మిగిలినవి గరుడ, వీర, పద్మ, విశ్వబ్రహ్మ, కుమార, స్వర్గ, తారక, సూర్యబ్రహ్మ ఆలయాలు ఉన్నాయి. బాలబ్రహ్మేశ్వరుడు అలంపురక్షేత్ర పాలకుడు అలంపుర క్షేత్ర స్థల పురాణంలో

బ్రహ్మేశ్వరుడు ''జ్యోతీర్ఙ్వలా మయం శివం'' అని రససిద్ధులైన మహాయోగాచార్యులచే కీర్తించబడ్డాడు.

ఇక్కడ బ్రహ్మదేవుడు గండకి నది సాలగ్రామ లింగ శిరోభాగం దోసిలిలాగా వుండి, గోపాదంతో తొక్కబడినట్లు గుంటలు పడివుంది. సిద్ధులచే మంత్రోషధీ సంస్కారాలని పొంది, బ్రహ్మేశ్వరుడు తనను సేవించే వారిని అనుగ్రహిస్తున్నాడు. బ్రహ్మేశ్వర లింగంలో ఒక విశేషం ఉంది. ఈ లింగాన్ని ఎన్నివేల కడవల నీళ్ళతో అభిషేకించినా ఆ నీరు బయటకు రాదు. ఆ నీళ్ళు ఎక్కడికి పోతాయో ఎవరికి తెలియదు. బ్రహ్మేశ్వర స్వామికి మాఘ బహుళ చతుర్దశి నుండి యైదు రోజులు ఘనంగా ఉత్సవాలు - జరుగుతాయి. మొదటిరోజు నంది వాహనం పై, రెండో రోజు రావణునిపై, మూడోరోజు రథం పై, నాల్గవ రోజు అశ్వం పై, ఐదవరోజు హంస వాహనంపై ఊరేగింపు జరుపుతారు. ఉత్సవాల్లో నాల్గవరోజు పారువేట జరుపుతారు. వీటిని చూచి తరించడానికి భక్తులు తండోపతండాలుగా వస్తారు. ఈ విధంగా బాల బ్రహ్మేశ్వరుడు భక్తుల పాలిట కొంగుబంగారమై అలంపుర క్షేత్రంలో వెలిశాడు.

పూర్వం బ్రహ్మదేవుడు శివుని గురించి బ్రహ్మాక్షరాలతో స్తోత్రం చేస్తూ ఘోరమైన తపస్సు చేస్తాడు. శివుని కృపవల్ల బ్రహ్మత్వం పొందుతాడు. కనుక దీనికి బ్రహ్మేశ్వరమనే పేరు వస్తుంది. ఈ దివ్యస్థలం చుట్టూ యోజన దూరం దాకాగల స్థలాన్ని ఏ జంతువైన సరే చూసినంత మాత్రాన్నే స్వీయ వంశంతో కోటి తరాలు పావనత్వం పొందుతుంది. పూర్వం ఇక్కడి హేమకుండంలో బ్రహ్మేశ్వరుడు తేజోజ్యోతి కిరణాలతో లింగాకారంగా ఆవిర్భవించాడు. ఈ లింగం మునులకు, సిద్ధులకు మాత్రమే కనబడి ప్రాకృతులకు కనపడదు. బ్రహ్మేశ్వరుని ఆశ్రయించే సిద్ధులనేకంగా ఉండడం వల్ల ఈ క్షేత్రానికి సిద్దేశ్వరమని కూడ పేరు కలిగింది.

క్షేత్ర వర్ణన రెండు రకాలుగా సాగుతుంటుంది. ఒకటి క్షేత్రానికి సంబంధించిన మహాత్మ్య న్ని వర్ణిస్తూ చెప్పడం. రెండవది ప్రకృతిని వర్ణించడం. చెన్నమకృష్ణకవి సతీబాల బ్రహ్మేశ్వర పురాణంలో క్షేత్ర మాహాత్మ్య రచన రెండు విధాలుగాను సాగుతుంటుంది. ఈ రెండిటి మధ్య గుర్తించ కలిగినంత భేదం కనబడుతున్నా గుర్తించ దగ్గ ప్రాముఖ్యం అంతగా ఉండక పోవచ్చు. అలంపుర పట్టణ వర్ణనలలో ఎక్కువగా ప్రాతఃకాల వర్ణన, సాయం సంధ్యా వర్ణన, ప్రభాతకాల వర్ణన, సూర్యోదయ వర్ణన, సూర్యాస్త మయ వర్ణన, చంద్రోదయ వర్ణన, మొదలైనవి రసరమ్యంగా వర్ణించిన తీరు సతీబాల బ్రహ్మేశ్వర పరిణయ కావ్యంలో మనకు కన్పిస్తుంది. సూర్యాస్తమయ వర్ణనలు అలంపుర పట్టణం బహు అలంకార ప్రాయంగా ఉన్నదని, రకరకాల పుష్పాలతో శోభాయమానంగ ఒప్పుచు అలరారుచున్నదని సూర్యాస్తమయంలో పుష్పాలు ఒక దానితో మరొకటి మాట్లాడిన తీరు కవి చక్కగా వర్ణించాడు. ప్రకృతి సిద్ధంగా సూర్యోదయం కాగానే పుష్పాలు వికసించటం సహజంగా కనిపిస్తుంది.

సీ॥ మల్లె పూలతోడ మైత్రి సంపాదించి
బొండు మల్లెలతోడ పొందు సేసి
సన్నజాజులతోడ సఖ్యంబు పాటించి
చేమంతి విరులతో జెలిమి సలిపి

బాలబ్రహ్మేశ్వరుడు పెళ్ళి చేసుకొని అలంపురానికి వచ్చినప్పుడు అక్కడి స్త్రీలు మేడలనుండి పుష్పాక్షతలు జల్లి ఆశీర్వదిస్తున్నారు. పాటలు పాడుతున్నారు. అక్కడి దివిటీలు నాలుగు దిశల్లో వెలుగులను వెదజల్లుతూ సన్నాయి వాద్యాల నడుమ చప్పుళ్ళతో నవవధువులైన సతిశివులను అలంపురంలోని తన ఆత్మనిలయానికి చేరుకున్న తీరును వర్ణించిన విధం చక్కగా కనబడుతుంది.

సీ॥ అంతః పురాంగనలందమౌ
మేడలందుండి పుష్పాక్షతలొలిజల్ల

అలంపురం కృష్ణా తుంగభద్ర నదుల నడుమగల ప్రదేశం దీనికి కేంద్రమైన అలంపుపురానికి పూర్వం హలంపురం, హేమలాపురం, ఎల్లమ్మపురం, అని నామాంతరాలున్నాయి. ఇది తుంగభద్రానది తీరంలో

ఉంది. ఇది ప్రసిద్ధ క్షేత్రమే కాక తాలుకా కేంద్రంగా వుంది. ఇక్కడ వెలసిన బాల బ్రహ్మేశ్వరుడు జోగులాంబగా ప్రసిద్ధి గాంచిన దైవాలుగా కన్పించును. బ్రహ్మేశ్వర క్షేత్రం దేవముని గణసంభావ్యమైంది. సప్తరి శోభాంకమైనదని ముల్లోకాల్లో పేరుగాంచిందని. సకల పాపాల్ని పోగొట్ట గలదని ప్రసిద్ధి గాంచినది. పూర్వం బ్రహ్మదేవుడు శివుని గూర్చి బ్రహ్మోక్షరాలతో స్తోత్రం చేస్తూ ఘోరమైన తపస్సు చేశాడు. శివుని కృపవల్ల బ్రహ్మత్వం పొందుతాడు. కనుక దీనికి బ్రహ్మేశ్వరమనే పేరు వచ్చింది. ఈ దివ్యస్థలం చుట్టూ యోజనదూరం దాక గల స్థలాన్ని ఏ జంతువు అయినా సరే చూచినంత మాత్రాన్నే స్వీయ వంశంలో కోటితరాలు జన్మధన్యమై పావనత్వం పొందుతుంది. ఇక్కడ హేమకుండంలో బ్రహ్మేశ్వరుడు తేజోజ్యోతి కిరణాలతో లింగాకారంగా ఆవిర్భవించాడు. ఈ లింగం మునులకు, సిద్ధులకు మాత్రమే కనబడి మనుష్యులకు కనపడదు. బ్రహ్మేశ్వరుని ఆశ్రయించి సిద్ధులనేకంగా ఉండడం వల్ల ఈ క్షేత్రానికి సిద్దేశ్వరమని కూడా పేరు వచ్చింది. దివ్యక్షేత్రమైన అలంపురంలో నవబ్రహ్మ ఆలయాలతో పాటు క్షేత్రాధి దేవత జోగుళాంబ, కామాక్షి, నరసింహ, సూర్యనారాయణ, వేంకటేశ్వర, దత్తాత్రేయ, కోటమీది ఆంజనేయ స్వామి, బసవేశ్వర నీలకం ఠేశ్వర, ఆలయాలు ఉన్నాయి. నవబ్రహ్మ ఆలయాల్లో ప్రముఖ మైంది. బ్రహ్మేశ్వరాలయంకాగా, మిగిలినవి గరుడ, వీర, పద్మ, విశ్వబ్రహ్మ, కుమార, స్వర్గ, తారక, సూర్యబ్రహ్మ ఆలయాలు ఉన్నాయి. బాలబ్రహ్మేశ్వరుడు అలంపుర క్షేత్ర, పాలకుడు అలంపుర క్షేత్ర స్థల పురాణంలో బ్రహ్మేశ్వరుడు ''జ్యోతీర్ష్వాలా మయం శివం'' అని రససిద్ధులైన మహాయోగాచార్యులచే కీర్తించబడ్డాడు.

ఇక్కడ బ్రహ్మదేవుడు గండకి నది సాలగ్రామ లింగ శిరోభాగం దోసిలిలాగా వుండి, గోపాదంతో తొక్కబడినట్లు గుంటలు పడివుంది. సిద్ధులచే మంత్రోషధీ సంస్కారాలని పొంది, బ్రహ్మేశ్వరుడు తనను సేవించే వారిని అనుగ్రహిస్తున్నాడు. బ్రహ్మేశ్వర లింగంలో ఒక విశేషం ఉంది. ఈ లింగాన్ని ఎన్నివేల కడవల నీళ్ళతో అభిషేకించినా ఆ నీరు బయటకు రాదు. ఆ నీళ్ళు ఎక్కడికి పోతాయో ఎవరికి తెలియదు. బ్రహ్మేశ్వర స్వామికి మాఘ బహుళ చతుర్దశి నుండి యైదు రోజులు ఘనంగా ఉత్సవాలు - జరుగుతాయి. మొదటిరోజు నంది వాహనం పై, రెండో రోజు రావణునిపై, మూడోరోజు రథం పై, నాల్గవ రోజు అశ్వం పై, ఐదవరోజు హంస వాహనంపై ఊరేగింపు జరుపుతారు. ఉత్సవాల్లో నాల్గవరోజు పారువేట జరుపుతారు. వీటిని చూచి తరించడానికి భక్తులు తండోపతండాలుగా వస్తారు. ఈ విధంగా బాల బ్రహ్మేశ్వరుడు భక్తుల పాలిట కొంగుబంగారమై అలంపుర క్షేత్రంలో వెలిశాడు. ఈ విధంగా అలంపుర క్షేత్రాన్ని వర్ణించిన తీరు క్షేత్ర వైభవం, ఆనాటి స్త్రీల వైభవం ఈనాడు కన్నుల ముందే జరిగినదన్నట్లుగా అగుపిస్తుంది.

ఆధార గ్రంథాలు :

1. జోగులాంబ గద్వాలజిల్లా ద్వాదశ పుణ్య క్షేత్రాలు (పద్య సంకలనం) అంబటి భానుప్రకాష్, మేడిచర్ల హరినాగ భూషణం, గద్వాల సాహితీ ప్రచురణలు.
2. జోగులాంబ గద్వాల్‌జిల్లా సాహిత్య చరిత్ర, సంబరాజు రవి ప్రకాష్‌రావు, తెలంగాణ అకాడమి ప్రచురణ
3. తెలంగాణా శాసనములు - రెండవ సంపుటము, సంపాదకులు - శ్రీ గడియారం రామకృష్ణశర్మ గారు, ప్రకాశకులు - లక్ష్మణరాయ పరిశోధక మండలి, హైదరాబాదుల,1960.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆదెళ్ళ శివకుమార్ నవలలు - సామాజికాంశాలు

- ఆర్. విజయకుమారి, పరిశోధకురాలు, తెలుగు అధ్యయనశాఖ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

సమాజానికి సాహిత్యానికి అవినాభావ సంబంధం ఉంటుంది. రచయితలు సమాజంలోనే పుట్టి పెరుగుతారు. ఆ సమాజాన్ని నిశితంగా పరిశీలిస్తారు. అందులోని పెడధోరణులను ఎండగట్టడానికి మార్చడానికి రచనలను ఆయుధాలుగా మలచుకుంటారు. ఆ కోవలో వాళ్ళు ప్రస్తావించే వివిధాంశాలే సామాజికాంశాలవుతాయి. అవి సమకాలీనంలో సామాజికాంశాలే అయినా, భావి కాలంలో చారిత్రకాంశాలవుతాయి. ఈ అంశాలు ప్రతి రచయిత రచనలోనూ ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఈ దృక్కోణంలో చూసినపుడు ఆదెళ్ళ శివకుమార్ నవలల్లో కూడా ఉన్నాయి.

సినిమాలకు సంబంధించిన అంశాలు :

1. హీరోల లక్షణాలు
2. సినిమా ఫీల్డ్‌లో అవకాశాలు
3. సినిమా ఫీల్డు వైపు ఆకర్షణ
4. ఘోస్ట్ రైటర్స్
5. సినిమాల్లో చేరే అమ్మాయిలకు లైంగిక వేధింపులు
6. మోసపూరిత సినీ ప్రకటనలు
7. అసత్యాలు చెప్పే సినీ కళాకారులు
8. సినీ ఫీల్డ్‌లోని వారి అహంభావం
9. ప్రజల సినిమాభిరుచి

టెలివిజన్ (టివి) కార్యక్రమాలు :

1. టి వి సీరియల్స్
2. టి వి వార్తలు
3. ఇంటర్వ్యూ పేరుతో దోపిడీ
4. టీవి కార్య క్రమాలు

జర్నలిజం - పెడధోరణులు :

1. జర్నలిజం పెడ ధోరణులు
2. షార్ట్ ఎస్టేట్ పెడధోరణులు
3. మీడియా బ్లాక్ మెయిలింగ్

స్త్రీలకు సంబంధించిన అంశాలు :

1. అత్యాచారాలు
2. భ్రూణ హత్యలు
3. గర్భస్రావం
4. స్త్రీ జాతి ఔన్నత్యం
5. కోడలి దాష్టీకం
6. ఆడ పిల్లల ఫోన్ సంభాషణలు
7. తల్లి మీద ప్రేమ

రైతుకు సంబంధించిన అంశాలు :

1. రైతు జీవితం
2. రైతు దీన స్థితి
3. రైతు సమస్యలు

ఆర్థికాంశాలు :

1. డబ్బే సర్వస్వం
2. డబ్బు విలువ
3. అర్థ శాస్త్రం
4. నేటి మనిషి స్వార్థ పరత్వం
5. ఐపి కేసులు

ప్రకృతి - పర్యావరణం :

1. బిగ్ బ్యాంగ్
2. గ్లోబల్ వార్మింగ్
3. అమెరికా - శాస్త్రీయ పరిశోధనలు

కుటుంబ సంబంధాలు :

1. పిల్లల అభిరుచులకు ఆదరణ లేకపోవుట
2. గ్లోబలైజేషన్ ప్రభావం
3. కుటుంబ సంబంధాలు - నగరాలకు వలసలు

4. విదేశాల్లో కొడుకులు - ఇండియాలో తల్లిదండ్రులు
5. ధనవంతుల భార్యలు - కార్య కలాపాలు
6. నమ్మకాలు
7. సమాజ ధోరణి

అవినీతి అంశాలు :

1. నాటి - నేటి రాజకీయ నాయకులు
2. ఇసుక అక్రమ రవాణా
3. భూ కబ్జాలు
4. సమాజంలోని దుర్మార్గ వర్తనలు
5. మనిషి క్రూరత్వం
6. మోసాలు
7. కాంట్రాక్టర్ల చేతివాటం

ఇతరాంశాలు :

1. నెపోలియన్ చరిత్ర - ప్రేరణ
2. పబ్లిసిటీ పిచ్చి
3. బార్ అండ్ రెస్టారెంట్
4. ఆంజనేయ స్వామి మీద భక్తి
5. మారిన పల్లె స్థితిగతులు
6. జంతు బలులు
7. కుక్కల కారుణ్యం
8. నక్సల్స్ నిజాయితీ
9. యువత నిస్తేజం
10. హ్యారీ పోటర్
11. రచనలు - సమాజం
12. టెర్రరిజమ్

సినిమాలకు సంబంధించిన అంశాలు :

ఆదెళ్ళ శివకుమార్ తన నవలల్లో వీరోల లక్షణాలు పేర్కొన్నాడు. సినీ హీరోలు తామే అగ్ర హీరోలుగా చెలామణి కావాలని భావిస్తుంటారు. ఇతర హీరోలను దిగదుడిచే విధంగా వ్యవహరించాలని తన అభిమానులను రెచ్చగొడుతుంటారు. అయితే ఆవిషయం పైకి మాత్రం ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడతారు. అదేవిధంగా హీరోయిన్లు తమను గూర్చి ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలని, తననే గుర్తు చేసుకుంటుండాలని భావిస్తారు.

టెలివిజన్ కార్య క్రమాలు :

ఆదెళ్ళ శివకుమార్ తన నవలల్లో నేటి టెలివిజన్ కార్య క్రమాలు ఎలా ఉన్నాయో వివిధాంశాల ద్వారా తెలిపాడు. ఇటీవల కాలంలో వివిధ టీ వి ఛానల్స్ విచిత్ర మైన కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నాయంటాడు రచయిత ఆదెళ్ళ శివకుమార్. ఈ అంశాన్ని శంకర్ పాత్ర ద్వారా చెప్పిస్తాడు. చిన్నపిల్లల దగ్గర వెకిలి డ్యాన్సులు వేయించటం, వాటిని పెద్దలు చూసి ఆనందించటం మన దిగజారుడు తనానికి నిదర్శనం అంటాడు రచయిత.

జర్నలిజం - పెడ ధోరణులు :

ఆదెళ్ళ శివకుమార్ తన నవలల్లో నేటి జర్నలిజం - పెడధోరణులను ప్రస్తావించాడు. అవినీతి అధికారులు ధనాధిపతులై, అధనాన్ని రక్షించుకొనుటకు జర్నలిజంలోకి దిగుతున్నారని, మీడియా ద్వారా బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేసుకుంటున్నారని, అందులో బాగా ముదిరాక రాజకీయ నాయకులుగా అవతారం ఎత్తుతున్నారని, నవలాకారుడు ఆదెళ్ళ శివకుమార్ విస్పష్టంగా పేర్కొన్నాడు.

స్త్రీలకు సంబంధించిన అంశాలు :

ఆదెళ్ళ శివకుమార్ తన నవలల్లో స్త్రీల జీవితాలకు సంబంధించిన అనేక అంశాలను ప్రస్తావించాడు. వాటిలో ముఖ్యమైనవి అత్యాచారాలు. నేడు నిత్యం దాదాపు అన్ని ప్రాంతాల్లో అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ విషయాన్ని రచయిత ఆదెళ్ళ శివకుమార్ ఇలా తెలిపాడు.

"ఒంటరిగా ఆడది కనిపిస్తే, సామూహికంగా రేప్ చేసి ఆ తర్వాత చంపేస్తే ఏం చేస్తుంది? అనుకునే నికృష్టులైన మగవాళ్ళు ఎప్పటికైనా దానికి తగిన మూల్యం చెల్లించక తప్పదు" అంటాడు.

రైతుకుసంబంధించిన అంశాలు :

ఆదెళ్ళ శివకుమార్ తన నవలల్లో రైతుకు సంబంధించిన వివిధాంశాలను పేర్కొన్నాడు.

రైతుకు వ్యవసాయం ఏవిధంగానూ లాభసాటిగా లేదని రచయిత ఆదెళ్ళ శివకుమార్ ఇలా తెలిపాడు.

''దరిద్రపు వ్యవసాయం... ఆ వ్యవసాయాన్ని నమ్ముకుని వున్న వూళ్ళో వుంటే దరిద్రం తప్ప ఇంకే ముంది? ధైర్యం చేసాం కాబట్టే ఈడ హాయిగా టీవి చూసుకుంటూ ఖుషీగా వున్నాం... అనుకునేది మనసులో.

ఓవిధంగా వాస్తవం కూడా అదే...

పల్లెటూళ్ళో వున్నపుడు అన్నీ కష్టాలే ఎంత డబ్బు తీసికొచ్చి పెట్టినా వ్యవసాయం అనేది పెద్ద ఊబిలా అటువంటి సన్న కారు రైతుల్ని మ్రింగేస్తూ వుండేది. మళ్ళీ వచ్చే సంవత్సరానికి అప్పులే మిగిలేవి.

'వ్యవసాయం దరిద్రం' అనుకుని పల్లెటూర్ల నుంచి నగరాలకు చేరుతున్న లక్షలాది కుటుంబాల్లో ఆవిడదీ ఓ కుటుంబం'' అంటాడు రచయిత. రైతుకు వ్యవసాయం గిట్టు బాటు కాక పోవడంవల్లనే దాన్ని వదలి పట్నాలకు వలస వచ్చి ఒక చిన్న అంగడి పెట్టుకుని జీవిస్తున్నాడు.

ఆర్థికాంశాలు :

ఆదెళ్ళ శివ కుమార్ తన నవలల్లో వివిధ ఆర్థికాంశాలను ప్రస్తావించాడు. ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ డబ్బు చుట్టూనే తిరుగుతున్నారని, డబ్బే సర్వస్వంగా భావిస్తున్నారని, ఆడబ్బు సంపాదనకు నీతి నియమాలు పాటించరాదని రచయిత ఆదెళ్ళ శివకుమార్ వీరేంద్ర కుమార్ అనే పాత్ర ద్వారా చక్కగా చెప్పిస్తాడు. ఆ మాటలు ఇలా ఉన్నాయి.

''నీతి నియమాలు, ధర్మం, నిజాయితీ, పారదర్శకత, విశ్వసనీయత, సామాజిక బాధ్యత, కమిట్‌మెంట్ ఇవన్నీ మా కంపెనీల బ్రోచర్‌లోనో, నేను చెప్పే బిజినెస్ మీటింగ్ ఉపన్యాసాల్లోనో వినిపిస్తాయి తప్పించి వాటిని నమ్ముకుని వ్యాపారం చేస్తే అడుక్కుని రోడ్డు మీద పడాలి.

కేవలం నలభై యేళ్ళ కాలంలో ఓ వ్యక్తి ఇన్ని లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని సృష్టించాలంటే అదేమైనా సామాన్యమైన విషయమా?

డబ్బు సంపాదించడం అనేది ఎంత భయంకరమైన, కష్ట సాధ్యపు క్రీడనో మీకు తెలీదు. నాకు తెలుసు.

వందల రూపాయల కోసం పీకలు కోసేవాళ్ళు, ఓపూట తిండి కోసం శీలాన్ని అమ్ముకునే వాళ్ళూ, ఐదు వందల కోసం కడుపునపుట్టిన బిడ్డను అమ్మేసే వాళ్ళూ, ఆస్తికోసం తండ్రిని చంపేసే బిడ్డలూ ఉన్నారు.

ప్రకృతి - పర్యావరణం :

నవలా రచయిత ఆదెళ్ళ శివకుమార్ తన నవలల్లో ప్రకృతి పర్యావరణ పరి రక్షణకు సంబంధించిన వివిధాంశాలను పేర్కొన్నాడు. వాటినిక్కడ పేర్కొని చర్చించి వివరించడం జరిగింది.

శాస్త్ర సాంకేతిక పరంగా అమెరికా దేశం చాలా ముందంజంలో ఉంటుంది. ప్రపంచ మేధావులను కొని తమ దేశాభివృద్ధికి వారి జ్ఞానాన్ని వినియోగించుకుంటుంది. ఈ విషయాన్ని శంకర్ పాత్ర ద్వారా రచయిత ఆదెళ్ళ శివకుమార్ ఇలా తెలిపాడు.

''ప్రపంచ వ్యాప్తంగా ఎక్స్‌ట్రా టెరిస్ట్రియల్ సీక్రెట్ రీసెర్చ్'' పరిశోధనలు జరుగుతున్నా అమెరికాలో కొంచెం ఎక్కువ. దీనికి కారణం అమెరికన్స్ ముందు చూపు లేదా దురాశ. భూమ్మీద చేయాల్సిందంతా చేసాక ఇక అంతరిక్షంలోకి వెళ్ళి అక్కడ కూడా పిజ్జాలు, బర్గర్‌లు, కంప్యూటర్లు, ఆయుధాలు అమ్మాలనుకుంటున్నారేమో నాకు తెలీదు. ఎందుకంటే నేను సైంటిస్ట్‌ను వ్యాపార వేత్తను కాదు.

అమెరికా అనేది కలల ప్రపంచం, స్వర్గం... అక్కడ దొరకని లగ్జరీ, సుఖం, వుండదు. హాయిగా సుఖంగా బ్రతికేయచ్చు. అందులోనూ మాటీవ్ డైరెక్ట్‌గా అమెరికన్ ప్రెసిడెంట్‌కు తప్ప ఇతరులకు ఏవిషయంలోనూ సమాధానం చెప్పక్కర్లేదు. సూచన ప్రాయంగా ఈ ప్రపంచానికి మేం చేస్తున్న పరిశోధన తెల్సుగానీ ఎన్నివేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందన్న విషయం కేవలం కొద్ది మందికే తెలుసు.

కుటుంబ సంబంధాలు :

ఆదెళ్ళ శివకుమార్ తన నవలల్లో కుటుంబ జీవనానికి సంబంధించిన వివిధాంశాలను పేర్కొన్నాడు.

పెద్దలు పిల్లలు అభిరుచులకు గౌరవం ఇవ్వడం లేదన్నది నగ్న సత్యం. పెద్దలు తమ ఆశలను ఆశయాలను బలవంతంగా పిల్లలపై రుద్దుతున్నారు. తాము సాధించలేని వాటిని పిల్లల చేత సాధింప జేసి ఆనందించాలని తాపత్రయపడుతున్నారు. వీళ్ళ అభిరుచుల స్థాయిని పిల్లలు అందుకోలేక తీవ్ర మానసిక ఒత్తిడికి ఆందోళనకు గురై విధిలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనడం అతిశయోక్తి కాదనవచ్చు.

ప్రకృతి అంశాలు :

నేటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న అతి పెద్ద సమస్య ఇసుక అక్రమ రవాణా. కొందరు వ్యక్తులు వివిధ రకాల బలాలతో ఇసుకను అక్రమంగా తరలించి కోట్లు గడిస్తున్నారు. దానిని అడ్డుకుంటున్న అధికారులపై దాడులు, వేధింపులు బదిలీలు జరుగుతున్నాయి.

కోట్లాది రూపాయల ఇసుక అక్రమ రవాణా నిరంతరం జరిగిపోతూనే వుంది. ఆ మేరకు పత్రికల్లో విస్తృతంగా కథనాలు వచ్చాయి. అధికారులు లంచాలు తీసికొని ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తున్నట్లు పత్రికల వాళ్ళు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు తమరేమో ఇసుక మాఫియా వ్యక్తులు అమాయకులంటున్నారు. నేను తీసుకున్న చర్యల్లో ప్రజా సంక్షేమం తప్ప వేరే స్వార్థం లేదు - దృఢంగా చెప్పింది అభిజ్ఞ'' అంటూ చిత్రించాడు రచయిత.

నక్సల్స్ నిజాయితీ :

నక్సల్స్ నిజాయితీ పరులని తేల్చి చెబుతాడు రచయిత ఆదెళ్ళ శివకుమార్. వారు పేద ప్రజల బాగుకోసం, దేశంలో భూస్వాముల, పెట్టుబడి దారుల దోపిడీకి అడ్డు కట్ట వేయటానికి అడవి బాట పట్టారు. వారు అభిజ్ఞతో ఇలా అన్నట్లు రచయిత తెలిపాడు.

''అడవుల్లో వుండి మేము, సమాజంలోనే వుంటూ మీరు చేస్తున్న పని ఒక్కటే సమాజ ప్రక్షాళన... మీరెంత నిజాయితీ పరులో గొప్ప మానవతా వాదో మా అందరికీ బాగా అర్థం అయింది. మెరుగైన సమాజం కోసం మీరు చేస్తున్న కృషి ఫలించాలని మేము మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాం. లాల్‌సలాం.....'' అంటారు నక్సల్స్.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగు నేలపై దళిత ఉద్యమం – కమ్యూనిస్టు ఉద్యమాల ప్రభావం

– డా॥. రాజేష్ కోట, రాజనీతి శాస్త్ర విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం.

ప్రపంచ చరిత్ర పరిణామక్రమంలో ఎన్నో ఉద్యమాలు పురుడు పోసుకున్నాయి. అవి యూరప్‌లోని స్పార్టకస్ నాయకత్వంలో జరిగిన బానిసల తిరుగుబాటు నుండి మన ఆంధ్రప్రదేశ్ దళిత ఆత్మగౌరవ పోరాటాలవరకు, వాటి వాటి స్థాయిలను బట్టి ప్రభావాన్ని చూపాయి, చూపుతున్నాయి. ఏ ఉద్యమం రూపుదాల్చడానికైన ప్రధానంగా ఆయాప్రాంత అశేష ప్రజల జీవన పరిస్థితులు వాటిని ప్రతిబింబించే ఆ ప్రాంత భూ-భౌగోళిక మరియు ఆ ప్రాంతపాలనరాజకీయ పరిస్థితులతో ముడిపడి ఉంటుందన్న విషయం చారిత్రక, వాస్తవం. ఇవి మాత్రమేగాక కొన్ని సందర్భాలలో ఆయా సమకాలీన ప్రపంచపు జాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం కూడ ఉండవచ్చు.

ఇట్టి చారిత్రక వాస్తవ విషయాలను ఆంధ్రప్రదేశ్‌లోని దళిత ఉద్యమానికి అనుసందానంచేసి చూసినప్పుడు కొన్ని ఆసక్తికర అంశాలు స్ఫురిస్తాయి. చరిత్రకారులు చెప్పిన విధంగా భారతదేశంలో దళితులు యూరప్‌లో బానిసలకంటె నీచంగా చూడబడుతున్నారనడంలో ఈ దేశ దళిత సమస్యకు ఉన్న ప్రాధాన్యతను తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఇది ఆంధ్రప్రదేశ్ దళితులకు ఎంతమాత్రమే మినహాయింపుకాదు. ఎందుకంటే ఇక్కడ కులతత్వపు గులాంగిరీ అంటరాని తనాల నుండి విముక్తి కోసం జరిగిన దళిత ఉద్యమాలే నిలువెత్తు నిదర్శనం. ఈ రాష్ట్రంలో మౌళికంగా దళిత సమస్య సార్వత్రికం అయినప్పటికి అక్కడ దళితులు ఎంచుకున్న ఉద్యమ రూపాలలో భిన్నత్వం కన్పిస్తుంది అవి కోస్తాంధ్ర మరియు తెలంగాణ ప్రాంతం. ఈ ప్రాంతాలలో ఉద్యమ ఆరంభం వేరు వేరు రూపాలలో కొనసాగించడంలో ఆలోచించదగ్గ విషయం. ఆంధ్రప్రదేశ్‌లో దళిత ఉద్యమం ఇతర రాజకీయ ఉద్యమ ప్రభావాలతో ముందు వెనక్కి నెట్ట బడింది. అవి ప్రధానంగా గాంధీ నాయకత్వంలో కొన సాగిన జాతీయోద్యమ కాంగ్రెస్ బ్రిటీష్ వలసవాద క్రైస్తవ మిషనరీల ప్రభావంచేత, అలాగే అంబేడ్కర్ వ్యవస్థ పునాదులను ప్రశ్నించి కులసమస్యను గొంతెత్తి చాటిన ప్రభావం కూడా మొత్తం ఆంధ్రప్రదేశ్ రాజకీయ సామాజిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిందని చెప్పవచ్చు. వీటితోడు కమ్యూనిస్టు ఉద్యమ ప్రాభల్య ప్రభావం కూడ దళితులపై, దళిత ఉద్యమం పై పడింది. అయితే ఈ ప్రభావం కోస్తాంధ్రాలో ఒక స్థాయిలో, తెలంగాణలో మరొక స్థాయిలో ఉండటం గమనించదగిన విషయం.

కోస్తాంధ్రాలో కమ్యూనిస్టు ఉద్యమం దళితులపై వాటి ప్రభావం :

నాటి కోస్తాంధ్ర పాలనాపరంగా వలసవాద బ్రిటీష్ పాలనలో మద్రాస్ ప్రెసిడెన్సిలో భాగంగా ఉండేది. అప్పటికి భౌగోళికంగా కృష్ణా, గోదావరి నదులపై నీటి పారుదల ప్రాజెక్టులను నిర్మాణం చేయడం జరిగింది. దేశంలో కొంత వ్యవసాయక మార్పును తీసుకొచ్చిన హరిత విప్లవంలో భాగంగా ఈ ప్రాంతం ఉండుట వలన, వ్యవసాయ వాణిజ్య పంటలలో ఉత్పత్తులు గణనీయంగా పెరగటం, వ్యవసాయం వ్యాపారీకరణకు గురికావడం చేత చేతన పరిస్థితులు ఏర్పడినాయి. (Gail Omvedt, 1994) ఇవి కొంత ఈ ప్రాంత ఆర్థిక, సామాజిక రాజకీయ వ్యవస్థలో మార్పుకు దోహదం చేశాయి. అలాగే వలసవాద క్రైస్తవ మిషనరీలు కొంత మానవత దృక్పదం పేరుతో దళితులకు విద్య, వైద్య సదుపాయాలను కల్పించింది. దీనిలో వారి స్వార్థ ప్రయోజనాలున్నా, కొంతమేరకు దళితులు, అణగారిన వర్గాలవారు చదువుకోవడం ఫలితంగా ఆయా వ్యక్తులలోని చైతన్యం దళిత స్పృహకు

కారణమై అది స్వతంత్ర దళిత ఉద్యమానికి బీజం వేసింది. అంతేకాకుండా వలసవాద కాలంలో ఏర్పడిన నూతన పరిస్థితులు సరికొత్త అవకాశాలను సృష్టించడం జరిగింది. వీటి ఫలితంగా సమాజంలో కొంత సామాజిక, ఆర్థిక వ్యవస్థలలో మార్పుకు దోహదం చేసింది. వీటితో పాటు కొందరు సంఘ సంస్కర్తలు, బ్రహ్మ, ఆర్య సమాజాలను స్థాపించి, ఆంధ్రాలో కుల అసమానతలను, సమాజంలో పాతుకొనిపోయిన సామాజిక మూఢ విశ్వాసాలను రూపుమాపే ప్రయత్నం జరిగింది. అయితే ఇది ప్రధానంగా హిందుమత ఆదిపత్యంను కాపాడేందుకు దోహదం చేసిందని చెప్పవచ్చు. (యాగాటి చిన్నారావు, 2007). స్థానికంగా ఉన్న అగ్రకుల ఉదారవాద మానవతావాదులు ఔదార్యంతో కొన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం కాలక్రమంలో ఇవి రాజకీయ మార్పుకు గురై జస్టిస్ పార్టీ అవతరణకు దోహదపడింది. అయితే జస్టిస్ పార్టీ దీర్ఘకాలం కొనసాగలేకపోయింది.

ఈ కాలం నాటికి ఆంధ్రా సాహిత్యంలో కూడా మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ సాహిత్యం సైతం కుల అసమానతలను, అంటరాని తనాన్ని ప్రశ్నించిన తీరు గమనించదగింది. జాషువ తన 'గబ్బిలం' ద్వారా దళిత సమస్యకు అక్షరరూపం ఇచ్చినాడు. ఉన్నవ లక్ష్మి నారాయణ "మాలపల్లి' నవల బ్రిటీష్ ప్రభుత్వ నిషేధానికి గురికావడం జరిగినప్పటికి అనాటి ఆంధ్ర సామాజిక వాస్తవిక పరిస్థితికి అద్దం పడుతుంది. ఈ పరిస్థితులు అన్ని కూడా స్వతంత్ర దళితోద్యమ ఆవిర్భావానికి దోహదం పడినాయి.

జాతీయోద్యమంలో భాగంగా గాంధీ హరిజనోద్ధరణ అనే నినాదంతో ఆంధ్ర ప్రాంతాన్ని 1932 ప్రాంతంలో పర్యటించిన కారణంగా జాతీయోద్యమ ప్రభావం దళితులపై వారి స్వతంత్ర దళిత ఉద్యమంపై కొంత పడింది. దీనిలో భాగంగా గాంధీ హరిజన సేవక్ సంఘ్‌ను స్థాపించడం దానిలో దళితులైన వేముల కుర్మయ్యకి, సూరాలశెట్టి దేవేంద్రునికి నాయకత్వ స్థానం కల్పించడం వెనుక జాతీయ స్థాయిలో అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీపై తెచ్చిన ఒత్తిడి ఫలితంగా వచ్చిన మార్పుగా చెప్పవచ్చు. మొత్తం జాతీయోద్యమ ప్రభావాన్ని ఆంధ్రాలో పరిశీలించినప్పుడు 19వ శతాబ్ది మొదటి దశాబ్దం నుండి గాంధీ దళితులను తమ వైపుకు తిప్పుకున్నా చివరకు దళితులకు నిరాశ మిగల్చడం మూలంగా జాతీయోద్యమంలో భాగంగా వలసవాద వ్యతిరేక ఉద్యమాలలో దళితులు పాల్గొన్నది చాలా అరుదు. (Gail Omvedt, 1994).

1920-40 ప్రాంతంలో బ్రాహ్మనీయేతర కులాల నుండి వచ్చిన నాయకత్వం కమ్యూనిస్టు పార్టీని ముందుకు తీసుకొనిపోయే ప్రయత్నంలో భాగంగా ప్రధానంగా 1930 నుండి మొదలుకొని కమ్యూనిస్టులు ఆంధ్రాలో వ్యవసాయకూలీల ఉద్యమాన్ని విజయవంతంగా నిర్మించినారు. కమ్యూనిస్టులు గ్రామీణ పేదలను, కార్మికులను, వ్యవసాయ కూలీలను సంఘటితం చేసినారు. ఈ క్రమంలో వారు దళితవాడల్లోకి రావడం వారితో మమేకం కావడం మూలంగా అత్యధికమంది దళితులను కమ్యూనిస్టు పార్టీవైపు ఆకర్షించడం జరిగింది. దీనికి ప్రధానకారణం, భూమిలేని వ్యవసాయ కూలీల్లో అత్యధికులు దళితులే కావడమని చెప్పవచ్చు.

19వ శతాబ్దంలో మొదట దశాబ్దంలో ఏర్పడిన ఆంధ్ర మహాసభను తమ కనుగుణంగా ఉపయోగించుకోవడంలో కమ్యూనిస్టులు సాఫల్యం పొందినారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఆంధ్ర అంతటా కమ్యూనిస్టులు పెద్ద ఎత్తున ఆకలియాత్రలు నిర్వహించినారు. దీనిలో వేలాదిమంది వ్యవసాయ కూలీలు పాల్గొని భూస్వాములు తమకు తిండి పెట్టాలని, పని కల్పించాలని డిమాండ్ చేశారు. (యాగాటి చిన్నారావు-2007) ఈ పరంపరలో దళితులు, ఒకవైపు కాంగ్రెస్ నుండి వలసవాద బ్రిటీష్ ప్రభుత్వం నుండి దాడుల నిర్భందాలను ఎదుర్కొన్నారు.

ఒకవైపు ప్రభుత్వ నిషేధాన్ని విధించినదాన్ని ఎదుర్కొని కమ్యూనిస్ట్ పార్టీ ఆంధ్రాలో జజమాని, జమీందారి వ్యవస్థ పునాదులను కొంతవరకు కదిలించ గల్గింది. ప్రభుత్వ అణచివేత, భూస్వాముల వ్యతిరేకత ఉన్నప్పటికి, వ్యవసాయ కూలీల్లో సంఘటిత శక్తిని పెంపొందించ గల్గినారు. కాంగ్రెస్ వాదుల్లా కాకుండా గ్రామీణ ప్రాంతాలలో శ్రామికోద్యమాన్ని నిర్మించి దాన్ని చాలాకాలం కాపాడుకోగల్గినారు. దలితవాడలపై పట్టును కాపాడుకోగల్గినారు. దళితవాడలపై పట్టును నెల కొల్పినారు.

ఆంధ్రగ్రామీణ సామాజిక వ్యవస్థలో భూస్వామ్య పెత్తందారి దొంతరలు శ్రామికోద్యమ పెరుగుదలకు ఉపయోగపడినాయి. కమ్యూనిస్టు ఉద్యమంలో పాల్గొనడం మూలంగా, దళితులకు ఒక సమైఖ్య భావన, హక్కుల కోసం పోరాడాలన్న స్పృహ పెరిగినాయి. దీని ఫలితంగా కనీసవేతన చట్టాన్ని అమలు చేసుకోవడం మూలంగా, వేతనాలను పెంచుకోగల్గినాయి. ఇంతటి మహత్తర ఉద్యమాన్ని నడిపిన కమ్యూనిస్ట్ నాయకుల్లో చంద్రరాజేశ్వరరావు, బసవపున్నయ్య, పుచ్చలపల్లి సుందరయ్య దేవులపల్లి వెంకటేశ్వరరావు (డి.వి.రావు) మొదలైన వారు ముఖ్యులు.

దళితుల్లో పెరిగిన స్పృహకు రాజకీయ రూపాన్నిచ్చె స్థాయికి కమ్యూనిస్టులు ఎదిగినారు. వీరు వేతనాలకోసం జరిపే సమ్మెలను రాజకీయ సమ్మెలుగా రూపం ఇచ్చారు. దీని ప్రభావం వలన 1948 సం॥ దళితులు నల్లబ్యాడ్జీలు ధరించి ఇది స్వాతంత్ర్యంకానేకాదు. మాకింకా స్వాతంత్ర్యం రానేరాలేదని, ఎర్రజెండ వర్ధిల్లాలి. (యాగాటి చిన్నారావు-2007) అంటు నినాదించారు. దేశానికి స్వాతంత్ర్యం వచిచన దళితుల బ్రతుకులు మారింది లేదని తెల్లదొరలు పోయి నల్లదొరలు రావడం తప్ప మార్పేమి జరగదని భావించారు.

కాని మొత్తంగా ఉద్యమ స్వభావాన్ని విశ్లేషించినపుడు కమ్యూనిస్టులు సమాజాన్ని పరిశీలించడంలో మార్క్సిస్ట్ ఆర్థిక కోణంలో ఆలోచించారే తప్ప దోపిడి వ్యవస్థలో కుల పాత్రను ఆశించినంతగా అంచనా వేయలేక పోయారు. ఆర్థిక మార్పులు కారణంగా క్రింది స్థాయికి చెందిన దళితులు కొంత స్వేచ్ఛా ఫలాలను చవి చూసినప్పటికిని, కులాదిపత్య పట్టునుండి వాళ్ళను భయటపడవేయలేక పోయాయి. మొత్తంగా 1940 కాలం నాటికి ఆంధ్ర దళితోద్యమంలో ఇన్ని రాజకీయ దోరణులు పనిచేసిన మూలంగా ఆది ఆంధ్ర ఉద్యమం స్వతంత్ర దళితోద్యమం క్రమేణ వెనక్కి నెట్టివేయ బడింది.

మరొక రాష్ట్రం అయినటువంటి తెలంగాణాలో నిజాం పాలకుల స్వభావం, దీనికి వ్యతిఏకంగా చెలరేగిన దళిత కమ్యూనిస్టు విప్ల సాయుదపోరాట స్వభావం ఆంధ్రప్రాంత ఉద్యమాల స్వభావానికి పూర్తి భిన్నంగా ఉన్నట్లుగా, చరిత్ర పరిశీలనద్వారా మనకు తెలుస్తుంది.

తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం దళిత ఉద్యమంపై దాని ప్రభావం :

ముందుగానే చెప్పినట్లు ఒక ప్రాంత ప్రజల జీవన పరిస్థితులు వాటిని ప్రతిబింబించేటటువంటి భౌతిక మరియు పరిపాలన పరిస్థితులు ఆయా ప్రాంత ఉద్య మానికి దోహదం చేస్తాయనడానికి తెలంగాణ ప్రాంత ఉద్యమం స్పష్టంగా దీనికి అద్దం పడుతుంది. ఇక్కడి ఆంధ్రప్రాంత పరిస్థితులతో పోల్చిచూసి నట్లైయితే రెండు విషయాలను ప్రధానంగా గమనించవచ్చు. వాటిలో తెలంగాణ భౌతిక పరిస్థితులు ఆంధ్రప్రాంత పరిస్థితులకు పూర్తి భిన్నంగా కన్పిస్తాయి. వ్యవసాయపరంగా, నదీ జలాలపరంగా, నీటి రిజర్వాయర్స్ పరంగా ఎంతో వెనుకబడిన ప్రాంతం అరకొర పరిశ్రమలు ఒకటి రెండు చోట్ల బొగ్గు ఉత్పత్తి కేంద్రాలు మినహా తెలంగాణ ప్రాంతం సహజవనరులు అభివృద్ధి చెందనిప్రాంతం. అలాగే పాలనాపరంగా ఆంధ్రప్రాంతాన్ని పరిపాలించిన బ్రిటిష్‌వారు పెట్టుబడిదారి స్వభావంగలవారు. కాని తెలంగాణ ప్రాంతంలోని నిజాం భూస్వామ్య పునాదులతో

రాజరిక నిరంకుశ పెత్తందారి స్వభావంగలవాడు. ఇక్కడ చెప్పదలచుకున్నదేమంటే ఆయా ప్రాంతాలలోని ప్రజల ప్రతిస్పందన పాలకుల పాలనవిధానంపై ఆధారపడి ఉంటుందనేది చారిత్రక సత్యం. భూస్వామ్య పాలనలో పోల్చిచూస్తే పెట్టుబడి దారుడు కొంత సంక్షేమ సానుకూల దృక్పధం గలవాడుగా కన్పిస్తాడు. అందువల్లనే ఆంధ్ర ప్రాంతంలోని ఆ వెసులుబాటు కన్పిస్తుంది. ఆంధ్ర ప్రాంతంలోని దళితుల పోరాటాలు అస్థిత్వ ఆత్మగౌరవ పోరాటాలుగా కన్పిస్తే తెలంగాణలో దళితులు విప్లవ పోరాట పంథాలో భాగంగా కన్పిస్తారు. (Gail Omvidt, 1994).

తెలంగాణలో స్వతంత్ర దళిత ఉద్యమం 1906 భాగ్యరెడ్డివర్మ ''జగన్ మిత్రమండలి''ని ఏర్పాటు చేయడంతో అంకురార్పణ జరిగింది. దళితులే ఈ దేశపు మూలవాసులనే నినాదంతో విరివిగా ప్రచారం పొందింది. అలాగే తాను ఏర్పాటుచేసిన మన్యసంఘం (1911), స్వస్థిక్‌దళ్ (1932) ఎన్నో సామాజిక కార్యక్రమాలను తీసుకోవడం జరిగింది. అది ఇదే కాలంలో భాగ్యరెడ్డి వర్మతో పాటు అరిగే రామస్వామి అనే మరో దళిత నాయకుడు సునీత బాలసమాజంను స్థాపించి, మద్యపాన నిషేదం, జోగిని వ్యవస్థ నిర్మూలన గూర్చి కృషిచేశారు. జంతుబలికి, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు.

ఇవి ప్రధానంగా హైదరాబాద్, సికింద్రాబాద్ లాంటి పట్టణ ప్రాంతాలలోనే బలంగా ప్రాచుర్యం పొందింది. ఆంధ్రాతో పోల్చుకున్నట్లయితే ఇక్కడి స్వాతంత్ర దళిత ఉద్యమం కష్టాలను ఎదుర్కొన్నది. అది తన స్వతంత్ర్య ఉద్యమంకోసం ముస్లింలవైపో, హిందువులవైపో చీలి పోవాల్సిన తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇక్కడి హిందూ ముస్లింలు సమాజంలో వారి వారి ప్రాభల్యంకోసం తీవ్రంగా పోటీపడేవారు. అందుకే సనాతన ముస్లిం భావ ప్రాబల్యానికి ధీటుగా ఆర్య బ్రహ్మ సమాజాలు వాటి కార్యక్రమాలను తీవ్రతరం చేయడం జరిగింది.

వీటి ప్రభావం అప్పటి హైదరాబాద్ దళితోద్యమ నాయకుడు భాగ్యరెడ్డివర్మపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. హైదరాబాద్ స్వతంత్ర దళితోద్యమాన్ని ముందుకు తీసుకొని పోయిన వారిలో భాగ్యరెడ్డి వర్మతో పాటు పి.ఆర్.వెంకటస్వామి అరిగెరామస్వామి, కుసుమధర్మన్న మొదలగువారు ముఖ్యులు, ఆంధ్రప్రాంతంలో ఆర్యే తరులుగా ఆది ఆంధ్ర ఉద్యమం ముందుకు రాగ హైదరాబాద్ లాంటి పట్టణ ప్రాంతాలలో తెలుగు మాట్లాడే దళితులంత ఆది హిందువులుగా ప్రకటించుకోవడం ఫలితంగా ఇక్కడ ఆది హిందు ఉద్యమం రూపు దాల్చింది. హైదరాబాద్ దళిత ఉద్యమం అంబేడ్కర్ ప్రభావంచేత కొంత ముస్లింలకు దగ్గరగా ఉన్నట్లు గమనించవచ్చు. (Gail Omvidt, 1994).

ఈ ప్రాంతంలో ఉన్నటువంటి దేవదాసి, బసవి, మాతంగి, జోగిని లాంటి దురాచార నిర్మూలనలో దళిత ఉద్యమం, ముస్లింలతో కలిసి పనిచేసింది. ముస్లిం వ్యవస్థలో అంటరాని తనమనేది కనిపించదు. కొంతకాలం తరువాత తెలంగాణ ప్రాంతంలో ముస్లిం అనుకూల దళితులకు, హిందు అనుకూల దళితులకు పొరపొచ్చలు రావడం, మాల, మాదిగల మధ్య మనస్పర్ధలురావడం, ఆర్యభ్రహ్మసమాజాలు అవకాశవాద ధోరణి, దళిత నాయకులైన పి.ఆర్. వెంకటస్వామి, అరిగిరామస్వామిల మధ్య విభేదాలు. భాగ్యరెడ్డి మరణం (1939) లాంటి కారణాలన్ని దళిత ఉద్యమం బలహీనపడేందుకు ఆస్కారమిచ్చాయి. (Gail Omvidt, 1994) మరొక వైపు రాజకీయ విభేదాల దళితనాయకుల్లో కొంతమంది కాంగ్రెస్ వైపు, మరికొంతమంది నిజాం వైపు చీలిపోవడం జరిగింది. మొత్తంగా ఈ ఉద్యమం వలన దళితులు కొంతమేరకు సాంఘీక జీవనంలోనికి రావడానికి కారణమైందని చెప్పవచ్చు.

మరొకవైపు కమ్యూనిస్టులు ఆంధ్రమహాసభ ద్వారా తెలుగు ప్రజలందరిని కూడగట్టె క్రమంలో దళితులకు దగ్గర కావడం జరిగింది (Kondand Ramreddy, Ph.D.

Thesis O.U. 2002) ఈ ప్రాంత భూమి మొత్తం నైజాం పాలన క్రింద దేశ్‌ముఖ్, దేశ్‌పాండే, పటేల్‌ల కంబంద హస్తాలలో ఉండేది. వీరు ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేసి వారి రక్తాన్ని పీల్చేవారు. కొన్ని వందల గ్రామాలు వీరి నియంత్రణలో ఉండుట వలన వీరు గ్రామాలపై పడి హత్యలు, హత్యాచారాలు చేసేవారు. వారి ఆగడాలను ప్రశ్నించిన ఆడవాళ్ళను వివస్త్రలుగా చేసి బతుకమ్మ లాడించిన నీచ నియంతృత్వ ధోరణి వారధిగా చరిత్ర పరిశీలిన ద్వారా తెలుస్తుంది. ఎటు అవకాశాలు లేని దళితులు వెట్టిచాకిరీ చేస్తుకట్టు బానిసలుగా తరతరాలుగా దొరలగడీలకు ఊడిగం చేస్తూ బ్రతికేవారు. ఇటువంటి పరిస్థితుల్లో సమకాలీన ప్రపంచంలో రెండవ ప్రపంచ యుద్ధం తరువాత కమ్యూనిస్టు ప్రాబల్యం ప్రపంచ దేశాలపై తీవ్రంగా పడింది. వలసదేశాల ప్రజలు స్వేచ్ఛ గాలులు పీల్చడానికి తాపత్రయం పడుతున్న చరిత సందర్భరోజులవి. మరొకవైపు మన ప్రక్కనే చైనాలో మావోడేజాంగే నాయకత్వంలో ప్రజలు విప్లవసాయుద పోరాట పంథాలో ముందుకు తీసుకొనిపోవడం లాంగ్‌మార్చ్ విజయంలాంటి సంఘటనలు, సహజంగానే ఇక్కడి కమ్యూనిస్టులపై తీవ్ర ప్రభావాన్ని చూపినాయి. తెలంగాణ మాగానిలో విప్లవ విత్తనాలు నాటడానికి ఇక్కడి కమ్యూనిస్టు నాయకులు, రావి నారాయణరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు, చంద్రరాజేశ్వర రావు, బద్దం ఎల్లారెడ్డి వంటివారు కమ్యూనిస్టు ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించడం జరిగింది. ఈ ప్రాంత జనపదాలను పరిశీలిస్తే, కొందరు జానపద నాయకులు కన్పిస్తారు. వారు పండుగల సాయన్న, సర్వాయి పాపన్నగౌడ్, కొమరంభీ మొదలగు వారు.

వీరు భూస్వాములకు వ్యతిరేకంగా నిలబడి పేదలకు అండగా నిలిచినారని తెలంగాణలో ప్రజలు కథలుగా, జానపదాలుగా పాడుతుంటారని మనం గమనించవచ్చు. అనగా మొదటి నుండి ఈ ప్రాంతంలో రాజీలేని పోరాట తత్వం కనిపిస్తుంది. "బండెనక బండికట్టి పదహారు బండ్లుకట్టి ఏ బండ్లో పోతావు కొడుకో నైజాం సర్కరోడా" అనే పాట ప్రజల కసిని, నిజాం నియంతృత్వాన్ని స్పురిస్తుంది. ఇటువంటి పరిస్థితులు సహజంగానే కమ్యూనిస్టులు ఉద్యమం చేయుటకు దోహదపడినాయని చెప్పవచ్చు.

కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రైతాంగసాయుద పోరాటంలో దళితులు, ఆదివాసులు బహుజన కులాలకు సంబంధించిన మెజార్టీ ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ ఉద్యమంలో దళిత స్త్రీలు కూడా సమానంగా పాల్గొని స్త్రీ శక్తి సంఘటన అనే ప్రజాసంఘం క్రింద అనేక పోరాటాలు నిర్వహించారు (Gail Omvidt, 1994). తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ, ముస్లీం విభేదాలను, స్త్రీ-పురుష తేడాలను, కుల అసమానతలను కొంత వరకు అధికమించ గల్గింది. ఈ విప్లవ పోరాటంలో నిజాం ప్రైవేటు సైన్యం కోసం రాజ్య నాయకత్వంలో ఎంతో మందిని హింసించి చంపడం జరిగింది. దీనిలో ఎక్కువ మంది త్యాగాలకు గురైనవారు దళితులు.

మొత్తంగా నిజాం తలనువంచి సుమారు 10 లక్షల ఎకరాలు భూమిని పంచగలిగినారు. కాని దీనిలో దళితులకు పంచబడిన భూమి స్వల్పమేనని చెప్పవచ్చు. ఒకవైపు రజాకార్లు ప్రభావం, మరొకవైపు భారత ప్రభుత్వ పోలీస్ చర్య ఫలితంగా కమ్యూనిస్టు సాయుధ పోరాటం బలహీనపడింది. ఈ ఉద్యమం దళితులకు ప్రత్యేక రాజకీయ ప్రాధాన్యత ఇవ్వడంలో, ప్రత్యామ్నాయ సామాజిక వ్యవస్థ చూపించడంలో వైఫల్యం చెందిందనేది చారిత్రక వాస్తవం.

తదనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ లాంటి మార్పులు చోటు చేసుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా దళితులకై ఎటువంటి ప్రయత్నం చేయడం జరగలేదు. మరొకవైపు గత ఉద్యమ స్ఫూర్తితో 1967 సం॥ నగ్జల్‌బరిలో ఎం.ఎల్. పార్టీల ఆవిర్భావం జరిగింది.

ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయ వ్యవస్థపై తీవ్ర స్థాయిలో ప్రభావాన్ని చూపాయి. గ్రామాలలో అగ్రకుల ఆది పత్యాలకు, భూస్వాముల పెత్తందార్లకు వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలకు వ్యతిరేకంగా ఉద్యమించి వాటిని కొంత మేరకు అరికట్టగలిగింది. నక్సలైట్ ప్రభావ ప్రాంతాలలో దళితులు కొంత స్వేచ్ఛా గాలుల్ని పీల్చగల్గినారు.

"దున్నెవానిదే భూమి" అనే నినాదంతో భూస్వాములు భూముల్లో ఎర్రజెండాలను పాతి, ఆ భూముల్ని భూమిలేని పేదవారికి పంచడం జరిగింది. ఈ పోరాటాల ప్రభావం ప్రభుత్వ విధాన నిర్ణయాలపై పడి కొన్ని సంస్కరణలు తీసుకొనివచ్చినప్పటికిని, ప్రధానంగా దళితుల జీవణంలో భాగమైన కుల సమస్యకు నక్సలైట్ పార్టీ ఒక రాజకీయ నిర్మాణం ఇవ్వలేక పోయారు. కులం వర్గపోరాటాల్లో భాగమేనని దానికంటు ప్రత్యేక రాజకీయ సామాజిక పోరాటాలు అవసరం లేదని, శ్రమ పెట్టుబడి సూత్రాల ఆధారంగానే కుల సమస్యను చూడటం జరిగింది.

ఈ అవగాహణలో అనగారిని వర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ వారికి ఇవ్వవలసిన ప్రాతినిధ్య స్థానం ఇవ్వలేదు. అందుకే వారికి సంబంధించిన ప్రశ్నలు ప్రశ్నలుగానే మిగిలి పోయాయి. 1985 జూలై, 17న జరిగిన కారంచేడు సంఘటన 1986 జూలై, 16 నిరుకొండ సంఘటన 1991 చుండూరు సంఘటనలు... ఊరేదైన... పేరేదైన అన్ని చోట్ల అగ్రకుల దురహంకార పాశవిక మారణహోమాలతో దళితులు ఆత్మగౌరవ ఆచరణాత్మక సమాదానాలను వెతుకుతున్నారు. ఆ విధంగా ఆంధ్ర ప్రదేశ్‌లో తమకు తామే అంబేడ్కర్, పూలే సిద్ధాంతాలను జోడించి ఒక ప్రత్యామ్నాయ రాజకీయ పంథాను ముందుకు తీసుకొని పోయే ప్రయత్నం చేశారు. ఆ విధంగా దళిత అస్థిత్వ ఆత్మగౌరవ పోరాటాల ప్రభావం ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలలోని పాలకపక్షాలలో, విప్లవ పార్టీ ఎజెండాలలో కులం సమస్య ఒక ప్రధాన అంశంగా ముందుకు వచ్చింది.

వీటి ప్రభావం పౌర సమాజంలో కూడా తీవ్ర ప్రభావాన్ని చూపి కుల సమస్యపై చర్చకు దోహదపడింది. సమాజంలో "ఆత్మగౌరవ నినాదం" యుద్ధభేరిలా మీరు మ్రోగింది. తెలంగాణ సాయుధ పోరాటం భూమి సమస్య ప్రాధాన్యతను తెలుపగా కారంచేడు చుండురు లాంటి ఆత్మగౌరవ పోరాటాలు సామాజిక విప్లవ అవసరాన్ని గుర్తుచేసినాయి. (దళితరణాన్నినాదం, ఉ.స.2005) కారంచేడు చుండూరు లాంటి ఉద్యమాలనుండి ఎంతో మంది దళిత కవులు కళాకారులు, ముఖ్యంగా దళిత నాయకులు ఆవిష్కరించబడినారు. కారల్ మార్క్స్ చెప్పినట్లు "నాయకులు చరిత్ర సృష్టించలేదు, చరిత్ర తన అవసరాలకోసం నాయకులను సృష్టిస్తుందనీ మాటల సూత్రీకరణ ఈ సందర్భంగా రూడి చేయబడింది.

దళితులు "దళితమహాసభ" ద్వారా తమ ఆత్మ గౌరవ పోరాటాలను ముందుకు తీసుకొనిపోయే ప్రయత్నం చేశారు. ఇట్టి పోరాటాల ప్రభావం విప్లవ పార్టీలపై తీవ్ర ప్రభావాన్ని పడవేశాయి. అనివార్యంగా విప్లవ సంస్థలు కుల ప్రాధాన్యతను గుర్తించి, కులం ఉపరితల అంశం అనే సాంప్రదాయ మాటలను దాటి కేంద్ర (మూలం) అంశమనే మార్పుకు రావడం, కుల నిర్మూలనకు సంబంధించిన కారక్రమాలు కుల నిర్మూలన ప్రజా సంఘాల నిర్మాణం చేయడం వంటి అంశాలు ఆహ్వానించ దగిన వగిగా చెప్పవచ్చు. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ దళిత ఉద్యమం ఇంత ప్రభావాన్ని చూడం జరిగింది.

అలాగే 1990వ దశాబ్దిలో ఆంధ్రప్రదేశ్‌లో ఆవిర్భవించిన "దండోరా" ఉద్యమం మరొకసారి కుల అస్థిత్వ ఉద్యమాన్ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం.ఆర్.పి.ఎస్) ఆధ్వర్యంలో ముందుకు రావడం జరిగింది. ఫలితంగా ఆంధ్రప్రదేశ్ దళిత బహుజన ఉద్యమంలో ఒక మార్పురావడం జరిగింది. మొత్తం దళిత బహుజన డిమాండ్లు ఒక ప్రక్కన ఉండగా అందులో వివిధ ఉపకులాల ప్రత్యేక డిమాండ్లు ముందు రావడంలో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. ఈ ఉద్యమ

స్వభావంలో సాంస్కృతిక అస్థిత్వం, సాంఘిక హోదా, ఆర్థికపరమైన తారతమ్యాల ప్రస్తావన కూడా ఇమిడి ఉందనేది గమనించదగింది.

"అంటరాని తనాన్ని తొలగించాలని మనం ఇతరులను డిమాండ్ చేస్తున్నప్పుడు, మనలో ఉండే అంతర్గత విభజనలను తొలగించుకోవాల్సిన బాధ్యత మనదే." (డా॥ బి.ఆర్.అంబేడ్కర్ కాన్పూర్ సంఘం, 29-1-1944) అనే మాటలు దండోరా ఉద్యమానికి మద్దతునిచ్చేవిగా మరియు దళిత బహుజన ఉద్యమాల స్వభావంల మార్పును సూచించేదిగా కన్పిస్తుంది. మొత్తంగా దండోర ఉద్యమం ఈ సమాజానికి ఒక అనుభవాన్ని ఇచ్చిందని చెప్పవచ్చు.

ముగింపు :

పై విషయాలను పరిశీలిస్తె ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన దళిత ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను, కుల సమాజిక పునాదులను ఒక కుదుపు కుదించడంలో అతిశయోక్తి లేదు. వీటి ప్రభావం దళితుల్లో అంతర్గత మార్పేగాక పౌరసమాజంపై తీవ్రప్రభావాన్ని చూపడం జరిగింది. ఇక్కడ కమ్యూనిస్టు ఒక విషయాన్ని గమనంలో వుంచుకోవాలి అది ఏమనగా? వ్యవసాయ కూలీల, కార్మిక పోరాటాల దళితులతో పాటు ఇతర శూద్ర కులాలు ఉన్నప్పటికిని దళితులలో ఎక్కువ తిరుగుబాటు ధోరణి కన్పిస్తుందనేది దీనికి మొన్నటి తెలంగాణ సాయుధ పోరాటం నుండి నిన్నటి నగ్జలబరి ఉద్యమం మొదలుకొని నేటి సి.పి.ఐ, సి.పి.ఎం. పార్టీల భూపోరాటాలలో అధిక సంఖ్యలో దళితులు ఉండటమే దీనికి తార్కానం, అందుకే క్రింది కులాలకు చెందిన వ్యవసాయ కూలీలు, భూస్వాముల అనిచివేతను ప్రతిఘటించేందుకు కేవల భూసమస్యే కాక అంతర్లీనంగా ఉన్న తమ సాంఘిక క్రింది స్థాయిని నిర్మూలించేందుకు కూడ దళితులు పోరాటాల్లో ఉంటున్నారనే విషయాన్ని కమ్యూనిస్టులుగ గమనించాలి.

ఈ పోరాటాలు వారి బ్రతుకును పూర్తిగా మార్చకపోయిన, పోరాట అనుభవాలు దళితుల రాజకీయ స్పృహకు సంఘటిత చైతన్యానికి దోహదపడ్డాయని చెప్పవచ్చు. అందుకే వర్గకుల సామాజిక వ్యవస్థ ఉనికిలో ఉన్న మనలాంటి దేశంలో కమ్యూనిస్టులు అలాగే దళిత సంఘాలలో కొంత పట్టు విడుపు ధోరణి అవసరం. సామాజిక దృక్పధం లేని వర్గపోరాటాలు వర్గదృక్పదంలేని సామాజిక పోరాటాలు ఆశించదగిన ఫలితాలనివ్వదు (దళిత రణనినాదం, ఉ.స.2005) సామాజిక సమస్యలైన జాతి, కులం, స్త్రీ వివక్షతలను భూర్జువా భూస్వామ్య వ్యవస్థలో భాగంగా చూస్తూనే వాటిని అర్థం చేసుకోవడానికి ఆర్థిక కోనంతోపాటు సామాజిక, సాంస్కృతిక కోణాలను జోడించాల్సిన అవసరం ఉంది.

ముఖ్యంగ కమ్యూనిస్టు పార్టీల భూస్వామ్య విదాన రద్దుకోసం నిర్మించే పోరాటాలను కుల నిర్మూలన లక్ష్యంతో కూడిన పోరాటాలతో సమన్వయం చేయడంలో వ్యవసాయ విప్లవాన్ని నిర్మించేవారు. ఏమరపాటు నిర్లక్ష్యం వహించిన చేదు అనుభవాలను చూడాల్సిన పరిస్థితి అనివార్యంగా నెట్టబడుతారనే సత్యాన్ని ఈ తెలుగు నేలపై దళిత, కమ్యూనిస్ట్ ఉద్యమాలను పరశీలించడం ద్వారా అర్థమౌతున్నది.

ఉపయుక్త గ్రంథాలు :

1. చిన్నారావు యాగాటి, ఆంధ్రప్రదేశ్ దళిత ఉద్యమ చరిత్ర (1900-1950) 2007 హైదరాబాద్ బుక్ ట్రస్ట్.
2. G.Krishna Reddy Left versus Dalith on Andhra Pradesh conducting nations of property Autonomy (Mimo).
3. M.Kodand Ram, Charging power relations in rural India : A case study of Telangana, Ph.D. Thesis, Dept. Political Science, 2002, Osmania University.
4. యం.మాదిగ రిజర్వేషన్ పోరాటం-ఒక పరిశీలన, 1996 విమోచన పబ్లికేషన్స్.
5. Omvedt, Gail Dalits and the Democratic Revolutions 1994, Sege publications, New Delhi.
6. సాంబశివరావు ఉ. దళిత రణన్నినాదం 2005 ఎదురీత పబ్లికేషన్స్.

★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలంగాణ ఆధునిక సాహిత్యంలో వైతాళికులు

(కొమ్మరాజు, దాశరథి, సురవరం, కాళోజి, సినారె, యశోదారెడ్డి, బిరుదురాజు)

- ఆలకుంట్ల యాదయ్య, తెలుగు సహాయాచార్యులు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, జడ్చర్ల.

ఆధునిక తెలంగాణ సాహిత్యంలో ఎందరో కవి పండితులు తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. వీరిలో తెలంగాణ సాహితీ వైతాళికులు ఎందరో ఉన్నారు. వారి కవిత్వాన్ని వివరించడమే ఈ వ్యాస ఉద్దేశ్యం. పండరినాథుడు, బూర్గుల, సురవరం, కేశవరావు, ఒద్ది రాజు సోదరులు, కప్పగంతుల, కుకునూరి రామయ్య, కేశవపంతుల, గార్లపాటి రాఘవరెడ్డి, పట్టాభిరాము, శేషగిరి, వెంకటాచార్య, వానమామలై లక్ష్మణాచార్య, జగన్నథాచార్యులు, కోరుట్ల కృష్ణమాచార్యులు, చిలకమర్తి రామానుజాచార్యులు, పల్లా దుర్గయ్య, సుప్రసన్న, అనుముల కృష్ణమూర్తి, వేముగంటి వంటి సత్కవు లందరినీ ఈ కవిపండిత స్తుతిలో శ్రీమాన్ వరదాచార్యుల వారు సంభావించారు. అర్వాచీన పంచ కావ్యాలలో వరదాచార్యులవారి పోతన చరిత్రముతో పాటు, శ్రీ వానమామలై జగన్నాథాచార్యుల రైతు రామాయణం, శ్రీమాన్ ఉత్పల సత్యనారాయణా చార్యుల వారి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకొన్న రాసపూర్ణిమ, ప్రాశం నారాయణరెడ్డి మెదకు స్వాతంత్ర్యవీరుడు సదాశివరెడ్డి వీరగాథ, అష్టకాలవారి పురుషోత్తముడు, చక్రవర్తులక్ష్మి నరసమ్మ రామదాసు, బుద్ధుని బోధలు ఆధారంగా నిర్మింపబడ్డ మహాకవి దాశరథి మహాబోధి, అపూర్వ రచనా శిల్పంతో నిర్మింపబడ్డ డా॥ ఆయాచితం నటేశ్వరశర్మ శ్రీ వేంకటేశ్వర విలాసము మొదలైన వెన్నో కనిపిస్తున్నాయి. సహృదయ విమర్శకులు మరికొన్నిటిని ఇవీ ఆధునిక పంచకావ్యాలని నిర్ధారించవచ్చు. కాకతీయ రాజుల కాలంలో పెద్దపల్లి దగ్గరి రామగిరిపై నివసించి వాసిష్ట రామాయణం, పద్మపురాణాది గ్రంథాలు రచించిన మడికిసింగన 'సకలనీతి సమ్మతం' సంకలించారు. ఇది తెలుగు సాహిత్యంలో వచ్చిన తొలి పద్య సంకలనం గ్రంథం. సిద్ధిపేటను రససిద్ధిపేటగా మార్చిన శ్రీమాన్ వేముగంటి నరసింహాచార్యుల పద్యకావ్యాలలో ఖండ కావ్యాలే అధికం. వారి తిక్కన కావ్యం విశ్వవిద్యాలయ పాఠ్య గ్రంథ స్థానంలో నిలిచి రనహృదయుల నలరించింది.

ఆధునిక కాలంలో సురవరం ప్రతాపరెడ్డి, గడియారం రామకృష్ణశర్మ, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, కేశవపంతుల నరసింహశాస్త్రి, బుక్కపట్టనం ఆచార్యులు, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, చేవూరు లక్ష్మయ్య, కపిలవాయి లింగమూర్తి, డా॥ముకురాల రామారెడ్డి, డా॥కసిరెడ్డి వెంకటరెడ్డి, డా॥కె.రుక్నుద్దీన్, కర్ణాటి రఘురాములు, భీమలింగంగౌడు, ఉమ్మెత్తల మహేశ్వరి, డా7।వెల్దండ సత్యనారాయణ, వెల్దండ రామేశ్వరరావు, డా॥గోచీరావు, వరకవుల నరహరిరాజు, జగన్నాథ రాజు ఇలా ఇప్పటి వారినే రెండు వందల మందిని పేర్కొనవచ్చు. వరంగల్లు జిల్లాలో ప్రాచీనా ర్వాచీన కవులు వందలమంది ఉన్నారు. పాల్కురికి నుండి పండరీనాథుని వరకు అందరూ ప్రాచీన పంథాననుసరించిన వారు కాగా, ఆధునిక కాలంలో డా॥పల్లాదుర్గయ్య, దాశరథి, ఆచార్య సుప్రసన్న, డా॥కోవెల సంపత్కుమారాచార్య, డా॥ కిషన్ రావు ఇలా ఎందరో కనిపిస్తారు. ఆచార్య అనుమాండ్ల భూమయ్య 1994 నుండి 2009 పది కావ్యాలు రచించారు. వీటిలో కొన్ని దశాబ్దంలోనే నాలుగైదు సార్లు అచ్చయినాయి. వేయి నదుల వెలుగు, వెలుగున గల హంస, జ్వలిత కౌసల్య వంటివి వారికి కీర్తి ప్రతిష్ఠలు తెచ్చి పెట్టాయి. ఇలా ప్రాచీన కాలంలోనూ ఆధునిక కాలంలోనూ తెలంగాణ సాహితీ సంస్కృతుల వికాసంలో ఓరుగల్లు (వరంగల్లు)

యోగదానం మరువలేనిది. వానమామలై తదితర కవులు ఆదిలాబాదు జిల్లాలో స్థిరపడ్డా వారి వికాసానికి వరంగల్లు దోహదం చేసింది.

పద్య కవితా వికాసంలో ఇందూరు జిల్లా (నిజామాబాద్ జిల్లా) యోగదానం కూడా గణనీయమైందే. సింహాసన ద్వాత్రింశిక రచించిన కొరవి గోపరాజు ఈ జిల్లాకు చెందినవాడే. దోమకొండకు చెందిన పట్టమెట్ట సోమనాథ సోమయాజి సూతసంహిత, బ్రహ్మోత్తర ఖండం రచించారు. కామినేని మల్లారెడ్డి పుట్చక్రవర్తి చరిత్ర, శివధర్మోత్తరం, పద్మపురాణం, కామినేని ఎల్లారెడ్డి వాసిష్ఠలైంగము, రాపాక లక్ష్మీపతి భద్రాయురభ్యుదయము, శ్రీకృష్ణ విలాసము రచించారు. ఆదిపూడి ప్రభాకర కవి కామినేని వంశ చరిత్ర అయిన ఉమాపత్యభ్యుదయ కావ్యాన్ని రచించారు. చివుకుల వేంకటశాస్త్రి రామేశ్వర విలాసం. పెద్దమందడి వేంకట కృష్ణకవి రాణీ రాజవ్వ జీవిత చరిత్ర రచించారు. వీరంతా పద్యాన్ని ప్రాచీన పంథాల్లో నడిపించారు. తెలంగాణ సాహిత్య చరిత్రలో ప్రసిద్ధమైన కవులు, రచయితలు, అనేకమంది సృజనాత్మకమైన రచనలు చేసి తెలంగాణ ఖ్యాతిని ఇనుమండింప చేశారు. ఈ ప్రాంతంలో ప్రజలు రాజకీయంగా నైతికంగా సాంఘికంగా, సాంస్కృతిక పరంగా చైతన్యవంతులు కావాలని వారి రచనలు ద్వారా ప్రజలను ఆలోచింపచేసి ఉత్తేజపరిచి కార్యోన్ముఖులను కావించారు. నిద్రపోతున్న సమాజాన్ని తమ రచనల చైతన్యంతో మేల్కొపి ఎంతోమంది అభాగ్యులను పీడితజనులను చైతన్యం చేశారు. వీరిలో

కొమర్రాజు లక్ష్మణరావు, దాశరథి, సురవరం, కాళోజి, సినారె మొదలైనవారిని తెలంగాణ వైతాళికులుగా పేర్కొంటూ ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాను.

కొమర్రాజు లక్ష్మణరావు :

సృజనాత్మక రంగంలోనే కాక పరిశోధన రంగంలో తెలంగాణ ప్రాంతం విశిష్టతను సాధించింది. ఆదిరాజు వీరభద్రరావు, సురవరం బూర్గుల రామకృష్ణరావు, బిరుదురాజు రామరాజు, గడియారం రామకృష్ణశర్మ మొదలైనవారు సంస్కృతి సాహిత్యాల పరిశోధనలో వాసికెక్కారు. వీరితో పాటు మరొక ప్రసిద్ధ పరిశోధకుడు కొమర్రాజు లక్ష్మణరావు.

సమాజం ముందడగు వేయాలంటే విజ్ఞానంలో అభివృద్ధి అత్యవసరమని గుర్తించిన కొమర్రాజు లక్ష్మణరావు ఆ దిశగా జీవితమంతా కృషి సల్పి స్ఫూర్తి ప్రదాతగా వెలుగొందారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా లక్ష్యం దిశగా అడుగులు వేసినవారు లక్ష్మణరావు. తెలుగులో మొట్టమొదటి విజ్ఞాన సర్వస్వ నిర్మాత అయన. విజ్ఞాన చంద్రికా మండలి స్థాపకుడు. తెలుగువారికి చరిత్ర పరిశోధనలను పరిచయం చేసి, ఉన్నత ప్రమాణాలతో చరిత్ర, విజ్ఞాన రచనలను తెలుగులో అందించడానికి శ్రీకారం చుట్టిన ఉత్తమ విజ్ఞానవేత్త కొమర్రాజు లక్ష్మణరావు. తెలుగు సాహిత్యంలో ఎందరో సాహితీమూర్తులకు అండగా నిలిచి ప్రోత్సాహం అందించారు లక్ష్మణరావు. లక్ష్మణరావు సాహితీ జీవితంలో మిగిలినవన్నీ ఒక ఎత్తైతే, విజ్ఞాన సర్వస్వం ఒక్కటే ఒక ఎత్తు అని చెప్పవచ్చు. ప్రపంచ విజ్ఞానాన్ని తెలుగు వారికి పంచి పెట్టాలని తపించిపోయారు. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని వెలువరించాలనేది ఆయన ప్రబల వాంఛ. 1912-13 సంవత్సరాల కాలంలో ఈ బృహత్కార్యానికి పూనుకున్నారు. తాను ప్రధాన సంపాదకునిగానే గాక, ప్రధాన రచయితగా కూడా పనిచేశారు లక్ష్మణరావు. ఇందులో ఆయన రాసినన్ని వ్యాసాలు మరెవరూ రాయలేదు ఇది ఆయన నిబద్ధతకు నిదర్శనం. ఆ నిత్య విజ్ఞాన, సాహిత్య కృషివలుడు.

దాశరథి :

అభ్యుదయ కవిత్వ భాగమైన తెలంగాణ విముక్తి పోరాట కవిత్వంలో ప్రసిద్ధి వ్యక్తిగా పేరు పొందిన వారు దాశరథి. రుద్రవీణ, అగ్నిధార మొదలైన కావ్యాలు నిజాంరాజు నిరంకుశ పాలనను ఎదిరించి స్వాతంత్ర్య సమరంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కవి దాశరథి.

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ" "ముసలి నక్కకు రాచరికంబు దక్కునే" అని ఆనాటి పాశవిక ప్రభుత్వం దమన నీతి మీద అగ్ని ధారలు కురిపించి, అనాధుని చైతన్యం కోసం రుద్రవీణ మీటి తిమిరంతో సమరం సాగించిన కవి యోధుడు దాశరథిగారు. తిమిరంతో సమరం కేంద్రసాహిత్య అడాడమీ బహుమతి పొందించి. ఈయన సాగించి ధ్వజమెత్తిన ప్రజా లక్ష్యాన్ని గళమెత్తి జగత్తుకు మినిపించారు. "మూగవోయిన కోటి తమ్ముల గళాల/ పాట పలికింది కవితా జవమ్ము కూర్చి నా కలానికి బలమునిచ్చి నట్టి/ నా తెలంగాణ కోటి రత్నాల వీణ అంటూ తెలంగాణ యొక్క గొప్పతనాన్ని వెలుగెత్తి చాటిన మహాకవి దాశరథి కృష్ణమా చార్యులు. ఉద్యమ కవిగా, ప్రణయ కవిగా, గేయ కవిగా, సినీ కవిగా కవితా ధారలు కురిపించిన దాశరథి ఆధునిక తెలుగు సాహిత్యంలో మొదటగాపేర్కొనదగినవారు. దాశరథి ఒక్క తెలంగాణ ఉద్యమమనే కాదు ప్రపంచంలో ఎక్కడ న్యాయమైన పోరాటం జరిగినా దాన్ని పూర్తిగా సమర్థించారు. ఆయన్ను విశ్వకవిగానే భావించాలి." దాశరథి అగ్నిధార, రుద్రవీణ, మహేంద్రోదయం, పునర్నవం, అమృతాభిషేకం, కవితా పుష్పకం, తిమిరంలో సమరం, ఆలోచనాలోచనాలు, గాలీబ్ గీతాలు, దాశరథి శతకం వంటి గొప్ప రచనలు చేశారు. సినీరంగంలో ప్రవేశించి దాదాపు రెండువేలకు పైగా పాటలు రాశారు. ఆయన రాసిన పాటల్లోని సాహిత్యం కూడా గొప్పగా ఉంటుంది. ఒక్కోపాట ఒక్కో ఆణిముత్యం. 1962లో వాగ్దానం సినిమాలో రాసిన పాటతో ఆయన సినీ గీతాల ప్రస్థానం మొదలైయింది.

రుద్రవీణ, అగ్నిధార ఈ రెండు దాశరథిగారి తొలి రచనలు. తెలంగాణ పోరాట కాలంలో ఉద్యమ స్ఫూర్తితో ఆయన గుండె నుంచి దూసుకొచ్చిన అనలాస్తాలు. అయితే ప్రకృతి వర్ణన కూడా లేకపోలేదు. తెలంగాణా విమోచనోద్యమ కాలంలో ఈ కావ్య సంపుటిల నుంచి పద్యాలను పాడుతూ సమరయోధులు వీరోచిత కార్య క్రమాలను ప్రజ్వలింపజేసారు. అందుకే నియోగి వీటి ప్రాధాన్యనతను ఉగ్గడించారు. ఇంకా అనేక సందర్భాలలో రాసిన కవితలు ఎన్నో ఉన్నాయి. ఈయన రచనలు అభ్యుదయ కవులకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి.

సురవరం :

గోలకొండ పత్రిక నెలకొల్పి పాలకుల ఆగడాలకు అడ్డుకట్ట వేసిన తెలంగాణ వైతాళికులు సురవరం ప్రతాఎ రెడ్డి. తెలంగాణ ప్రగతిని కాంక్షించాడు. సాహిత్యములో ఎన్నో ప్రక్రియలు వెలువరించి ప్రజల హృదయాలను ఆకట్టుకున్నారు. సురవరం ప్రతాపరెడ్డి. మద్యపానం వ్యతిరేకంగా ఒక ఉద్యమమే చేశారాయన. కవిగా, చరిత్ర నిర్మాతగా, కథకుడిగా, వ్యాసకర్తగా, పత్రికా సంపాదకుడి నిజాం వ్యతిరేకోద్యమ యోధుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి పొందారాయన. ప్రధమాంధ్ర సాంఘిక చరిత్రను తెలుగుజాతికి అందించి మహోపకారం చేశారాయన. బహుముఖీనమైన ప్రతిభను చాటిన సురవరం. ఆయనకు పత్రికా రచనల పట్ల, సాహిత్యం పట్ల, పరిశోధనల పట్ల మక్కువ. నెలకు ఆ రోజుల్లోనే న్యాయవాదిగా దాదాపు 800 రూపాయలు సంపాదించే వారు. అయినా ఆ ఆదాయాన్ని వదులుకొని పత్రికా సంపాదకుడిగా స్థిరపడ్డారు. 1926 నుండి 1947 వరకు దాదాపు 22 సంవత్సరాలు గోలకొండ పత్రికకు సంపాద కుడిగా ఉన్నారు. గోలకొండ పత్రిక పేరు చెపితే సురవరం వారి పేరే గుర్తుకువస్తుంది. ఇక ఆయన వెలువరించిన గోలకొండ కవుల సంచిక గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఇది ఆయనకు అపారకీర్తిని సాధించి పెట్టింది. గోలకొండ కవుల సంచిక 1934 లో ప్రచురించారు. ఆయన రాసిన కథలు 'మొగలాయీ కథలు' పేరుతో రెండు భాగాలుగా వెలువడ్డాయి.

"భాషా సేవయే రాష్ట్ర సేవ, భాషా విజృంభణమే ప్రజాభ్యుదయ హితవు, సారస్వతాభివృద్ధియే సంస్కృతి అంటూ తనకు భాషా, సంస్కృతి, సాహిత్యాల పట్ల గల అపార అభిమానాన్ని చాటుకున్నారు. "హలికుడగాని పట్టలేదు హలమునెపుడు/సీత తల్లికి సేవలు చేయ

లేదు/కలము గిరగిర త్రిప్పితి తెలివి కొలది/వాణి కొలుపు ననే గడచె ప్రాయ మెల్ల ! అంటూ నిరంతరం సాహిత్య సహవాసం చేసిన తీరును వివరించిన మహావ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి 1953 ఆగస్టు 25న కన్నుమూశారు. ఆయన రచనల్లో తెలంగాణా పలుకుబడి ప్రత్యేక రూపంలో అభివ్యక్తమయింది. ఆయన గోలకొండ కవుల సంచిక ఆనాటి తెలంగాణాలో కవులు లేరన్న దుష్టబుద్ధుల కళ్లు తెరిపించింది. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి తెలియజేశారు. చరిత్రలో జాతిని జాతిని నడిపిస్తూన్న ఆయన త్యాగశీలాన్ని మార్గదర్శకత్వాన్ని తెలంగాణ ప్రజలు స్తుతించారు. ఈనాడు ఒక్క తెలంగాణనే కాదు యావదాంధ్ర రెడ్డిగారి సాహిత్యంతో పరవశిస్తుంది. ఈయనను బహుముఖ ప్రజ్ఞాశాలిగా తెలంగాణ వైతాళికుడిగా కీర్తించవచ్చు. కేంద్రసాహిత్య అకాడమి తొలి బహుమతిని అందుకున్న సురవరం ప్రతాపరెడ్డి ఆంధ్రుల సాంఘిక చరిత్రతో పాటు రామాయణ విశేషాలు, హిందువుల పండుగలు, జీవిత చరిత్రలు మొదలైన అనేక సాహితీ వ్యాసాలు వీరి పరిశోధనకు నిదర్శనాలు.

కాళోజి :

కాళోజి తెలంగాణ సాహిత్యంలో కాళోజి ప్రజల బాధని తన గొడవుగా చేసుకొని ప్రజాపోరాటానికి ప్రతినిధిగా నిలిచాడు. ఆయన ఉద్యమ కవితలు నేడు తెలంగాణ రాష్ట్రం సాధించడానికి ఎంతగానో ఉప యోగపడ్డాయి. ఆయన ధిక్కార స్వరాన్ని విన్పించి తెలంగాణ ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చారు.

''అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి/ అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి/ అన్యాయాన్నెదిరించేవాడే నాకారాధ్యుడు'' అంటూ అన్యాయానికి గురవుతున్న ప్రజల పక్షాన నిలిచి ఉద్యమకేతనమై నిలిచిన ప్రజాకవి కాళోజీ నారాయణ రావు. ఆయన తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమంలోను మమేకమై నడిచారు. ఆయన రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. ప్రజల గొడవే కాళోజీ గొడవ. నిజాం దమననీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేశారాయన. ప్రతి గ్రామంలోను గ్రంథాలయం ఉండాలనే తలంపుతో 1930 నుంచి గ్రంథాలయోద్యమంలో చురుకుగా పాల్గొన్నా రాయన. సత్యాగ్రహోద్యమంలో పాల్గొని 25 సంవత్స రాల వయసులో జైలు శిక్ష అనుభవించారాయన. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌తో కాళోజీ అనుబంధం విడదీయరానిది.

''జనగాం దగ్గరి బైరాన్‌పల్లి సంఘటనకి కాళోజీ తీవ్రంగా కలత చెందారు. ''మనకొంపలార్పిన మన స్త్రీలు చెరిచిన/ మనపిల్లలను చంపి మనలను బంధించిన మానవాధము లను మండలాధీశులను / మరిచిపోకుండా గుర్తుంచు కోవాలి / కసిఆరిపోకుండా బుసకొట్టుచుండాలి/కాలంబు రాగానే కాటేసి తీరాలని పిలుపునిచ్చారాయన. ''చెమ్మగిలని కనులు-బ్రతుకు/కమ్మదనము చూడలేవు/ చెమ్మగిలని కనులు-బ్రతుకు/కమ్మదనము చాటలేవు అంటూ తెలిపిన పద్మభూషణ్ కాళోజీ నారాయణరావు 2002, నవంబరు 13న కన్నుమూశారు.'' కాళోజీ అనే మూడక్షరాల్లో సమాజ సృష్టి స్థితి లయకారాలు ఒదిగి ఉ న్నాయి. ఆయన రచనలన్నీ సమాజాన్ని ఉద్దేశించినవే. రకరకాల ఉద్యమాలతో మమేకమై నిజాం నిరంకుశ విధానం మీద దాడిచేసి ప్రజలకవిగా, స్వాతంత్ర్య సమర యోధుడుగా కాళోజీ కీర్తిమూర్తి అయ్యాడు. ఎక్కడ నిరుపేద ఆకలితో అలమటిస్తారో, ఎక్కువ అనాధలు దిక్కుతోచక విలపిస్తారో, ఎక్కడ అరాచకం విలయ తాండవం చేస్తుందో, ఎక్కడ అంతరాలు, ఆర్భాటాలు, అహంకారాలు విజృంభిస్తాయో, ఎక్కడ మానవత అణచబడుతుందో అక్కడ కాళోజీ ప్రత్యక్షమవుతారు. ఆయన రాసిన 'నా గొడవ' సంపుటిని అల్లంపూర్‌లో శ్రీశ్రీ ఆవిష్కరించారు. ఈయనను బహుముఖ ప్రజ్ఞాశాలిగా తెలంగాణ వైతాళికుడిగా నియోగి కీర్తించారు. వివక్ష ఎక్కుడున్నా వ్యతిరేకించాడు. మంచి ఎక్కడున్నా స్వాగతించాడు.

సినారె :

సమకాలీన ఉద్యమాల చైతన్యాన్ని జీర్ణించుకొని మానవతావాద మంత్రాన్ని విన్పించిన కవి డా॥ సి.నారాయణరెడ్డి. ఆయన నిరంతర కవితా ప్రస్థానంలో నాగార్జున గరం, కర్పూర వసంతరాయులు, విశ్వంభర, రామప్ప మొదలైన ఆ సంఖ్యాక మైళ్ళురాళ్ళు గోచరిస్తాయి. విత్తనాన్ని మట్టిలోకి విసిరికొడితే/వృక్షమై పేలుతుంది/ ఒక్క నీటిని నొక్కాలని చూస్తే/లక్ష కంఠాలై మోగుతుంది" అంటారు అభ్యుదయ భావజాలంలో డా॥సింగిరెడ్డి నారాయణరెడ్డి. వివిధ ప్రక్రియలో దాదాపు దశాబ్దాల పాటు సాహిత్య సృజన గావించిన విశ్వంభరుడు సి.నారాయణరెడ్డి. 1953 నవ్వనిపువ్వు సంగీత నృత్యనాటిక ప్రచురితమైంది. అదే సినారె తొలి ప్రచురణ. తదుపరి జలపాతం, విశ్వగీతి, అజంతా సుందరి వంటివి వెలువడ్డాయి. ఆయన రాసిన రామప్ప సంగీత నృత్య రూపకం అన్ని భారతీయ భాషల్లోకి అనువాదమైంది. ఆయన పరిశోధన గ్రంథం ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు, ప్రయోగములు అత్యంత ప్రామాణిక గ్రంథంగా పేరుపొందింది.

సినారె 1962లో వచ్చిన ''గులేబకావలి'' కథ చిత్రం ద్వారా సినిమా రంగంలోకి అడుగుపెట్టారు. దాదాపు మూడువేల సినీగీతాలు రాశారు. సినారె ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా, అంబేద్కర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా, పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారుగా, రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులుగా ఎనలేని సేవలందించారు. ఇక రాష్ట్రస్థాయి, దేశస్థాయిలో ఆయన పొందినన్ని పురస్కారాలు మరెవరూ పొంది ఉండరు. ఆధునిక తెలుగు సాహిత్యంలో సరికొత్త ప్రక్రియలను సృష్టించిన మహాకవి. నవ్వని పువ్వు నుంచి 80 గ్రంథాలను ముద్రించారు. ఆధునికాంధ్ర కవిత్వం సంప్రదాయం ప్రయోగం వంటి నవ్య పరిశోధనా గ్రంథాల్ని ముద్రించారు. పాఠాలతో విద్యార్థి మనసులను ఊగించారు. సినీ గీతాలతో రసికజనుల గుండెల్ని పొంగించారు. ఆచార్యుడుగా బి.ఆర్.అంబేద్కర్, తెలుగు విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సులర్‌గా విప్లవాత్మక విధానాలను ప్రవేశపెట్టి ఆ సంస్థలు విద్యార్థుల జీవితాల్లో నందన వనాలుగా పరిమళించేట్టు కృషి చేశారు. అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా, రాష్ట్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శిగా విశేష కృషి చేసారు. 'విశ్వంభర' అనే సుదీర్ఘ కావ్యాన్ని రచించి జ్ఞానపీఠ పురస్కారం పొందారు. తెలుగునాట విస్తృతంగా పర్యటించి తన మధుర వాక్కులతో పులకరింప జేశారు. డా॥సి.నారాయణ రెడ్డి సమగ్ర సాహిత్యం పేరుతో తన సాహిత్యాన్ని 18 సంపుటాలుగా ముద్రించారని సి.నా.రె. సాహితీ యాత్రను వివరించారు.

పాకాల యశోదారెడ్డి :

తెలంగాణ యాస భాషలకు పట్టం కట్టిన రచయిత్రి, కవయిత్రి పాకాల యశోదారెడ్డి, ఆమె రాసిన 'మా ఊరి ముచ్చట్లు' ఎందరినో ఆకట్టుకుంది. మా ఊరి ముచ్చట్లు కథా సంపుటిలో 1920-40 మధ్యకాలం నాటి తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని చిత్రించారామె.

ఆమె 'ఎచ్చమ్మ కథలు' పేరుతో కథా సంపుటిని 1999లో వెలువరించారు. ఈ కథా సంపుటి లోని కథలు 1950-70 మధ్యకాలం నాటి తెలంగాణ సంస్కృతి ప్రతీకలుగా నిలిచాయి. 'ధర్మశాల' కథా సంపుటిని 2000 సంవత్సరంలో వెలువరించారు. ఈ సంపుటిలో 1980-90 మధ్యకాలం నాటికి తెలంగాణ సమాజంలో వచ్చిన మార్పులను చూపించారు. ఆమె దాదాపు వంద కథలు రాశారు. ఈ కథలలో తెలంగాణ భాషను, యాసను, సంస్కృతిని, తెలంగాణ సామాజిక జీవితాలను చూపించారు. ఆమె రాసిన చాలా కథల్లో పాలమూరు జిల్లా మాండలికాన్ని ఉపయోగించారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన పాకాల యశోదారెడ్డి ఆగస్టు 8, 1929న పాలమూరు జిల్లా (నేటి నాగర్ కర్నూలు జిల్లా) బిజినేపల్లి గ్రామంలో జన్మించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి తెలుగు, సంస్కృతాలలో ఎం.ఏ. డిగ్రీలు పొందారు. ఆమె 1955లో లెక్చరర్‌గా వృత్తిలోకి ప్రవేశించి ప్రొఫెసర్‌గా పదవీ విరమణ చేశారు. యశోదారెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ''తెలుగులో హరివంశాలు'' అనే అంశంపై పరిశోధన చేసి పి.హెచ్.డి. పొందారు. 1990-93 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా సేవలందించారు. ఆమె చేసిన సాహిత్య కృషిని గుర్తించి ఆగ్రా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌లో సత్కరించింది. భాగవత సుధ, నారదీయం వంటి రచనలు ఆమె కీర్తిని రెండింతలు చేశాయి. ఆమె భర్త పాకాల తిరుమలరెడ్డి చిత్రకళా రంగంలో పేరుగాంచారు. యశోదారెడ్డి పి.హెచ్.డి పూర్తయిన తరువాత అలీఘర్ విశ్వవిద్యాలయం నుంచి డి.లిట్ అందుకున్నారు. తెలుగు, సంస్కృతం, ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, కన్నడ భాషల్లో ప్రావీణ్యంతోపాటు జర్మన్ భాషలో డిప్లమా పొందారు. యశోదారెడ్డి కథలతో పాటు ఎన్నో వ్యాసాలు రాశారు. అలాగే ఉగాదికి ఉయ్యాల, భావిక వంటి వచన కవితా సంపుటాలను వెలువరించి ప్రతిభ చాటుకున్నారు. ఆమె నిత్య అధ్యయనశీలిగా ప్రాచీన, ఆధునిక సాహిత్యాలను నిశితంగా పరిశీలనా దృష్టితో అధ్యయనం చేశారు. ఆమె కొంతకాలం కల్పనాశ్రీ పేరుతో రచనలు చేశారు. ఆమెపై ఆమె గురువు ఆచార్య దివాకర్ల వేంకటావధాని ప్రభావముంది. ఆమె సాహిత్య విమర్శలో నిక్కచ్చితనంగా వ్యవహరించేవారు. ఆమె రచనలలో తెలంగాణ పలుకుబళ్ళు, సామెతలు ఉపయోగించేవారు.

"ఆమె పరిశోధనగావించిన "తెలుగులో హరివంశాలు" వంటిది మరొకటి లేదు. ఈ గ్రంథం ఉత్తమ పరిశోధనా గ్రంథంగా పండితులచే ప్రశలందుకుంది. ''మా ఊరి ముచ్చట్లు'' పేరుతో వెలువరించిన కథా సంపుటిలోని కథలన్నీ దక్కన్ రేడియో లోను, ఆల్ ఇండియా రేడియో లోను ప్రసారమయ్యాయి. ఆమె కథను ప్రారంభించే తీరు, కథను నడిపించే తీరు ముగింపు అన్నీ ఆకట్టుకునే విధంగా ఉంటాయి. 'గంగిరేగి చెట్టు' అనే కథను ఇలా ప్రారంభిస్తారు యశోదారెడ్డి.

ఇలా ఒక పద్ధతి ప్రకారం కథను నడపడంలో ప్రతిభ చూపించారామె. సంఘంలోని దురాచారాలను వ్యతిరేకిస్తూ తన కథలతో ఒక సందేశాన్నిస్తూ సాహిత్య సృజనగావించిన పాకాల యశోదా రెడ్డి అక్టోబర్ 7, 2007న కన్నుమూశారు.

బిరుదురాజు రామారాజు :

''బిరుదురాజు రామరాజు తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు భాషల్లో అనర్ఘలంగా ఉపన్యశించగల నేర్పును సాధించారు. ఆయన 30 వరకు గ్రంథాలను రచించి ప్రచురించారు. తెలుగు వీరుడు (చారిత్రక నవల)ను 1952లో ప్రచురించినది మొదలుగా చివరవరకు రచనా వ్యాసంగాన్ని కొనసాగించారు. పరిశోధకునిగా అపార కీర్తిని పొందిన రామరాజు జానపద గేయ సాహిత్యంపై పరిశోధన గావించి 1956లో పి.హెచ్.డి. పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి తెలుగులో పి.హెచ్.డి. పొందిన తొలివ్యక్తి ఆయనే. తెలుగు వీరుడు (చారిత్రక నవల)ను 1952లో ప్రచురించినది మొదలుగా చివరవరకు రచనా వ్యాసంగాన్ని కొనసాగించారు.

''దాశరథి, సి.నారాయణ రెడ్డిలతో కలసి తెలంగాణ రచయిత సంఘంలో చురుకుగా పాల్గొన్నారు. బిరుదు రాజు రామరాజు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ ఆఫ్ లెటర్స్ డిగ్రీ పొందారు. జీవితమంతా పరిశోధనతోనూ, రచనలతోనూ గడిపిన బిరుదు రాజు రామరాజు 8-2-2010న కన్నుమూశారు.

కొమర్రాజు లక్ష్మణరావు, దాశరథి, సురవరం, కాళోజి, సినారె, యశోదారెడ్డి, బిరుదురాజు రామారాజు మొదలైన వారి రచనలు నుండి తెలంగాణ సమాజంలో వారు అనుభవించిన సామాజిక పరిస్థితులను సాంస్కృతిక స్థితిగతుల ద్వారా వీరిని తెలంగాణ వైతాళికులుగా పేర్కొనడం జరిగింది. తెలంగాణ తెలుగు సాహిత్యం మరింత దీప్తిమంతంగా కావడానికి వీరి రచనలు దోహదం చేస్తాయనడంలో సందేహం లేదు.

ఆధార గ్రంథాలు :

1. డా॥ బాలశ్రీనివాస మూర్తి, తెలంగాణ సాహిత్య చరిత్ర, నీల్‌కమల్ పబ్లికేషన్స్
2. తెలంగాణలో తెలుగు సాహిత్య వికాసం, తెలంగాణ సారస్వత పరిషత్, ప్రచురణ
3. డా॥ జి.వి.సుబ్రహ్మణ్యం- మహతి సమీక్ష వ్యాస సంకలనం, తెలుగు అకాడమి.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగుపై సంస్కృత భాషా ప్రభావం

– డా॥. నందమూరి లక్ష్మీపార్వతి, చైర్మెన్, తెలుగు అకాడమీ , ఆంధ్ర ప్రదేశ్.

భారతీయ భాషలన్నింటిలో అతి విస్తృతమైన ప్రాచీనత కలిగిన ద్రవిడ భాషా కుటుంబానికి చెందినదిగా తెలుగు భాషను గుర్తించారు. ఇతర భాషలన్నింటి సన్నిహితము వలన, వాటి ధ్వనులన్నింటిని తనలో ఇముడ్చుకుని వాటికంటే ఎక్కువ అచ్చులను, వర్ణమాలను నిర్మించు కుంది. దాదాపు మూడువేల సంవత్సరాల ప్రాచీనత కలిగిన తెలుగు భాష ఇంత విస్తార బాహుళ్యాన్ని సంతరించుకోవటానికి కారణమైన సంస్కృత, ప్రాకృత భాషలను స్మరించుకోవాల్సిన అవసరం వుంది. అది ఎప్పుడు ఎలా మొదలయ్యిందనే విషయం మీద వాదోప వాదాలు చాలా ఉన్నా క్రీ.శ. 2వ శతాబ్దం నాటికే తెలుగు భాష ఇంకా గ్రంథస్థం కాని స్థితిలో ఉన్నప్పుడే ఈ రెండు భాషల సాంకర్యంతో క్రమంగా సుమారు వెయ్యి సంవత్సరాల పాటు కొనసాగిన నేపథ్యమే పరిపుష్టమైన వికాసవంతమైన అపూర్వ రచనా సామాగ్రిని, గొప్ప లిపిని పొందిన భాషగా 11వ శతాబ్దం నాటికి గుర్తింపు పొందింది.

తెలుగు భాష మీద సంస్కృత ప్రభావం భారత రచనా కాలం నాటికి మనకు స్పష్టంగా కన్పిస్తుంది. పంచమ వేదంగా ప్రసిద్ధి చెందిన మహాభారత కావ్య రచనకు తగినంత దేశీయ పదాలు లేనందున తత్సమ, తద్భవ రూపంలో వున్న సంస్కృత పదజాలానికి తెలుగు ప్రత్యయాలు చేర్చి తన కవిత్వాన్ని మెప్పించాడు, కవిలోకాన్ని ఒప్పించాడు. ఆది కవిగా చెప్పబడుతున్న నన్నయార్యులు. ఈ రచనలో విపుల భాషా సామాగ్రిని ఉపయోగించుకోవాల్సిన సందర్భం ఏర్పడింది.

ఎందుకంటే అప్పటికే సంస్కృత భాషలో అనేక రచనలు రావటం - అలాగే శాసనాల్లో కూడా సంస్కృత భాషను ఉపయోగించటంతో ఈ రచనకు మార్గదర్శక మైంది. తెలుగు మీద సంస్కృత భాషా ప్రభావం శాసన కాలంలో మొదలై నన్నయ కాలానికి పరిపుష్టమైందని చెప్పుకోవాలి.

నన్నయ తెలుగు వ్యాకరణమైన 'చింతామణి'ని సంస్కృతంలో వ్రాయటం, సంస్కృతంలోని శబ్ద జాలాన్ని శాసించి తెలుగులో ప్రవేశం పెట్టటం వల్లనే శబ్ద శాసనుడనే బిరుదు పొందాడు. అలాగే అనువాద సాహిత్యాన్ని సమర్థవంతంగా రూపీకరించిన తెలుగులో నిర్మించిన మొదటి వాడుక కనుక ఆదికవి అనే పేరు కూడా వచ్చింది.

ఇక నన్నయ్యకు ముందు ఇటువంటి ప్రయోగాలు చేసిన వాళ్ళు ఎవరూ లేరా అనే ప్రశ్న వస్తుంది. ఉండి ఉండవచ్చు. అయితే ఈ కాలానికి సంబంధించిన భాష దేశ్య పదాలతో నిండిపోయి దక్షిణాదినే మరో భాషలయిన తమిళం, కన్నడం లకు చాలా దగ్గరగా ఉన్నాయి. అయితే అప్పటికే సంస్కృతంలో స్వాదిప్రత్యయ వ్యవస్థ ఏర్పడినందున దాని ప్రభావంతో తెలుగులో డు, ము, వు, లు మొదలయిన ప్రత్యయ వ్యవస్థ ఏర్పడింది. ప్రత్యయ రహితమైన ప్రకృతి ప్రయోగార్హముకాదని 'పతంజలి' వ్యాకరణ మహాభాష్య శాసనము.

'నకేవలాः ప్రకృతిः ప్రయోక్తా వ్యానాపికేవలः ప్రత్యయः

అనే సూత్రం తెలుగులో ప్రవేశించింది. అందుకే ప్రాజ్ఞన్నయ యుగం నాటి తెలుగు భాషకు నన్నయ రచనా కాలం నాటి తెలుగు భాషకు స్పష్టమైన తేడా కన్పిస్తుంది. రెంటిని పోల్చి చూస్తే సంస్కృతం మీద తెలుగుకు ఎంత అధికారం వుందో అర్థమవుతుంది.

ద్రవిడ భాషల్లో మహద మహత్తులకు విశేషణాలు సమానంగా వాడబడతాయి. కాని సంస్కృతంలో విశేషణ విశేష్యాలకు లింగ విభక్తి వచనాలు సమానంగా వుండా

లనే నియమం ఉంది.

"యల్లింగం యద్వచనం యాచవిభక్తి ర్విశేషస్య
తల్లింగం తద్వచనం సాచ విభక్తి ర్విశేషణస్యాపి"

ఈ సంప్రదాయం తెలుగులో కూడా ప్రవేశించింది.

ఉదాహరణకు - ఇద్దరు స్త్రీలు - రెండు గుర్రాలు లాంటివి.

తెలుగు భాష మీద సంస్కృత ప్రాకృత భాషా ప్రభావం ఎక్కువగా ఉన్నందువల్ల అసలు ఈ భాష వాటివల్లనే పుట్టిందా లేక ద్రావిడ భాషా కుటుంబంలోని భాషల వలన పుట్టిందా అనే అంశంలో భిన్నాభిప్రాయాలున్నాయి. తెలుగు భాషలో దేశ్య పదాలే కాకుండా తత్సమ, తద్భవాలు అనగా సంస్కృత ప్రాకృత సమానపదాలు, సంస్కృత ప్రాకృత భావాలు చాలా ఉన్నాయి. తెలుగు కోశాలను పరిశీలిస్తే సుమారు 17000 పదాలు సంస్కృత ప్రాకృతాలకు సంబంధించినవే వుంటే సుమారు 1200 దేశ్య పదాలు ఉన్నాయి. వీటికి కూడా సంస్కృత ప్రాకృత పదాలలో మూలపదాలు గోచరిస్తాయి.

ప్రాచీన తెలుగు సాహిత్యాన్ని పరిశీలిస్తే సంస్కృత సమాసాలకు తెలుగు ప్రత్యయాలు చేర్చి వాడిన విశేషాలు అనేకం కన్పిస్తాయి. నన్నయ భారతాంధ్రీకరణ నుండి ప్రబంధ సాహిత్యమంతా ఇదే ధోరణిలో కన్పిస్తుంది. ఎందుకంటే నన్నయ మొదలుకొని నేటివరకు తెలుగు కవులందరు సంస్కృత పండితులే.

కవిత్రయం తర్వాత సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన మహాకవి శ్రీనాథుడు - శ్రీ హర్ష మహాకవి సంస్కృతంలో రచించిన నైషద కావ్యాన్ని తెలుగులో 'శృంగార నైషధ'మనే పేరుతో రచించాడు. ఇందులో సంస్కృత భూయిష్టమైన రచనను సాగించటమే కాకుండా సంస్కృత శ్లోకంలోని పాదాలనే తెలుగు ప్రత్యయాలు చేర్చి అనువాదాన్ని సాగించారు.

ఉదా :

'సరసీః పరిశీలితుం మయాగమి కర్మీకృత నైకనీవృతాః
అతిథిత్వమనాయ సాదృశో సదసత్సం శయగోచరోదరీ॥

అనే సంస్కృత శ్లోకానికి

"కమలేందీవర షండమండిత లసత్కాసార సేవారతిన్
గమికర్ణీ కృతనైక నీవృతుడనై కంటిన్విదర్భంబునన్
రమణిం పల్లవపాణి పద్మనయనన్ రాకేందుబింబాననన్
సమపీనస్తనినస్తి నాస్తి విచికిత్సాహేతుశాతోదరిన్"

అలాగే సంస్కృ వ్యాస భాగవతాన్ని అనువదించిన పోతన తన ఆంధ్ర మహాభాగవతంలో

"విప్రాయ ప్రకట ప్రతాయ భవతేవిష్ణు స్వరూపాయవే
దప్రామాణ్య విదే త్రిపాదధరణిం దాస్యామి యంచున్"

అని సగం పద్యం సంస్కృత పదాలతో నింపాడు.

ఇంతెందుకు దేశీ సాంప్రదాయం అని చెప్పబడిన ప్రాఙ్నన్నయ కవిగా పేరుపడ్డ నన్నెచోడుడు తన 'కుమార సంభవం' కావ్యంలో కూడ.

"అహికుండలమండి తగండమండలున్" మొదలైన ప్రయోగాలు చేశాడు.

ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయల ఆముక్తమాల్యదలో

"కాంచెన్వైష్ణవుడర్ధయోజన జటాఘాటోత్థ శాఖోపశా
చఙ్ఘాతచరన్మరుద్రయ దవీయః ప్రేషతోద్యచ్ఛదో
దంచత్కట కృతప్రణచలన లిప్యాపాది లాన్యని
స్సంబారాత్త మహాబఫలో పమఫల స్థాయద్వట
క్ష్మాజమున్"

(6-15-ఆముక్తమాల్యద)

ఇందులో సంస్కృత పదాలు తెలుగు ప్రత్యయాలతో కూడిన సమాసాలు ప్రయోగించబడ్డాయి. తెలుగు కవిత్వమూ లేక సంస్కృత కవిత్వమా అన్న సందేహం పాఠకులకి కలగక మానదు.

ఇలా చెప్పుకుంటూ పోతే సంస్కృత ఛాయలేవి తెలుగు అనువాద సాహిత్యం చాల తక్కువ కనిపిస్తుంది.

వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారి 'వ్యావహారిక భాషా వ్యాకరణం' వ్యావహారిక భాషలో, వ్యావహారిక భాష కోసమే

రాయబడింది. అయినా కేవలం చిన్నయసూరి ప్రణాళికను అనుసరించే వుంది. ఈ వ్యాకరణాలు సంస్కృత వ్యాకరణాలను అనుసరించటం వల్లనే తెలుగు భాష ప్రకృతి స్వరూపాన్ని శబ్దతత్వాన్ని సరిగ్గా నిరూపించలేక పోతున్నాయ్. విశ్వవిద్యాలయాల్లో బోధించబడుతున్న వ్యాకరణం కూడా సంస్కృత వ్యాకరణ ఛాయ మాత్రమే - సంస్కృత మందలి ఛందో వ్యాకరణ అలంకారాది శాస్త్ర ప్రక్రియ అనుకరణము తెలుగులోనూ ఉంది.

శ్రీనాథుడే స్వయంగా - 'జనని సంస్కృతంబు సర్వభాషలకును' అని చెప్పాడు. చిలుకూరి నారాయణ రావు గారు కూడా తెలుగు సంస్కృత భాషాజన్యమన్నారు. బెజవాడ యుద్ధమల్లుని శాసనం (క్రీ.శ. 934)ను పరిశీలిస్తే ''స్వస్తి నృపాంకుశాత్యంతవత్సల సత్యత్రినేత్ర విస్తర శ్రీయుద్ధమల్లుణ్ణి'' అని దీర్ఘ సమాస పదాలనే సంస్కృత పదాలకు తెలుగు ప్రత్యయాలు చేర్చి రాయబడింది.

ఈ విధంగా ఒక సంక్లిష్ట పరిస్థితుల్లో తన పదజాలం తగినంత లేనందున తెలుగు భాష సంస్కృతాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది.

అలాగే సంక్లిష్ట భావాలను తెలిపే సందర్భాల్లో కూడా తెలుగు కవులు సంస్కృతాన్నే ఆశ్రయించారు. సంస్కృత పత్యయాలు ఏయే అర్థాలను బోధిస్తున్నాయో ఆయా అర్థాలలో తెలుగులో కూడా ప్రత్యయ వ్యవస్థ వుండాలనే అపోహతో విభక్తి ప్రణాళికను రూపొందించటం జరిగింది. ఏమయితేనేం ద్రావిడ భాషా కుటుంబంలో పుట్టి ఆర్య భాషా వద్మూటిగా మెట్టిందనే మాటను స్థిరపర్చుకుంది.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

భాగవత కథలు – సమాజ చిత్రణ

– గడ్డిమీ కుల్లేశం, పరిశోధక విద్యార్థి, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

సమాజంలో సంస్కృతి కూడా ఒక భాగమే. సంస్కృతి మానవుని జీవన సరళని నిర్దేశిస్తుంది. తన బతుకును శోభాయమానం చేసేదే సంస్కృతి. ఈ సంస్కృతిలో ఆచార వ్యవహారాలు, నియమ నిబంధనలు అన్నీ ఉంటాయి. వీటికి భాష సాహిత్యాలు అంతర భాగంగా వుంటాయి. ఇవన్నీ ఆదర్శమైన సమాజం కోసం పని చేస్తుంటాయి. సాహిత్యం ప్రజలను చైతన్యవంతులుగా చేయడానికి మానవీయులుగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తుంది. కవులు సమాజహితం కోసం, సమాజ శ్రేయస్సు కోరి రచనలు చేస్తుంటారు. ఆ కోవలోనివాడే పోతన. పోతన భాగవత రచన భవిష్యత్ తరాలను ఉద్ధరించడానికే చేసినట్టుగా ఉంటుంది. పోతనకు ఉన్న మానవీయ దృక్పథం, సంస్కారవంతమైన సమాజకాంక్ష, మానవుడే మకుటదారి, మహాతపస్వి అనే ఆకాంక్ష ఆయన భాగవత రచనలో ప్రతిచోట కనిపిస్తుంది. మంచి సమాజం, భక్తి సమాజం కోసం పరితపించి రచన చేసి భవిష్యత్తరాలకు అందించాలనే ప్రయత్నం చేసిన వారిలో పోతన అనిర్వచనీయుడు.

ఈ విధంగా పోతన భాగవత కథల ద్వారా సంసార రూపంలో మ్రగ్గె సామాన్య ప్రజలను ఆధ్యాత్మికత వైపుకి నడిపించె దిశలో భాగవతాన్ని తెనిగించి తాను పుట్టి నందుకు పుట్టిన సమాజానికి ఉత్తమ సేవా ఫలంగా భాగవత కథలను అందించి ధన్యుడయ్యాడు. భాగవత కథలు - విశ్వంలోని ప్రతి వ్యక్తి చదవదగినవి. వాటిని చదవడం ద్వారా బుద్ధి వికాసం చెందుతుంది. మేధాశక్తి పరిపూర్ణమై పరమేశ్వరుని ప్రాప్తికి పరమ పదసోపానానికి అనుకూలమౌతుంది.

ధృవుడు :

స్వాయంభువ మనువు కుమారులు ప్రియవ్రతుడు, ఉత్తానపాదుడు. ఉత్తానపాదునికి సునీతి, సురుచి యిద్దరు భార్యలు. గుణవతి, వినయశీలి అయిన సునీతికి ధృవుడు. సురుచికి ఉత్తముడు కుమారులు. ఉత్తానపాదునికి సురుచి యందు అనురాగం అధికం. అందువల్ల యెప్పుడూ ఆమె దగ్గరే వుండేవాడు. ఆ కారణంగా ఉత్తమునికి రాజు దగ్గర ఎక్కువ చనువుండేది. ఒకనాడు ఉత్తముడు తండ్రి తొడ మీద కూర్చొని ఆడుకుంటుండగా ధృవుడు వచ్చాడు. తండ్రి తొడ మీద కూర్చోవాలనే కాంక్షతో దగ్గరగా రాగా చూచిన సురుచి వెర్రి నాయనా! ఆ అదృష్టం నీకు లేదు. నా కడుపున పుట్టి వుంటే ఆ భాగ్యం నీకూ లభించేది. ఇప్పుడైనా నువ్వు తపస్సుచేసి లక్ష్మీవల్లభుని అనుగ్రహంతో నా బిడ్డగా పుట్టే వరం సంపాదించు. అప్పుడు నిన్ను కూడా రాజుగారి తొడ మీద కూర్చోబెట్టి ఆడిస్తాను అంది. ధృవుని మనస్సు ఆవేదనతో కన్నుల నీరు నిండింది. ఏడుస్తూ తల్లి దగ్గరకు వెళ్ళి కథ అంతా చెప్పాడు. కన్నతల్లి బిడ్డ కన్నీరు తుడిచి: నాయనా! మీ పిన్ని నిజమే చెప్పింది. పట్ట మహిషిని కావలసిన నేను దాసీగా బ్రతుకుతున్నాను. ఏ జన్మలోనో చేసిన కర్మఫలం యిది. నా కడుపున పుట్టడం వల్ల నిన్నూ బాధిస్తున్నది. నారాయణుని అనుగ్రహం వల్ల అన్నీ సమకూరుతాయి. మీ తాతగారు స్వాయంభువులు నారాయణుని అనుగ్రహం వల్లనే యెన్నో యాగాలు చేసి ఇహపరాలలో సుఖశాంతులు పొందగలిగారు. నువ్వు కూడా శ్రీహరి అనుగ్రహం పొందు, అని ఆశీర్వదించి పంపింది. ధృవుడు రాజధానీ నగరం విడిచి, పల్లెలు దాటి, అడవులకు పోయి తపస్సు ప్రారంభించాలనే నిశ్చయంతో వెడుతున్నాడు. దారిలో నారద మునీంద్రుడు కనిపించి, వాని కథ విని సంకల్పము తెలుసుకుని, చిరునవ్వుతో శిరస్సు నిమిరి:

నాయనా ! యమునా నదీ తీరాన మధు వనం వున్నది. అక్కడ వాతావరణం ప్రశాంతంగా, తపోదీక్షకు యోగ్యంగా వుంటుంది. దర్భాసనం మీద కూర్చుని, ఇంద్రియాలను స్వాధీనం చేసుకుని ప్రాణాయామంతో నారాయణ మంత్రం జపించు. ఆయన ప్రసన్నుడవుతాడు అని నారాయణ మంత్రం ఉపదేశించి వెళ్ళాడు.

పురంజనోపాఖ్యానం: పరీక్షిన్మహారాజా! చాలాకాలం క్రితం పురంజనుడనే రాజుండేవాడు. ఆయన తనకు యోగ్యమైన నగరం కోసం అన్వేషించి, అన్వేషించి చివరకు తన మనస్సుకు నచ్చిన నగరం చూచాడు. నగరం వెలుపల చక్కని ఉద్యాన వనంలో ఆగాడు. అక్కడికొక లావణ్య లహరి వచ్చింది. ఆ సుందరీ మణిని చూడగానే ఆయన మనసు ఆమె మీద లగ్నం అయింది. దగ్గరగా వెళ్ళి- బాలామణీ ! ఏ వంశంలో ప్రభవించావు. ఏ గాత్రం నీ జన్మతో పావనమైంది, అని అడిగాడు. ఆమెనవ్వి: మహారాజా! ఎవరి దానవో, పేరేమిటో, అన్నీ మరిచి పోయాను. నీ సౌందర్యం, సాహస పరాక్రమ సంపత్తి చూశాక నా మనస్సు స్వాధీనంలో వుండడం లేదు. నవ ద్వారాలతో, నవనవలాడే లావణ్యంతో అలరారే ఈ శరీరాన్ని నీకు అర్పిస్తున్నాను, అనగానే పురంజనుడు సంతోషంతో ఆమెను దగ్గరగా తీసుకుని భవనాంతర్భాగం లోని అంతఃపురంలో సకల భోగాలూ ఆమెకు అందించి అనుభ విస్తున్నాడు. నిర్విరామ శృంగార యాత్రలో బిడ్డలను కని వారికి వివాహాలు జరిపించాడు. క్రమంగా వార్ధక్యం ప్రవేశించి, శరీరంలో అవయవాల సత్తువ నడలింది. అయినా వాంఛ చావలేదు. కాలపాశ బంధితుడవుతూ కూడా నేను లేకపోతే ఈ లావణ్యలహరి యేమైపోతుందా, అనుకుంటూ ఆమె మీదనే మనసు నిలిపి ప్రాణాలు వదిలాడు.

ఆ కారణంగా విదర్భరాజుకు కూతురుగా పుట్టాడు. పాండ్య దేశాధిపతి మలయధ్వజుడు ఆమెను వివాహ మాడి రాజ్యపాలనం సాగిస్తూ, సాంసారిక జీవితం ధర్మ బద్ధంగా నడిపి వయసు మళ్ళగానే రాజభోగాలు విడిచి వానప్రస్థ దీక్షతో అడవికి వెళ్ళి శ్రీమన్నారాయణుని చరణ కమలాల మీద మనసు నిలిపి పరమ పదం చేరాడు. వియోగ బాధ భరించలేక చితిలో ప్రాణాలు విడవడానికి సంకల్పించే వేళ బ్రాహ్మణుడొకడు అడ్డుపడి - ఏమిటి చేస్తున్నావు. నేనెవరినో మరచినట్లున్నావు. మానస సరోవరంలో విహరించే హంస దంపతులం మనం. విధివశాన మీరు మానవ జన్మ మీద కోరిక గలిగి, భూలోకంలో రాజుగా పుట్టావు. అక్కడ ఒక కామినీ మణి కల్పించిన పంచారామ మధ్యంలో నవద్వారయుత నగరంలో ప్రవేశించావు. పంచారామాలంటే ఇంద్రియ పంకచం, నవద్వారాలే శరీరానికున్న నవరంధ్రాలు. అప్పుడు నీ పేరు పురంజనుడు. నాడు ఆ మగదేహం, నేడు ఈ స్త్రీ రూపం ఇదంతా నీ భ్రమ. వాస్తవానికి మనం హంసలం, అనగానే ఆమె హంసగా మారి మానస సరోవరానికి వెళ్ళింది. కామం ఎంత వంచిస్తుందో చూశావా మహారాజా! అని శుకుడు సాగుతున్నాడు.

గజేంద్ర మోక్షకథ :

మొదటి మనువు స్వాయంభువుడు, రెండవ మనువు స్వరోచిషుడు, మూడవ మనువు ఉత్తముడు, నాల్గవ మనువు తామసుడు, అయిదవ మనువు రైవతుడు, ఆరవ మనువు చాక్షషుడు

తామసుడు అనగా నాల్గవ మనువు కాలంలో విష్ణుమూర్తి హరిణీదేవి కడుపున పుట్టాడు. అదంతా పాల సముద్రంలోని ఒకదీవి. ఆ దీవిలో పర్వతాలున్నాయి. దానిని ఆశ్రయించుకొని చెట్లు, తీగలు, దట్టంగా పెరిగి నాయి. చిక్కగా పెరిగిన అడవి కావటం వలన అక్కడ ఎన్నో జంతువులు నివాస ముంటున్నాయి. వరుణ దేవునికి ఒక ఉద్యానవనం వుంది. దానిలో అందమైన పూల మొక్కలు, ఫలవృక్షాలు అసంఖ్యాకంగా వున్నాయి. ఆ ఉద్యానవనంలోనే ఒక ఏనుగుల సమూహం వుంది. దానికి ఒక రాజు ఉన్నాడు. అతడు చాలా బలవంతుడు, పేరు గజేంద్రుడు. అతని నాయకత్వము తిరుగులేనిది. ఆరు లక్షల ఆడ ఏనుగులు అతనికి భార్యలుగా వుంటు న్నాయి.

ఒకనాడు అది తన స్త్రీ పరివారంతో అంటే ఆరులక్షల ఆడ ఏనుగులతో కలిసి ఒక చెరువులో జలకాలాడటం మొదలెట్టింది. నీటిని పీల్చటం జలయంత్రంలోంచి చిమ్మినట్లు తన ప్రియురాళ్ళ మీదికి నీటి తుంపరలు వెదజల్లడం చేస్తోంది. తామర తూడులు ఆ చెరువులో ఎన్నెన్నో వున్నాయో, వాటినన్నింటిని పెకలించి పోగులు పెట్టేశాయి. విధి బలమైనది కదా! ఆ వైభవం, ఆ సయ్యాటలు హఠాత్తుగా ఆగాయి. గజరాజు కాలును బలంగా పట్టుకొన్నట్లు అనిపించింది. మహాబలశాలి అయిన తన జోలికి రాగల గుండె దిటువు ఎవరికుంటుంది?! అనుమానంగా కాలు కదిలించాలని ప్రయత్నించింది. అప్పుడు అర్థమైంది గజరాజుకి, తన కాలును మొసలి పట్టుకొందని! కాలును బలవంతంగా బయటకు లాగాలని ప్రయత్నించింది. పెనుగులాడింది. శక్తి వున్నంత వరకు పోరాడింది. కాని ప్రయోజనం కన్పించలేదు. మొసలి రవంత అయినా పట్టు సడలించ లేదు. క్రమంగా ఏనుగు బలం తగ్గిపోతోంది.

అది నీటి పట్టు కాబట్టి మొసలి బలం పెరిగింది. తన మగని అవస్థను చూచి, జాలిపడినాయి. కాని గజరాజుకే అలివికాని ఆ మొసలి పట్టు ఆడేనుగులు ఎలా విడిపించగలవు? దిక్కు తోచక గజరాజు భార్యలు గట్టెక్కి వెళ్ళిపోయాయి. ఎంతకాలం పెనుగులాడినా ఆ గజం మకర పట్టు నుంచి బయట పడలేదు. క్రమంగా దానిబలం తగ్గిపోయింది. శరీరం సన్నగిల్లింది. అంత బలవంతుడు అయిన గజరాజు నిర్వీర్యమైపోయాడు. తనకిక శక్తి చాలదని విముక్తి లేదని అర్థమైన తర్వాత గజరాజుకు దిక్కు తోచలేదు. దిక్కులేని వారికి దేవుడే దిక్కు. తొండం పైకెత్తి, కనులు ఆకాశంలో గ్రుచ్చి, దైవాన్ని తోడు పిలిచి ప్రార్థించాడు. 'ఓయి ! దేవదేవ ! నేను ఎంతో బలశాలిని ! నా బలం నన్ను కాపాడుతుందని ఎంతో కాలంగా నమ్ముతున్నాను. ఆ నమ్మకం యిప్పుడు వృధా అయింది. నా బలగం నన్ను రక్షిస్తారని ఆశపెట్టు కొన్నాను. యింతకాలం నాతో కలిసి జీవించిన ఆరు లక్షల అర్ధాంగులు తోకముడిచి గట్టెక్కి పారిపోయాయి.

కనుక యిక యిప్పుడు నాకు ఎవరు దిక్కులేరు. నేను పూర్తిగా నిన్నే నమ్ముకున్నాను. నన్ను కాపాడినా, కష్టాల పాలు చేసినా నీదే భారం. నీవే నా రక్షకుడవు! నీవు తప్ప మరే దిక్కు లేదు నాకు. అందువలన పూర్తి అహంకారాన్ని విడిచి పాదాక్రాంతుడనవుతున్నాను. నన్ను రక్షించు' అని భగవంతుని శరణుకోరాడు. దయామూర్తి అయిన భగవంతుడు అతడి మొర ఆలకించాడు. శ్రీ మహావిష్ణువు వైకుంఠ నగరంలో తన కోటలో ఒక మారు మూల సౌధంలో ఆదమరిచి వున్నాడు. గజేంద్రుని 'శరణాపత్తి' వినగానే ఆయన హృదయం ద్రవించి వున్న పాటున లేచి వచ్చి చక్రాయుధాన్ని ప్రయోగించాడు. అది కాంతులు చిమ్ముకుంటూ వచ్చి మొసలితలను నరికి వేసింది. భగవంతుని శరణుకోరిన గజేంద్రుని కాలు బయట పడింది. గజేంద్ర మోక్షం జరిగింది ! వెంటనే ఏనుగు రాజు ఒడ్డుకు వచ్చి, విష్ణుమూర్తికి నమస్కరించి, ప్రార్థన చేసి, సరస్సులోని తామరపువ్వులు త్రుంచి స్వామికి అర్పించుకొన్నాడు. శ్రీ మహావిష్ణువు మొసలికి కూడా మోక్షం ప్రసాదించాడు.

వామనావతారం :

వైవస్వత మనువు ఏడవ వాడు. వినస్వంతుడు అనే మహర్షికి కుమారుడు. వామనావతారం ఈ మనువు కాలంలోనే జరిగింది. ఒకసారి బలిచక్రవర్తి ప్రపంచాన్ని జయించిన దానికి గుర్తుగా అశ్వమేధయాగం చేస్తున్నాడు. ఎందరికో దాన ధర్మాలు చేస్తున్నాడు. అడిగినవారికి యిచ్చి పంపటమే కాని, కాదు, లేదు అనే మాటలు నోటి వెంటరావు. అందుకే వామనుడు సంకోచించకుండా నేరుగా యాగశాలకు వచ్చాడు. అతని ముఖంలో దివ్యకాంతులు వున్నాయి.

బలి ఎదురు వచ్చి, బాలకుడిని యజ్ఞవేదిక దగ్గరకు తీసుకు వెళ్ళాడు. దానధర్మాలు చేయటం అలవాటు కాబట్టి నీకేమి కావాలి?! అని అడిగాడు. 'నాకు కేవలం మూడు అడుగుల స్థలం చాలు! దానం యివ్వగలవా?! అని ప్రశ్నించాడు వామనుడు.

'యింత చిన్న కోరిక ఏమిటి?' అన్నాడు బలి!

'అది యిస్తే చాలు'! అన్నాడు వటుడు.

'యిచ్చిన మాటను తప్పను! బలివాగ్దానం చేసాడు!

వామన మూర్తికి మూడు అడుగుల నేల దానం చేస్తున్నట్లు ప్రకటించేసాడు!

వామన చరిత్ర: వామనుడు దానం పట్టాడు! తనకు కావలసిన, తీసుకోదలచిన మూడు అడుగుల నేల ఎక్కడుందో చూపమని అడిగాడు. నీ యిష్టం వచ్చిన చోటు ఆక్రమించుకోమన్నాడు' బలి! యీ దానం వెనుక జరుగబోయే అనర్థాన్ని ముందుగా తెలుసుకొన్న ఆచార్య శుక్రదేవుడు అడ్డుకోవాలని ప్రయత్నించాడు. బలి చక్రవర్తి వినకపోగా వటుడికి దానస్థలాన్ని చూపించేందుకు సిద్ధ పడ్డాడు. యింత వాడు అంతై, అంతంతై భూలోక మంతా నిండిపోయి ఆకాశమంతా ఎదిగిపోయి మూడవ అడుగు పెట్టే చోటే లేకుండా భూమి ఆకాశాలను రెండు అడుగులు నింపేసాడు. 'మూడవ పాదం ఎక్కడ పెట్టను?! అని ప్రశ్నించాడు. 'నా శిరస్సు మీద వుంచు' అన్నాడు బలి. ఫలితంగానే బలిచక్రవర్తి పాతాళలోకంలోకి అణచి వేయబడ్డాడు. రసాతలం అతని నిలయం అయ్యింది. బలి చక్రవర్తి నుంచి దానంగా పుచ్చుకున్న మూడు లోకాలను దేవతలకు అప్పగించాడు విష్ణుమూర్తి.

అంబరీషుడు :

విష్ణుభక్తులు ఎందరో ఉన్నారు. వారిలో అంబరీషుడు చాలా గొప్పవాడు. ఆయన చక్రవర్తి ప్రపంచాన్ని చక్కగా పాలించాడు. శ్రీవిష్ణువును ఎల్ల వేళలా పూజించాడు. ఆయన భక్తికి మెచ్చి విష్ణువు తన సుదర్శన చక్రాన్ని ఆయనకు ఇచ్చాడు. సుదర్శన చక్రం శక్తివంతమైనది ఎంతో పవిత్రమైనది. అంబరీషునికి, ఆయన రాజ్యానికి అది రక్షణగా నిలిచింది. కార్తీక మాసంలో ఏకాదశినాడు అంబరీషుడు ఒక వ్రతం చేశాడు. కోపానికి మారు పేరు అయిన దుర్వాసుడు ఆ సమయంలో అక్కడకు వచ్చాడు. ఏకాదశి వ్రతం పూర్తి అయిన మరునాడు అతిథ్యం ఇచ్చేందుకు అంబరీషుడు సిద్ధపడ్డాడు. దుర్వాస మహాముని సంధ్యా వందనం చేసుకోవటానికి నదికి వెళ్ళాడు. చాలా కాలం గడిచిపోయింది. కాని అతడు తిరిగ రాలేదు. అతిథి రాకుండా అతిథ్యం ఇచ్చేవారు భోజనం చేయకూడదు. ద్వాదశి ఘడియలు వెళ్ళి పోకుండా ఆహారం తీసుకోవాలని నియమం ఉంది. ఈ రెండు పరిస్థితుల మధ్య అంబరీషుడు యిరుకున పడ్డాడు. పురోహితులను పిలిచి సలహా అడిగాడు. వారు ఈ విధంగా చెప్పారు.

'రాజా, ద్వాదశి వెళ్ళి పోకుండా భోజనం చేయాలి ఏకాదశి ఉపవాసం చేసిన వారికి ఇది ఒక నియమం. అలాగని అతిథులు రాకుండా ఆహారం తీసుకోకూడదు. నీరు త్రాగి సరిపెట్టుకో'. ధర్మవేత్తల మాటలు విని అంబరీషుడు కొద్దిగా నీరు పుచ్చుకొన్నాడు. ఆ కార్యక్రమం పూర్తి అయిన తరువాత దుర్వాస మహాముని నదీ తీరం నుంచి తిరిగి వచ్చాడు. వాస్తవం తెలిసికోకుండానే అతని మీద కోపగించాడు. మహాముని కోపంలోంచి ఒక శక్తి పుట్టింది. దాని పేరు కృత్య. పెద్దగా అరిచింది. అంబరీషుని చంపాలని వెంటపడింది. కాని అంబరీషునికి రక్షణగా వున్న సుదర్శన చక్రం అడ్డుపడింది. కృత్యను కాల్చిబూడిద చేయగల మంటలను సృష్టించింది. ఆ శక్తి వాటిలో పడి చనిపోయింది. అంతటితో ఆగకుండా చక్రం దుర్వాసుడి వెంటపడింది. తనని చంపాలని వస్తున్న సుదర్శన చక్రాన్ని చూచి దుర్వాసుడు భయపడి పారి పోవడం ప్రారంభించాడు. పారిపోయే వారిని అది విడిచి పెట్టదు. వెంటపడింది. ఋషి మేరు పర్వతం దాకా పరుగెత్తి ఒక గుహలో దాక్కున్నాడు. అక్కడ కూడా చక్రం ప్రవేశించింది. మళ్ళీ వచ్చి సముద్రంలో మునిగితే అక్కడ వెంటపడింది. ఆ విధంగా వెన్నంటి సుదర్శన చక్రం నుంచి మునిని బ్రహ్మలోకంలోని వారు కాని కైలాసంలోని వారు కూడా రక్షించలేమని చెప్పేశారు. యిక బ్రతికే దారి లేక ముని భయంతో వైకుంఠానికి పరిగెత్తి, విష్ణుమూర్తిని శరణుజొచ్చాడు. ఒకసారి విడిచి పెట్టిన తరువాత దానిని తాను కూడా ఆపలేనని శ్రీ మహావిష్ణువు చెప్పాడు. యిక

ఎక్కడా దారి కనిపించని ముని అంబరీషుని దగ్గరకు వచ్చి శరణు కోరాడు. ప్రాణాలు కాపాడమని బ్రతిమాలు కొన్నాడు. ఎంతో మంచి వాడైన అంబరీషుడు అభయం ఇచ్చాడు. సుదర్శన చక్రాన్ని చల్లబడవలసిందిగా కోరాడు. సుదర్శనం అతని కోరిక మన్నించి వైకుంఠానికి వెళ్ళి పోయింది. దుర్వాసుడు తన తొందరపాటును, రాజు మంచి తనాన్ని గుర్తించాడు. తిరిగి తపస్సుకు వెళ్ళి పోయాడు. విష్ణుభక్తిలో అంబరీషునితో సాటి వచ్చే రాజులు లేరు. చెడ్డవారు కూడా కాలంకలసివస్తే శక్తి వంతులు అవుతారు. కాని వారి దుర్మార్గాలు మితమీరినప్పుడు భగవంతుడు భూమిపై పుడతాడు. దానినే అవతారం అంటారు. కంసుడు మొదలైన వారు పాపాలు ఎదురు లేకుండా చేసుకుపోతున్న సమయంలో విష్ణుమూర్తి కృష్ణుడుగా అవతరించాడు. ఆయన పవళించే పాన్పు అయిన ఆదిశేషుడే బలరాముడుగా పుట్టాడు.

అతనికి ప్రాణ భయం పట్టుకొంది. వెంటనే చెల్లి అనే జాలి చూపకుండా దేవకీ దేవిని చంపేందుకు కత్తి ఎత్తేడు. వసుదేవుడు బావమరిది కాళ్ళు పట్టుకొన్నాడు. 'బావ మరిదీ! అధికారాలు అన్నీ, నీ చేతిలో వున్నాయి. క్రొత్తగా పెళ్ళి చేసికొని భర్తతో కాపురం చేయాలని కలలు కంటున్న ఒక ఆడపిల్లను చంపటం మంచి పని కాదు. మాకు కలిగే సంతానం ఒక్కొక్కరుగా వెంటనే నీకు అందిస్తాము. వారిని పుట్టగానే చంపితే నీకు, ప్రాణ భయం వుండదు కదా! ఇప్పుడు ఈ హత్య చేయవద్దు' అని బ్రతిమాలు కొన్నాడు. ఈ మాటలతో కంసునికి కాస్త మనశ్శాంతి కలిగింది. తన అంతటి పరాక్రమవంతుడు. ఒక ఆడ పిల్లను అప్పుడే పెళ్ళి అయిన దానిని, ఇలా బాధిస్తున్నాను కదా అనుకుని అక్కడనుంచి వెళ్ళిపోయాడు. ఇతను తన స్వంత తండ్రి అయిన ఉగ్రసేనుడు మంచి మాటలు చెప్పాడని అతనిని కూడా చెరసాలలో పెట్టాడు.

ఆధార గ్రంథాలు :

1. ఆంధ్ర వచన భాగవతము - రెంటాల గోపాలకృష్ణ.
2. మహాభారతంలో ఉపఖ్యానాలు - సామ్రాజ్యలక్ష్మి
3. రసతరంగిణి - డా॥ వెలమల సిమ్మన్న.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Elements in Keats' Poetry

- B. Ashok
Lecturer, Department of English, CSSR & SRRM Degree & PG College, Kamlapuram, Kadapa, A.P., India.

- Y. Seethamahalakshmi
Lecturer, Department of English, CSSR & SRRM Degree & PG College, Kamlapuram, Kadapa, A.P., India.

A. Keerthi
Lecturer, Department of English,
Sri Rachapudy Nagabhushanam Degree & PG College,
Badvel, Kadapa, A.P., India.

Abstract :

Keats was known to be a sensuous poet and an escapist besides being a pictorial artist of his era. He used various elements like Romanticism, Hellenism, Sensuousness, Greek mythology etc., in his poetry which includes Ode to a Nightingale, Ode on Melancholy, Ode to Psyche, and Ode on a Grecian. The use of multiple elements made him a distinctive poet among the predominant poets of the Romantic period of English literature. The present paper talks about these elements highlighting them in his poems.

Keywords : Poetic elements, romanticism, Greek mythology, Pictorial Artist.

Keats was the only poet to die early among all the great poets in the nineteenth century, born on the 29th of October, 1795, at Moorfields of London. He was the eldest of the five children of Thomas and Frances. His father died of tuberculosis when Keats was of 8 years, and the poet lost his mother after six years. In 1817, he published his first volume of poetry, which attracted little notice, though it contained the sonnets, "*To one who has been long in city pent, I Stood Tiptoe Upon a Little Hill* and *Sleep and Poetry"*.

Romanticism in Keats' Poetry :

Romanticism is not a word that stems directly from the concept of love but from the French word 'romaunt' viz., a romantic story told in verse. It focused on emotions and inner feelings along with the autobiographical material of the writer. Keats, a nursling of the great era of English literature, belongs to the second generation of romantic poets. English romanticism attains in Keats the final stage of its progress. His relationship to the romantic revival in English literature was vital and intimate. Keats is frank in his pursuit of beauty. He is, above all things, a poet of beauty.

In the *Ode on a Grecian Urn,* he reaches the pinnacle of the concept of beauty. His theory of beauty is completely idealistic in Nature. He identifies beauty with truth and truth with beauty. Though Keats has no certain belief in immortality, his depiction of the beauty of Nightingale's song and carvings on the Grecian Urn would remain eternal in a world of transition. His love towards Nature can be seen in his wish to fade away into the forest dim with the Nightingale as he says:

Fade far away, dissolve and quite forget
What though among the leaves hast never known,
The weariness, the fever, and the fret.

One of the distinguished qualities of Keats is his extraordinary sensitivity to every detail of

Nature's lights and shades, of her shapes, colours and sounds. One of his friends, Haydon, remarks: "He (Keats) was in glory in the fields. The humming of a bee, the sight of a flower, the glitter of the sun, seemed to make his Nature trembled; then his eyes flashed, his cheek glowed, his mouth quivered". His description of Nature as she is makes him intrinsically different from his contemporaries. While Wordsworth spiritualizes and Shelley intellectualizes Nature, Keats finds content in expressing her through the senses.

Keats' Hellenism :

The term 'Hellenism' in English literature can be defined as an interest in and love for Greek art, culture, mythology and legends. Though Keats knew no Greek and his classical attainment not extended further than *Aeneid,* he became the most Hellenic of English poets. Lack of adequate knowledge of Greek literature and first hand acquaintance with the Greek language had not restricted him from imbibing the ideals of ancient Greeks spontaneously. Keats derived inspiration from the translation of Greek classics like *Homer* and *Iliad* by Chapman, and he himself mentioned its effect upon him in the famous sonnet written at dawn after the first night spent over the *Iliad*. Keats' *Hyperion* is the poetic version of Elgin Marbles sculpture. His *'Ode on Indolence'* and '*Ode to a Grecian Urn'* versify the calm grandeur of Greek art, its economy of ornament and subordination of parts to the whole. H.W. Fowler, talking about Keats' wonderful insight into the bright Hellenic spirit, says that it was the gift of Nature, not the fruit of learning. Ernest de Sélincourt aptly tells of "Keats' essential kinship with the thought of Greece. He was driven to the world of Greek beauty as he wanted to escape imaginatively from the harsh reality of his present.

Greek mythology :

Another important element in Keats' poetry is his treatment of Greek myths. He derived inspiration and themes for his poetry from Greek mythology. A mythological conflict forms the theme of *Hyperion* which was justly remarked by Byron to be *Aeschylean* in its majesty and Nature. The woes of Saturn and the dethroned Titans, and the beauty of Hyperion are essentially Greek. Though the *"Ode o a Nightingale"* is not based on a classical subject of Greek, it has the references of Dryads, who is a tree nymph, the goddess Flora along with Bacchus, the god of agriculture. Keats' profound sensitiveness to Greek mythology is reflected in his long poem, *Endymion*. The heroines of *'The Eve of St. Agnes'* and *'Isabella'* are chaste and virtuous women representing one of the mythological divinities whom Keats especially reveres.

Keats as a Pictorial Artist :

Keats is a painter in poetry which is deeply pictorial and sensuous. His poetry has an appeal for the eye. Lord Tennyson owes his pictorial art to Keats' beautiful word paintings, which are the result of his gift for accurate details and colourful images. His power of portraying vivid pictures in words is evident in the following lines from *'The Eve of St. Agnes'*.

Her rich attire creeps rustling to her knees:
Half hidden, like a mermaid in sea-weed,
Pensive a while she dreams awake, and sees,
In fancy, fair St. Agnes in her bed,
But dares not look behind, or all the charm is fled.

Keats' pictures rise in the form of tangible objects in the minds of the readers. They leave a lasting impression on the memory. He presents even the abstract in concrete form. In *'Ode to Autumn',* he portrays autumn as a person.

Thee sitting careless on a granary floor,
Thy hair soft-lifted by the winnowing wood,
Or on a half-reap'd furrow sound asleep,
Drows'd with the fume of poppies, while thy hook
Spares the next swath and all its twined flowers

Conclusion :

John Keats was born amidst the most unpropitious environments of London and racked by a fatal hereditary disease, but he heroically marched to the beat of his own drum. Saying "Unless poetry come like leaves to the tree it had better not come at all", he proved that poetry must be spontaneous. His poetry is an agreeable blend of all the different elements like romanticism and it is rich with his love for Greek culture, references to the Greek mythological characters and a variety of splendid and beautiful imagery in verses. He is a poet of sensation and imagination. The words chosen by himself and carved on his grave: "here lies one whose name was writ in water", implies that just as anything written on water cannot endure, he also thought that his poetry would soon be forgotten. But as remarked by George Saintsbury, "Posterity has agreed with him that it is – but in the water of life", it would last as long as human life lasts.

References :

1. Daiches, David, A Critical History of English Literature, London: Secker and Warburg, 1968.
2. Dr C K Jain, John Keats (Selected Poems), Paramount Publications, Agra, 2005
3. https://www.britannica.com/biography/John-Keats
4. https://www.poetryfoundation.org/poets/john-keats

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 8(1), August 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

Development of Life Skills in Schools : Weaknesses and Suggestions

- *Najmus Sakib,* Research Scholar, Department of Teacher Education,School of Education,
Central University of South Bihar, Gaya

Abstract :

Life skills are vital skills for leading life in an energetic and effective way. Life skills help an individual to treacle daily life challenges effectively. Life skills promote the cognitive, psychological, and social development of the students. Life skills make an individual self-aware, creative, productive, etc. Life skills help students by improving their mental health, and well-being. Life skills bridge the gap between life and education. Schools can be a dynamic and useful agency in developing life skills among students. School is the reflection of society. So, school is the prime place for developing life skills among students. So, there is a need for exploring the weaknesses and strengths of schools in developing life skills among students. Therefore, present paper highlights outlining life skills; importance of school indeveloping essential life skills; pedagogical strategies for developing life skills among students; students' acquisition of life skills in the classroom: problems and solutions; weaknesses of schools in developing life skills among students;difference between traditional schools and life skills focused schools;and suggestions for developing life skills in students through transforming school's weaknesses into strengths.This paper has border implications for the development of life skills in schools.

Keywords : Life Skills, School.

Introduction :

Life skills are vital skills for leading life in an energetic and effective way. Life skills help an individual to treacle daily life challenges.Life skills promote the cognitive, psychological, and social development of the students. National Education Policy (2020) highlighted that communication skills, resilience, collaboration, teamwork, all life skills improve life qualities that should be taught to students from an early age (Govt. of India., 2020).Life skills make an individual self-aware, creative, productive, etc. Life skills positively influence friendship, self-confidence, assertiveness, and help in controlling bullying at school (Gharpure et al., 2017). Life skills development develops openness about religion and culture among students (Gharpure et al., 2017). So, students become more sympathetic and emphatic towards other religious people. Life skills development promotes effective family relationships and ensures productive peer interactions in students' lives (Sharma, 2003). Life skills prepare students for employment (Sharma, 2003; Musthafa & Shareef, 2017) and aid students to utilize their leisure time productively (Sharma, 2003). Thus, life skills development promotes a positive attitude among students towards life (Forneris et al., 2010).Life skills development helps students to turn adversity into advancement by improving their performance, leadership skill, health, and behavior (Kaur & Singh, 2015). Life skills are efficient to prevent dropouts and violence in school (Musthafa & Shareef, 2017).Life skills are potential resource for orphan children because these skills help individualsto increase their self-awareness skill, self-esteem, commu-

nication skills, and adjustment capability, and help children to control anxiety (Musthafa & Shareef, 2017). Life skills improve the academic performance of the students (Subasree, 2015). Life skills positively, promote stress management (Jeffery, 2002); self-dignity, and amenability (Nabors et al.,2000); reduce cigarette consumption (Gorman,2002; 2005) among students. Life skills can reduce health care costs arising from psychological, social, and familial problems (Mohammadi et al., 2011). Life skills help students by improving their mental health, and well-being. Life skills bridge the gap between real life and education. Schools can beadynamic and useful agency in developing life skills among students. School is the prime place for developing life skills among students. Therefore, there is a need for exploring the weaknesses and strengths of schools in developing life skills among students.

Outlining Life Skills :

